RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 22 Issue No. 05 Monthly May 2025 ISSN No. 2456-4702 Rs. : 15/-



## గుడిపాటి వెంకటాచలం

## SOUTHERN PRIVATE LECTURERS TEACHERS ORGANISATION (SPLTO)'S

# Dr. B.R. AMBEDKAR NATIONAL PRATHIBHA AWARDS - 2025




డా॥. బి.ఆర్. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీన గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కళాశాలలో జరిగిన డా॥. బి.ఆర్. అంబేడ్కర్ నేషనల్ ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవంలో అవార్డు అందుకున్న శ్రీమతి **ప్రిస్కిల్లా ప్రేమ కుమారి** గారు, డైరెక్టర్, జీనియస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, వినుకొండ, పల్నాడు జిల్లా.




డా॥. బి.ఆర్. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీన గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కళాశాలలో జరిగిన డా॥. బి.ఆర్. అంబేడ్కర్ నేషనల్ ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవంలో అవార్డు అందుకున్న డా॥. **ఫాతిమా** గారు, అసిస్టెంట్ ప్రొఫెసర్, నారాయణన్ ఇంజనీరింగ్ కాలేజ్, నెల్లూరు.




డా॥. బి.ఆర్. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీన గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కళాశాలలో జరిగిన డా॥. బి.ఆర్. అంబేడ్కర్ నేషనల్ ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవంలో అవార్డు అందుకున్న డా॥. **షేక్ నాయుబ్ రసూల్** గారు, చంద్రశేఖరపురం, నమ్మకల్, తమిళనాడు.

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# భావవీణ

(కళలు - సాహిత్య - సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)



# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522 034.
Mail : bhavaveena2024@gmail.com
Cell : 99499 29674, 79890 88274.

# BHAVAVEENA

(MONTHLY MAGAZINE)

Journal - Arts, Literature, Culture and Language Study

ISSN No. : 2456-4702
RNI No. : APTEL/2003/12253

| | | |
|---|---|---|
| ముద్రణ | : | **మే - 2025** |
| ప్రతులు | : | **500** |
| వెల | : | **రూ. 15/-** |
| కాపీలకు | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| గమనిక | : | **ఈ సంచికలోని వ్యాసకర్తల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - సంపాదకవర్గం.** |
| ఎడిటోరియల్ చిరునామా | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| డి.టి.పి & ప్రింటింగ్ | : | **తెనాలి ప్రకాష్, జి.యల్.ఎస్. గ్రాఫిక్స్ గుంటూరు జిల్లా, సెల్ : 94 94 660 509.** |




మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

***Founder :***
Kolla Sri Krishnarao (Late)

***E-mail :***
bhavaveena2024@gmail.com

7989781963
9949929674
7989088274

# 135-14-716, Dwaraka Nagar,
12th Lane, Nagaralu, Guntur - 522034.

**Vol. 22 - Issue. 05 - May 2025 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**



## EDITORIAL BOARD

*Honourable Editor*
**Dr. PITTA SANTHI**
*M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),Ph.D.*

*Chief Editor*
**Dr. PAYARDA NAGAIAH**
*M.A.(Tel), M.A(Pol-Sci).,M.Ed.,Ph.D.*
# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034.

## ADVISORY COMMITTEE

1. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Vice Chancellor,
Dravidian University, Kuppam, A.P.

2. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.

3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.

4. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Hyderabad Central University, Hydetabad, Telangana.

5. **Dr. Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.

6. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
HOD, Dept. of Telugu
Sri A.S.N.M. Govt. Degree College,
Palakollu, West Godavari Dist., A.P.

7. **Prof. T. Rama Prasad Reddy**
Dean, Faculty of Arts & Education,
Yogi Vemana University, Kadapa, Andhra Pradesh.

8. **Dr. T. Swarupa Rani,** M.Sc., M.Ed., M. Phil., Ph.D.
Principal,
St.Joseph's College of Education for Women,
Sambasivapet, Guntur, Andhra Pradesh.

## ASSOCIATE EDITORS

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.

2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI,
Tamilnadu.

3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.

4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46,
Hyderabad, Telangana.

11. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

12. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University,
Mahabobnagar, Telangana.

**LEGAL ADVISER**

**Pitta Sundara Babu**, ***M.A., B.L.,***
Advocate, Narasapur.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, Guntur - 2. Cell : 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed and Published by Dr. P. Nagaiah, #135-14-716, Dwaraka Nagar, 12th Lane,
Nagaralu, GUNTUR - 522 034. Andhra Pradesh. Cell : 9949929674, 7989088274.
E-mail : bhavaveena2024@gmail.com. Printed at : GLS Enterprises, Guntur - 2. Ph. 94 94 660 509.

BHAVAVEENA
Vol. 22, Issue. 05, May 2025

భావవీణ

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# గుడిపాటి వెంకటాచలం

(జననం : 19 మే 1894 - 4 మే 1979)

గుడిపాటి వెంకటాచలం వీరు తెలుగు సాహితి లోకానికి చలంగా సుపరిచితుడు. వీరు బహుముఖ ప్రజ్ఞాశాలి. రచయితగా వేదాంతి, సంఘ సంస్కర్త. చలం రచనలు చాలా వరకు స్త్రీల జీవితాలని ఇతివృత్తాలుగా చేసుకొని ఎన్నో రచనలు చేశారు. సమాజంలో స్త్రీలకు ఎదురయ్యే శారీరక, మానసిక, కుటుంబ మొదలగు సమస్యలను గురించి ఆయన రచనలు చేశారు. తన రచన ద్వారా తెలుగు సాహితీ రంగంలో వారికి ఎంత పేరు ప్రఖ్యాతలు సంపాదించి పెట్టాయో అంతే విధంగా ఎన్నో విమర్శలు కూడా ఎదుర్కొన్నాడు.

గుడిపాటి వెంకటాచలం 1894, మే 18వ తేదీన మద్రాస్ నగరంలో జన్మించారు. తండ్రి కొమ్మూరి సాంబశివరావు, తల్లి వెంకటసుబ్బమ్మ. అయితే తాతగారు గుడిపాటి వెంకట రామయ్య వీరిని దత్తత తీసుకోవడంతో ఇంటిపేరు గుడిపాటి వెంకటాచలంగా మారింది. చిన్నతనం నుంచి చలం సనాత సంప్రదాయం, ఆచార వ్యవహారాలను ఎంతో నిష్టగా పాటించారు. పాఠశాలలో ఉన్నప్పుడు తెలుగు సాహిత్యంపై మమకారం పెంచుకున్నాడు. వీరి రచన వ్యాసంగం మొత్తం స్త్రీ సమస్యలే.. దీనికి ప్రత్యేకమైన కారణం చిన్నతనంలో తన తండ్రి తల్లిని వేధించిన తీరు.... అదే విధంగా తన చెల్లెలు అమ్మణి పెళ్లి ఆగిపోవడంతో స్త్రీ పట్ల జరుగుతున్న అన్యాయాలపై ఆయన గళమెత్తాడు.

1911లో పిఠాపురం మహారాజ కళాశాలలో చదివాడు. ఆ సమయంలోనే రఘుపతి వెంకటరత్నం నాయుడు నాయకత్వంలో నడుస్తున్న బ్రహ్మ సమాజం వైపు ఆకర్షితులయ్యాడు. తర్వాత మద్రాసు వెళ్లి బి.ఎ పూర్తి చేశాడు. అయితే వీరికి అంతకుముందే విజయవాడలో ఉప్పలూరి రామ శేషయ్య చిన్న కుమార్తె చిట్టి రంగనాయకమ్మతో వివాహం జరిగింది. వీరికి నలుగురు సంతానం కుమారుడు రవి, కుమార్తెలు సౌరిస్ ప్రమోద, వసంత్, నిర్మల. తను డిగ్రీ చదువుతూనే తన భార్యను కాన్వెంట్‌లో చేర్పించి చదివించాడు. అప్పట్లో దీనిని చాలా వింతగా చెప్పుకున్నాడు. భార్యకు చదువు పూర్తయిన తర్వాత కాకినాడలో టీచరు గాను, కాలేజీ లెక్చరర్ ఉద్యోగం చేశారు. ఆ తరువాత పాఠశాల తనిఖీ అధికారిగా పనిచేశాడు. 1920లో చలం తన రచనలు రాయటం ప్రారంభించాడు. 1930-40లలో మంచి రచయితగా గుర్తింపు పొందాడు. తెలుగు రచనా సాహిత్యంలో స్త్రీల గురించి వైవిధ్యమైన రచనలు చేసి స్త్రీ రచయితగా మంచి గుర్తింపు పొందాడు. స్త్రీ రచయితలు కూడా అంతగా స్త్రీల గురించి రాయలేకపోయారని చెప్పటం ఎంత మాత్రం అతిశయోక్తి కాదు. 2920-50 మధ్యకాలంలో చలం రచనలు తెలుగు సాహిత్యంలో తుఫానులు సృష్టించాయి. అతని స్త్రీవాదము, స్వేచ్ఛ,హిపోక్రసీ నిదురించే తత్వము అతనికి లెక్కలేనంత మందిని శత్రువులుగా మార్చాయి. చలం ప్రవర్తన వల్ల తన బంధువులు తనకు దూరమయ్యారు. తన భార్యకు నరకం చూపించాడు. అదేవిధంగా చలం స్త్రీ లోలుడిగా చెడ్డపేరు ఆపాదించుకున్నాడు. అందువల్ల చలం బంధువులతో పాటు సమాజం కూడా అతన్ని దూరంగా పెట్టారు. చలం సాహిత్యాన్ని బూతు సాహిత్యంగా పరిమితం వెలివేశారు.

దానిని భరించలేక ఆయన 1950లో తమిళనాడులోని అరుణాచలంలో ఉన్న రమణ మహర్షి ఆశ్రమానికి కుటుంబంతో సహా వెళ్ళిపోయాడు.

చలం సహజమైన రచనశైలిని అవలంబి అందరో అభిమానులను సంపాదించుకున్నాడు. చలం మాటల్లో ఎంతో శక్తి, వాడి, ఆలోచన జ్ఞానాన్ని కలుగజేస్తాయి. చలం ప్రఖ్యాత రచనలు చేశారు. చలం అనగా గుర్తుకు వచ్చే రచన మైదానం.

వీరి ముఖ్య రచనలు....

కథలు : ఆ రాత్రి, ఆత్మార్పణ, ఆమె పెదవులు, బిడ్డ జానకి, జే, కళ్యాణి, పాపం, ప్రేమ పర్యావసానం, సీత తల్లి, శేషమ్మ, వేదాంతం, యవ నవ్వనం, సత్యం- శివం-సుందరం, స్టేషన్ పంపు, హ్యాపీ కన్యలు.

నవలలు : మైదానం, జీవితా దర్శనం, శశిరేఖ, దైవమిచ్చిన భార్య, బ్రహ్మణీకం, బుజ్జిగాడు, అమీనా, అనసూయ-చుక్కమ్మ, సావిత్రి, విచిత్ర ననీయం, అరుణ.

నాటకాలు : విడాకులు, సావిత్రి, చిత్రాంగి ,త్యాగం, మృత్యువు, పురూరవ, శశాంక, మంగమ్మ, పద్మరాణి, జయ. మరియు అనేక నాటికలు రచించాడు. దైవమిచ్చిన భార్య, ప్రేమ లేఖలు, స్త్రీ, మ్యూజింగ్స్, విషాదం, హరిశ్చంద్ర నాటిక మొదలగునవి. చలం తన భావాలను వ్యక్తపరచడానికి తెలుగులో వివిధ సాహిత్యంలో ప్రక్రియలను ఉపయోగించాడు. చలం తనదైన శైలిలోఎందరో తెలుగు రచయితలను చాలా సున్నితంగా విమర్శించారు. చలం రచనలను సినిమాలు తీయడానికి ఎంతోమంది నిర్మాతలు దర్శకుడు సాహసించ లేకపోయారు. 2005లో 'దోషాగుణం' కథ ఆధారంగా ఇంద్రగంటి మోహకృష్ణ దర్శకత్వంలో 'గ్రహణం' అనే సినిమా తీసి అనుకున్నంత ఆర్థిక లాభాలను ఆర్జించలేకపోయారు. మైదానం నవల ఆధారంగా చేయాలని ప్రముఖ రచయిత, నటుడు తనికెళ్ళ భరణి ప్రయత్నం చేశాడు. కానీ సినిమా పరిశ్రమ నుంచి సరైన స్పందన రాకపోవడంతో మానుకున్నారు. తరువాత 1980 హైదరాబాద్ దూరదర్శన్ మైదానం నవలను టెలి ఫిలింగా ప్రసారం చేసినప్పటికీ అనుకున్న స్థాయిలో గుర్తింపు లభించలేదు.

చలంపై ఇతర సాహితీవేత్తలు ఘాటైన విమర్శలు చేశారు...

చలం ప్రేమను ప్రేమ వివాహాలను సమర్థించాడు. అంతేకాకుండా ప్రేమ లేని వివాహాలు ఇచ్చిన కావాల్సిందేనని చెప్పడం వల్ల ఆయన ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నాడు. చలం వట్టి సెక్స్ రచయిత, స్వేచ్ఛ ప్రవర్త, ప్రణయవాది, సుఖవాధి, స్వప్నికుడు.. అనేక విమర్శలను మూట పట్టుకున్నాడు.

స్త్రీ స్వేచ్ఛ కోసం అహర్నిశలు శ్రమించిన సంచలనాత్మక రచయిత. పురుషులకు ఎంత స్వేచ్ఛ ఉండాలో సేవకు కూడా అంతే స్వేచ్ఛనివ్వాలని ఆశించిన ఆధునిక రచయిత. చలం 1979 మే 4 తేదీన అరుణాచలంలోని రమణ మహర్షి ఆశ్రమంలో పరమపదించాడు.

- చీఫ్ ఎడిటర్

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | కనుమరుగౌతున్న జ్ఞానసంపద - రాతప్రతులు | - ఆచార్య ఎ. కె. వేణుగోపాల్ రెడ్డి | 8 |
| 2. | యూంగ్ ప్రాగ్రూప విమర్శ - సమన్వయం | - డా॥. వి. పళని | 12 |
| 3. | శ్రీ నాద బ్రహ్మానంద నారాయణకవి శతకం - పరిశీలన | - డా॥. టి. వెంకటస్వామి | 21 |
| 4. | భావచిత్ర తత్త్వ వివేచన : చిత్రదీపాలు | - డా॥. జి. శ్రీనివాసరావు | 25 |
| 5. | అనంత జీవనం - జమీందారి కుటుంబ జీవన విధానం | - డా॥. ఎం. లక్ష్మయ్య & - డా॥. పల్లా కృష్ణ | 30 |
| 6. | విహారి కథల్లో స్త్రీపాత్రల వైశిష్ట్యం | - బి. సీతారామమూర్తి | 34 |
| 7. | అంటరాని జీవితాల్లో వెలుగులు నింపిన అభ్రమణి | - డా॥. మెండా దేవానంద్ కుమార్ | 37 |
| 8. | విశ్వనాథ పరీక్ష నవల విశ్లేషణ | - డా॥. పోతుల వెంకటేశ్వర్‌రెడ్డి | 41 |
| 9. | మట్టిలోంచి మొలిచిన సంగీత ఘోష 'వీణవంక' | - డా॥. గైని రవి | 44 |
| 10. | ఆధునిక వచన కవిత్వం - సామాజిక చైతన్యం | - వి. రాజేశ్వరి | 48 |
| 11. | పాకాల యశోదారెడ్డి కథలు - మాండలిక భాష విశిష్టత: | - రాఘవేంద్ర రావు | 52 |
| 12. | కోమలాదేవి నవలలు - కుటుంబ జీవనంలో విభిన్న ధోరణులు | - పి. నాగశృతి | 55 |
| 13. | తెలంగాణ జానపద కళారూపాలు | - కాళేశ్వర కృష్ణమూర్తి | 59 |
| 14. | తార్కిక జ్ఞానానికి ఆలంబనం - బాల కథా సాహిత్యం | - చిలకల బాలరాజు | 66 |
| 15. | అపూర్వ ఛందోరీతుల ప్రయోగశీలి డాక్టర్ అమళ్ళదిన్నె వేంకట రమణ ప్రసాద్ | - పూజారి ఈరన్న | 67 |
| 16. | జీవిత చిత్రం కథలు విశ్లేషణ | - ఆవుల అనిత | 76 |
| 17. | తెలంగాణ అస్థిత్వ పోరాటం - ఉద్యమ పాటలు | - ఎ. విజయశ్రీ | 79 |
| 18. | తెలుగులో విద్యాబోధన - పాఠ్యాంశాల పరిశీలన | - బండి శ్రీనివాసరావు | 87 |
| 19. | వేదవాఙ్మయంలో నదుల ప్రస్తావన - సరస్వతీ నది | - ఒలిగి నర్సింహ | 92 |
| 20. | పద్మశ్రీ డాక్టర్ ఆశావాది ప్రకాశ రావు గారు రచనల్లో స్త్రీ అభ్యుదయం | - ఎన్. నాగరత్నమ్మ | 97 |

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# కనుమరుగౌతున్న జ్ఞానసంపద - రాతప్రతులు

- ఆచార్య ఎ. కె. వేణుగోపాల్ రెడ్డి, మాజీ కులసచివులు, ఛైర్మన్ బోర్డాఫ్ స్టడీస్, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

భారతదేశ ప్రాచీన చరిత్ర, సంస్కృతుల గురించి తెలుసుకోవడానికి రాతప్రతులు, రాగిరేకు శాసనాలు, పురావస్తుతవ్వకాలు, ప్రాచీననాణేలు మూలాధారాలు. ఇందులో రాతప్రతులు అమూల్యమైనవి. ఇవి మన పూర్వీకులు మనకోసం భద్రపరచి వెళ్లిన అమూల్య సాంస్కృతిక సంపద. ఈ సంపదలో ఏ ఒక్క ప్రతి శిథిలమైనా ఒక రచయిత లేదా కవి మన సాహిత్యలోకం నుంచి కనుమరుగైనట్టే. ఈ రాతప్రతుల్లో కేవలం సాహిత్య పరమైన విషయాలే కాకుండా చరిత్ర, సంస్కృతి, జానపద విజ్ఞానం, లిపి, భాష, ఛందస్సు, వ్యాకరణం, అలంకార శాస్త్రం, గణిత శాస్త్రం, జ్యోతిశ్శాస్త్రం, సాముద్రికం, వైద్యశాస్త్రం, పశువైద్యం, అశ్వ, గజ, వాస్తుశాస్త్రాలకి సంబంధించిన మరెన్నో విశేషాంశాలు నిక్షిప్తమై ఉన్నాయి.

జ్ఞాన సముపార్జనకు, విజ్ఞాన వ్యాప్తికి మూలాధారమైనవి ఉత్తమ గ్రంథాలు. వీటిని సేకరించి భద్రపరచటం ముఖ్యకార్యాలలో ఒకటి. నేటి లాగా ముద్రణా సౌకర్యాలు లేని నాటి కాలంలో మన వాళ్లు తాటాకులపై సన్నని ఘంటాలతో అక్షరాలను చెక్కేవారు. ఈ పద్ధతినే మనం 'రాయటం' అని వ్యవహరిస్తున్నాం. గ్రంథాలను రాసే వాళ్లను 'రాయసగాళ్లు' అని అంటారు. ప్రాచీనకాలంలో ఉత్తరాలను కూడా తాటాకులపైన, గుడ్డలమీద రాసేవారు. ఇలా తాటాకులపై కానీ, కాగితాలపై కానీ రాయబడిన గ్రంథాలను 'రాతప్రతులని' అంటారు. వీటినే ఆంగ్లంలో 'Manuscripts' అని, వీటికి సంబంధించిన శాస్త్రాన్ని 'Manuscriptology' అని అంటారు. ఈ పదాన్ని మొట్టమొదటగా ప్రయోగించినవారు సుప్రసిద్ధ కన్నడ పండితుడు డా. ఆర్.సి. హిరేమఠ్ గారు. తాటాకుపై రాసిన అక్షరాలకు మసిపూయడం, తాటాకు రెండు చివరల రంధ్రాలు చేయడం, తాటాకులను జతపరచి కింద పైన చెక్కలను ఉంచి దారంతో కట్టడం నిజంగా ఒక మహత్తరమైన కళ అని చెప్పవచ్చు.

మానవాళికి ఎంతగానో ఉపయుక్తమైనవిగా భావించే ప్రాచీన గ్రంథాలెన్నో మట్టిపాలయ్యాయి. ఇంకా కొన్నివేల తాటాకు గ్రంథాలు అనేకుల ఇళ్లల్లోని పూజామందిరాల్లో, వంటింట్లోని అటకలపైనా ఉన్నాయి. మరికొన్ని క్రిమి కీటకాల బారినపడి శిథిలమైపోతున్నాయి. పిత్రార్జితంగా, వంశ పారంపర్యంగా సంక్రమించిన పవిత్రమైన ఆస్తిగా భావించేవారి మూఢవిశ్వాసం, సంకుచితత్వమే ఇందుకు ప్రధాన కారణమని చెప్పవచ్చు. అందులో ఏముందో వారికి తెలియదు. తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఉన్నట్టు కన్పించదు. ఇప్పటికి కొన్ని దేవాలయాల్లో, మఠాల్లో తాటాకు గ్రంథాలెన్నింటినో కట్టలుకట్టి మూలన పడవేసి ఉండటాన్ని మనం గమనించవచ్చు. కొంతమంది రాతప్రతుల్ని చూపించరు. చూపించినా నకలు చేసుకోవడానికి అంగీకరించరు. పాశ్చాత్యులు ముఖ్యంగా ఆంగ్లేయులు కొన్ని వేల తాళపత్ర ప్రతుల్ని తమవెంట తీసుకొని పోయారు. బ్రిటీష్ మ్యూజియంలో ఉన్న రాతప్రతులే ఇందుకు నిదర్శనం. మనపూర్వీకులు వదలిపెట్టిన విజ్ఞానాన్నంతా మన అశ్రద్ధ, అజ్ఞానం వల్ల పోగొట్టుకొంటున్నాం. రాతప్రతులను పసిపిల్లల వలె భావించి సంరక్షించు కోవాలి. తరతరాలుగా సంక్రమించిన ఈ సంపదను ముందు తరాల వారికి అందించడం ప్రతి భారతీయుడి కర్తవ్యం కావాలి.

"పుస్తకం వనితావిత్తం పరహస్త గతం గతః
అథవా పునరామాతం జీర్ణం భ్రష్టంచ ఖండశః"

పుస్తకం, వనిత, విత్తం - ఈ మూడు పరుల చేతికిస్తే తిరిగిరావు. ఒకవేళ వచ్చినా జీర్ణమై, భ్రష్టమై ఉంటాయి. మనదేశంలో కాగితం వాడుకలోకి రాకపూర్వం రాగి రేకులు, తాటాకులు వాడుకలో ఉండేవి. కాగితం కంటే తాటాకు సుమారు వేయి సంవత్సరాలు మన్నిక కలిగినందున మనపూర్వీకులు తాటాకులనే ఉపయోగించేవారు. కాగితం వాడుక ప్రారంభమై అచ్చుయంత్రాలు

వచ్చిన తరువాత తాటాకు వాడకం పూర్తిగా తగ్గిపోయింది. ప్రాచీన గ్రంథాలు - శాస్త్ర గ్రంథాల ప్రచురణకు, పాఠ పరిష్కరణకు, మూలకృతి నిరూపణకు, గ్రంథ సంపాదనా కార్యనిర్వహణకు రాతప్రతులు మూలాధారం. రాత ప్రతుల్ని సేకరించి, శాస్త్రబద్ధంగా పరిష్కరించి, ముద్రించి పాఠకులకు అందించాలి.

**సేకరణ :**

సేకరణ పూర్తిగా క్షేత్రకార్యానికి సంబంధించిన పని. జానపద విజ్ఞాన సేకరణలాంటిదే. ఒకరకంగా చెప్పాలంటే తాళపత్ర పతుల్ని సేకరించడం సాహసంతో కూడు కున్నపనే. రాతప్రతులు సాధారణంగా పండిత కుటుంబాల్లో, దేవాలయాల్లో, మఠాల్లో ఉంటాయి. వీటి సేకరణకు శిక్షణతోపాటు ఉత్సాహం, సహనం, శ్రద్ధా సక్తులు అవసరం. రాతప్రతుల్ని సేకరించడం, సేకరించిన రాతప్రతుల వివరాలు నమోదు చేయడం, రాతప్రతులను ఇవ్వని వారివద్దనుండి Xerox తీసుకోవడం లేదా నకలు తయారుచేసుకోవడం వంటివి సేకరణకర్త చేయాల్సిన ముఖ్యమైనపని.

పాశ్చాత్యులెందరో రాతప్రతుల్ని సేకరించారు. వారిలో ప్రథముడుగా చెప్పుకోదగినవాడు స్కాట్లాండు దేశ విద్వాంసుడైన కర్నల్ కోలిన్ మెకంజీ (1753-1821). ఈయన 13 భాషలకు చెందిన 1568 రాతప్రతులు, శాసనాలు, కైఫియతులు, స్థలపురాణాలను సేకరించాడు. వీటిని 1828లో ఫోర్ట్ సెయింట్ జార్జికాలేజీలో భద్రపరచి తరువాత మద్రాసులోని ప్రాచ్యలిఖిత భాండాగారానికి చేర్చాడు. మరోపాశ్చాత్యుడైన C.P. Brown వేలాదిగా తెలుగు తాళపత్ర గ్రంథాలను సేకరించి, 1837లో తన సొంత సొమ్ము 50,000/- రూపాయలను ఖర్చుచేసి, అనేక కృతులను పరిష్కరింపజేసి ప్రకటించాడు. అలాగే మానవల్లి రామకృష్ణకవి, డా. చిలుకూరి నారాయణ రావు, కందుకూరి వీరేశలింగం పంతులు, వేటూరి ప్రభాకర శాస్త్రి, వేదం వేంకటరాయ శాస్త్రి, జయంతి రామయ్య పంతులు, గిడుగు రామమూర్తి పంతులు, కొమర్రాజు లక్ష్మణ రావు, కాశీనాధుని నాగేశ్వరరావు, నిడదవోలు వేంకట రావు, నేలటూరి వేంకట రమణయ్య, డా. తిమ్మా వఝుల కోదండరామయ్య, డా. బిరుదురాజు రామరాజు మొదలైన పండితులు ఆంధ్రదేశంలోను, కె.యస్. కోదండరామయ్య - ఆంధ్ర, తమిళనాడు సరిహద్దు ప్రాంతంలోను, శ్రీ రత్నాకరం శంకరనారాయణ రాజు - ఆంధ్ర, కర్ణాటక సరిహద్దు ప్రాంతంలోను తెలుగు రాతప్రతులను సేకరించారు.

తంజావూర్ సరస్వతీ మహల్ గ్రంథాలయంలో తెలుగు, కన్నడ, తమిళ, మళయాళ భాషలకు చెందిన రాతప్రతులున్నాయి. తెలుగు భాషకు సంబంధించి 3,000 రాతప్రతులున్నాయి. మద్రాసు గవర్నమెంటు ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీలో 3,870 తెలుగురాత ప్రతులున్నాయి. శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీలో దాదాపు 14,204 తాళపత్ర గ్రంథాలు సేకరించబడి ఉన్నాయి. వీటిలో 9,098 సంస్కృతం, 3,925 తెలుగు, 1,181 తమిళ భాషలకు చెందినవి. Government Oriental MSS Library and Research Institute, Hyderabadలో తెలుగు, సంస్కృతం, హిందీ, అరబిక్, ఉర్దు,పర్షియన్, టర్కిష్, సింధి, తమిళ, మరాఠి, కన్నడ మరియు ఇంగ్లీషు భాషకు చెందిన 21,000 రాతప్రతులున్నాయి. అలాగే కాకినాడలోని ఆంధ్రసాహిత్య పరిషత్తు, రాజమండ్రిలోని గౌతమీ గ్రంథాలయం, విశాఖపట్నంలోని ఆంధ్రవిశ్వ కళాపరిషత్తు, హైదరాబాదులోని Andhra Pradesh State Government Achieves, ఉస్మానియా విశ్వ విద్యాలయ గ్రంథాలయంలో తెలుగు రాతప్రతులు సేకరింబడి ఉన్నాయి. మైసూర్ నందలి ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరిలో 20 తెలుగు రాతప్రతులు, బెంగుళూరు విశ్వవిద్యాలయం కన్నడ విభాగంలో 50 రాతప్రతులు, లండన్‌లోని British Library Reference Division లో దాదాపు 60 రాతప్రతులున్నట్లు తెలుస్తున్నది.

భారతీయ భాషలకు చెందిన కొన్ని లక్షల రాతప్రతులు ఇంకా సేకరింపబడాలి. ఒక్క సంస్కృత భాషలోనే భారత దేశంలో ఐదు లక్షలు, ఇతర దేశాల్లో ఒక లక్ష రాతప్రతు లున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రదేశంలోను కొన్ని వేల తెలుగు

రాతప్రతులు ఇంకా సేకరింపబడాలి. తెలుగు రాత ప్రతుల సేకరణ 50, 60 ముందు ముమ్మరంగా సాగింది. నేడు ఆసక్తి, ఉత్సాహం ఉన్న విద్వాంసులు, శిక్షణ పొందిన సేకరణ కర్తలు లేక పోవడం వలన రాతప్రతుల సేకరణ మందగించిందనే చెప్పాలి.

## సంరక్షణ :

రాతప్రతులను సంరక్షించడంలో పలువురు వ్యక్తులు, సంస్థలు శ్రద్ధ తీసుకొంటున్నాయి. పూర్వం వేపాకు, కానుగాకు, శ్రీగంధపుపొడి, పసుపుపొడి, కర్పూరపు బిళ్లలను రాతప్రతుల మధ్య, పైన, కింద ఉంచి గట్టిగా తాళ్లతో బిగిస్తారు. తాళపత్రాలు విరిగి పోకుండా, మడతలు పడకుండా ఉండటం కోసం కింద పైన చెక్కలను ఉంచి బిగుతుగా కట్టి పసుపు గుడ్డలో కాని, ఎర్రగుడ్డలో కాని చుట్టి ఉంచుతారు. పెద్దపెద్ద చెక్క పెట్టెల్లో ఉంచిన తాళపత్ర గ్రంథాలను సంవత్సరానికి ఒకసారి లేదా సరస్వతి పూజనాడు బయటకు తీసి, శుభ్రపరచి, పూజచేసి క్రిమిసంహారక ఔషధాలను చల్లి తిరిగి చెక్కపెట్టెల్లో భద్రపరుస్తారు. శిథిలమౌతున్న తాళప్రతులకు నకళ్లు తయారుచేయడం, మైక్రోఫిల్మ్ తీయడం, స్కానింగ్ చేయడం, Air condition గదుల్లో భద్రపరచడం ప్రధాన కర్తవ్యంగా ఉండాలి. వాతావరణంలో జరిగే మార్పుల వల్ల ఒక్కొక్క సారి తాళపత్రాలు ఒక దానితో మరొకటి అంటుకొని పోతాయి. అలాంటప్పుడు బలవంతంగా విడదీయకుండా వేడి ప్యారఫిన్ ద్రావణంలో ముంచి ఒక్కొక్క ప్రతిని వేరుచేయాలి.6

అమెరికాలోని వాషింగ్టన్ నగరంలో "అమెరికన్ లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్", మన దేశంలో అనేక విశ్వవిద్యాలయాలు, శ్రామిక సంస్థలు అధునాతన పద్ధతులను ఉపయోగించి తాళపత్రాల సంరక్షణ బాధ్యతను నిర్వహిస్తున్నాయి. రాతప్రతుల సంరక్షణలో 'Archives' ప్రధాన భూమికను పోషిస్తున్నాయి.

## పరిష్కరణ :

రాతప్రతుల్ని చదవటం, పరిష్కరించటం అంత సులభం కాదు. దీనికి ప్రత్యేక శిక్షణ, పాండిత్యం, అభ్యసనం, శబ్దజ్ఞానం అవసరం. రాతప్రతి ఏకాలానికి చెందిందో, ఎప్పుడు నకలు చేయబడిందో, అందులో ఉన్న లిపి ఎలాంటిదో తెలుసుకోగలిగిన పరిజ్ఞానం ఉండాలి. ఇలా సేకరించిన రాతప్రతుల్ని వర్గీకరించడం, సూచికలను తయారుచేయడం అవసరం. విషయ ప్రాధాన్యాన్ని బట్టి - పురాణం, శాస్త్రం, చరిత్ర అని, ప్రక్రియ పరంగా - పద్య, గద్య, మిశ్రమం అని, భాష పరంగా - తెలుగు, కన్నడ, తమిళం, మళయాళం అని, మతపరంగా - బ్రాహ్మణ, జైన, బౌద్ధం, వీరశైవం అని రాతప్రతుల్ని వర్గీకరించాలి. రాతప్రతులకు క్రమసంఖ్యను ఇవ్వడం, సంకేతాక్షరాలతో సూచించడంతో పాటు వివరణాత్మక గ్రంథసూచికలను (Descriptive Catalogue of Manuscripts) తయారుచేయాలి. ఈ సూచికలో శీర్షిక, రచయిత, కాలం, వస్తువు, క్రమసంఖ్య, స్థితి, విషయం, ప్రక్రియ, ఆకారం, పుటసంఖ్య, పుటలో ఉన్న పంక్తుల సంఖ్య, పంక్తిలో ఉన్న వర్ణాల సంఖ్య, రాతప్రతి ఇచ్చినవారు, సేకరించినవారు, స్వీకరించిన తేది, భాష, ఆది, అంత్యం, రాతప్రతి కట్టలో ఉన్న ఇతర కృతులు మొదలైన వివరాలు తప్పక పొందు పరచాలి. ఇలా ఎంతో శ్రమకోర్చి సేకరించిన రాతప్రతులను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలి.

## తీసుకోవలసిన జాగ్రత్తలు :

1. రాతప్రతుల్ని దేశ సంపదగా గుర్తించి, వీటి రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలి.
2. విశ్వవిద్యాలయాల్లోను, ఇతర సంస్థల్లోను ఉన్న రాతప్రతి భాండాగారాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి.
3. రాతప్రతి శాస్త్రాధ్యయనం కోసం విశ్వవిద్యాలయంలో డిప్లొమో కోర్సులు ప్రవేశపెట్టాలి.
4. రాతప్రతులను సంస్థలు కాని, ప్రభుత్వం కాని వ్యక్తులకు సరైన సొమ్ము చెల్లించి సేకరించాలి.
5. ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థలే కాకుండా ప్రజలు కూడా రాతప్రతుల సేకరణ విషయంలోను, సంరక్షణ విషయంలోను శ్రద్ధ వహించి, ఈ ప్రాచీన జ్ఞానభాండాగారాలన్నీ సద్వినియోగం చేసుకోవాలి.

**ఆధారగ్రంథాలు :**

1. హస్త ప్రతి శాస్త్ర (కన్నడ గ్రంథం), పుట - 23
2. హస్త ప్రతి శాస్త్ర (కన్నడ గ్రంథం), పుట - 66
3. హస్త ప్రతి శాస్త్ర (కన్నడ గ్రంథం), పుట - 22
4. కన్నడ హస్త ప్రతి గళ ఇతిహాస, పుట - 23
5. The Wealth of Sanskrit Manuscripts in India and abroad, P-2 Dr. K.T.Pandu Rangi.
6. Repair and presentation of Records, P-23 K.D.Bhargava National Archives of India.

★★★

BHAVAVEENA
Vol. 22, Issue. 05, May 2025
భావవీణ
ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# యూంగ్ ప్రాగ్రూప విమర్శ - సమన్వయం

- డా॥. వి. పళని, అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు & అనువాద అధ్యయన శాఖ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

కార్ల్ గుస్టావ్ యూంగ్ (Carl Gustav Jung, German 26 July 1875 - 6 June 1961) ప్రతిపాదించిన సిద్ధాంతం 'విశ్లేషణాత్మక మనోవిజ్ఞాన శాస్త్ర సిద్ధాంతం' ("Analytical Psychology Theory") ప్రాగ్రూప విమర్శకు మూలం. 1 ఈ గ్రంథంలో యూంగ్ తన 'Archetypes' మరియు 'Collective Unconscious' అనే భావనలను విశ్లేషిస్తూ సాహిత్యం, మతం, కలలు మొదలైన వాటిపై వాటి ప్రభావాన్ని వివరించాడు. ఇది ప్రాగ్రూప విమర్శకు ఆధారంగా నిలిచిన ప్రాథమిక రచన.

యూంగ్ సిద్ధాంతాన్ని అనుసరించి మానవుల మనసుల్లో మూడు భాగాలు ఉంటాయి.

**మొదటిది :**

'చేతన మనస్సు' (Consciousness). ఇది అందరిలోనూ చైతన్యవంతంగా మొట్టమొదట స్పందించే మనసు.

**రెండవది :**

వ్యక్తిగత చేతన మనస్సు (Personal Conscious). ఆ వ్యక్తికి సంబంధించిన ఆవేశాలు, అనుభవాలు, మరచిపోయిన సంఘటనలు ఇందులో దాగి ఉంటాయి.

**మూడవది :**

సమిష్టి అచేతన మనసు (Collective Unconscious). ఇది మానవజాతికి అంతటికి సంబంధించినది. ఆదిమానవుల కాలం నుండి ఇప్పటి ఆధునిక యుగం వరకు మానవజాతి పొందిన అనేక అనుభవాలు, అనుసరిస్తున్న ఆచారాలు, భయాలు, ఆందోళనలు, జ్ఞాపకాలు, విశ్వాసాలు ఈ సమిష్టి అచేతన మనసులో ఉంటాయి.

మనుషులు తమ పూర్వీకుల నుండి జన్యుపరంగా శారీరకమైన పోలికలను పొందుతున్నారు. ఆ విధంగానే తరతరాల నుండి మానవులు అనుసరిస్తున్న మతపరమైన, పురాణ, ఇతిహాసాలపరమైన భావజాలాన్ని కూడా వారసత్వంగా పొందుతున్నారు. ఈ భావజాలం అంతా సమిష్టి అచేతన మనస్సులో గూడుకట్టుకుని ఉంటుంది.

ప్రపంచంలోని మానవులందరూ పుట్టుక, చావు, ఈర్ష్య, అసూయ, ప్రేమ దయ, కోపం సంతోషం, ఆవేదన మొదలైన వాటికి ఒకే విధంగా స్పందిస్తారు. మానవులు ప్రాకృతిక శక్తులు, జంతుజాలం, తోటి మానవుల నుండి పొందిన అనుభవాల ద్వారా అనేక భావాలను రూపొందించుకున్నారు.

మంచి చేస్తే పుణ్యం వస్తుంది. చెడు చేస్తే పాపం సంక్రమిస్తుంది. పుణ్యాత్ములు స్వర్గానికి, పాపాత్ములు నరకానికి వెళతారు. జీవులకు పూర్వజన్మ, పునర్జన్మ ఉంటాయి. ఇటువంటి భావాలన్నీ తరతరాలుగా మానవుల మనస్సులో పాతుకుపోయిన ప్రాగ్రూపాలు.

మాతృభావనను దేవతగా, పితృభావనను తండ్రిగా, ఆధ్యాత్మిక తాత్విక భావనను భక్తి గాను, సృష్టి కర్తృత్వ భావనను భగవంతుని గాను, వినాశకర శక్తులను రాక్షసుని గాను లేదా సాతానుగాను మానవుడు కల్పించుకున్నాడు. ఈ భావజాలమంతా తరతరాలుగా సంక్రమిస్తూ సమిష్టి అచేతనలో స్థిరపడి ఉంటాయి.

ఇటువంటి ప్రాగ్రూపాలను యూంగ్ Archetypes, dominants, Primordial Images, Imagos, Mythological images, Behaviour patterns అన్నాడు. వీటిని మనం తెలుగులో మూల రూపాలు, ఆదిమ రూపాలు, అనుభూతి రూపాలు అని పిలుస్తున్నాం.[2]

యూంగ్ విశ్లేషించిన ప్రాగ్రూపాలు వేల ఏండ్ల అనుభవాలు, విశ్వాసాలకు సంబంధించినవి. అయినప్పటికీ ఆధునిక మానవుల విశ్వాసాల్లో, ఆచారాల్లో కూడా ఇవి వ్యక్తం అవుతూనే ఉంటాయి. ఆధునిక శాస్త్రీయ విజ్ఞానం వలన సూర్యచంద్రులు గ్రహగోళాలని తెలిసింది. అయినప్పటికీ సూర్యుడు ఉదయించాడు, అస్తమించాడు అనే అంటుంటాం. శాస్త్రజ్ఞానం ఎంతగా

అభివృద్ధి చెందినా కూడా అజ్ఞాన దశలోని ఆదిమ మానవుల భావాలనే ఇప్పటికీ మనం వ్యక్తం చేస్తూ ఉండడానికి కారణం సమిష్టి అచేతనంలో పరంపరగా వస్తున్న ప్రాగ్రూపాల ప్రభావమే.

**యూంగ్ ప్రతిపాదన :**

రచయిత సమిష్టి అచేతన మనస్సులోని ప్రాగ్రూపాలు పాఠకుల సమిష్టి అచేతన మనస్సులోని ప్రాగ్రూపాలతో కలిసి వారి హృదయాలను స్పందింపజేస్తాయని యూంగ్ ప్రతిపాదించాడు. యూంగ్ ప్రతిపాదించిన ప్రాగ్రూప సిద్ధాంతం మానవుల సాంస్కృతిక చరిత్రను అంటే ప్రాచీన మత స్వరూపాన్ని, మానవుల మానసిక వికాసాన్ని పరిశీలించడానికి, అర్థం చేసుకోవడానికి సహాయ పడుతుంది. అందువలన ఈ సిద్ధాంతం మనస్తత్వ శాస్త్రవేత్తలనే కాకుండా భావుకుల్ని, వేదాంతుల్ని, మతాధి పతుల్ని, శాస్త్రవేత్తల్ని కూడా ఆకర్షించింది. ఈ సిద్ధాంతం ఒక విధంగా 'Literary Anthropology'.

యూంగ్ వైద్యశాస్త్రంలో పట్టభద్రుడైన తర్వాత జ్యూరిక్ విశ్వవిద్యాలయంలో మనోవ్యాధి చికిత్స విభాగంలో వైద్యుడిగా చేరాడు. మొదటి రోజుల్లో సిగ్మండ్ ఫ్రాయిడ్ రచనలను చదివి అతన్ని గురువుగా ఎంచు కున్నాడు. తర్వాత ఫ్రాయిడ్‌తో విభేదించి విడిపోయాడు.

యూంగ్ ప్రపంచమంతా తిరిగి అనేక అనుభవాల్ని గడించాడు. భారతదేశానికి వచ్చి ఇక్కడి పౌరాణిక ఆధ్యాత్మిక తాత్విక గ్రంథాల్ని అధ్యయనం చేసి భారతీయ సంస్కృతిని అర్థం చేసుకున్నాడు. ఆఫ్రికాలోని ఆదిమ వాసుల మధ్య కూడా జీవించి వారి ఆచార వ్యవహారాలను పరిశీలించాడు.

యూంగ్ మానసిక రోగులకు చికిత్స చేస్తూ మనోవిజ్ఞాన శాస్త్రంలో పరిశోధనలు చేసేవాడు. మనోవ్యాధుల పైన చేసిన పరిశోధనల ఫలితంగా "స్కిజోఫ్రేనియా" అనే మానసిక వ్యాధిని గుర్తించాడు. (ఈ వ్యాధి భ్రాంతులు, భ్రమలు, అస్తవ్యస్తమైన ఆలోచన, మాట్లాడటంలో అసంబద్ధత, అహేతుక ప్రవర్తన కలిగిస్తుంది).[3] యూంగ్ 'స్కిజోఫ్రెనియా' వ్యాధిని కనుగొనలేదు. అయితే, స్కిజోఫ్రెనియా లక్షణాలపై చేసిన సమగ్ర పరిశోధనల ద్వారా యూంగ్ వాటికి మానసిక చిహ్నాల, కలల విశ్లేషణలతో మానసికతాత్త్విక అర్థాలను ప్రతిపాదించాడు.

యూంగ్ మానసిక రోగులను పరీక్షించే సందర్భంలో వారు తమ కలలో తామెప్పుడూ చూడని, వినని, చదవని రకరకాల చిహ్నాలు, కర్మకాండలు కనిపిస్తున్నాయని చెప్పేవారు. ఈ విషయాన్ని సమగ్రంగా పరిశోధించిన తర్వాత యూంగ్ రోగుల కలలో కనిపించినవన్నీ ప్రాచీన సంస్కృతికి సంబంధించిన మత చిహ్నాలు, కర్మకాండలు అని గుర్తించాడు.

**పురాణ గాథలే - కథనాత్మక నిర్మాణాలకు ఆధారాలు :**

సృజనాత్మక సాహిత్యానికి ఆధార భూతంగా ఉండేవి పౌరాణిక అంశాలే. పురాణ గాథలే లిఖిత, మౌఖిక సాహిత్యాలలో ప్రవేశించాయి. ఈ పురాణాలకు మూల మైన ప్రాగ్రూపాలు మానవులందరి సమిష్టి అచేతన మనస్సులలో ఉండడం వల్ల ఇవి సార్వజనీనంగా ఉన్నాయి. ప్రాంతాలు, భాషలు, మతాలు వేరైనప్పటికీ పురాణ గాథల్లో మాత్రం అనేక సామ్యాలు కనిపిస్తున్నాయి. కాబట్టి మానవ వికాస క్రమంలో అనేక అనుభవాలు, అనుభూతులను కలిపి ఉంచే ఈ ప్రాగ్రూపాలు సార్వ కాలికంగా, సార్వజనీనంగా ఉంటాయి అన్న విషయం ఋజువైంది.

**పురాణ గాథల్లో పోలికలు :**

ఫ్రేజర్ అనే పండితుడు ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాలు, భాషల్లోని పురాణ గాథల్ని సేకరించి వాటిలోని అంశాలను నిశితంగా పరిశీలించాడు. వివిధ విశ్వాసాలు, ఆచారాల్లో వీటి మధ్య అనేక సామ్యాలు ఉన్నాయని గుర్తించాడు.[4] 'The Golden Bough' గ్రంథంలో ఫ్రేజర్ ప్రపంచంలోని వివిధ పురాణ గాథలను విశ్లేషిస్తూ సామ్యాలను వివరించాడు. ఈ గ్రంథాన్ని Comparative Mythologyలో ఓ పునాది గ్రంథంగా భావిస్తున్నారు.

**సృష్టి గుడ్డు నుండి ఏర్పడింది :**

ప్రపంచవ్యాప్తంగా సృష్టికి సంబంధించిన ప్రాగ్రూపా

లలో చాలా పోలికలు కనిపిస్తున్నాయి. చైనా, ఫిన్లాండ్, గ్రీకు, ఈజిప్టు, బర్మా వంటి దేశాల పురాణ గాథల్లో సృష్టి గుడ్డు నుండి ఏర్పడింది అన్నది కథాంశంగా కనిపిస్తుంది. భారతదేశంలోని ఆటవిక తెగల ప్రాచీన గాథల్లోనూ, సంస్కృత సాహిత్యంలోని బ్రహ్మాండ పురాణంలో, తెలుగు జానపద గాథల్లో ఈ కథాంశం కనిపిస్తుంది. రామదాసు కీర్తన,

'అంతా రామమయం
అండాండంబులు పిండాండంబులు బ్రహ్మాండం బులు బ్రహ్మలు మొదలుగ
నదులు వనంబులు నానా మృగములు విహిత కర్మములు వేద శాస్త్రములు
అంతా రామమయం' కీర్తన ఇటువంటిదే.

విష్ణుమూర్తి ధరించిన దశ అవతారాలు సృష్టి క్రమాన్ని సూచించే సంకేతాలని సామాజిక శాస్త్రవేత్తలు భావిస్తు న్నారు.

## దేవునికి కోపం వస్తే ప్రళయం వస్తుంది :

సృష్టిలో అధర్మం బాగా పెరిగిపోయినప్పుడు ప్రళయం వచ్చి సృష్టి నాశనం అయిపోతుందనే విశ్వాసం ప్రపంచం నలుమూలలా కనిపిస్తుంది. ప్రళయం వచ్చినప్పుడు సత్పురుషులు మాత్రమే దాని నుండి తప్పించుకుని మరల సృష్టికి కారణం అవుతారని తెలియజేసే ప్రాగ్రూపాలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచీన, ఆధునిక, జానపద, ఆటవికుల సాహిత్యాల్లో కనిపిస్తున్నాయి.

శ్రీమద్ భాగవతాన్ని అలాగే మత్స్య పురాణాన్ని అనుస రించి సత్యవ్రతుడు కృతమాలికా నదీ తీరంలో జల తర్పణం చేస్తున్నప్పుడు ఒక చేప పిల్ల అతని దోసిట్లోకి వస్తుంది. తనను పెద్ద చేపలు మింగకుండా కాపాడాలని చేప వేడుకుంటుంది. రాజు దాన్ని ఒక పాత్రలో ఉం చుతాడు. ఉదయం చూసేసరికి అది పాత్ర పట్టనంత పెద్దదిగా ఉంటుంది. దాన్ని చెరువులో విడిచిపెడతాడు. మరుసటి రోజుకి చెరువు పట్టనంత పెద్దదిగా మారు తుంది. తర్వాత దాన్ని సముద్రంలో విడిచి పెడతాడు. సముద్రంలో శత యోజన పర్యంతం విస్తరిస్తుంది. నేను శ్రీహరిని అని, ఏడు రోజుల్లో ప్రళయం వస్తుంది కాబట్టి ఈ లోకమంతా సముద్రం అయిపోతుంది. కాబట్టి కొన్ని ఓషధులు, బీజాలు సిద్ధం చేసుకుని ఉండాలని, సప్తర్షులతో కూడిన నావ అతని వద్దకు వస్తుందని చెబుతుంది. ఆ విధంగా ప్రళయం తర్వాత నావలోని ఓషధులు, బీజాలతో మరలా సృష్టి చేసినట్టు చెపుతున్నది. సంస్కృత సాహిత్యంలోనే కాకుండా ఆటవిక తెగల పురాగాథల్లో కూడా ఇటువంటి ప్రాగ్రూపం కనిపిస్తుంది. కోండ్, ముండా జాతి పురాగాథల్లో జలప్రళయం వచ్చి ప్రపంచమంతా మునిగిన పోయినప్పుడు ఆ జాతుల్లోని ఆదిదంపతులు పడవలో కొన్ని వస్తువులను భద్రం చేసుకుని ప్రళయం నుండి బయటపడి మరల సృష్టికి కారకులు అవుతున్నారు.[5] 'The Tribal Culture of Indi' అనే గ్రంథంలో భారతదేశంలోని ఆదివాసీ తెగల పురాణ గాథలు, వాటిలోని మూలభావాలు (ప్రాగ్రూపాలు) గురించిన విశ్లేషణ ఉంది.

బైబిల్ పాత నిబంధన ఆది కాండంలో మానవులు అధర్మపరులు అయినప్పుడు దేవుడైన యెహోవా ఆగ్రహించి ప్రళయ బీభత్సాన్ని సృష్టించాడు. అయితే ధర్మ పరుడైన 'నోవాహు' మాత్రం దేవుని ఆదేశంతో ఒక పడవలో తన కుటుంబాన్ని కొన్ని జంతువులని ఎక్కించు కుని ప్రళయం ముగిసిన తర్వాత మానవ సంతతిని, జంతు సంతతిని మరల అభివృద్ధి చేశాడు.[6] బైబిలు, పాట నిబంధన, Genesis Chapters 6-9 భాగాల్లో నోవా కథ (Noah's Ark) ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న 'ప్రళయ' ప్రాగ్రూపాలకు ఓ ప్రసిద్ధ ఉదాహరణ.

## దేవతల స్వరూపాల్లో, నిర్వర్తించిన కార్యాల్లో సామ్యాలు :

సృష్టి విషయంలోనే కాకుండా దేవతల స్వరూప స్వభావాలకు సంబంధించిన కథల్లో కూడా ప్రాగ్రూపాల మధ్య ప్రపంచవ్యాప్తంగా అనేక సామ్యాలు ఉన్నాయి. గ్రీకుల పురాణ గాథల్లో దేవతలు ఎత్తైన పర్వతాల పైన నివసిస్తుంటారు.

గ్రీసు దేశంలో చాలా అందమైనది ఒలింపస్ పర్వతం (2,918 మీటర్లు). దాని ఠీవి, దాని రాజసం, దాని అందంతో పాటు అది అందరికి అందుబాటులో లేని

కారణంగా ప్రాచీన గ్రీసు దేశస్థులు దానిని దేవతల ఆలవాలంగా ఆరాధించేరు. ఈ పర్వతం మీదనే ముఖ్యమైన పన్నెండుమంది దేవతలు నివాసమున్నారని ప్రాచీన కాలంలో గ్రీసు దేశస్థులు నమ్మేవారు. ఈ పన్నెండుమందిని 'ఒలింపియనులు' అని పిలుస్తారు. జూస్ కొలువులో ఉన్న పన్నెండుమంది ఒలింపియను దేవతలు.[7]

**జూస్** : దేవతలకి అధిపతి; మన ఇంద్రుడి లాంటివాడు; రోమను పురాణాలలో ఇతనే జూపిటర్ (Jupiter).

**హేరా** : జూస్ పట్టమహిషి, జూస్ చెల్లెలు, క్రోనస్ - రేయాల కూతురు; రోమను పురాణాలలో జూనో (Juno).

**పొసైడన్** : సముద్రాలకి అధిపతిబీ జూస్ తోబుట్టువు; రోమను పురాణాలలో నెప్ట్యూన్ (Neptune).

**డిమిటర్** : పాడిపంటలకి అధిపత్ని, క్రోనస్-రేయాల కూతురు; జూస్ తోబుట్టువు; జూస్‌కీ పొసైడన్‌కీ) ప్రియురాలు; రోమను పురాణాలలో సీరీస్ (Ceres).

**ఎథీనా** : యుద్ధ విద్యలకి అధిపత్ని; జూస్ శిరస్సు నుండి సచేలంగా, సాలంకృతంగా పుట్టింది; రోమను పురాణాలలో మినర్వా (Minerva).

**అపాలో** : జూస్-లేతోలకి పుట్టిన కొడుకు. ఆర్టెమిస్-అపాలోలు కవలలు. ఇతను రెండవ తరం ఒలింపియను.

**ఆర్టెమిస్** : జూస్-లేతోలకి పుట్టిన కూతురు. ఆర్టెమిస్-అపాలోలు కవలలు. ఈమె రెండవ తరం ఒలింపియను; రోమను పురాణాలలో డయానా (Diana).

**ఎరీస్** : యుద్ధ విద్యలకి అధిపతిబీ జూస్-హేరాలకి పుట్టిన కొడుకు; రోమను పురాణాలలో మార్స్ (Mars).

**ఏఫ్రొడిటి** : లైంగిక ప్రేమకి అధిపత్ని; యూరెనస్ జననాంగాలని కోసి సముద్రంలో పారేసినప్పుడు వాటి నుండి స్రవించిన తెల్లటి నురుగు నుండి పుట్టిన వ్యక్తి అని ఒక కథనం ఉంది. (టైటనుల తరం ఒలింపియను); రోమను పురాణాలలో వీనస్ (Venus).

**హెర్మీస్** : దేవదూత; వీణ లాంటి వాయిద్యాన్ని పట్టుకుని విశ్వ పర్యటన చేస్తూ ఇక్కడి వార్తలు అక్కడకి చేర్చుతూ ఉంటాడు. మన నారదుడి పోలిక కొంత ఉంది; రోమను పురాణాలలో మెర్క్యురీ (Mercury).

**హెఫీస్టస్** : అగ్నిదేవుడు, దేవతల కమ్మరిబీ ఏఫ్రొడిటిని పెళ్ళి చేసుకున్నాడు; హేరాకి కొడుకు; తండ్రి ఎవ్వరో తెలియదు (జూస్ కావచ్చు); రోమను పురాణాలలో వల్కాన్ (Vulcan).

**హేస్టియా, డయనీసిస్** : క్రోనస్కి రేయాకి పుట్టిన ప్రథమ సంతానం హేస్టియా. జూస్కీ ఇతర మానవ వనితకు పుట్టిన బిడ్డ కనుక డయనీసిస్ సంపూర్ణ దైవత్వం లేని వ్యక్తి (demigod) కనుక ద్వాదశ ఒలింపియనుల జాబితాలో ఇమడకపోవచ్చు.

గ్రీకు పురాణాలలో జూస్ హిందూ పురాణాల్లోని ఇంద్రుని పోలిన వ్యక్తి. హిందూ పురాణాలలోని దత్తాత్రేయ పురాణం ప్రకారం బ్రహ్మ మానసపుత్రులలో ఒకడైన మరీచి కొడుకు కశ్యపుడు. ఇతను (బ్రహ్మ మానస పుత్రులలో మరొకడైన) దక్షప్రజాపతి యొక్క ఎనమండు గురు కూతుళ్ళని పెళ్ళి చేసుకుంటాడు. వీరిలో పెద్ద కూతురు అదితికి పుట్టిన వారిలో ఆదిత్యులు పన్నెండు మంది, వసువులు ఎనమండుగురు, రుద్రులు పదకొండు మంది, అశ్వినీ దేవతలు ఇద్దరు. జూస్ పన్నెండుగురు ఒలింపియనులలో ఒకడైతే, ఇంద్రుడు పన్నెండుగురు ఆదిత్యులలో (అనగా, అదితి కొడుకులలో) ఒకడు.[8]

వైదిక మత గ్రంథాలు కూడా దేవతలు మేరు పర్వతం పైన విహరిస్తారని చెబుతున్నాయి. ఈశ్వరుడు కూడా కైలాస పర్వతం మీద ఉంటాడు.[9]

శ్రీకృష్ణుడు కాళీయుని మర్దనం చేసి అణచివేశాడు. అదేవిధంగా హెర్క్యులిస్ హైడ్రా అనే తొమ్మిది తలల పామును చంపి వేస్తాడు.[10]

కృష్ణుని అవతార సమాప్తికి, గ్రీకు పురాణంలోని అకిలస్ మరణానికి దగ్గర పోలికలు కనిపిస్తాయి. ట్రోజన్ యుద్ధంలో అకిలెస్ ట్రోజన్ యువరాజు హెక్టర్‌ను ట్రాయ్ గేట్ వెలుపల చంపుతాడు. అకిలెస్ మరణం ఇలియడ్‌లో వివరంగా లేదు. ట్రోజన్ యుద్ధం ముగిసే సమయానికి పారిస్ అతన్ని అగ్నిబాణంతో కాల్చి చంపాడని ఇతర ఆధారాలు అంగీకరిస్తున్నాయి. తరువాతి పురాణాలు (1వ

శతాబ్దం ADలో వ్రాయబడిన స్టాటియస్ యొక్క అసంపూర్ణ ఇతిహాసం అకిలీడ్‌తో ప్రారంభించి) అకిలెస్ ఒక మడమ మినహా అతని శరీరంలోని అన్నింటిలోనూ అభేద్యంగా ఉన్నాడని పేర్కొన్నాయి. ఆ పురాణం ప్రకారం, అతని తల్లి థెటిస్ అతన్ని శిశువుగా స్టైక్స్ నదిలో ముంచినప్పుడు, ఆమె అతని మడమల్లో ఒకదానితో పట్టుకుని, దానిని నీళ్లతో తాకకుండా వదిలేసింది. అందువల్ల అతని శరీరంలో భేదించగలిగిన ఏకైక శరీర భాగం కాలి మడమ. ఈ పురాణాలను ప్రస్తావిస్తూ, 'అకిలెస్ హీల్' అనే పదానికి బలహీనత అనే అర్థం వచ్చింది. అకిలెస్ మరణానంతరం ట్రాయ్ నగరం పూర్తిగా విధ్వంసం అవుతుంది.[11]

శ్రీకృష్ణుని కనిపెట్టి అంతమొందించాలని కంసుడు చాలామంది పిల్లల్ని వధిస్తాడు. అదేవిధంగా హెరోడ్, క్రీస్తు జాడ తెలుసుకోవడం కోసం అనేకమంది బాలలని చంపేస్తాడు.[12]

శ్రీకృష్ణుని రేపల్లెకు తీసుకుని పోతున్న వసుదేవునికి యమునా నది దారినిస్తుంది. క్రీస్తు కూడా సముద్రం పైన నడిచి వెళ్లి శిష్యులకు దర్శనమిస్తాడు. కృష్ణుడు భగవద్గీతను బోధిస్తే, యేసు ప్రభువు క్రైస్తవ ధర్మాన్ని బోధించాడు. కృష్ణుని తండ్రి వసుదేవుడు, క్రీస్తు తండ్రి యోసేపు. కృష్ణుడు క్రీస్తులలో ఒకరు వాసు దేవుడు, మరొకరు యేసు దేవుడు. వాసుదేవుడు, పౌండ్రక వాసు దేవుని కథ లాగానే క్రైస్ట్, యాంటీ క్రైస్ట్ కథ కనిపిస్తున్నది.[13]

ప్రపంచ తత్వచింతనలో ఎక్కడా లేని ఒకే ఒక అద్భుత విషయం భారతీయుల ఆత్మవిద్య. పరమాత్మను బహిర్ముఖంగా కాకుండా అంతర్ముఖంగా దర్శించడమే ఆత్మవిద్య. మార్కండేయ పురాణంలోని శ్రీలలితా సహస్ర నామంలోని 'అంతర్ముఖ సమారాధ్యా బహిర్ముఖ సుదుర్లభా', 'సుమేరు శృంగ మధ్యస్థా' వంటి అనేక నామాలు, అచల యోగి వేమన 'ఊరు కొండవీడు ఉనికి పశ్చిమ వీధి, మూగచింత పల్లె మొదటి వీడు, యెంచి చూడ బయలు, ఆడనే శివుడుండు'. వంటి అనేక పద్యాలు, అన్నమయ్య రాసిన 'తనువే గుడి యట, తలయే శిఖర మట, పెను హృదయం హరిపీఠమట, కనుగొన చూపులి ఘన దీపములట తనలోపలి అంత ర్యామికిని' వంటి అనేక పదాలు

ఆది శంకరులు శివ మానస పూజా స్తోత్రంలో చెప్పిన,

ఆత్మా త్వం గిరిజా మతిః సహచరాః ప్రాణాః శరీరం గృహం
పూజా తే విషయోపభోగరచనా నిద్రా సమాధిస్థితిః?
సంచారః పదయోః ప్రదక్షిణవిధిః స్తోత్రాణి సర్వా గిరో
యద్యత్కర్మ కరోమి తత్తదఖిలం శంభో తవారాధనం?

వంటి అనేక శ్లోకాలు ఆత్మవిద్యను సూచిస్తున్నాయి.

## ప్రపంచవ్యాప్తంగా పితృదేవతారాధన:

పితృదేవతల్ని ఆరాధించడం కూడా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో అతి ప్రాచీనమైన ఆచారంగా కనిపిస్తున్నది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాలినేషియా, మెలనీషియా, టాస్మానియా, తూర్పు ఆఫ్రికా, ఈజిప్టు, చైనా, జపాన్ దేశాల్లో కూడా పితృదేవతల ఆరాధన ఆచారంగా కనిపిస్తుంది. చనిపోయిన వారు దేవతలు అవుతారు అనే ప్రాగ్రూప భావన పితృదేవతల ఆరాధనకు ఆధారం.[14]

అలాగే చిన్న పిల్లలపై నుండి కొన్ని రకాల వస్తువుల పై నుండి వ్యక్తులపై నుండి దాటి వెళితే చెడు జరుగుతుంది అనే విశ్వాసం కూడా ఫ్రాన్స్, బెల్జియం, జర్మనీ, ఆస్ట్రియా సిరియా, బొహిమియా వంటి దేశాల్లో కనిపిస్తుంది.

## గురువే అధికుడు :

ప్రపంచవ్యాప్తంగా అనేక మతాల్లో గురువులు దేవతల కంటే అధికులుగా కనిపిస్తున్నారు. గురువులను అవమానించిన వారు పతనం అయిపోతారు అన్న విశ్వాసం కనిపిస్తుంది.

మార్కండేయ పురాణంలోని కార్తవీర్యార్జునుని కథలో జమదగ్ని ఆశ్రమంలో ఉన్న హోమధేనువును అధికార బలంతో తీసుకుపోతాడు. అందుకు ఆగ్రహించిన పరుశురాముడు కార్తవీర్యార్జునుని వధిస్తాడు.

అధర్మంగా ప్రవర్తిస్తున్న వేన రాజును చూసి విసిగిపోయి మునులు అతన్ని అంతం చేస్తారు. దేవ గురువైన

బృహస్పతిని అవమానించినందువలన ఇంద్రుడు పతనమైపోతాడు. భృగుమహర్షి తనను అవమానించి నందువలన త్రిమూర్తులను కూడా శపించడానికి సిద్ధపడ తాడు. సనక సనందనాదులను అవమానించినందు వలన వారు జయవిజయులను శపిస్తారు. ఇటువంటి పౌరాణిక అంశాలన్నీ గురువే సర్వాధికుడు అనే ప్రాగ్రూపాన్ని చెపుతున్నాయి.[15]

ఇదే పౌరాణికాంశాన్ని అభ్యుదయ కవి నారాయణ బాబు,

''సురపతికే కోపం వచ్చినా
శ్రీ పతికే తాపం వచ్చినా
చిచ్చర కన్నే నొచ్చుకున్నా లెండోయి ఋషులు
లెండి లెండి...''[16] అంటూ సూచించాడు.

షిరిడి సాయినాథుని ఆరతి పాటల్లో,

''రుసో విమలకిన్నరా అమలయక్షిణీహీరుసో
రుసోశశిఖగాదిహీ గగని తారకాహీరుసో
రుసో అమరరాజహీ అదయ ధర్మరాజా రుసో
నదత్త గురుసాయిమా మఝువరీ కధీహీ రుసో'' అని ప్రార్థించడంలో కనిపించేది గురువే సర్వాధికుడు అన్న ప్రాగ్రూపమే.

## తలనీలాలు, నరబలులు:

దేవునికి వెంట్రుకలు సమర్పించే ఆచారం, బలులు ఇచ్చే ఆచారం కూడా మన దేశంతో పాటు అనేక ఇతర దేశాల్లో కూడా కనిపిస్తున్నాయి. శతపథ బ్రాహ్మణంలోనూ మహాభాగవతంలోని శునశ్శేపుని కథలోను నరబలి ప్రస్తావన కనిపిస్తుంది. ఖురాన్లోనూ గ్రీకుల పురాణ గాథల్లోను కూడా నరబలికి సంబంధించిన కథలు కనిపిస్తున్నాయి. వ్యాస మహాభారతంలోని ఉలూపి కుమారుడైన ఐరవుని కథ కూడా నరబలి ప్రాగ్రూపానికి సంకేతంగా కనిపిస్తుంది.[17]

## ఆత్మార్పణ ప్రాగ్రూపం:

ఆత్మబలిదానం ప్రాగ్రూపం ప్రాచీన సంస్కృత సాహిత్యంలోనే కాకుండా జానపద సాహిత్యంలో కూడా కనిపిస్తుంది. మహాభారతంలో బైదుని శిష్యుడైన ఆరుణి అనేవాడు చెరువు కట్టకు అడ్డంగా పడుకోవడం అన్నది కథాంశంలో కనిపిస్తుంది.[18]

రాయలసీమలోని జానపద కథా గేయంలో తెగి పోయిన చెరువు కట్ట నుండి గ్రామాన్ని కాపాడుకోవడం కోసం వడ్డెర కుల స్త్రీ తిమ్మమ్మ ఆత్మ బలిదానం చేస్తుంది. తెలంగాణ ప్రాంతంలో జానపద కథాగేయంలో అక్కమ్మ పొంగుతున్న ఏరును ఆత్మ బలిదానం చేసుకుని ఆపు తుంది. ఇటువంటి కథాంశాలు జానపద కథల్లోనే కాకుండా ఆటవిక తెగల్లోనే కొండరెడ్లు, కోయల కథల్లో కూడా కనిపిస్తున్నాయి.

ఆత్మ బలిదానం అనే ప్రాగ్రూపం ఆధునిక సాహిత్యంలో కూడా కనిపిస్తుంది. కట్టమంచి రామ లింగారెడ్డి ఈ ప్రాగ్రూపానికి కావ్యత్వాన్ని కల్పించాడు. అదే ''ముసలమ్మ మరణం''. రాయలసీమలోని బుక్కరాయ సముద్రం అనే ఊరిలోనే చెరువు కట్ట తెగిపోయి ఊరు మునిగిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. ఊరి ప్రజలు పోలేరమ్మను ప్రార్థిస్తే బసిరెడ్డి కోడలు ముసలమ్మను బలి ఇవ్వమని కోరుతుంది. దేవత కోరిక మేరకు ముసలమ్మ ఆత్మార్పణ చేసుకుంటుంది.

## మాతృభావన ప్రాగ్రూపం :

దాదాపుగా ప్రపంచంలోనే అన్ని జాతులను మాతృ భావన ప్రాచీనమైన ప్రాగ్రూపంగా ఉంది. తమకు ఆశ్చర్యాన్ని కల్పించేవి, జీవించడానికి ఆధారంగా ఉండేవి అయిన అడవులు, నదులు, భూమి, గోవులు, పంటలు వంటి వాటిని మానవుడు తల్లికి ప్రతిరూపాలుగా, ఆరాధ్య మూర్తిగా, దేవతగా భావించాడు.[19]

భారతీయ స్వాతంత్రోద్యమానికి ఊతమిచ్చిన బంకించంద్ర చటర్జీ వందేమాతర గీతం మాతృ రూప ప్రాగ్రూపమే. అలాగే తెలుగు తల్లి, ఆంధ్ర మాత, భరతమాత వంటి మాటలన్నీ మాతృ రూప ప్రాగ్రూపాలే.

'అడవి తల్లికి దండాలు
మా తల్లి అడవికి దండాలు' వంటి గిరిజన గీతాలు,

'గోదారమ్మ తల్లి' వంటి మాటలు గమనిస్తే ఈ ప్రాగ్రూపం ఎంత బలీయమైందో అర్థం అవుతుంది.

"నలుబది కోట్లకు మించిన - సంతానం కన్నతల్లి

నీ చల్లని దీవెనలో - పురోగమిస్తామమ్మా" - అన్న సోమ సుందర్ 'మాతృ దాస్య విమోచన'లో మాతృ రూప ప్రాగ్రూపమే కనిపిస్తుంది.

## స్త్రీత్వ, పురుషత్వాలు - ఆధార అధేయాలు:

ప్రాగ్రూపాలలో అనిమా, అనిమస్ లు కూడా ముఖ్య మైనవి. యూంగ్ పురుషునిలో ఉన్న స్త్రీ లక్షణాలను అనిమా అని, స్త్రీలో ఉండే పురుష లక్షణాలను అనిమస్ అని అన్నాడు. హిందూ పురాణాలలో కూడా ఈ అనిమా, అనిమస్ కనిపిస్తున్నాయి. శతరూప అనే శక్తి బ్రహ్మ మానసం నుండి స్త్రీ, పురుష రూపాలలో పుట్టింది. బ్రహ్మ పురాణంలో బ్రహ్మదేవుడు తన దక్షిణాంగం నుండి పురుషుని, వామాంగం నుండి స్త్రీని సృష్టించాడు. బైబిల్ లో కూడా ఆదాము పక్కటెముక నుండి ఈవ్ ను దేవుడు సృష్టించాడు.[20]

విశ్వనాథ సత్యనారాయణ రాసిన 'తెరచి రాజు' నవలలో వాసంతి, సారధి పాత్రలు అనిమస్, అనిమా లకు ప్రతిరూపాలు. మోహిని రుక్మాంగద నాటకంలో పాత్రధారులుగా నటించిన వాసంతి, సారథులు ఆలిం గనం చేసుకున్నప్పుడు అర్ధనారీశ్వర రూపంగా కనిపిస్తారు. శ్రీ శివా శివ శక్త్యైక్య రూపిణీ లలితాంబికా అనడం కూడా అనిమా అనిమస్ ప్రాగ్రూపమే.

## ఆత్మ సనాతనత్వం:

యూంగ్ ప్రతిపాదించిన ప్రాగ్రూపాలలో ఆత్మ సనాతన తత్వం ఒకటి. భారతీయుల్లో శరీరం నశించినా ఆత్మ నశించదనే విశ్వాసం ఉంది. ఆత్మ ఒక దేహాన్ని విడిచి మరొక దేహాన్ని ఆశ్రయిస్తుందని దానిని పునర్జన్మ అని విశ్వసిస్తారు.

'వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరో-పరాణి ।
తథా శరీరాణి విహాయ జీర్ణా న్యన్యాని సంయాతి నవాని దేహీ ॥'

(భగవద్గీత-అధ్యాయం 2, శ్లోకం 22)

అనే శ్లోకం ఈ ప్రాగ్రూపాన్ని వివరిస్తున్నది.

విశ్వనాథ సత్యనారాయణ 'పునర్జన్మ', 'భ్రమరవాసిని' నవలల్లో పునర్జన్మ ప్రాగ్రూపం కనిపిస్తుంది. పునర్జన్మ నవలలో జానకి రెండు జన్మల వృత్తాంతం ఉంది. భ్రమరవాసిని నవలలో మొదటి జన్మలో భర్త ప్రేమను, అనురాగాన్ని పొందలేకపోయినా నీల తరువాతి జన్మలో అమృత ప్రభగా పుట్టి భర్త ప్రేమకు పాత్రమవుతుంది.

## ఆధునిక సాహిత్యంలో పురాణ ప్రతీకలు:

అధర్మం పెరిగిపోయినప్పుడు పాపులను అంత మొందించడానికి భగవంతుడు అవతరిస్తాడని ప్రళయాన్ని సృష్టిస్తాడని తర్వాత పునః సృష్టి చేస్తాడనే విశ్వాసం ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తుంది. అభ్యుదయ కవి శ్రీశ్రీ తన కవితా ఖండిక 'అవతారం' లో

'కనకదుర్గా చండ సింహం జూలు దులిపీ, ఆవులించింది
ఇంద్ర దేవుని మదపుటేనుగు ఘీంకరిస్తూ, సవాల్ చేసింది
నందికేశుడు రంకెలేస్తూ గంగడోలును కదిపి గంతేడు'

అంటూ కనకదుర్గ వాహనమైన సింహం, ఇంద్ర దేవుని వాహనం ఐరావతం కూడా రాక్షస శక్తులను ఎదుర్కొంటా యని పురాణ ప్రతీకలతో సూచించాడు. లయకారుడైన శివుని వాహనం నంది గంగ డోలును కదిపి గంతు లేయడంతో ప్రళయం పరిసమాప్తమవుతుంది.

అలాగే,

'పుడమి తల్లికి పురిటి నొప్పులు
కొత్త సృష్టిని స్ఫురింపించాయి.'

అంటూ నూతన సృష్టి మరో ప్రపంచానికి నాంది పలుకుతుందని సూచించాడు.

దాశరథి 'అగ్నిధార' కవితలో

"దానవుల అంతమొందింప నేను గూడ
రామకృష్ణావతార ధారణము సేతు" - అంటూ హెచ్చరించడం కనిపిస్తుంది.

నారపరెడ్డి 'మన రామాయణం' అనే గేయంలో రామా యణ కథను పీడితులు, పాలకులకు వ్యతిరేకంగా జరిపే పోరాటంగా చిత్రించాడు.

'ఇరవై చేతులు తెగగొట్టండి
పది శిరస్సుల తెగ నరకండి
అసురుడు చావక తప్పదు
నరునకు చావన్నది లేదెప్పుడు'

- అనడంలో కూడా సృష్టి, అసుర సంహారం వంటి ప్రాగ్రూప అంశాలు కనిపిస్తాయి.

అభ్యుదయ కవులు పౌరాణికాంశాలను ఆధునిక కాలంలో జరిగే సంఘర్షణలకు, సమరాలకు ప్రతీకలుగా మలుచుకున్నారు. నిరంకుశులైన నైజాం ప్రభువు లాంటి వారిని, జమీందారులను, పాళెయగాళ్లను కీచకులుగా, మారీచులుగా, హిరణ్యకశిపులుగా, భస్మాసురులుగా, రావణాసురులుగా, కబంధులుగా వర్ణించారు. విప్లవ వీరులను అభిమన్యులుగా, పరశురాములుగా, అర్జును లుగా, ప్రళయరుద్రులుగాను, విప్లవ వనితలను ప్రళయ కాళికలుగా అభివర్ణించారు.

అభ్యుదయ కవిత్వం పైనే కాకుండా ప్రణయకవిత్వం మీద కూడా పౌరాణికాంశాల ప్రభావం స్పష్టంగానే ప్రస రించింది.

శిష్టా తన 'విష్ణు ధనువు' లో

"కృష్ణుడు లేని యర్జునుని రథము విధి నా జీవిత మెటకో యీడ్చుచున్నది గదే ప్రియా" అంటాడు.

"నా రక్తనాళం లో పసరెక్కి పేరుకొన్నది విపరీత వైతరణి" అనే గేయంలో నరక లోకం వైతరణీ నది ధ్వనిస్తున్నాయి.

### నవలా సాహిత్యం:

కవిత్వంలోనే కాకుండా నవలా సాహిత్యంలో కూడా ఇటువంటి ప్రాగ్రూపాలు కనిపిస్తున్నాయి. మాలపల్లి నవల కథానిర్మాణంలో మహాభారత కథా సూత్రం దాగి ఉంది. రామదాసు, వెంకట దాసు, సంగదాసులు ధర్మ రాజు, భీముడు, అర్జునులకు ప్రతీకలు. సంగదాసు మరణానికి ముందు బుచ్చయ్య ఉపదేశాన్ని పొందడం, సంఘర్షణ లోకి వెళ్లడం గీతోపదేశానికి అనుకరణ.

### ప్రాగ్రూప విమర్శ ప్రయోజనం:

ప్రపంచవ్యాప్తంగా ఉన్న విభిన్న సంస్కృతుల ప్రతినిధిగా వెలువడిన సాహిత్యాలు భాష రూపంలో వైవిధ్యంతో కనిపిస్తాయి. కానీ అన్ని సాహిత్యాలకు అంతః సూత్రం మాత్రం ఒకటే అని ప్రాగ్రూప విమర్శ వల్ల అర్థమవుతుంది.

సమిష్టి అచేతన వల్ల రచయిత తో పాటు పాఠకుడు స్పందించడం జరుగుతుందని ఈ విమర్శ వల్ల గుర్తించ వచ్చు. అయితే ప్రాగ్రూప విమర్శ శిల్ప శైలీ రీతుల్ని, సాహితీ విలువల్ని గుర్తించడానికి ఉపకరించదు. పాఠకుల సాహిత్యానుభూతులకు కారణాలను విచారిస్తుంది.

వివిధ భాషా సాహిత్యాలలో తులనాత్మక పరిశీలనకు ప్రాగ్రూప విమర్శ దోహదం చేస్తుంది. ప్రాంతాలు, మతాలు, భాషలు వేరైనప్పటికీ మానవుల సమిష్టి అచేతన లోని ప్రాగ్రూపాలు ఒక్కటే అనే విషయాన్ని ఈ విమర్శ నిరూపిస్తున్నది.

ఈ విమర్శ వల్ల పారంపర్యంగా మానవజాతి సాంస్కృ తిక లక్షణాలను, ఆచార సంప్రదాయాలను స్పష్టంగా గుర్తించడానికి వీలవుతున్నది.

### సూచికలు :

1. The Archetypes and the Collective Unconscious - Jung, C.G. (1969). Princeton University Press.
2. The Archetypes and the Collective Unconscious, in the Collected Works of Jung, C.G. (1959), Volume 9 (Part 1).
3. The Psychology of Dementia Praecox - Jung, C.G.
4. The Golden Bough: A Study in Magic and Religion - Frazer, James George (1890).
5. The Tribal Culture of India, Vidyarthi, L.P. & Rai, B.K. (1977).

6. The Holy Bible, Old Testament, Genesis Chapters 6-9.
7. Timeless Tales of Gods and Heroes - Hamilton, Edith (1942).
8. విష్ణు పురాణం, భాగం 1, అధ్యాయము15.
9. ఋగ్వేదం మండలము 1.89, 1.72, ఋగ్వేదం 1.32.
10. The Library of Greek Mythology - Apollodorus, Book 2.
11. Achilleid - Statius - 1st century AD.
12. The Holy Bible, Matthew 2:16-18, బైబిల్.
13. భాగవత పురాణం, స్కందం 10, The Holy Bible, Revelation 13:1-10.
14. బ్రాహ్మణ గ్రంథాలు-శ్రాద్ధ విభాగాలు, The Egyptian Book of the Dead.
15. మహాభారతం-ఔషధి పరిచ్ఛేదం (బృహస్పతి, ఇంద్రుని కథ), మార్కండేయ పురాణం- కార్తవీర్యార్జునుడు, జమదగ్ని కథ.
16. సాంస్కృతిక శిఖరం-నారాయణబాబు.
17. శతపథ బ్రాహ్మణం-నరబలికి సంబంధిత యజ్ఞ కథలు, మహాభారతం-శాంతిపర్వం (శునశ్శేపుని కథ), Quran - Surah As-Saffat 37:102-107 (ఇబ్రహీమ్ కుమారుడి కథ).
18. చాందోగ్య ఉపనిషత్, అధ్యాయము 1.10.
19. ఆనందమఠ-బంకిమ్ చంద్ర చటర్జీ, గిరిజన గీతాలు-ఋత్విక్ సంఘాల సంకలనం.
20. బ్రహ్మపురాణం, బైబిల్ - పాత నిబంధన (Genesis 2:21-22).

★★★

BHAVAVEENA
Vol. 22, Issue. 05, May 2025

భావవీణ

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# శ్రీ నాద బ్రహ్మానంద నారాయణకవి శతకం - పరిశీలన

- డా॥. టి. వెంకటస్వామి, సహాయ ఆచార్యులు, ప్రచురణల శాఖ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

**ఉపోద్ఘాతం :**

కర్ణాటకలో కోలారు జిల్లాలోని కైవార శ్రీక్షేత్రము సంతసాధకులైన సద్గురు శ్రీ యోగినారేయణ తాతయ్య గారి కార్యక్షేత్రమగుటచే పావనంబైన పుణ్యభూమి: క్రీ.శ.1726 నుంచి క్రీ.శ.1836 దాకా నూటపది సంవత్సరాల దీర్ఘాయుష్యుతో జీవనలీల కొనసాగించిన ఈ కారణపురుషుడు వ్రాసిన కాలజ్ఞాన గ్రంథము లోకవిఖ్యాతమైయుండును. వీరు వ్రాసిన తత్వకీర్తనలు, శ్రీకృష్ణచరిత తత్వామృతయోగసారము, శతకాది గ్రంథాలలో అధ్యాత్మిక బోధలు మాత్రమే గాక నిత్య జీవితాలను చక్కదిద్దునట్టి పెక్కు నీతిబోధలు నిండి ఉన్నాయి. వేదాంతసారములు, భగవద్గీత, యోగ విచారము, పురాణసంగతులు, ఉపనిషత్తులు-మొదలుగా భారతీయ సాంస్కృతిక శ్రేష్ఠతను చాటిచెప్పే అధ్యాత్మిక సాహిత్యాన్ని తెనుగులో రచియించుటయే కాక, పద్దెనెనిమిది కన్నడ కీర్తనలు కూడ రచియించిన వర కవీశ్వరుడీ తాతయ్య.

సన్యాసియైననూ సామాన్యునివలె జాలిగుండె కలిగిన శ్రీయతీంద్రులవారు, తాము జీవించిన రోజుల్లో సాటి మానవ సోదరుల సుఖదుఃఖాలను పంచుకొని అబాల వృద్ధుల హృదయాలలో "తాతయ్య"గా ప్రసిద్ధిచెందారు. ఆంధ్ర గాజుల బలిజ కులంలో పుట్టి, గాజుల వ్యాపార వృత్తితో కర్మనిష్ఠుడై ఆయుష్యార్ధము దాకా గృహస్థాశ్రమము పాటించారు. అయినా "పద్మపత్రమివాంభసా" అనేట్లు సంసార సాగరంలో ఆయన చిక్కుబడ లేదు. దైవసంకల్ప రీత్యా గృహత్యాగము చేసి, ఇష్టదైవమైన శ్రీఅమరనారేయణ శ్రీవారు గోపాలబాలకుని రూపంలో వేంచేసి, ఆత్మసాక్షాత్కారానికి అవసరమైన సాధనమార్గాన్ని ఉపదేశించి అష్టాక్షరి దీక్షబూనారు. అష్టాక్షరిని జపించుచు యోగనరసింహవనమునందున్న గుహలో ఉగ్రత పమాచరించగా వీరికి సిద్ధి లభించింది. సక్రమంగా అష్టాంగయోగము, త్రికాలజ్ఞానము, ఇచ్ఛామరణ రహస్యము, ప్రవేశ విద్య మొదలుగాగల పరకాయ యోగవిభూతులన్నీ కరతలామలకములయ్యాయి. దీనితో పూర్వాశ్రమంలో "నారణప్ప"గా వుండిన ఈ మహనీయుడు "నారేయణయోగి" అయ్యారు. దైవానుగ్రహం వల్ల తాతయ్యగారు బ్రహ్మజ్ఞానియగుటయే కాక వరకవియై తెనుగు-కన్నడ ఉభయభాషలయందున్నూ అధ్యాత్మబోధలను కీర్తన పద్యాలు వ్రాశారు. నూటపది సంవత్సరాల సార్థక జీవితాన్ని కొనసాగించిన తాతయ్య క్రీస్తాబ్దము 1836లో దేహత్యాగము చేయువారై సమాధి యోగ బృందావనంలో ప్రవేశించారు. శ్రీసద్గురు నారేయణ యోగి తాతయ్యగారు వ్రాసిన "నాదబ్రహ్మానంద నారేయణ కవి శతకము" అను యీ పద్యగ్రంథాన్ని పరిశీలించటమే ప్రస్తుత నా ఈ వ్యాసోద్దేశము.

నాద బ్రహ్మానంద నారాయణ కవి శతకంలో సుమారు 232 పద్యాలున్నాయి. సమాజంలో జరిగే మంచి చెడ్డల్ని గమనించిన తాతగారు వీటన్నింటిపై తనదైన రీతిలో పద్యాల్ని రచించారు. ముఖ్యంగా ఆ రోజుల్లో కులమత సంబంధమైన, పోట్లాటలు ఎక్కువగా ఉండేవి. అలాగే ఆనాటి సమాజంలో కనిపిస్తున్న అనైతిక వ్యవహారాలు యోగసాధన, మతవ్యవస్థ, కపట యోగులు, బుద్ధిహీనులైన బిడ్డలు, లోకంతీరు, స్థిత ప్రజ్ఞత్వం, ప్రజల వ్యసనాలు, లోభులు, నిజమైన భక్తి, ఉత్తమస్త్రీలక్షణాలు మొదలైన విషయాలను ఆధారంగా చేసుకొని శతక పద్యాలను తాతగారు రచించారు. తాత పుట్టినప్పటినుండి సుమారు యాభై సంవత్సరాలు సమాజంలో ఒకడిగా మెలిగి, సమాజంలోని సకల వ్యవహారాల్ని చాలా నిశితంగా పరిశీలించడం వల్ల వాటిలోని మంచి చెడ్డల్ని క్షుణ్ణంగా అర్థంచేసుకొన్నారు. అందువల్లనే తాను రచించిన పద్యాలు ప్రజలకు చేరువై వారిలో పరివర్తనను తెస్తాయనే ఉద్దేశంతో, అతి సరళ గ్రామీణ వ్యవహారిక భాషలో తాతయ్య నాద బ్రహ్మానంద నారాయణ కవి శతకాన్ని రచించారు. ఒకవైపు సమాజంలో పరివర్తనను తేవడానికి

ప్రయత్నిస్తూ, మరోవైపు వారు ఆధ్యాత్మికంగా ఎదగడానికి ఆధ్యాత్మిక యోగసంబంధమైన పద్యాలను కూడా తాత రచించారు. ఈ 232 పద్యాలను క్షుణ్ణంగా పరిశీలించినట్ల యితే తాతగారి కాలంనాటి సమాజం యొక్క పూర్తి చిత్రం మనకళ్ళముందు మెదులుతుంది. నిజమైన యోగికి ఇష్టుడు భగవంతుడు ఒక్కడే. కానీ సమాజం పట్ల అతనికి తెలియని సంబంధంకూడా ఉంటుంది. అందువల్లనే సమాజాన్ని ఉద్ధరించడం కూడా తన కర్తవ్యంలో ముఖ్యమైనదని గ్రహించడం వల్లనే యోగులు ప్రజలకు తెలియని సత్యాల్ని వాళ్ళకు తెలియజేస్తుంటారు. సత్యసాధనకోసం ధర్మకార్యాచరణ వైపు ప్రజల్ని ఆసక్తుల్ని జేసి మోక్షమార్గం రహస్యాలను వాళ్ళకు తెలియజేస్తుం టారు. ఈ విధమైన జీవితాన్ని గడిపినప్పుడే యోగి జీవితా నికి మన్నన లభిస్తుంది. ఇలాంటి జీవితాన్ని గడపడం వల్లనే తాతయ్య నేటికీ అందరిచే స్మరింపబడుతూ పూజలందుకొంటున్నారు.

### శ్రీనాదబ్రహ్మానంద నారాయణకవి శతకం :

"కరణము కంటైతె కాపులందరి చరచు
ఇంతి చెడ్డదైతె యిల్లు చరచు
కులహీన కుచితుండు కులమెల్ల చెరచురా
నాద బ్రహ్మానంద నారేయణ కవి"

(నా. బ్ర. నా. శ -2)

వెనుకటి రోజుల్లో గ్రామాధిపత్యం కరణాల చేతుల్లో ఉండేది. కరణం పగబడితే కాపులందరినీ నాశనం చేసే వాడు. అదేవిధంగా ఇల్లాలు చెడ్డదైతే ఆ ఇంటి నంతటినీ నాశనం చేస్తుంది. ఎలాగంటే ఒక కులంలో కుచ్చితుడైన వాడుంటే ఆ కులాన్నంతటినీ నాశనం జేస్తాడు. వెనుకటి సమాజంలో పై విషయాలు సర్వసామాన్యంగా కని పించేవి. కానీ వాటి దుష్పరిణామాల వల్ల ఎందరో కష్టా లను అనుభవించే వారు. వాటిని గమనించిన తాతయ్యా పై పద్యంలో చెప్పారు.

"మగవారు వక కులము మగువలు వక కులము
వెదకి చూచిన వ్యారెకులము లేదు
శ్రిష్టీశ్వరుడు యిన్ని చిక్కులు జేశరా
నాద బ్రహ్మానంద నారేయణ కవి"

(నా.బ్ర. నా. శ -6)

అనాది నుండి కులాల పేరిట మతాల పేరిట ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. ఎంతోమంది ధన మాన ప్రాణాల్ని కోల్పోతూనే ఉన్నారు. సమాజ శ్రేయస్సుకు ఇలాంటి ఘర్షణలు గొడ్డలి పెట్టులాంటివి. అందుకే తాతయ్య చాలా సున్నితంగా ఆడ, మగ అనే రెండు కులాలు తప్ప వేరే కులాలేవీ లేవని పై విధంగా అంటారు.

"కర్పూర పరిమళం ఉప్పుకలిసిన చెడును
నారికేళము చెరచు నానబీయము
సజ్జనుడు దుర్జనుని సహవాసమున చెడునయా
నాద బ్రహ్మానంద నారేయణ కవి."

(నా. బ్ర. నా. శ -13)

సహజంగా మనలో మంచి ఉన్నప్పటికీ కొన్నిసార్లు చెడు సహవాసం వల్ల మంచికికూడా చెడ్డ పేరు వస్తుంది. నిప్పు నిప్పైనప్పటికీ ఇనుముతో చేరడం వల్ల దానికి సమ్మెట దెబ్బలు తప్పవు కదా! కాబట్టి మంచికి మారు రూపాలైనటువంటివి చెడు స్వభావంగల వాటితోచేరి వాటి సహజగుణాన్ని ఏవిధంగా కోల్పోతాయో తాతయ్య పై పద్యంలో వివరించారు.

"ఓంకార ప్రణవంబు వైభవంబెరుగక
వాదించువాడు వైరాగ్యుడగునె
మొదలు విడచి గోడ తుద బెట్ట నిలచునా
నాద బ్రహ్మానంద నారేయణ కవి"

(నా. బ్ర.నా.శ -19)

యోగి కాదలచినటువంటివాడు ఓంకార నాద రహస్యా లను తెలుసుకొని ఆధ్యాత్మిక చింతనవైపు దృష్టిసారించాలి. వాడికి ఓంకారం పునాది లాంటిది. ఓంకారరహస్యాలు తెలుసుకోక యోగి కావాలనుకొంటే అది పునాది లేని గోడలా ఉంటుంది. ఈ విషయాన్ని తాతయ్యగారు పై పద్యం ద్వారా తెలియజేశారు.

"ఆరు మతముల వారు అగడమైపోయిరి
మతమూల మెరగని మర్మి లేడెవడు
మతమూల మెరిగితే మహాత్ముడాయరా
నాద బ్రహ్మానంద నారేయణ కవి."

(నా. బ్ర.నా.శ-41)

తాతయ్యగారి కాలంలో ఎక్కవ ప్రచారంలో ఉన్నటు వంటి ఆరుమతాల వారు అగుడైపోయారట ఎందుకంటే వీరిలో ఎవరికీ వారి మతమూలము తెలియక పోవడంవల్ల ప్రజలు చిన్న చూపు చూడటం మొదలు పెట్టారట. కాబట్టి ఎవరైనా వారిమతానికి సంబంధించిన మూలం తెలిసి ఉంటే అతడే మహాత్ముడని తాతయ్య పై పద్యంలో తెలియజేశాడు.

"గూబకాకుల క్యాల వైరవర్గము కలిగె
పగులు రాకూడదు రాత్రివ్యాళ
స్థానబలిమేకాని, తనబలిమి లేదురా
నాద బ్రహ్మానంద నారేయణ కవి" (నా.బ్ర.నా.శ.50)

సమయం, సందర్భం, అదృష్టం, స్థానబలం మనిషి బలాబలాల్ని నిర్ణయిస్తాయి. ఇవి అనుకూలించక పోతే మనిషి ఎందుకూ కొరగాడు. గుడ్ల గూబలకు పగటిపూట కళ్ళుకనిపించవు అందువల్లనే వీటిని కాకులు వెంబడించి పొడుస్తుంటాయి. రాత్రిపూట కాకుల్ని గుడ్లగూబలు తరిమిపొడుస్తాయి. సమయాసమయాలు మనుషుల బలాబలాల్ని నిర్ణయిస్తాయని పై పద్యంలో చెప్పారు.

"బుద్ధిహీనంబైన బిడ్డలు రుణస్తులు
వుండి యుండక పోయినా వగపులేదు
పాసిపోయిన కూడు పారవేసినయట్లు
నాద బ్రహ్మానంద నారేయణ కవి." (నా.బ్ర.నా.శ.69)

తండ్రి తరువాత బిడ్డలు తండ్రి పేరును నిలబెట్టాలి. అయితే తెలివితేటలు లేని ఎప్పుడూ అప్పులు చేసే బిడ్డలు పాసిపోయిన కూడుతో సరిసమానమని తాతయ్య అభిప్రాయం.

"తల్లి తండ్రి రుణము తగతీర్చ వచ్చును
గురువు రుణము తీరదెన్నటికిని
గురువు రుణము తీర్చె శిష్యుడు లేడురా
నాద బ్రహ్మానంద నారేయణ కవి." (నా. బ్ర.నా. శ-70)

జ్ఞాన జ్యోతిని మనలో వెలిగించి పరమాత్మను దర్శింప జేసే మహత్తరమైన శక్తి గురవుకు ఉంటుంది. అలాంటి గురువు ఋణాన్ని తీర్చేటటువంటి శిష్యుడు ఇంతవరకూ పుట్టలేదని, గురువు ఋణం, తల్లితండ్రుల ఋణం కంటే ఎక్కువ విలువ కలిగి ఉంటుందని తాతయ్య పై పద్యంలో చక్కగా తెలియజేశారు.

"కలిమి కలిగిన వాడు కులమునకు మిండడు
కలిమిలేని వాడు కులముదిగుడు
యెల్ల కాలము కలిమి అదియాల వుండురా
నాద బ్రహ్మానంద నారేయణ కవి." (నా.బ్ర.నా.శ. 83)

సమాజంలో డబ్బున్న వాడికే ప్రజలు హారతులు పడుతారు. వాడు నీచుడైనా సమాజం గౌరవిస్తుంది. అయితే మంచివాడైనప్పటికీ కలిమి లేకపోతే అతన్ని ఎవ్వరూ గౌరవించరు. కాని కలిమి కలకాలం ఉండదని, అదిపోయినవెంటనే నీచుడైన ధనవంతుని సమాజం తిరస్కార భావంతో చూడగలదని పై పద్యంలో తాతయ్య తెలియజేశారు.

"ప్రత్యక్ష దైవాలు సూర్యచంద్రులు
భువికి వారికేల వచ్చె గ్రహణబాధ
వనజ సంభవుడైన వచ్చేది తప్పునా
నాద బ్రహ్మానంద నారేయణ కవి." (నా.బ్ర.నా.శ -130)

కష్టసుఖాలు తప్పని సరిగా అందరికీ ఉంటాయి. ప్రత్యక్షదైవాలనయిన సూర్యచంద్రులకు కూడా గ్రహణ బాధ తప్పడం లేదు. ఇక సామాన్య మానవుడు కష్టాల బారినుండి ఎలా తప్పించుకోగలడు.

"కదళి పర్ణము మీద ముండ్ల కంపబడిన
పర్ణము చెడిపోవు ముండ్లకంప చెడదు
దుర్జనుని సహవాసమున సజ్జనుడు చడునురా
నాద బ్రహ్మానంద నారేయణ కవి." (నా.బ్ర.నా.శ-184)

ఆకుమీద ముల్లు పడినా ముల్లు మీద ఆకు పడినా ఆకుకే నష్టం. ముల్లు అలానే ఉంటుంది. దుష్టుడు సజ్జనునితో సహవాసం చేసినా సజ్జనుడు దుష్టునితో సహవాసం చేసినా సజ్జనుడు చెడిపోవడం తప్పనిసరి. దుష్టుడు అరటి ఆకును చింపిన ముల్లులా అలానే ఉం టాడని భావం.

"బలహీనమైనపుడు బంధుబళగము లేదు
సతిసుతాదులు రోసి విడతురపుడు
స్నేహ సంబంధులు చంత చారరు సుమీ
నాద బ్రహ్మానంద నారేయణ కవి." (నా. బ్ర.నా. శ- 188)

తిరుగలి తిరుగతూ ఉంటే రాజ్యమంతా చుట్టాలే. అది కాస్త తిరగడం ఆగిపోతే బంధు బలగం, సతీసుతులు,

స్నేహితులు అందరూ వదలిపెడుతారని పై పద్యంలో తెలియజేశారు.

"కన్నులందే వచ్చు కడలేని ఖర్మము
కన్నులందే వచ్చు పరమ పదము
ఈకీలు తెలిసితే విక్రమ యోగిరా
నాద బ్రహ్మానంద నారేయణ కవి." (నా. బ్ర.నా.శ- 192)

కళ్ళు కడలేని కర్మాన్ని కలగజేస్తాయి. కళ్ళద్వారానే కామక్రోధాలు ఈర్ష్యాద్వేషాలు పుట్టి పాపాలను ఆచరించి ఎడతెగనికర్మను చేకూర్చి పెడుతాయి. అయితే అవే కళ్ళు పవిత్ర భావనల్ని కలిగి ఉన్నట్లయితే పరమపదాల్ని కూడా చేకూర్చి పెట్టగలవు. ఈ రహస్యాన్ని తెలుసుకొన్నటు వంటి వాడే నిజమైన యోగి అని పై పద్యంలో తెలియ జేయడం జరిగింది.

"అల్పభోగంబులు అవనిలో ప్రఖ్యాతి
మర్మమెరుగని మంకు మానవులకు
అందువల్ల ముక్తి అరకాణి లేదయా
నాద బ్రహ్మానంద నారేయణ కవి." (నా. బ్ర.నా.శ- 199)

అశాశ్వతం అయిన అల్పభోగాలు ప్రపంచంలో ప్రఖ్యాతి వహిస్తాయి. ఇదే శాశ్వతమనే భ్రమలో మనుషులు జీవిస్తారు. అయితే ఇలాంటి అల్పభోగాలు ముక్తిమార్గంలో పయనించడానికి ఏమాత్రం సహకరించవని పై పద్యంలో తాతయ్య తెలియజేశారు.

"కవులు మేమనుచు కడు విర్రవీగుదురు
ఆత్మయెరుగని వట్టి కవన మ్యాల
స్వల్పులు యీరీతి పొక్కుచున్నారయా
నాద బ్రహ్మానంద నారేయణ కవి." (నా. బ్ర. నా. శ - 228)

ఆత్మజ్ఞానం లేనటువంటిది సహకరించనటువంటిది అయిన విద్య ఎంతగా ఉన్నప్పటికీ అది నిష్ప్రయోజనమే అవుతుంది. కవి అయినటువంటి వాడు తన కవితా ప్రతిభతో విర్రవీగుతుంటాడు. అతని కవితలో ఆత్మ జ్ఞానం పెరుగుదలకు సహకరించే విషయాలు ఏమీ ఉండవు అయినప్పటికీ కవి అయినటువంటివాడు గొప్ప వాడనే అహంకార పూరితుడై ఉంటాడు.

"అనుదినమును యాత్మార్చన
అనుదినమును అరటిపండ్లు
అన్నము ఆజ్యము భక్షించి మూడు పాళ్ళును
సమాధికి నిలుపవలయు సాహసపరుడై
నాద బ్రహ్మానంద నారేయణ కవి" (నా. బ్ర. నా. శ - 232)

ఇచ్ఛా మరణాన్ని కోరుకొనే యోగి ఆత్మార్చన చేసుకొంటూ, ప్రతిరోజూ అన్నము, అరటిపండ్లు, ఆజ్యాలను భక్షిస్తూ, సమాధికావడానికి సాహసం చేయాలని తాతగారు తెలియజేశారు.

**ముగింపు :**

శ్రీ నారాయణయోగివారు వ్రాసిన తెలుగు శతకాలలో "శ్రీ నాదబ్రహ్మానంద నారేయణకవి శతకము" ముందు వరుసలో నిలిచే రచన. నారేయణతాతగారు వారి జీవితంలో అనుభవించిన అనుభవసారాన్నంతా ఈ శతక పద్యాలలో సామాన్యప్రజలకు బోధపడేలా చెప్పటం జరిగింది. సామాన్య ప్రజలలో మార్పు తీసుకురావాలని, వారిని చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలని, వారి జీవితాలలో వెలుగును నింపాలని కోరుకుంటూ ఈ శతక పద్యాలను శ్రీనారేయణతాతగారు రాశారని చెప్పవచ్చు.

**ఆధార గ్రంథాలు :**

1) శంకరనారాయణరాజు, ఆర్. "కర్ణాటకాంధ్ర సాహిత్య చరిత్ర" (ద్వితీయ ముద్రణ), కుప్పం: ద్రావిడ విశ్వవిద్యాలయం, 2007.
2) శ్రీ నారాయణ యతీంద్ర, "కాలజ్ఞానము" కైవారం: శ్రీయోగి నారేయణ యతీంద్ర ఆశ్రమ ట్రస్టు.
3) సద్గురు యోగి నారేయణతాతయ్య, "నాదబ్రహ్మానంద నారేయణకవి శతకము" (మూలం) (వ్యాఖ్యాత: కైపు లక్ష్మీనరసింహశాస్త్రి), 2008.

★★★

# భావచిత్ర తత్త్వ వివేచన : చిత్రదీపాలు

– డా॥. జి. శ్రీనివాసరావు, అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, తారా ప్రభుత్వ కళాశాల (స్వ), సంగారెడ్డి.

## పరిచయం :

నేటి ఆధునిక కవిత్వ అభివ్యక్తులలో భావ చిత్రాలు ప్రముఖంగా పేర్కొనదగినవి. అనునిత్యం ఉదయించే సూర్యుడిలా నూతన కవిత్వపు కాంతలను వెదజల్లే ఎన్. గోపి గారు తన అంతరాంతరాళాలలో పొందిన గాఢానుభూతిని అభివ్యక్తి సాంద్రతతో సహృదయుల పాఠకుల ముందు తనను తాను ఆవిష్కరించుకొంటూనే ఉంటారు. వీరు 1989లో వెలువరించిన కవితా సంపుటి "చిత్రదీపాలు" దీనిలో 34 కవితలు ఉన్నాయి.

## వివరణ :

చిత్రదీపాలు కవితా సంపుటిలో అభివ్యక్తి పరిణితి చెందినది. ప్రతీకలు, భావచిత్రాలు వంటివి సమపాళ్ళలో ప్రయోగింపబడ్డాయి. ఈ వ్యాసంలో భావచిత్రాల తత్త్వ వివేచన చేసి గోపిగారు చిత్రదీపాలలో భావచిత్రాలను ఎంత సౌందర్యాత్మకంగా ప్రయోగించారో తెలియ జేయడం ముఖ్య ఉద్దేశం.

## నిర్వచనం :

ఇమేజ్‌కి 'ఎజ్రాపౌండ్' ఇచ్చిన నిర్వచనమిది. "An Image is that which presents an intellectual and emotional complex in an instant of time". (రామ నరసింహం, 1982 : 111) అనగా తృటి కాలంలో మేథో ద్వేగాన్ని కలిగించేది భావచిత్రం. అంటే అనుభూతికి, ఆలోచనకు దీనిలో సమప్రాధాన్యం ఉంది. ఈ అను భవం పఠితను స్థలకాలాల నుండి విముక్తం చేసి అలౌకిక ఆనందాన్ని కల్గిస్తుందన్న మాట.

"మూర్తిమత్వం పునాదిగా కలిగి, పోలికల ద్వారా (అంటే ఒక అంశానికి మరొక అంశం చెప్పడం ద్వారా) ఒక అనుభవాన్ని కాని, భావావేశాన్ని కాని తెలియపరిచేదే భావచిత్రం". (సిహెచ్. పద్మజ, 1995 : 2)

కవి అందించిన అనుభవం, పాఠకునికి అందుతూ మూర్తి కట్టించడం ప్రధానంగా కలది 'భావచిత్ర'మని చెప్పవచ్చు.

## భావచిత్ర లక్షణాలు :

1. భావచిత్రానికి ఉండవలసిన ముఖ్య లక్షణం మూర్తి మత్వం. ఈ లక్షణం ద్వారా 'బొమ్మ కట్టడమనే' ప్రక్రియ సమర్థంగా నిర్వహించపబడుతుంది.
2. ఇంద్రియ గుణాలతో కూడి ఉండడం. భావ చిత్రానికి ఉండవలసిన లక్షణం. ఈ లక్షణం వల్ల ఇవి పఠిత జ్ఞానేంద్రియాల ద్వారా హృదయాన్ని తాకి ఒక అనుభూతిని కల్గించగలుగుతాయి.
3. క్లుప్తత, వైవిధ్యం, తీవ్రత, భావోద్వేగం అనేవి కూడా భావచిత్ర లక్షణాలు. క్లుప్తత, వైవిధ్యం, తీవ్రత, భావోద్వేగాల వల్ల కవిత్వానికి సాంద్రత సిద్ధిస్తుంది. ఇటువంటి సాంద్రత ఉత్తమ కవిత్వంలో కనిపించే లక్షణం. వైవిధ్యం కొత్త కొత్త భావచిత్రాల రూప కల్పనకు దారితీస్తుంది. కవి ప్రతిభను తెలియజేసే అంశమిది.
4. పరిచయత్వం అనేది కూడా భావచిత్రపు లక్షణా లలో ఒకటి. జన సామాన్యానికి పరిచయమున్న అంశాలతోనే అసమాన్య భావచిత్రాలను ప్రతిభా వంతుడైన కవి రూపొందిస్తాడు. భావచిత్రాలలో మేథోద్వేగాల సమ్మేళనం ఉంటుంది. కాబట్టి హృదయాన్నే కాకుండా, బుద్ధిని కూడా భావచిత్రం స్పృశిస్తుంది.

## భావచిత్రాలు వర్గీకరణ :

భావచిత్రాలను స్థూలంగా మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి.

1. అలంకారికి భావచిత్రం (Figurative Image)
2. రూపకాత్మక భావచిత్రం (Metaphorical Image)
3. ప్రతీకాత్మక భావచిత్రం (Symbolic Image)

**1. అలంకారిక భావచిత్రం :**

ఒకటికి మించిన అలంకారమూలకమైన భావచిత్రాలు జోడింపబడి ఒక ప్రధాన భావమునకు పుష్టి చేకూర్చితే, అది అలంకారిక భావచిత్రం.

**2. రూపకాత్మక భావచిత్రం :**

"కవిత ఆసాంతం ఒకే భావచిత్రంగా ఉంటుంది. అంటే కవి తాను చెప్పదలచుకొన్న అంశానికి మారుగా సాదృవ్యం ఉన్న మరో అంశాన్ని చూపుతాడు. ఒక అంశం లక్షణాలను మరో అంశంపై ఆరోపించి చెప్పడం జరుగుతుంది. కాబట్టి వీటిని రూపకాత్మక భావచిత్రాలంటున్నాము. ఇటువంటి కవితలలో కవితాంశం స్ఫురించడానికి కీలకాన్ని అందిస్తాడు కవి". (సిహెచ్. పద్మజ, 1995:116)

**3. ప్రతీకాత్మక భావచిత్రం :**

"ప్రతీక లక్షణాలున్నందువల్ల వీటిని ప్రతీకాత్మక భావచిత్రాలు అంటున్నాము. వీటిలో కూడా కవిత ఆసాంతం ఒకే భావచిత్రంగా చిత్రీకరించడం జరుగుతుంది. కీలకం (స్ఫుటంగా) లేని ఈ కవితలకు ధ్వని, వ్యంగం ప్రాణభూతంగా ఉంటాయి". (సిహెచ్. పద్మజ, 1995 : 116)

## భావచిత్రాలు అన్వయభాగం :

### 1. అలంకారిక భావచిత్రాలు (Figurative Image)

ఈ కావ్యంలో అలంకారిక భావచిత్రాలు గల కవితలూ 'ప్రయాణం!', 'కాలం రెక్కల్లో...', 'భారమతి', 'రక్తారోహణ', 'వానజీరలు'.

'ప్రయాణం!' అనే కవితలో ప్రయాణం గురించి కవి చెపుతుంటాడు. మధ్య మధ్య కవిత్వం గురించి స్ఫురింపజేస్తాడు. ప్రయాణం చేస్తున్నప్పుడు కలిగే అనుభవాలను క్రమంగా మూర్తి కట్టిస్తూ పోతాడు కవి. (అవి కవిత్వ సంబంధి అని పాఠకుడు తెలుసుకోవాలి) అలా ఒక్కొక్క అనుభవాన్ని ఒక్కొక్క భావచిత్రంగా మలుస్తాడు కవి. ఆనందాన్ని, విషాదాన్ని రెంటినీ భావచిత్రాల ద్వారానే అభివ్యక్తీకరించడం జరిగింది. అయితే, ఈ కవితలోని భావచిత్రాలు అలంకారమూలకమయినవి. కావున వీటిని ఆలంకారిక భావచిత్రాలు అని చెప్పవచ్చు.

'ప్రయాణమంటే అందుకే నాకాశ!
కిటికీల్లోంచి కవిత్వం వీస్తుంది
పొలిమేరలు దాటగానే
కలలు మేలుకొంటాయి
దూరంగా కొండల్లోంచి
పైటలెగరేస్తూ మేఘాలు చేరువౌతాయి
గుడిసె హొటల్లోంచి
పడుచుదనం ప్రవహిస్తుంది
..............................
అనంతానేక అసంఖ్యాక దృశ్యాలు
కిటికీ ఫ్రేములోనికి ఇమిడిపోతాయి
బస్సంతా కవిత్వమవుతుంది
స్వప్నాలు తూనీగలవుతాయి
..................................
కీచుమంటూ బ్రేకులు అరుస్తాయి
కాలికింద ప్రాణాలు బతకవు
స్వప్నాలు ఈటెల చివర వేలాడతాయి
రోడ్డు మీద ప్రాణ సముద్రాలు నేలపాలవుతాయి
చివరి కళ్ళల్లో కూడా
ఆశ్రయం దొరకని జీవకాంతి
గవ్వల్ని మిగిల్చి రివ్వుమంటుంది
........................................
గుడిసె హొటళ్ళ పడుచుదనం చీరెకు
మృత్యువు అంచు జీరాడుతుంది (ప్రయాణం)

దూరంగా కొండల్లోంచి పైటలెగరేసే మేఘాలు, గుడిసె హొటళ్ళ పడుచుదనం, స్వప్నాల తూనీగలు, ఈటెల చివర వేలాడే స్వప్నాలు, కళ్ళలోని జీవకాంతి మొదలగునవి పాఠక హృదయంపై కనిపించే దృశ్యాలు. ఇవి ఎక్కువకాలం నిలిచి ఉంటాయి.

ఆలంకారిక భావచిత్రాలలోని విశిష్టత ఏమంటే - విస్తారమయిన కాన్వాసు తీసుకొని దానిలోని ఒక్కొక్క సూక్ష్మాంతాన్ని ప్రత్యేకంగా దర్శించడం కనిపిస్తుంది.

### 2. రూపకాత్మక భావచిత్రాలు (Metaphorical Image):

కవిత ఆసాంతం ఒకే భావచిత్రంగా నిలుపుతూ, కవి తాను చెప్పదలచుకున్న అంశానికి గల లక్షణాలను,

సాదృశ్యం ఉన్న మరో అంశానికి ఆరోపించి చెబితే, వాటిని రూపకాత్మక భావచిత్రాలు అంటారు. ఇటువంటి కవితలలో కవితాంశ స్ఫురణ కలగడానికి కవి కీలకాన్ని అందిస్తాడు.

'చిత్రదీపాలు'లో రూపకాత్మక భావచిత్రాలు గల కవితలు 'మా ఊరి చెరువు', 'తొలకరి', 'బిందుఘోష', 'చెమట'.

'మా ఊరి చెరువు' అనే కవితలో కవి 'చెరువు'నే కవితాత్మకంగా చిత్రిస్తుంటాడు. ఒకచోట ఇచ్చిన కీలకాన్ని బట్టి ఆ చెరువు మామూలు చెరువు కాదని అర్థమవుతుంది. ఆ కీలకం 'ఈ చెరువు నా బాల్యం' అనేది. చెరువును చెరువుగా వర్ణించడం తనదైన గొప్ప దర్శనం ఉన్న కవి చేసే పని కాదు. తనదైన విశిష్ట దర్శనం ఉన్న కవి ఆ చెరువులోనే తన జీవితాన్ని, తన జీవితాన్ని ఆలంబనగా చేసికొని ఎల్లమానవుల జీవితాలను, వర్తమానం మూలభిత్తికగా భూత, భవిష్యత్తులను దర్శిస్తాడు. అంటే కవి దర్శనం దేశకాలాతీతమైనది. చెరువులో తన బాల్యాన్నే కాక, తనలాంటి ఎందరో పల్లెటూరి బాలుర ఆనంద మయ బాల్య జీవితాన్ని దర్శించాడు గోపి. నాగరికత పెరుగుతున్న కొలది సహజ ప్రకృతి క్షీణిస్తూ ఉండడం, వయస్సు వస్తున్న కొలది, బాల్యం గతించడాలలోనే చక్కని సామ్యాన్ని దర్శించాడు గోపి.

'ఇక్కడో చెరువుండేది
నా మాట నమ్మండి
ఆ తూమే సాక్ష్యం!
కనిపించే ఆ నల్లగుండు
నీటితల్లి గుండెకాయగా ఉండేది
ఈ రాళ్ళ మీద చెవి ఆనించండి
నీళ్ళను వింటారు
ఆ గుంటలను చూడండి
అశ్రువులు లేని
కపాల కనుకొలకులు కనిపిస్తాయి
దూరాలకు పరుచుకున్న చెరువు శవం మీద
పురుగుల్లా విస్తరిస్తున్న భవనాలు
భరించడం కష్టం
అడుగు ముందుకు సాగదు
ఈ చెరువు నా బాల్యం
ఇది లేకపోతే జీవితం లేదు
....................................
అద్దాల్లో మబ్బుల్ని పట్టుకోడానికి
తల్లకిందులుగా దూకి ఈతలు కొట్టేవాళ్ళం
కాలువ కొంగును పట్టుకొని దూరాలకు లాగి
సతాయించేవాళ్ళం' (మా ఊరి చెరువు)

ఒకనాడు ఆకాశం వంగినదాకా సువిశాలంగా ఉండే అగాథమైన చెరువు నేడు దాన్ని గురించి చెప్పినా నమ్మలేనంతగా, అక్కడ భవనాలు విస్తరించాయని, నేటి ప్రకృతి, సమాజం కూడా అత్యంత నాగరికతను సంత రించుకొని, సహజత్వాన్ని కోల్పోయిందని చెబుతాడు. జీవకళను కోల్పోయిన చెరువులో భవనాలు విస్తరించడాన్ని కవి 'దూరాలకు పరుచుకున్న చెరువు శవం మీద / పురుగుల్లా విస్తరిస్తున్న భవనాలు'గా దర్శించాడు. ఇలా బాల్యాన్ని దర్శించిన కవి ఈ కవితకు శీర్షిక కూడా 'మా ఊరి చెరువు' అని పెట్టాడు.

రూపకాత్మక భావచిత్రాల ప్రత్యేకత ఏమంటే కవి తాను చెప్పదలచుకున్న విషయం ఉపమేయంలో మాత్రమే కాదు, ఉపమానంలో కూడా ఉంటుంది. "కవి చెప్పే విషయమేదైతే ఉందో, దేన్ని వస్తువంటున్నామో అదే అలంకారంగా మారుతుంది. అంటే తత్త్వతః వస్తువు అలంకారాలుగా మారిపోవడమే కవిత్వం. వస్తువు వంద రూపాయల నోటు అయితే దాన్ని మార్చినపుడు మెరిసే వంద రూపాయి నాణాలు అలంకారాలు. కనుక కావ్యంలో వస్తువు, అలంకారాలు అభిన్నములు" (శేషేంద్ర, 1987 : 17)

శరీరం మీది అలంకారాలు, శరీరం వేరుగా ఉన్నట్లుగా ఆధునిక కవిత్వంలో ఉపమేయ, ఉపమానాలు వేర్వేరుగా ఉండవు. అవి రెండూ అభిన్నాలు. పై కవితయందు 'చెరువు'ను (వ్యత్యస్తంగా) ఉపమానంగాను, బాల్యాన్ని ఉపమేయంగాను చెబుతాడు. అయితే 'బాల్యం' పేరిట 'చెరువు'ను మాత్రమే కాకుండా, 'చెరువు' పేరిట 'బాల్యం'ను మాత్రమే కాకుండా ఆధునిక

కవిత్వాభివ్యక్తిలో రెండింటికి అభిన్నత్వం ఉంటుంది. నేటి ప్రపంచంలో క్షీణిస్తున్న ప్రకృతిని, వెనక్కి పరిగెడుతున్న బాల్యాన్ని రెంటిని పరిగణనలోనికి తీసుకోవాలి. ఎందుకంటే ఈ కవితను చదువుతుంటే ఈ రెండూ పఠితకు అనుభూతమవుతాయి. ప్రతిభావంతుడైన కవి అభివ్యక్తిలో ఇట్టి ఔన్నత్యం కనిపించి తీరుతుంది.

**3. ప్రతీకాత్మక భావచిత్రాలు (Symbolic Image) :**

ప్రతీకాత్మక భావచిత్రాలలో కూడా కవిత ఆసాంతం ఒకే భావచిత్రంగా ఉంటుంది. ప్రతీక లక్షణాలు ఉండటం వలన వీటిని ప్రతీకాత్మక భావచిత్రాలు అంటున్నాం. కీలకం లేకపోవడం వల్ల, ఉన్నా అంత స్ఫుటంగా లేక పోవడం వల్ల ప్రతీక స్థాయికి దగ్గరవుతాయి. ప్రతీక లక్షణ మయిన 'భావసూచన'యే కాక, భావచిత్ర లక్షణమయిన 'మూర్తి కట్టడం' కూడా వీటి యందుండును. వీటికి ధ్వని / వ్యంగ్యం ప్రాణభూతంగా ఉంటుంది.

'చిత్రదీపాలు'లో ఆలంకారిక, రూపకాత్మక భావ చిత్రాలకన్నా ప్రతీకాత్మక భావచిత్రాలే ఎక్కువ కవితలలో ఉన్నాయి. ఈ కావ్యంలో ప్రతీకాత్మక భావచిత్రాలు గల కవితలు 'దిగులు పువ్వు', 'కిరణజన్య సంగీతం', 'స్పర్శ', 'రోడ్డు పుష్పిస్తుంది'.

'పొద్దుటిపూట
చెట్ల కింద ప్రాణనదులు ప్రవహిస్తాయి.
ఊపిరితిత్తులు
బారలు సాచి ఈదుతుంటాయి
ఈనెలకూ రక్తనాళాలకూ మధ్య
ప్రాక్తన ప్రసారాలు జరుగుతాయి
కలత నిద్రలోని కలవరాలు
కాళ్ళకింది నలిగిపోతాయి
నడకంటే అదీ నడక!
చెదిరిపోయిన మనిషి
తనలోకి వేస్తున్న అడుగులు
..................................
ఇన్నాళ్ళూ నువ్వు కోల్పోయిన
మహత్తర క్షణాలు
అద్భుత దృశ్యాలు
బతుకును సార్థకం చేస్తాయి
..............................
ఇంట్లోని ఇరుకు గదుల చీకటి
తెలిరేకలు సోకి వెలిసిపోతుంది
గడియారం ముల్లు
మణికట్టుకు గుచ్చుకోడం మానేస్తుంది
పచ్చివచనం కూడా కవిత్వం రెక్కల్తో లేస్తుంది
చలివెచ్చదనంలో
పెదవిపైకి పల్లవి ఎగిరివచ్చి వాలుతుంది
ఎవరు నాటారో ఈ మొక్క
వారికి నా దండం!
ఎవరినవ్వో ఈ పువ్వు
అది నా హృదయం!'

(రోడ్డు పుష్పిస్తుంది)

ఈ కవితలో కీలకం స్పష్టంగా లేదు. అట్లా అని ఇది పూర్తిగా ప్రతీకాత్మకం కాదు. మొత్తం కవిత ద్వారా కొంత కవితాంశ స్ఫురణ కలుగుతుంది. దృశ్యం, అస్పష్టంగా మనోగోచరం అవుతుంది. ఈ కవిత ధ్వనిగర్భితంగా ఉన్నది. కావున ఇది ప్రతీకాత్మక భావచిత్రమని చెప్పవచ్చు.

దీనిలోని కవిత్వాంశాన్ని నిర్దిష్టంగా చెప్పడం కష్టం. కాని, స్థూలంగా ఇలా చెప్పవచ్చు. జీవితంలో సుఖం కోసం ఎండమావుల వంటి వాటినాశ్రయించి అవి నిష్ఫలములని తెలుసుకొని తిరిగి తిరిగి తుదకు జీవిత రహస్యాన్ని పసిగట్టి శారీరక సుఖాలపై పరమ విరక్తి చెంది, తత్వాన్వేషణాశీలుడై, అంతర్ముఖుడైన వ్యక్తి తుదకు ఆత్మజ్ఞానాన్ని పొందడాన్ని తెలియజేస్తుంది ఈ కవిత. అంతర్ముఖుడైన వాని ఆధ్యాత్మిక, తాత్త్విక ప్రస్థానాన్ని కవి -

'నడకంటే అదీ నడక!
చెదిరిపోయిన మనిషి
తనలోకి వేస్తున్న అడుగులు' అంటాడు.

అప్పుడు పూర్వం చేసిన దోషాలు, పాపాలు అన్నీ ఒక్కసారిగా విదిల్చివేయబడతాయి. దీన్నే 'కలత నిద్రలోని కలవరాలు కాళ్ళకింద నలిగిపోతాయి' అంటూ అభివ్యక్తీకరిస్తాడు కవి.

అలా ఆధ్యాత్మిక, తాత్త్విక ప్రస్థానం కొనసాగించే అతనికి పూర్వం తన జీవితంలో వృథా అయిన కాలం ఎంతో విలువైనదని తెలుస్తుంది. కాని ఆ కాలం మళ్ళీ తిరిగి రాదు కాబట్టి ఇక నుండి మాత్రం జీవితాన్ని దివ్యంగా, ఆనందమయంగా గడపటం ప్రారంభిస్తాడు. అప్పుడు జీవిత పరమార్థం అనుభూతమవుతుంది. పూర్వం తాను దర్శించిన 'అద్భుత దృశ్యాలు / బతుకును సార్థకం చేస్తాయి'. జ్ఞానోదయం పొందిన తరువాత యోగిగా మారిన అతడు నడుస్తుంటే 'రోడ్డు పాదాలు పాదాలుగా పుష్పిస్తుంది'. తమస్సు నశిస్తుంది. అజ్ఞానపు తెరలు విడిపోతాయి. ఈ భావాన్నే కవి 'ఇంట్లోని ఇరుకు గదుల చీకటి / తెలిరేకలు సోకి వెలిసి పోతుంది' అంటాడు.

తొలుత సుఖాల కోసం భౌతిక వస్తువుల వెంట పరుగెత్తి పరుగెత్తి, ఎన్నో ప్రయాసలకు లోనై, ఎన్నో విషాదాలు అనుభవించిన ఆ క్షణాలు వృథా అయినవి. కాని జ్ఞానోదయమయిన తరువాత కాలం తనను బాధించడం మానుతుంది. అప్పుడు ప్రతిక్షణం ఆనందమయంగా గడుస్తుంది. ఈ భావాన్ని కవి 'గడియారం ముల్లు / మణికట్టుకు గుచ్చుకోడం మానేస్తుంది' అంటాడు. కాలగమనంలో పొందిన వ్యథలకు, హృదయాన్ని కలచి వేసిన సంఘటనలను గడియారం ముల్లు మణికట్టుకు గుచ్చుకోవడంగా చెప్పాడు.

జీవిత పరమార్థాన్ని జీవన మాధుర్యాన్ని తెలుసుకొన్న తరువాత ఆ అనుభవాలు కవిత్వరూపకంగా బయటకు వస్తాయి. జీవిత దర్శనం గల కవినోట వెలువడే 'పచ్చి వచనం కూడా కవిత్వం రెక్కలతో లేస్తుంది' అంటాడు కవి.

అలాంటి యోగీశ్వరులు (ఎన్.గోపి యోగి వేమనపై విస్తృత పరిశోధన చేశాడు కాబట్టి ఈ కవితకు ప్రేరణ వేమన జీవితం కావచ్చు) అవతరించి సంఘాన్ని చాదస్తం నుండి అభ్యుదయం వైపు, తమస్సు ఉండి జ్యోతిలోనికి నడపించే మార్గాన్ని సుగమం చేస్తారు. అంతటి మహానుభావులకు ప్రణతులొనర్చుతూ కవి -

'ఎవరు నాటారో ఈ మొక్క
వారికి నా దండం!
ఎవరి నవ్వో ఈ పువ్వు
అది నా హృదయం!' అంటాడు.

ఈ కవితకు పెట్టిన శీర్షిక కూడా ప్రతీక లక్షణాన్ని గర్భీకరించుకొని ఉంది. 'రోడ్డు పుష్పిస్తుంది' అనే శీర్షిక ద్వారా కవి అంతటి మహానుభావుడు నడుస్తుంటే భూమి తన్మయం చెందుతున్నదని, అతని పాదాలకు ప్రణతు లేనర్చుతున్నదని, భవిష్యత్తులో ఎందరికో అతడు ఏర్ప రచిన మార్గం ఉత్తమ గమ్యాన్ని చేర్చుతుందని ధ్వని గర్భితంగా చెప్పాడు.

ఆలంకారిక, రూపకాత్మక భావచిత్రాల్లో కంటే ప్రతీ కాత్మక భావచిత్రాల చిక్కదనం ఎక్కువ. తద్వారా 'అనుభూతి'కి రావడం మాత్రమేగాక ఆలోచింపజేస్తాయి. అయితే అర్థావగాహన అంత సులభం కాదు.

ఈ విధంగా గోపి 'చిత్రదీపాలు'లో అభివ్యక్తీకరించిన భావచిత్రాలు శక్తివంతమైనవి.

## ముగింపు :

ఆధునిక కవితాభివ్యక్తులలో ఒకటైనటువంటి భావ చిత్రాభివ్యక్తిని ఎన్.గోపి గారు తన 'చిత్రదీపాలు' కవితా సంపుటిలో ఇంత అద్భుతంగా ప్రయోగించారన్నది ఈ వ్యాసంలో నిరూపించబడినది.

## ఆధార గ్రంథాలు :

1. గోపి ఎన్., 1989, చిత్రదీపాలు, హైదరాబాదు : చైతన్య ప్రచురణలు.
2. పద్మజ సిహెచ్., 1995, 1975-85 నడిమి ఆధునిక తెలుగు కవిత్వంలో కళాతత్త్వ శాస్త్ర రీత్యా భావచిత్ర పరిశీలన (అముద్రిత పి.హెచ్‌డి సిద్ధాంత వ్యాసం) హైదరాబాదు : హైదరాబాదు విశ్వవిద్యాలయం.
3. రామ నరసింహం కాంకర్త వెంకట, 1982, 'ఆధునికాంధ్ర కవితా సమీక్ష', విజయవాడ : గంగాధర పబ్లికేషన్స్.
4. శేషేంద్ర గుంటూరు, 1987, 'విప్లవ కవిత్వము : సాహిత్య విమర్శ'.

★★★

BHAVAVEENA
Vol. 22, Issue. 05, May 2025
భావవీణ
ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# అనంత జీవనం - జమీందారి కుటుంబ జీవన విధానం

- డా॥. ఎం. లక్ష్మయ్య
తెలుగు అధ్యాపకులు, సి.ఎస్.ఎస్.ఆర్ &
ఎస్.ఆర్.ఆర్.ఎం.,డిగ్రీ & పి.జి కళాశాల, కమలాపురం.

- డా॥. పల్లె కృష్ణ
తెలుగు అధ్యాపకులు, సి.ఎస్.ఎస్.ఆర్ &
ఎస్.ఆర్.ఆర్.ఎం.,డిగ్రీ & పి.జి కళాశాల, కమలాపురం.

గుంటూరు జిల్లాలోని వేజండ్ల గ్రామంలో శ్రీరామయ్య, విశ్రాంతమ్మ దంపతులకు 1939 జూలై 1 న ఇనాక్ జన్మించాడు. ఇనాక్ అంచెలంచెలుగా ప్రస్థానాన్ని కొనసాగినస్తూ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ స్థాయి వరకు ఎదిగాడు.జాషువాను ఆయన ఆదర్శంగా తీసుకోవడం జరిగింది. ఆశాజ్యోతి, షరా మాములే, కులం ధనం మొ॥వి కవితా సంపుటాలు. సమత, అనాథ, సౌందర్యవతి, సౌభాగ్యవతి, సర్కార్ గడ్డి, అనంత జీవనం రెండు కళ్ళు మూడు కాళ్ళు మొ॥వి నవలలు. దృష్టి, జ్యోతి, సాక్షి నాటకాలు. అభ్యుదయం, అమ్మ నాటికల సంపుటాలు మొ॥వి రాశాడు.వీరి కవితలు, కథలు, మునివాహనుడు, రచనలు ఆంగ్ల, కన్నడ, తమిళ, హింది భాషలలోకి అనువాదమయ్యాయి.

వీరి రచనలకు అనేక బహుమతులు వచ్చాయి. 2012లో తెలుగు విశ్వవిద్యాలయం విశిష్ట పురస్కారం, 2018లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, 2021లో వై.ఎస్.ఆర్. జీవన సాఫల్య పురస్కారం లభించింది.ఇనాక్ సాహిత్యం మీద 8 ఎం.ఫిల్, 5 పిహెచ్.డి. డిగ్రీల కోసం మానవతా, అభ్యుదయ, విప్లవ, దళిత, స్త్రీవాద సాహిత్య దృష్టితో పరిశోధనలు జరిగాయి. నేను 'అనంత జీవనం' అనే నవలలోని జమీందారి కుటుంబ జీవిత చిత్రణను గురించి తెలియజేయడమే ఈ వ్యాసం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

నేలగల్లు ప్రాంతాన్ని గంగారెడ్డి పరిపాలిస్తుండేవాడు. అతనికి ముగ్గురు కుమారులున్నారు. గోవింద రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, రామ పరంధామ రెడ్డి. గోవింద రెడ్డి యువరాజు, కోట పరిపాలనను చూసుకునేవాడు. అతడంటే చుట్టు పక్కల 100 గ్రామాల ప్రజలకు భయం, భక్తి ఎక్కువ. రామపరందామ రెడ్డి బారెట్లా కోసం ఇంగ్లాండ్‌కు వెళ్ళాడు. గోవిందరెడ్డి తన తమ్ముడు ఇంగ్లాండులో చదువుతున్నాడు కాబట్టి లండన్ నగరాన్ని పరిపాలిస్తున్నాడని అందరితో చెప్పుకునేవాడు. తెల్లవాడు ఇండియాలో నల్లవాళ్ళను శాసిస్తుంటే నల్లవాడు తెల్లవాళ్ల అలవాట్లను శాసిస్తున్నాడని రెడ్డి బంధువులు పొంగి పోయేవారు. రామ పరంధామ రెడ్డిని లండన్‌లో తోటివారు అందరూ రాం.పి.రెడ్డి అని పిలిచేవారు. రాం.పి.రెడ్డి లండన్‌లో ఎలిజబెత్ అనే యువతితో ప్రేమలో పడతాడు. తన బారెట్లా అయిపోగానే ఎలిజబెత్‌ను ఇండియాకు తీసుకొస్తాడు. రాం.పి.రెడ్డి ఇంగ్లాండ్ నుండి ఇండియాకు వచ్చాడు. నేడు బెంగుళూరు నుండి నేలగల్లు కోటకు వస్తాడని ప్రజలందరు తెలుసుకుంటారు. గోవింద రెడ్డి ఆ రోజు ఉదయాన్నే నిద్రలేచి తమ్ముడు కోసం ధర్మవరం రైల్వే స్టేషన్‌కు చేరుకుంటాడు. స్టేషన్‌లో అప్పటికే రైలు వచ్చింది. గోవింద రెడ్డి ఫస్ట్ క్లాస్ కంపార్ట్‌మెంట్‌లో కూర్చున్నాడు. ఆ కంపార్ట్‌మెంట్‌లో అతనొక్కడే ప్రయాణం చేశాడట. రాం.పి.రెడ్డి బెంగుళూరుకు చేరుకున్నాడు. బెంగుళూరు రైల్వే స్టేషన్‌లో తన అన్న ఎదురుచూస్తున్నాడు. రాం.పి.రెడ్డి రైల్వే స్టేషన్‌కు రాగానే గోవింద రెడ్డి పూలదండను తమ్ముడి మెడలో వేశాడు. తమ్ముడు ఎలిజబెత్‌ను అన్నకు పరిచయం చేశాడు. కాని తమ్ముడు పక్కన తెల్ల బొమ్మ ఉండటం గోవింద రెడ్డికి నచ్చలేదు.అది గమ నించిన రాం.పి.రెడ్డి తన అన్నతో పాటు నేలగల్లు కోటకు వెళ్ళలేదు.

అనంతపురంలోని బంగ్లాకు ఎలిజబెత్‌ను తీసుకెళ్తాడు. అనంతపురం ఎలిజబెత్‌కు స్వాగతం పల్కింది. రాం.పి.రెడ్డి పిలవగానే ఎలిజబెత్ ఏమీ ఆలోచించకుండా తన వారిని వదిలి ఇండియాకు వచ్చింది. రాం.పి.రెడ్డి అనంతపురంలో

న్యాయవాద వృత్తిని మొదలుపెట్టాడు. తన వృత్తిలో దినదినాభివృద్ధి పొందుతూ అనంతపురంలో రాం.పి.రెడ్డి క్రిమినల్ లాయర్‌గా బాగా గుర్తింపు పొందాడు. తన దగ్గర కొంతమంది జూనియర్లను చేర్చుకున్నాడు. తన పని మొత్తం జూనియర్లే చూసుకునేవారు. రాం.పి.రెడ్డి ఏ కేసు ఓడిపోలేదు. ఎలా గెలిచాడో ఏం చేసేవాడో, ఎవరికి అర్థం కాదు. రెడ్డి ఏ రోజు కోర్టుకు వెల్లడు. అతడు కోర్టుకెలితే ప్రమాదమే ప్రతివాది తరపు న్యాయవాదికో, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కో పోలీస్ అధికారికో, జడ్జికో, సాక్షికో ప్రమాదం మూడిందనే అర్థం.

రాం.పి.రెడ్డి బంగళా చాలా విశాలంగా ఉండేది. బంగళా పైన కూడా ఇంకొక అంతస్తు ఉంది. రాం.పి.రెడ్డి ఎప్పుడు పై అంతస్తులోనే ఉండేవాడు. కిందకు దిగేవాడు కాదు. అతడు ఇంగ్లాండులోనే రమ్ము తాగడం మొదలు పెట్టాడు. అతనితో పాటు ఎలిజబెత్‌కు కూడా నేర్పాడు. ఎలిజబెత్ బిలియర్డ్స్ ఆడుతుంది. కాబట్టి ఆమె ఆట కోసం ప్రత్యేకంగా ఒక గదిని కేటాయించాడు. రాం.పి.రెడ్డి దినదినాభివృద్ధి పొందుతున్నాడు కాని వారికి సంతాన భాగ్యం కలుగలేదు. పిల్లలు లేరు కాబట్టి భార్య, భర్తలిద్దరూ యువకుల్లాగా కనిపిస్తారు.

సంవత్సరాలు గడుస్తున్నాయి కాని గోవిందరెడ్డి అనంతపురంలోని తమ్ముని బంగళాకు ఒక్కనారి కూడా రాలేదు, రాం.పి.రెడ్డి కూడా నేలగల్లు కోటకు వెళ్లలేదు. ఒక సారి తెల్లదొర, యస్పి స్వాతంత్ర్య సమరయోధున్ని కాల్చి చంపాడు. యస్పి ఆత్మ రక్షణకోసం కాల్చినట్లు చెప్పాడు. రాం.పి.రెడ్డి మృతుడి పక్షాన కేసు చేపట్టాడు. తెల్లవాల్లందరికి దడ పట్టుకోంది. రాం.పి.రెడ్డి ఈ కేసు విషయంలో కోర్టుకు నాలుగుసార్లు హాజరయ్యి, వాదించాడు. అతడి వాదన వినడానికి జనం విరగబడి వచ్చేవాళ్లు.

బుద్ధి బలంలో అపరచాణుక్యుడు
యుక్తిలో అపర నారదుడు
శక్తిలో అపర ఇంద్రుడు
సంపదలో అపర కుబేరుడు
పార్టిలివ్వడంలో పరమ లౌకికుడు

అతడిని కేసు వదులుకోమని, పరువుకాపాడుకోమని, తమకు సహాయం చేయమని ఎంత ఫీజు అయినా ఇస్తామని జడ్జి, యస్పి, ఇంగ్లీష్ వాళ్ళు, ఎలిజబెత్‌ను ఆశ్రయించి, అర్థించి, ఆరాటపడ్డారు. రాం.పి.రెడ్డి క్విట్ యర్త్ తీర్పునిచ్చాడు. తానే జడ్జి అయి యస్పిని చంపించాడు. అప్పుడు భారత స్వాతంత్ర్య సంగ్రామంలో క్విట్ ఇండియా ఉద్యమం మంచి ఊపులో ఉంది. కోర్టు వేయని శిక్షను లాయరు వేసి, తానే అమలు చేయించాడు. అది కేసయి 15 సం॥లు జిల్లా కోర్టు, హైకోర్టు, సుప్రింకోర్టును పట్టుకొని ప్రమాదకరంగా మారింది.యస్పి హత్య కేసు భారతదేశంలో, ఇంగ్లాండ్‌లో భారతీయుల్లో, తెల్లవాళ్ళలో, స్వాతంత్ర్యపోరాటవీరుల్లో, పాలకుల్లో, అధికారుల్లో సంచలనం సృష్టించింది.

గంగారెడ్డి రెండో కొడుకు వెంకటేశ్వర రెడ్డి. ఇతనికి చదువు అబ్బలేదు. అతడు ఇల్లు పట్టలేదు. దేశదిమ్మరి, ఊరూరు తిరిగేవాడు. జమీందారి బిడ్డ కాబట్టి రాజసంగానే బతికేవాడు. తండ్రి యుక్త వయస్సు వచ్చిన వేంకటేశ్వర రెడ్డికి పెళ్లి చేయాలని అనుకుంటాడు. కాని కొడుకు చూస్తే ఆగమ్మకాకాలాగా దేశం మీద పడి తిరిగేవాడు. పెళ్ళంటే చేసుకోలేదు కాని పెళ్ళాలు లేకుండా లేడు. తమ్ముడు రాం.పి.రెడ్డి లాగా జీవితాంతం ఒకరితో జీవించలేదు. అతడితో ఎంత మంది సంసారం చేశారో అతనికే తెలియదు. పొటమరిస్తున్న మీసాలు, పొడుచుకు వస్తున్న యవ్వనం, జమీందారి బిడ్డ చూస్తేచాలు , తాకితేచాలు, రమ్మంటేచాలు, ఉండమంటేచాలు, అంటుండే ఆడవాళ్లు కోకొల్లలుగా ఉన్నారని రెడ్డి గొప్పలు చెప్పుకొనేవాడు. అతనికి ఆడపిచ్చితో పాటు, మందు తాగే అలవాటు కూడా ఉంది. అతడు ఏదిదొరికెతే దానినే తాగేవాడు. తమ్ముడిలాగా రమ్ము మాత్రమే తాగేవాడు కాదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చేనాటికి వేంకటేశ్వర రెడ్డి బెంగళూరులో స్థిరనివాసం ఏర్పరచుకున్నాడు.

కాంగ్రెస్ పార్టి వాళ్ళు కాండిడేట్ కోసం వెతుకు తున్నారు. జమీందారి కుటుంబంలోని వారు అయితే బాగుంటుందని భావించారు. ఎం.పి. గా నిలబడమని గోవింద రెడ్డిని అడిగారు. కాని గోవింద రెడ్డికి నేలగల్లు

పాలన సరిపోతుంది. రాం.పి.రెడ్డికి కోర్టు వ్యవఖహారాలు సరిపోతాయి. ఇంక మిగిలింది వెంకటేశ్వర రెడ్డి. గోవింద రెడ్డి, రాం.పి.రెడ్డి వెంకటేశ్వర కెడ్డి కోసం బెంగళూరు వెళ్తారు. అక్కడ గోవిందరెడ్డి వెంకటేశ్వర రెడ్డిని ఎం.పి.గా నిలబడ మని సలహా ఇస్తాడు. అన్న కోరిక ప్రకారం వెంకటేశ్వర రెడ్డి ఎం.పి.గా నిలబడి గెలుస్తాడు. కాని ఒక రోజు కూడా ప్రచారానికి పోలేదు. అతడు పార్లమెంటుకు ఎప్పుడో ఒకసారి వెళ్లేవాడు.మిగతా సమయంలో బెంగుళూరులోనే ఉండేవాడు. వెంకటేశ్వర రెడ్డి ఆరుసార్లు ఎం.పి.గా గలిశాడు. ఇన్ని సార్లు గెలిచాడని మంత్రిని చేద్దామని నెహ్రూ తన ఆలోచన చెప్పమని చెబితే వెంకటేశ్వర రెడ్డి వద్దన్నాడు.ఇందిరాగాంధీ రెడ్డిని అడగకుండానే మంత్రుల లిస్టులో అతని పేరు చేర్చింది. రాష్ట్రపతి ప్రమాణ స్వీకారానికి రెడ్డిపేరు పిలిచారు. కాని రెడ్డి రాలేదు. ఇందిరాగాంధీకి సంజాయిషీ కూడా ఇవ్వలేదు. అప్పుడు రెడ్డి అమెరికా సరుకు, ఆస్ట్రేలియా సరుకుతో ఇంట్లో బిజిగా ఉన్నాడు. ప్రతి ఎం.పి. మినిస్టర్ కావాలని ఎం.పి అయినప్పటి నుంచి ఆరాటపడుతూ ఉంటారు. కాని రెడ్డి దానిని గురించి పట్టించుకోలేదు.

ఎమర్జెన్సితో వేంకటేశ్వర రెడ్డి రాజకీయ జీవితం పరిసమాప్తి అయింది. జమిందారీలు రద్దయి, కౌలుదారి చట్టం వచ్చినప్పుడు తను ఎం.పి.గానే ఉన్నాడు. రాజ భరణాలు రద్దు చేసినప్పుడు పార్లమెంటులో చేయి ఎత్తాడు. తమ భూములన్ని పేదలకు పంచే నిర్ణయాన్ని తాను తలవూపి అంగీకరించాడు. అన్న గోవింద రెడ్డి చాకచక్యంతో భూములన్ని రైతుల పేరిట మార్పించి హక్కుల పత్రాలు తన వద్దనే పెట్టుకున్నాడు. వేంకటేశ్వర రెడ్డిని ఎవరు ఏ పని అడిగినా చేసిపెట్టేవాడు. ఎవరికి ఏం కావాలన్నా చేసేవాడు. అయితే మగవాడు మందు తేవాలి. ఆడవారు అయితే రాత్రికి అక్కడే ఉండి ఒళ్ళొత్తి, కాళ్ళొత్తి, నూనెరాసి పోవాలి.

ఎస్పి హత్య కేసు రాం.పి.రెడ్డిని వదల్లేదు. అతన్ని వెంటాడుతూనే ఉంది. ఆ కేసును ప్రభుత్వం సుప్రిం కోర్టుకు తీసుకువెళ్ళింది. రాజకీయంగా తన అన్న ఎం.పి. కాబట్టి ఆ కేసు గురించి వెంకటేశ్వర రెడ్డికి తెలిపాడు. దానిని తాను చూసుకుంటానని తమ్ముడితో వెంకటేశ్వర రెడ్డి చెబుతాడు. అంతలో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. అప్పట్లో భారతీయుల మీద తెల్లవాళ్ళు పెట్టిన కేసులన్ని తొలగిపోయాయి. కాని రాం.పి.రెడ్డి కేసు మాత్రం తొలగలేదు. ఈ కేసు కోసం గోవిందరెడ్డి ఖజానా, రాం.పి.రెడ్డి ఖజానా ఖాళీ అయ్యాయి. వేంకగేశ్వర రెడ్డి రాజకీయబలం, గోవిందరెడ్డి ధన బలం వల్ల రాం.పి.రెడ్డి బ్రతికాడని చెప్పవచ్చు.

ఇందిరాగాంధి విధించిన ఎమర్జెన్సి కారణంతో దేశంలో వచ్చిన రాజకీయ పరిణామాలతో కాంగ్రెస్ అభ్యర్థులందరు ఓడిపోయారు. కాని వేంకటేశ్వర రెడ్డి మాత్రమే గెలిచారు. తమ ప్రభుత్వం లేదు కాబట్టి రెడ్డి డిల్లీకి రాకపోకలు తగ్గించాడు. రెడ్డి కుటుంబంతో తరతరాలుగా వైరం ఉన్న సంజీవరెడ్డి అప్పుడు రాష్ట్రపతి అయ్యాడు. వెంకటేశ్వర రెడ్డి అప్పటి నుంచి పార్లమెంటుకు వెళ్ళలేదు. వయసు మీద పడటంతో ప్రయాణాలు తగ్గించాడు. రెడ్డి బెంగుళూరుకు పరిమితం అయ్యాడు. కొద్దిరోజులకే వేంకటేశ్వర రెడ్డి మరణిస్తాడు.

ఈ విషయం తెలుసుకున్న గోవిందరెడ్డి, రాం.పి.రెడ్డిలు బెంగళూరుకు వెళతారు. అక్కడే అతనికి దహనక్రియలు చేస్తారు. కాని వేంకటేశ్వర రెడ్డి చనిపోయినపుడు తన పక్కన ఇద్దరు అమ్మాయిల శవాలు కూడా ఉన్నాయి. రాచపీనుగ ఒక్కటే పోదుకదా! అనే సామెత దీనికి నిదర్శనంగా చెప్పవచ్చు.

అనంతపురం జిల్లాలో కురుస్తున్న వర్షం కారణంగా నేలగల్లు కోటలోని ఒక నేలమాలిగలో పేలుడు సంబ విస్తుంది. అక్కడ చాలా పుర్రెలు, ఎముకలు బయట పడడంతో గోవిందరెడ్డి వ్యవహారం బయటపడుతుంది. గోవిందరెడ్డి తన కుమారులు ఇద్దరూ ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్తారు. వారు అక్కడ నుండి వచ్చేటప్పుడు అమ్మాయిలను పెళ్ళి చేసుకుని వస్తారు. కాని గోవిందరెడ్డి వాళ్లను ఇంట్లోకి రానివ్వడు. అప్పుడు వాళ్ళు అనంతపురంలోని బాబాయ్ దగ్గరకు వెళతారు. కొద్దిరోజులు అక్కడ ఉండి తర్వాత అమెరికాకు వెళ్ళి పోతారు. కొడుకుల్ని ఇంట్లోకి రానివ్వనందుకు గోవింద రెడ్డి భార్య తన కొడుకులు లేనిజీవితం ఎందుకని

ఆత్మహత్య చేసుకుంటుంది.

ఇంట్లో ఉన్న పుర్రెలు, ఎముకలు, అస్థిపంజరాలతో తనకు సంబంధంలేదని చెప్పమని గోవిందరెడ్డితో సంతకం పెట్టించుకోవడానికి ఎయస్పి బజారన్న వస్తాడు. కాని గోవింద రెడ్డి వాటితో తనకు సంబంధం ఉందని నిజం చెప్పి సంతకం పెడతాడు. తర్వాత ఏయస్పి రెడ్డిని స్టేషన్‌కు తీసుకుపోతాడు. జీవితంలో మొదటిసారి గోవిందరెడ్డి స్టేషన్‌కు వెళ్తాడు. రెడ్డి స్టేషన్‌లో పోలీసులతో గొడవపడి పోలీసులను కొడతాడు. అప్పుడు పోలీసులు అతన్ని అరెస్టు చేస్తారు. ఈ విషయం రాం.పి.రెడ్డికి తెలుస్తుంది. వెంటనే తన అన్నకు బెయిల్ ఇప్పిస్తాడు. ఈ అవమానభారం తట్టుకోలేక గోవిందరెడ్డి నేలగల్లు భూములను అక్కడి ప్రజలకు రాసిచ్చి కోటలోని ధనం, ధాన్యం, వజ్రవైడూర్యాలతో బెంగళూరుకు వెళ్ళిపోతాడు. అతడు కొద్ది రోజులకే బెంగుళూరులో చనిపోతాడు.

రాం.పి.రెడ్డికి చివరి రోజుల్లో జీవనం చాలా దుర్భరంగా సాగిందని చెప్పవచ్చు. అనంతపురంలో రాత్రి నుంచి కురుస్తున్న వర్షం మరుసటి రోజు ఉదయానికైన తగ్గలేదు. రాం.పి.రెడ్డి బంగళా అంతా నెర్రెలు చీలి రాళ్ళు బయటకు వచ్చేటట్లున్నాయి. వర్షం వల్ల పై అంతస్తు కారుతోంది కాబట్టి ఇంటిలోపలికి నీళ్ళు వస్తున్నాయి. రాం.పి.రెడ్డి ఎలిజబెత్ మేడమీద నుంచి కిందకు వస్తారు. కిందింటి లోని రూములలో ఎవరూ నివాసంలేక దుమ్ము, దూలితో నిండి ఉన్నాయి. రాం.పి.రెడ్డి గదులను శుభ్రం చేసి, ఎలిజబెత్‌ను కిందకు రమ్మంటాడు. పని మనుషులు కూడా ఇద్దరే ఉన్నారు. ఎడతెరిపిలేని వర్షం కారణంగా రాత్రి ఇంటికి వెళ్లిన ఉత్తప్ప, సాలమ్మ ఉదయం రాం.పి.రెడ్డి ఇంట్లో పనికి రాలేదు. రెడ్డికి వంటలు చేయడం రాదు. వంటగదిలో ఏవి ఎక్కడున్నాయో కూడా తెలియదు. ఎలిజబెత్‌కు కూడా వంట చేయడం రాదు. గతంలో వాళ్ల ఇళ్లు ఎప్పుడూ పనివాళ్లతో నిండి ఉండేది. రెడ్డికి ఆదాయం లేకపోవడంతో లేకపోవడంతో పనివాళ్లను కూడా తగ్గించుకున్నారు. ఆ రోజు మధ్యాహ్నానికి ఉత్తప్ప వచ్చాడు. ఉత్తప్పను చూసి ఆకలితో అలమటిస్తున్న రెడ్డి ఆనందంతో ఉప్పొంగిపోయాడు. తనకు వంట సిద్ధం చేయమని ఉత్తప్పకు చెబుతాడు. వర్షం కారణంగా ఇల్లు తడిసిపోయింది. బంగళా పాతది కాబట్టి అది ఎప్పుడు కూలుతుందో తెలియదు. కాబట్టి దగ్గరలోనే వేరే వాళ్ల ఇంట్లోకి వెల్దామని ఉత్తప్ప రాం.పి.రెడ్డితో చెబుతాడు.కాని రెడ్డికి ఇతరుల ఇంట్లోకి వెళ్లడం ఇష్టంలేక వద్దంటాడు. చివరకు ఆ బంగళా కూలిపోతుంది.

దర్జాగా బతికిన వాళ్ళు చివరకు ఉండడానికి ఇల్లు కూడా నిర్మించుకోలేని స్థితిలో రాం.పి.రెడ్డి ఉంటాడు. అంతకు ముందే గోవిందరెడ్డి, వేంకటేశ్వర రెడ్డి మరణించారు. రాం.పి.రెడ్డి ఎంతో డబ్బు సంపాదించుకున్న చివరకు ఏమీ లేనివానిగా మరణించడం జరుగుతుంది.

**ఆధార గ్రంథాలు :**

1. అనంత జీవనం - కొలకలూరి ఇనాక్.
2. ఏముంది నాకు - కొలకలూరి ఇనాక్

★★★

# విహారి కథల్లో స్త్రీ పాత్రల వైశిష్ట్యం

- బి. సీతారామమూర్తి, పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, రాజధాని కళాశాల, చెన్నై, తమిళనాడు.

**వ్యాస సంగ్రహం :**

ప్రముఖ ఆధునిక కథకుడు విహారి మధ్యతరగతి మందభాగ్యుల సమస్యల్ని, మానవత్వ విలువల్ని, మహిళా సాధికారతను, మత సామరస్యాన్ని, ఎన్నికల్లో దుర్మార్గాల్ని, సంఘంలోని దురాచారాల్ని పాత్రల ద్వారా విశ్లేషించి, పాఠకుల్ని ఆలోచింపజేస్తూ ఉత్తమమైన సందేశాల్ని అందించారు. వారి కథల్లోని స్త్రీ పాత్రల చిత్రీకరణ, వైశిష్ట్యాన్ని వివరించడమే ఈ వ్యాసం ముఖ్యోద్దేశం.

**ముఖ్యమైన పదాలు :**

కుటుంబ బాధ్యతలు, సేవా కార్యక్రమాలు, పాప ఫలమో, శాప ప్రభావమో, లాలింపు, ప్రేమ, చిత్రకళ, మళ్ళీపెళ్ళి, విడాకులు, అసహ్యం, వెలితి

శ్రీ జే. ఎస్. మూర్తి (కలంపేరు 'విహారి') ఆధునిక కథారచయితల్లో అగ్రగణ్యుడు. విహారి పద్యకవి, కథకుడు, నవలా రచయిత, నాటక ప్రయోక్త, వ్యాసకర్త, విమర్శకుడుగా తెలుగు పాఠకలోకానికి సుపరిచితుడు. వీరు ఇప్పటివరకు 400 కథలకు పైగా రచించి ప్రచురించారు, ఇంకా రాస్తున్నారు. వీరివి పదిహేడు కథా సంపుటాలు వెలువడ్డాయి. విహారి మనకు మధ్యతరగతి సమాజంలో కనిపించే సామాన్యుల అసామాన్యతలను, మానవత్వ విలువలను, మహిళా సాధికారత, సంఘంలోని దురాచారాలు, దుర్మార్గాలను ఎత్తిచూపుతూ చదువరులకు మంచి సందేశాలను వెలువడించారు. వీరి రచనలపై ఇప్పటివరకు ఇద్దరు ఎం. ఫిల్, ముగ్గురు పీ హెచ్ డీ పరిశోధనలు చేసారు. నేను విహారి కథాసంపుటాల్లో ఉన్న కథల్లోని స్త్రీపాత్రల వైశిష్ట్యాన్ని వివరించదలిచాను. కొన్ని కథల్లోని స్త్రీపాత్రచిత్రణను నా వ్యాసంలో విశ్లేషిస్తున్నాను.

"సమాజంలో మనకు నిత్యమూ తారసపడే మనిషి కథలూ, మనసు కథలూ విహారి రాసినవి. ఆయన సృజించిన మనసు మందారం... కథకుడిగా విహారి తన సంస్కారాన్ని కూర్చి రాసినవీకథలు. కనుకనే అమూల్యమైన జీవన విలువల ప్రతిపాదన వీటిలో కనబడుతుంది. సార్వకాలీనమూ, సార్వజనీనమూ అయిన సత్యాలను ఈ కథలు చాటగలడానికి కారణం కథకుని గొప్ప సంస్కారమే. మొత్తానికి విహారి కథలు ఉత్తమ మానవతా విలువల పరిరక్షణ దిశగా పాఠకుణ్ణి ఆలోచింప జేస్తాయి"[1] అని ప్రముఖ రచయిత, విమర్శకుడు శ్రీ మాకినీడి సూర్య భాస్కర్ అన్నారు.

"వ్యూహం" కథాసంపుటిలోని 'కేంద్రం నుండి పరిధికి'[2] కథలో ఒక పాఠశాలలోని ఉపాధ్యాయినులు వరుసగా సెలవులు వచ్చినప్పుడు 'సేవాభారతి' ద్వారా సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. అక్కడే 'అమూల్య' కూడా టీచర్ గా పనిచేస్తోంది. అయ్యో పాపం! ఈమెకు కుటుంబ బాధ్యతలు అత్యధికంగా ఉండడం వల్ల ఉద్యోగం, ఇంట్లోపనులు చేయడానికే సమయం చాలడం లేదు. అత్తగారు సుభద్రమ్మ 'ప్రోగ్రెసివ్ మస్క్యులర్ డిస్ట్రాఫీ' తో నాలుగేళ్లు బాధపడి ఈ మధ్యనే స్వర్గస్తురాలయింది. అమూల్య తల్లి నడవలేని పరిస్థితిలో కూతురుతోనే ఉంటున్నది. ఇంట్లో నిరుద్యోగి-మరిది 'మధు' నిరాశా నిస్పృహలతో బాధపడుతున్నాడు. అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములు, ఆడబిడ్డలు, వచ్చే పోయే బంధు జనాలకు మర్యాదలు చేయడం, ఇంకా కొడుక్కి పరీక్ష సమయంలో లెక్కలు చెప్పడం. ఇప్పుడే మృత శౌచం, కర్మకాండ- అమూల్యకి ఊపిరాడడం లేదు. ఆ కార్యక్రమం ముగిసేసరికి ఒకరోజు మరిది 'మధు' ఆత్మహత్యా ప్రయత్నంతో ఆసుపత్రి పాలవడం, విపరీతమైన ఖర్చులు. అదృష్టం బాగుంది గనుక మూడునెలల తర్వాత 'మధు'కి మంచి ఉద్యోగం దొరికింది. ఒకరోజు 'సేవాభారతి' సభ్యులతో అమూల్య "మీరేమైనా అనుకోండి. గృహిణిగా నా ప్రాధాన్యత నా కుటుంబానికే. నా ఇంట్లోనే సమాజ సేవ మొదలవుతుంది. నా చుట్టూ ఉన్నవాళ్ళ (కేంద్రం) బాధ్యతే నాకు ముఖ్యం. నా కుటుంబ 'పరిధి'ని దాటి నేను రాలేను. మీ లాంటి మహిళలు, తీరిక ఉన్నవాళ్లు

సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించాలి.'' అని కుండ బద్దలుకొట్టినట్లు చెప్పేసింది. ఈ కాలంలో కొందరు మహిళలు 'సంఘసేవ' అంటూ బయటికి వెళ్లిపోతున్నారు. 'ఇంట్లోవాళ్లు ఎలాగైనా పోనీ' అనుకుంటున్నారు. దీనికి జవాబే 'అమూల్య' జీవితగాథ. 'ఏ మంచిపనినైనా - సంఘసేవ ఐనా, దేశసేవ ఐనా మన ఇంటి నుడే ప్రారంభించాలి' అన్న పెద్దల సుద్దులు ఎంతో అనుభవంతో చెప్పినవే కదా!

''మాయతెర'' కథాసంపుటిలోని 'ఇల్లు ఒక చేదు మాత్ర'[3] కథలో రామ్మూర్తి మధ్యతరగతి మందభాగ్యుడు. రియల్ ఎస్టేట్ టైకూన్ చిట్టిబాబు నగరంలో రిజార్టులూ, అపార్ట్మెంట్ కాంప్లెక్సులూ కట్టాడు. ఎన్నో ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. రామ్మూర్తి తన స్థలాన్ని ఇచ్చి - ఒక ప్రాజెక్టుకోసం 12 ఏళ్ల క్రితం పదిలక్షలకి ఒప్పందంతో ఏభైవేల రూపాయలు అడ్వాన్సు తీసుకున్నాడు. కారణాంతరాలవల్ల ఆ ప్రాజెక్టు ఆగిపోయింది గనుక ఇస్తానన్న డబ్బులు ఇవ్వలేను అన్నాడు చిట్టిబాబు. రామ్మూర్తి కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. కొడుకుని సైతం కాలేజీలో చేర్పించలేకపోవడంతో వాడు నిరాశతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఎన్నిసార్లు ప్రయత్నించినా చిట్టిబాబు దొరకడం లేదు. ఒకరోజు ఏదోఒకటి తేల్చుకోవాలని వాళ్లింటికి వెళ్తాడు. చిట్టిబాబు భార్య పార్వతి, అత్తగారు సుశీలమ్మలతో తాను పన్నెండేళ్లగా పడుతున్న దీనగాథని విన్పిస్తాడు. పార్వతి తన అశక్తత చెబుతూనే మీరు మరొక్కసారి ఇక్కడికి రండని చెప్పి పంపిస్తుంది. ఇక్కడ మానవత్వం అంకురించి చిగురు వేసిందన్న సంగతి తర్వాత తెలుస్తుంది. ఆమె చెప్పినరోజు రామ్మూర్తి చిట్టిబాబు ఇంట్లో పార్వతిని కలుస్తాడు. ఆశ్చర్యంగా పార్వతి రామ్మూర్తికి పదిలక్షల నగదు ఇస్తుంది. పార్వతి తల్లి సుశీలమ్మ చెబుతుంది 'నేనిచ్చిన నగల్ని తెగనమ్మి ఈ డబ్బులు నీకిస్తోంది.' ఇంతలో గదిలోంచి మూలుగు విన్పిస్తుంది. లోనికి చూస్తే ఇరవై ఏళ్ల యువతి వికృతాకారంలో మాంసంముద్దలా నేలపై పడిఉంటుంది. పార్వతి అన్నది ''ఏనాడు చేసిన పాప ఫలమో, ఎవరి శాప ప్రభావమో, కట్టి కుడుపుతోంది. అనుభవిస్తున్నాము.'' ఈ కథలో పార్వతి, సుశీలమ్మల మానవతా దృక్పథం మెచ్చుకోదగినది. తన భర్త చేసిన అన్యాయానికి ప్రాయశ్చిత్తంగా రామ్మూర్తికి డబ్బులు తిరిగి ఇవ్వడం పాఠకుల గుండెల్ని చలింపజేసే ఊహాతీతమైన సంఘటన.

''నిప్పు నుంచి నీరు'' కథాసంపుటంలోని 'నిప్పు నుంచి నీరు'[4] కథలో రోహిణి కొడుకు అనిరుధ్ ఏడవ క్లాసులోకి వచ్చాడు. స్మార్ట్ ఫోన్, టాబ్లెట్లలో గేమ్స్ ఆడుతూ ఉంటాడు. తన వస్తువుల్ని ఎక్కడ పడితే అక్కడ విసిరేస్తూ, తర్వాత వెతుక్కుంటూ ఉంటాడు. అమ్మ మాటలసలు లెక్కచేయడు. తమ స్నేహితురాలు రాధ ఆఫీసు పనిమీద వాళ్లింట్లో దిగుతుంది. అనిరుధ్ సమస్యలన్నీ వింటుంది. వాడికి చిత్రకళపై పిచ్చి మక్కువని తెలుసుకుంటుంది. వాడిని మాల్ లోని స్టేషనరీ షాప్ కి తీసుకెళ్ళి, తన కిష్టమైనవన్నీ తీసుకోమంటుంది. అనిరుధ్ ఎగిరి గంతేస్తాడు. డ్రాయింగ్ షీట్స్, కలర్ పెన్సిల్స్, వాటర్ కలర్స్ తీసుకుంటాడు. రాధ వాడికిష్టమైన బాదం పాలు కూడా ఇప్పిస్తుంది. ఇంటికొచ్చాక అనిరుధ్ కి 'టైమ్ టేబిల్' చెబుతుంది. ''రోజూ దినపత్రికలో పిల్లలకథ చదవమంటుంది. ఆదివారం ఉదయం మాత్రమే కంప్యూటర్ గేమ్స్. ఇంట్లో 'వైఫై' ఉండదు. మీ అమ్మకీ స్మార్ట్ ఫోన్ ఉండదు.'' రాధ రోహిణికి తన కూతురు స్వాతి ప్రస్తావన తెస్తూ చెబుతుంది ''అనిరుధ్ ది వచ్చీరాని వయసు. కించిత్తు ప్రేమ, రవ్వంత లాలింపు...అంతే. అల్పసంతోషులే.'' ఈ కథలో తల్లిగా రోహిణి పడుతున్న బాధలు, సైకాలజిస్టువలె రాధ అనిరుధ్ లో తెచ్చిన అద్భుతమైన మార్పులను విహారి సహజంగా సమర్థవంతంగా చిత్రీకరించాడు.

''కూకటి'' కథాసంపుటంలోని 'బహుళ రాగం'[5] కథ ఆధునిక సామాజిక పరిస్థితులకి దర్పణం. జగన్నాథం ఆ కుటుంబానికి పెద్దదిక్కు, ఊళ్ళో పేరున్న పెద్దమనిషి. అతడి భార్య సుగుణమ్మ పక్షవాతంతో మరణిస్తే ఆసరాకోసం సుశీలమ్మని పిలిపించుకొని, లోకుల మాటలు పడలేక ఆమెని పెళ్ళాడాడు. అన్నకొడుకు సీతారావుడు ఒక్కగానొక్క కూతురు కమల. కమల పుట్టెడు దుఃఖంతో పుట్టింటికి తిరిగొచ్చింది ఆర్నెల్లు తిరగకుండానే - మొగుడికి ఇదివరకే పెళ్లై, పిల్లలు పుట్టక కమలని చేసుకున్నాడట! కొన్నాళ్ళకి కమల కాకినాడలోని అత్తింటికి తిరిగివెళ్ళింది. ఈ మధ్యనే కమల బాలింత ముచ్చట్లూ, బారసాల వేడుకలూ జరిగాయట! సుగుణమ్మకి తమ్ముడి వరసైన నారాయణ భార్య హార్ట్ ఎటాక్ తో పోతే -

ఒకబ్బాయి, ఇద్దరమ్మాయిల్ని చూసుకోడానికి మళ్ళీ పెళ్లి చేసుకున్నాడు. బంగారంలాంటి కుర్రాడు - ప్రశాంత్ భార్యకి పెళ్ళికి ముందే ఒకడితో ఎఫైర్ ఉందట, ఈ పెళ్లి చేసుకున్నాక ఇప్పుడు విడాకులు కోరుతోందట! సుబ్బారావ్ పెద్దకూతురు వసంతకి పెళ్ళైన ఆరు నెలల్లోనే భర్త స్కూటర్ ప్రమాదంలో మరణించాడు. మూడేళ్ల తర్వాత వసంత మళ్ళీ పెళ్లిచేసుకుంది, కానీ అతడు శాడిస్టు అని తెలిసి పుట్టింటికి తిరిగొచ్చేసింది. ఈ కథలోని మహిళా పాత్రల రకరకాల బాధల్ని సహజ సుందరంగా చిత్రీకరించాడు విహారి. జగన్నాథం పాత్ర ద్వారా ప్రశ్నించాడు విహారి "శతసహస్ర నియమాలమధ్య, అనంతకోటి ధర్మపన్నాల మధ్య 'మనిషి' గుండె లోలోపలి ఈ 'అసహ్యాన్ని', ఈ 'వెలితి' ని ఎలా దూరంగా పెట్టాలి? వీటిని ఎలా తప్పించుకోవాలి?" ఇవి నిజంగా మనం జవాబులు వెతుక్కోవలసిన ప్రశ్నలే!

## వ్యాస ప్రయోజనం :

విహారి కథలు మధ్యతరగతి మనుష్యుల్లోని మానవత్వం, మానవ సేవాభిలాష, సంఘటనలు, సమస్యలు, వాటి పరిష్కారాలు ఉత్తమ కథాకథనంతో, శిల్ప చాతుర్యంతో, చక్కని ముగింపులతో, సార్థకమైన కథా శీర్షికలతో పాఠకుల్ని ఆనంద సాగరంలో విహరింప జేస్తాయి. ప్రతి కథ ద్వారా విహారి ఉత్తమ సందేశాలను అందించారు. ఈ వ్యాసంలో చర్చించిన ముఖ్యాంశాలు నేటి కథానికా రచయితలకు మార్గదర్శనం చేయగలవని, ఉత్తమమైన కథానికల రచనకు దోహదపడుతాయని నా అభిప్రాయం, ఆకాంక్ష.

## ముగింపు :

విహారి ప్రచురించిన నాలుగు కథాసంపుటాల్లోని నాలుగు కథల్లో స్త్రీ పాత్రల అద్భుత చిత్రీకరణ, విశ్లేషణలో - 'కేంద్రం నుండి పరిధికి' కథలో 'అమూల్య' పాత్ర ద్వారా స్త్రీలు - కుటుంబ సేవ తర్వాతే సంఘ సేవా కార్యక్రమాలు చేయగలరని ఉద్ఘాటించారు. 'ఇల్లు ఒక చేదు మాత్ర' కథలో - ఎంతో ధనవంతురాలైన చిట్టిబాబు భార్య 'పార్వతి', అత్తగారు 'సుశీలమ్మ' పాత్రల్లోని పాపభీతిని, మానవతా దృక్పథాన్ని విహారి సహజసుందరంగా విశ్లేషించారు. 'నిప్పు నుంచి నీరు' కథలో - చిన్న పిల్లవాడు అనిరుధ్ మనస్తత్వాన్ని గ్రహించి, ప్రేమ, లాలింపులతో వాడి మనసుని అదుపులోకి తెచ్చిన 'రాధ' పాత్రచిత్రణ ప్రశంసనీయం. 'బహుళరాగం' కథలో - మారుతున్న ఆధునిక సామాజిక పరిస్థితుల్లో 'సుగుణమ్మ', 'కమల', 'వసంత', ఇతర స్త్రీల వైవిధ్య భరితమైన ప్రవృత్తులతోడి పాత్రచిత్రణ ద్వారా సాంఘిక నియమాల్ని, ధర్మాల్ని, అసహ్యాల్ని, వెలితిని ప్రశ్నించాడు, జవాబులకోసం పాఠకుల్నే ఆలోచింపజేశాడు, నేటి మేటి కథకుడు విహారి. వారి కలం ద్వారా ఇంకా ఎన్నో మంచి కథలు వస్తాయని ఆకాంక్షిస్తూ, అభినందనలు తెలుపుతున్నాను.

## ఆధార గ్రంథాలు :

1. సూర్య భాస్కర్ మాకినీడి. 'నేటి కాలపు మేటి కథకులు' రెండవ సంపుటి. ప్రచురణ: డా. మాడభూషి రంగాచార్య స్మారక సంఘం, హైదరాబాదు. 2023. మొత్తం పుటలు: 138. పు. 25
2. విహారి "వ్యూహం" (కథా సంపుటి) ప్రచురణ: జె. ఎస్. మూర్తి, కోకాపేట, హైదరాబాదు. 2023. మొత్తం పుటలు: 170. 'కేంద్రం నుండి పరిధికి' కథ పు.13-22
3. విహారి "మాయతెర" (కథా సంపుటి) ప్రచురణ: జె. ఎస్. మూర్తి, కోకాపేట, హైదరాబాదు. 2016. మొత్తం పుటలు: 118. 'ఇల్లు ఒక చేదు మాత్ర' కథ పు.17-23
4. విహారి "నిప్పు నుంచి నీరు" (కథా సంపుటి) ప్రచురణ: జె. ఎస్.మూర్తి, కోకాపేట, హైదరాబాదు. 2024. మొత్తం పుటలు: 155. 'నిప్పు నుంచి నీరు' కథ పు.117-125
5. విహారి "కూకటి" (కథా సంపుటి) ప్రచురణ: జె ఎస్.మూర్తి, కోకాపేట, హైదరాబాదు. 2017 మొత్తం పుటలు:122. 'బహుళరాగం' కథ పు.28-32

★

BHAVAVEENA
Vol. 22, Issue. 05, May 2025
భావవీణ
ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# అంటరాని జీవితాల్లో వెలుగులు నింపిన అభ్రమణి

- డా॥. మెండా దేవానంద్ కుమార్, తెలుగు శాఖాధ్యక్షులు,
డా॥. లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం, ఎన్.టి.ఆర్. జిల్లా.

## ఉపోద్ఘాతం :

అంటరాని మనుషులుగా ఊరేలుపల దిక్కు మొక్కు లేకుండా, గొంతెండి ఉన్న పంచముడి గోడు విని పరామర్శించి, స్పృశ్య గంగ బానలతో కడుపార దహార్తి తీర్చి, విద్య గంధాన్ని ఒళ్ళంతా పూసి, పరిశుభ్రత పరిమళాలు వాడ వాడన పరిచిన అపర మేధావి డా॥. బి.ఆర్. అంబేడ్కర్. 'చదువు' అనే మూడు అక్షరాలను చుర కత్తెలుగా చేసి మూఢనమ్మకాలను చీల్చి చెండాడు. సాహసి ఎటువంటి పరిస్థితులకైన వెరవాడు. ఇతరుల మీద నిందలు మోపడు. ఇది నా కర్మ అని చింతించాడు. వాస్తవ పరిస్థితిని బేరీజు వేసుకొని, కార్యరంగంలోకి దిగుతాడు. అంబేడ్కర్ ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత ఉద్యోగం, ఉద్యమం అనే రెండు దారులు కళ్లముందు కనబడగా, తన జాతిని నిర్వీర్యం చేస్తున్న అంటరానితనం అంతుచూడటానికి ఉద్యమ బాటలో పయనించి విముక్తి చేశారు. పశువుకన్నా హీనంగా చూడబడిన వ్యక్తి. ఇంతై, మరింకింతై, ఆకాశానికి అంతై, బ్రహ్మాండమంతా నిండిన అంటరాని వ్యక్తి విశ్వవిఖ్యాతి పొందిన తీరును విశ్లేషించడం ఈ వ్యాస ముఖ్యోద్దేశం.

## కీలకాంశాలు :

దళితులు, వర్ణ వ్యవస్థ, ఉద్యమం, ఆత్మగౌరవం, కడజాతి, పీష్వా, బ్రిటీష్‌వారు, మహార్, ఈస్ట్ ఇండియా, కోరెగావ్, సత్యశోధక్, మనుస్మృతి, మహద్ సత్యాగ్రహం, మూక్ నాయక్, జర్మన్ ప్రిన్స్.

## వర్ణ వ్యవస్థ :

గుప్తులకాలం క్రీ.శ. 600 నుండి కొన్ని వందల తరాలుగా వర్ణ వ్యవస్థ వేళ్లు, సమాజంలో బలముగా నాటుకుపోయాయి. ఆ రోజుల్లో అంటరానితనమనే సాంఘిక దురాచారాన్ని రూపుమాపటం అనుకున్నంత తేలికైన పని కాదు. నిచ్చెనమెట్ల వంటి సామాజిక వ్యవస్థ అంతరాలను తొలగించాలనే ఆలోచన చేయడమే మహా పాపంగా భావించే రోజుల్లో 'ఒక్కరైతే ఒంటరే, ఒక్కటైతే ఉప్పెనే' అని బలంగా నమ్మి అస్పృశ్య జాతి మొత్తాన్ని చైతన్యపరచి ఒకే తాటిపైకి తీసుకొచ్చిన ఉద్యమ సూర్యుడు డా॥. బాబా సాహెబ్ అంబేడ్కర్. భారతదేశ చరిత్రలో అస్పృశ్యజాతికి 19వ శతాబ్దం ఎంతో ముఖ్యమైనది. డా॥. అంబేడ్కర్ జన్మించడానికి ముందు కడ జాతి ఆత్మగౌరవ ఉద్యమాలు ఊపందుకున్నాయి. 1810వ దశకంలో దళిత ఆత్మగౌరవం గూర్చి నూతన ఆలోచనలు ప్రారంభమైనాయి. మహారాష్ట్ర పాలించిన పీష్వాలకాలంలో మూతికి ముంత, నడ్డికి చీపురు, మెడకు గంట, ముంజేతికి నల్లని దారం కట్టుకుని దుర్భరమైన జీవితం గడిపారు. వూరెలుపల జీవించే అంటరాని మహర్ యువకులు ఊరు విడిచి పారిపోయి రహస్యంగా బ్రిటీష్ కంపెనీ సైన్యంలో చేరడం మొదలుపెట్టారు.

యుద్ధ విద్యలో ఆరితేరిన 500 మంది మహర్ సైనికులు 'రెజిమెంట్ ఆఫ్ ఆన్ టచ్‌బుల్ మహర్ సోల్జర్స్'గా ఏర్పడ్డారు. 1-1-1818లో భీమా నది ఒడ్డున కోరెగావ్ ప్రాంతంలో పీష్వా సైన్యంతో మహర్ పోరాట యోధులు వీరోచితంగా పోరాడి విజయం సాధించిన సంఘటన మహర్ జాతి ప్రథమ ఆత్మగౌరవ యుద్ధంగా చరిత్రకెక్కింది. ఈ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన అమర వీరుల త్యాగానికి గుర్తుగా నిర్మించిన కోరెగావ్ స్మారక స్థూపాన్ని ప్రతి సంవత్సరం జనవరి 1న డా॥. బి.ఆర్. అంబేడ్కర్ సందర్శించి, నివాళులు అర్పించడం క్రమం తప్పకుండా చేసేవారు.

## అంటరానివారికి అండ :

డా॥. బి.ఆర్. అంబేడ్కర్‌కు ముందు మహారాష్ట్ర మార్టిన్ లూథర్‌గా, గొప్ప సంఘసంస్కర్తగా కీర్తిగడించి అస్పృశ్యులకు తొలిసారి తాగునీటి వసతిని కల్పించిన

కరుణామయుడు, ధీశాలి మహాత్మ జ్యోతిరావు పూలే. వీరు మహిళలకు భారతదేశంలోనే మొట్టమొదటి పాఠశాలలు స్థాపించిన దార్శనికుడు. 1873లో 'సత్యశోధక్' సమాజాన్ని స్థాపించి బహుజన ఉద్యమం నడిపి డా॥. బి.ఆర్. అంబేడ్కర్‌కు ఆదర్శప్రాయులైనారు.

భారతదేశ రాచరిక రాష్ట్రమైన కొల్హాపూర్ మొదటి మహారాజు (1894-1922) ఛత్రపతి సాహు మహారాజ్ గొప్ప ప్రజాసామ్యవాది మరియు సంఘ సంస్కర్త. వీరి కాలం అంటరాని వర్ణాలకు స్వర్ణయుగం. నిమ్న కులాలకు రిజర్వేషన్ వ్యవస్థ రూపొందించబడింది. కుల మతాలకు సంబంధం లేకుండా అందరికి విద్య అందించబడింది. వీరికి డా॥. బి.ఆర్. అంబేడ్కర్ తెలివి తేటలు, అంటరాని తనం నిర్మూలనకు చేసే విప్లవాత్మక ఆలోచించాలంటే ఎంతో ఇష్టం. అంటరాని వారి అభ్యున్నతి కోసం 1920లో కొల్హాపూర్‌లో ఒక సమావేశం ఏర్పాటు చేసి "ఇడిగో భావి భారత భాగ్య విధాత" అని డా॥. బి.ఆర్. అంబేడ్కర్‌ను అశేష జనవాహినికి పరిచయం చేసిన ధన్యజీవి, దయహృదయుడు సాహు మహారాజ్.

బరోడా రాష్ట్రానికి మహారాజుగా శాయా జీ రావ్ గైక్వాడ్ (1875 - 1939) పరిపాలించారు. వీరి పాలన భారత దేశానికే తలమానికం. తన ప్రజలలో ఉండే ప్రత్యేక ప్రతిభని గుర్తించడంలో వీరికి వీరే సాటి. వీరు తన రాష్ట్రంలో ఉత్తమ సేవలు అందించే వారిని ఎంపిక చేయడం కోసం ప్రతి సంవత్సరం ఇంగ్లండ్ వెళ్ళేవారు. వీరు దేశానికి అందించిన అత్యంత ప్రతిభవంతులలో డా॥. బి.ఆర్. అంబేడ్కర్ డిగ్రీ చదవడానికి వీరు సాల్కర్ షిప్ మంజూరు చేశారు. విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించడానికి డా॥. బి.ఆర్. అంబేడ్కర్‌తోపాటు ముగ్గురిని పంపి చదివించారు.

## అంబేడ్కర్ జననం :

డా॥. బి.ఆర్. అంబేడ్కర్ తాత ముత్తాతలది మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా, అంబవాడే గ్రామానికి చెందినవారు. వీరు మహర్ (అసలైన నివాసులం) అనే అంటరాని కులానికి చెందినవారు. వంశపారంపర్య వృత్తిని వదిలి ఈస్ట్ ఇండియా కంపెనీ సైన్యంలో పనిచేశారు. వీరంతా కబీర్ భక్తిమార్గం ఆచరించేవారు. డా॥. బి.ఆర్. అంబేడ్కర్ తాత మాలోజీ రావ్ సక్పాల్ సైన్యంలో సుబేదార్‌గా పని చేశారు. తల్లి భీమాభాయి, తండ్రి రామ్‌జీ సక్పాల్. ఈ ఆదర్శ దంపతులకు 14 ఏప్రిల్ 1891లో పద్నాలుగో సంతానంగా మిలటరీ హెడ్ క్వార్టర్స్ ఆఫ్ వార్ 'మౌ' అనే సైనిక శిబిరంలో అంబేడ్కర్ జన్మించారు. ఆరేళ్ళ వయస్సులో తల్లి భీమాబాయి మరణం డా॥. అంబేడ్కర్‌ను ఎంతో కృంగదీసింది. తల్లి లేని లోటును మేనత్త మీరా బాయి భర్తీ చేసింది.

డా॥. బి.ఆర్. అంబేడ్కర్ బాల్యంలో అంటరానితనానికి గురయ్యాడు. బడిలో అందరి పిల్లలో కాకుండా ఒక మూల కూర్చోవలసి వచ్చేది. అందరు నీళ్ళు తాగే కుండ వద్దకు వెళ్ళకూడదు. దాహం అయితే అటెండర్ ఎత్తిపోసే నీళ్లే దిక్కు. డబ్బు ఉన్నా జుట్టు కత్తిరించే వారులేక అతని పెద్ద అక్క జుట్టు కత్తిరించేది. బట్టలు ఉతకడానికి ఎవ్వరు ముందుకు రాకపోతే వాళ్లే అన్నదమ్ములే ఉతుక్కునేవారు. డా॥. బి.ఆర్. అంబేడ్కర్ తొమ్మిది సంవత్సరాల వయస్సులో మసూర్ నుండి గోరేగావ్ వెళ్ళడానికి ఎడ్ల బండి వాడిని కిరాయికి రమ్మని అడిగితే మీరు ఎవుట్లు? అని అడిగాడు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా మహర్ అని చెప్పగానే బండి వాడు తిట్టడం మొదలుపెట్టాడు. స్టేషన్ మాస్టర్ రెండంతలు కిరాయి ఇప్పించి, బండిని పిల్లలే తోలుకుంటారని బండివాడిని ఒప్పించాడు. పిల్లలు వచ్చీరాక బండి తోలుతుంటే, కనికరం లేని బండివాడు వారికి దూరంగా నడిచాడు.

సతారా ప్రతాప్ సింగ్ హైస్కూల్‌లో కృష్ణాజీ కేశవ్ ఉపాధ్యాయుడు డా॥. బి.ఆర్. అంబేడ్కర్‌ను ఎంతో ఆదరించి ప్రోత్సహించారు. అర్ధరాత్రి రెండు గంటలకు నిద్ర లేచి చదువుకునేవాడు. 1907లో మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణత సాధించిన తొలి మహర్‌గా డా॥. అంబేడ్కర్ చరిత్ర సృష్టించాడు. పద్నాలుగో ఏట రమాభాయిని వివాహం చేసుకున్నాడు. కేలుస్కర్ అనే ఉపాధ్యాయుడు డా॥. అంబేడ్కర్‌కు చదువు పట్ల ఆసక్తి, మెళకువలను నేర్పించి బరోడా మహారాజుతో మాట్లాడి నెలకు 25 రూపాయల ఉపకార వేతనం మంజూరు చేయించారు. 1913లో బి.ఏ

డిగ్రీ పూర్తిచేశారు. అదే సంవత్సరం ఉన్నత విద్యను అభ్యసించడానికి అమెరికా వెళ్ళారు.

1915లో "ప్రాచీన భారతంలో వాణిజ్యం" అనే పరిశోధన పత్రం సమర్పించి ఎం.ఏ పట్టా పొందారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కులాలపై విస్తృతంగా అధ్యయనం చేసిన డా॥. అంబేడ్కర్ "భారతదేశంలో కులాలు వాటి పుట్టుక అభివృద్ధి, తీరుతెన్నులు" అనే తొలి గ్రంథాన్ని రచించారు. 1916లో పి.హెచ్‌డి పూర్తిచేసి థీసిస్‌ను బరోడా మహారాజు శాయీరావ్ గైక్వాడ్‌కు అంకితం ఇచ్చాడు. అదే సంవత్సరం న్యాయశాస్త్రం అధ్యయనం కోసం లండన్ వెళ్ళారు. 1917లో డా॥. అంబేడ్కర్ తిరిగి భారతదేశం వచ్చారు.

### ఉద్యమబాటలో డా॥. అంబేడ్కర్ :

కడజాతి కష్టాలను తీర్చడానికి డా॥. అంబేడ్కర్ సామాజిక, ధార్మిక, రాజకీయ రంగాలలో పోరాటం చేయాలని భావంచి ఉద్యమబాట పట్టారు. క్షేత్రస్థాయిలో బలమైన నాయకత్వాన్ని తయారుచేశారు. "విద్య అభ్యసించండి, ఉద్యమించండి, కార్యనిర్వహణ చేపట్టండి" అని ప్రభోదించారు. అంటరాని కులంలో ఉన్న 21 ఉపకుల నాయకులు, ప్రజలతో సహపంక్తి భోజనాలు చేయించారు. జాతీయ అంటరాని అభ్యున్నతి సదస్సులు ఏర్పాటు చేశారు. "కుల నిర్మూలన, అస్పృశ్యులెవరు? రూపాయి సమస్య, హిందూతత్వం, మత సంక్షోభం - పరిష్కార మార్గాలు వంటి విలక్షణ అంశాలతో గ్రంథ రచన చేశారు" 1. తన ఉద్దేశ్యాలు, కార్యాచరణ ప్రజలకు తెలియజేయడానికి 1927లో 'బహిష్కృత భారత్' అనే పత్రికను ప్రారంభించారు. 'మూక్ నాయక్' (మూగవాళ్ళ నాయకుడు), సమత, జనత, ప్రబుద్ధ భారత్ వంటి పత్రికల ద్వార ప్రజలను అనునిత్యం చైతన్యవంతులను చేశారు. 1927లో ప్రపంచంలో మొట్టమొదటిగా చెరువు నుండి తాగునీరు తెచ్చుకునే హక్కు కోసం డా॥ అంబేడ్కర్ ఐదు వేల మంది అనుచరులతో మహద్ సత్యాగ్రహం చేపట్టారు. ఈ ఉద్యమం ద్వారా డా॥ అంబేడ్కర్ పేరు దేశం మొత్తం మారుమ్రోగి జాతీయ నాయకుడిగా గుర్తింపు పొందారు. మనుస్మృతి దగ్ధం, కాలారాం మందిర్ సత్యాగ్రహం వీరు చేపట్టిన ముఖ్యమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. మనుస్మృతి దగ్ధం, కాలారాం మందిర్ సత్యాగ్రహం వీరు చేపట్టిన ముఖ్యమైన ఉద్యమాలు. 1930 - 1932 మధ్య లండన్‌లో జరిగిన మూడు రౌండే టేబుల్ సమావేశాలకు అంటరాని వర్గాల ప్రతినిధిగా డా॥. అంబేడ్కర్ హాజరయ్యారు. వీరి కృషి ఫలితంగా 1932లో దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు చేయబడ్డాయి. దీనికి వ్యతిరేకంగా గాంధీజీ పూనేలోని ఎర్రవాడ జైలులో ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. వీరిద్దరి మధ్య పూనా ఒడంబడిక జరిగింది. దీని ప్రకారం దళితులకు కొన్ని సీట్లు రిజర్వ్ చేయబడ్డాయి. 1935లో డా॥. అంబేడ్కర్ అర్ధాంగి మాతా రమాభాయి 35 సంవత్సరాల వయస్సులో మరణించింది.

### భారత రాజ్యాంగ నిర్మాత :

డా॥. అంబేడ్కర్ రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా 1946లో ఎన్నికై, డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మన్‌గా నియమించబడ్డారు. ప్రపంచంలో 22 అత్యుత్తమ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజులు పాటు శ్రమించి భారత రాజ్యాంగాన్ని ఆవిష్కరించారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చాక నెహ్రూ గారి మంత్రి వర్గంలో మొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు. 1948 ఏప్రిల్ 15న శారద కబీర్‌ని రెండో వివాహం చేసుకున్నారు. 1951లో తాను ప్రవేశ పెట్టిన హిందూ కోడ్‌బిల్ ఆమోదం పొందకపోవడంతో మంత్రి పదవికి రాజీనామా చేశారు.

### బుద్ధం శరణం గచ్ఛామి :

నిచ్చెనమెట్ల వంటి కుల వ్యవస్థ కడజాతిని అణగదొక్కుతుందని భావించిన డా॥ అంబేడ్కర్ హిందూ మతం విడిచి బౌద్ధం వైపు అడుగులు వేశారు. "బౌద్ధం భారతీయ మతం, అంటరానివారికి బుద్ధడు అత్యంత సన్నిహితుడు" అని ప్రకటించి, 14 అక్టోబర్ 1956లో జరిగిన నాగపూర్ సదస్సులో బౌద్ధ మతం స్వీకరించారు. ఒకవైపు మధుమేహం కంటిచూపుని దెబ్బతీయగా, మరోవపు కుమారుడు రాజరత్న మరణం మనస్సును తీవ్రంగా గాయపరిచింది. తీవ్ర పని ఒత్తిడితో శరీరం

వార్ధక్యానికి లొంగిపోయింది. 6 డిసెంబర్ 1956 తెల్లవారు జాము శాశ్విత నిద్రలోకి డా॥ అంబేడ్కర్ జరుపుకున్నారు. ముంబైలోని దాదర్ చౌపటీ (బీచ్) చైత్యభూమిలో బౌద్ధ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు జరిగాయి. సుమారు 40 సంవత్సరాలు దళితులకు అండగా ఉన్న మేరు పర్వతం కనుమరుగయ్యింది. రచయిత డా॥. మొండా దేవానంద్ కుమార్ తన దీర్ఘవచన కవిత "అంటరాని విశ్వవిజేత" అనే కావ్యంలో దళిత జాతిని జాగృతం చేసిన డా॥ అంబేడ్కర్ కీర్తిని కవిత్వీకరించారు.

"ఇందుగలడు అందు లేడనకుండా
కోట్లాది గుండెల్లో కొలువైన దైవమా!
పేరులోనే బ్రహ్మాండం దాగి ఉంది
స్మరణలో ఉరిమే ఉత్సాహం ఉంది
కన్నుమూసిన తెరిచిన నీ దివ్య
స్వరూపం కన్ను కొనలలో కొలువైనది
కిన్నెర కాయలకు వీణ తీగలు కట్టి
నీ ఘన చరితను కీర్తనలు పాడుతూ
భావి తరాలకు బాధ్యతతో అందిస్తాం
క్షయ వృద్ధితో సంబంధం లేని బ్రతుకులో
నీ పంచమ స్వరం తాకిన నవనాడులు
నూతన జవసత్వాన్ని సంతరించుకున్నాయి
పంచమావతారమెత్తి పంచముడిని
చంకనెత్తుకున్నావు
ఆకాశమంత ఉన్నత ఆశయాలను
గురిపెట్టిన నీ చూపుడు వీలు నీడన
జ్ఞానోదయం పొంది నిశ్చితంగా సేద తీరుతున్నాం"
అంటూ

డా॥ అంబేడ్కర్ మరణం దళిత జాతికి తీరని నష్టం అన్నారు. పుట్టిన ప్రతివాడు మరణించక తప్పదు కాబట్టి, వారి ఆశయాలకు అనుగుణంగా జీవించాలని పిలుపు నిచ్చారు.

**ముగింపు :**

"నేను చైతన్య విత్తనాలు చల్లి వెళ్తున్నాను. ఒక ఆ మొక్కలను పోషించడమే మీ వంతు" అని డా॥ అంబేడ్కర్ దళిత మేధావులకు భాద్యత అప్పగించారు. వారు చల్లిన విత్తనాలు మొలకెత్తి చెట్టులుగా ఎదిగి మూడు పువ్వులు ఆరు కాయలుగా శాఖోపశాఖలుగా ప్రపంచమంతా విస్తరించాయి. 'జర్మన్ ప్రిన్స్'గా విదేశీయులచే ముద్దుగా పిలువబడిన డా॥ అంబేడ్కర్ భౌతికంగా దూరమైన ప్రతివాడలో విగ్రహ రూపంలో దర్శనం ఇస్తూనే ఉన్నారు. ప్రతి సూర్యోదయంతో తన ప్రజలను పలకరిస్తూనే ఉన్నారు. తన అమాయక ప్రజల జోలికి వచ్చే వారికి చూపుడు వేలుతో హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు.

**పాద సూచికలు :**

1. డా॥. బి.ఆర్. అంబేడ్కర్ విశ్లేషణాత్మక అధ్యయనం, డబ్ల్యూ.ఎన్. కుబేర్, 2016, నవ తెలంగాణ, హైదరాబాద్, పుట సంఖ్య : 56.
2. అంటరాని విశ్వవిజేత, డా॥. మొండా దేవానంద్ కుమార్, 2024, తెరీస పబ్లికేషన్స్, మండవల్లి, పుట సంఖ్య : 87.

**ఆధార గ్రంథాలు :**

1. దళిత సాహిత్య వ్యాసావళి, ఆచార్య కొండపల్లి సుదర్శన రాజు, 2016, దళిత సాహిత్య పీఠం, విశాఖపట్టణం.
2. అంటరాని విశ్వవిజేత, డా॥. మొండా దేవానంద్ కుమార్, 2024, తెరీస పబ్లికేషన్స్, మండవల్లి.
3. డా॥. బి.ఆర్. అంబేడ్కర్ విశ్లేషణాత్మక అధ్యయనం, డబ్ల్యూ.ఎన్. కుబేర్, 2016, నవతెలంగాణ, హైదరాబాద్.
4. దళితుల వారసత్వం, ఆర్.వి.రవి కుమార్, 2002, విజన్ ముద్రణ, బెంగళూరు.

★★★

# విశ్వనాథ పరీక్ష నవల విశ్లేషణ

- డా॥. పోతుల వెంకటేశ్వర్‌రెడ్డి, సెల్: 9000965228.

కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ పేరు వినగానే మనకు మొట్టమొదటిగా గుర్తుకు వచ్చేది, జ్ఞానపీఠ పురస్కారం. తెలుగులో మొదటి జ్ఞానపీఠ్ పురస్కారం, 1970లో విశ్వనాథ సత్యనారాయణ గారికి లభించింది. ఇది ఆయన రాసిన ''రామాయణ కల్పవృక్షం'' కావ్యానికి గాను లభించింది. విశ్వనాథ వారు రాసిన అనేక నవలలు కలవు. వాటిలో ''పరీక్ష'' నవల ఒకటి. మనిషి జీవిత గమనంలో కష్టసుఖాలు ఉన్నట్లుగా, ప్రతి ఒక్కరి జీవితంలో ఎన్నో పరీక్షలు ఉంటాయి. పరీక్షల్లో నెగ్గితే విజయం, తప్పితే అపజయం అనేది అందరి జీవితంలో ఉంటుంది. కానీ కొందరి జీవితం తప్పినా, తప్పుడు తోవలో అపజయం అనేది అందరి జీవితంలో ఉంటుంది. కానీ కొందరి జీవితం తప్పినా, తప్పుడు తోవలో వెళ్లినా వారు ఒక ఉన్నత స్థానాన్ని చేరుకుంటారు. అనేదే నవలా ఉద్దేశం. ఒక పల్లెటూరులో గోపాలం, సూర్యం ఇద్దరు అన్నదమ్ములు. గోపాలానికి పది సంవత్సరాలు. సూర్యానికి తొమ్మిది. వారి నివాసం చిన్న పూరి గుడిసె. వేసవి సెలవులు వచ్చాయంటే వారి గుడిసె వదిలి, ఆ ఊరి ధనవంతుల ఇంటిలో ఉండే పిల్లల దగ్గరికి వెళుతుంటారు. ఆ ధనవంతుల పిల్లలు పట్నంలో చదువుతుంటారు. ఆ ధనవంతులు పిల్లలు చెప్పే విషయాలు సినిమాల గురించి, స్టారుల గురించి మాట్లాడుకోవడం ఇవన్నీ ఈ పిల్లల్ని బాగా ఆకర్షిస్తాయి. వారి వెంటబడి వీరు తిరుగుతూ క్రికెట్ లాంటి ఆటలు ఆడుతుంటే పోయిన బంతి తెచ్చివ్వటం వీళ్ళ పని. ఈ విధంగా వారి వేసవి దినచర్య ఉంటుంది.

ఈ నవలలో రామయ్యకు గోపాలం సూర్యంతో పాటు ఆరుగురు సంతానం. వీరిద్దరూ కాక నలుగురు అమ్మాయిలు. ఐదెకరాల మాగాణి ఉన్నది. గోపాలం, సూర్యం ఇద్దరికీ పట్నం వెళ్ళి చదువుకోవాలని ఉంటుంది. కానీ తండ్రి నచ్చచెప్పి ఊరులో ఉన్న బడిలో వేస్తాడు. ఊరిలో చదువైపోగానే పట్నం వెళ్లక తప్పలేదు. తండ్రికీ వీళ్ళని చదివిస్తే, కనీసం ఏదో ఒక ఉద్యోగం చేసి కుటుంబాన్ని నిలబెడుతారని పట్నంలో పెడతాడు. ఈ మధ్య కాలంలో, ఇద్దరు అమ్మాయిలకు రెండు ఎకరాల పొలం అమ్మి వివాహాలు చేస్తాడు. రామయ్య గేదెల్ని కొని పాల వ్యాపారం మొదలుపెడతాడు. ఆ సమయంలో మొదలవుతుంది సూర్యానికి చెడు తిరుగుళ్ళు, పాలు అమ్మి రమ్మని సూర్యాన్ని పంపిస్తే పాల దగ్గర రేటు తక్కువ వచ్చిందని, డబ్బులు తక్కువ వచ్చాయి అని, తస్కరించి చెడు వ్యసనాలకు ఖర్చు పెట్టేవాడు. డబ్బు దుబారా ఖర్చు చేసేవాడు. గోపాలం ఐదోఫారం రెండు సార్లు తప్పుతాడు. రాత్రంతా కష్టపడి చదువుతాడు కానీ ఉదయాన్నే పరీక్ష రాసే సమయానికి అంతా మర్చి పోతాడు. సూర్యం పూర్తిగా చదువు మానేసి, ఇంట్లోంచి ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోతాడు. ఏదో విధంగా పాసైన గోపాలం స్కూలు ఫైనలుకి వెళతాడు. రామయ్య కొంచెం అందంగా ఉండే మూడో కూతురు, శ్యామలకి చదువు కున్న అబ్బాయికి ఇవ్వాలని ఎక్కువ కట్నం పెట్టి పెళ్ళి చేస్తాడు. దానికి, ఒక ఎకరం భూమి కట్నం పోగా మిగిలిన డబ్బు కోసం ఉన్న రెండెకరాలూ భూమిని తనఖా పెడ తాడు. ఉన్న గేదెల్లో ఒకటి వట్టిపోతుంది. కాఫీ హొటళ్ల తిండికి అలవాటుపడ్డ రామయ్యకి జబ్బు చేస్తుంది. ఇక కుటుంబ భారం కొంత గోపాలం మీద పడుతుంది. దాంతో స్కూలు చివరి సంవత్సరం పరీక్ష తప్పుతాడు. శ్యామల భర్తకి టైఫాయిడ్ వచ్చి చనిపోతాడు. ఇక శ్యామల తిరిగి ఇంటికి చేరుతుంది. ఆ దుఃఖంతో, అసలే జబ్బుతో ఉన్న రామయ్య మరణిస్తాడు. దాంతో అప్పుల వారు గోపాలం మీద ఒత్తిడి చేస్తారు. మానసిక ఒత్తిడితో ఆ సంవత్సరం కూడా పరీక్ష తప్పుతాడు. ఇక్కడ సూర్యం నాటకాలు వేసే కంపెనీల్లో చేరి డబ్బులు బాగా సంపా దిస్తుంటాడు. అన్న అయిన గోపాలానికి ఎలాంటి సహాయం చెయ్యలేదు. ఉన్న ఆస్థిలో వాటా పంచుకుని వెళ్ళిపోతాడు. సూర్యం ఎలాగో బావగారి సహాయంతో

ఉన్న ఆస్థికి, అప్పులకి సరిపెట్టి తల్లిని ఇద్దరు చెల్లెళ్ళని తీసుకుని పట్నం చేరుతాడు. ఇక అక్కడ అతడు ఎదుర్కొన్న అనేక నిత్య ఆర్థిక సంఘర్షణలతో వారి జీవితం నడుస్తుంది. శ్యామల ఇంట్లో చదువుకొని చదివి మెట్రిక్ పరీక్ష రాస్తుంది. శ్యామల పరీక్ష పాసవుతుంది. గోపాలం మెట్రిక్ తప్పుతాడు. ఈ మధ్యలో తల్లి మరణి స్తుంది. శ్యామలని నర్సు పరీక్ష రాయిస్తాడు. ఆ ట్రైనింగు పూర్తి చేసుకుని శ్యామల ఉద్యోగంలో చేరుతుంది. చిన్న చెల్లెల్ని శ్యామల దగ్గరికి పంపిస్తాడు. అంతలో సూర్యం పెద్ద సినిమా స్టారు అవుతాడు. అటు చెల్లెలి దగ్గరికి వెళ్ళలేక, తమ్ముడిని సహాయం అడుగలేక సంఘర్షణ పడతాడు. చివరికి ఆత్మహత్య చేసుకుంటాడు.

ఈ నవలలో రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో సామాన్య ప్రజ ఎలా ఇబ్బందులు పడ్డారో మనకి వివరంగా ఈ వనలలో అర్థమవుతుంది. రామయ్య పట్నం పాలు తీసుకెళ్ళడానికి సైకిలు కొంటాడు. దానివల్ల వచ్చే సౌకర్యం కన్నా నష్టమే ఎక్కువ కనబడుతుంటుంది. సైకిలుకి లైసెన్సు, మునిసిపాలిటీ వాడికి ప్రతి ఆరు నెలలకి పన్ను, కట్టకపోతే పోలీసు వాడి దగ్గర వాయింపుడు. దానికి లైటు లేదని, చైను సరిలేదని, వెల గాల్సిన మున్సిపాలిటీ దీపాలు వెలగవు గాని, ఈ సైకిళ్ళ కుండే గుడ్డి దీపాల వల్ల ప్రయోజనం ఉందా? చివరికి విసుకొచ్చి, సగం నష్టానికి సైకిల్ అమ్మేస్తాడు.

నవల చదువుతున్నంతసేపు పాత్రలన్నీ మన చుట్టూ తిరుగుతున్నట్టుంటాయి. ముఖ్యంగా గోపాలం మనస్త త్వాన్ని, పదేళ్ళ వయసునుంచీ అతడు పడే సంఘర్షణని అద్భుతంగా చిత్రీకరించారు విశ్వనాథ వారు. మొదటి అధ్యాయంలో అన్నదమ్ములిద్దరికీ కలిపి తండ్రి ఒక బ్యాటు కొనిపెడతాడు. ఎక్కువసేపు ఆడినా గోపాలం కంటే సూర్యానికే ఆట బాగా వస్తుంది. అక్కడ ఎందుకు నాకు ఆట రావట్లేదా అని మథనపడతాడు. అన్ని విద్యలూ అందరికీ కుదరవు కాబోలు! ఈ వాక్యంతో ఆ అధ్యాయం ముగుస్తుంది.

సూర్యానికి, గోపాలానికి మనస్తత్వాల్లో ఉన్న తేడాలు చాలా చక్కగా విశ్వనాథ వారు చిత్రీకరించారు. సహజంగా సున్నిత మనస్కుడైన గోపాలం కొంత వయసొచ్చే పాటికి తమని చదివించటానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాలని అర్థం చేసుకుని చదువు మానేసి, తండ్రి సహాయం చేస్తానంటాడు. కాని సూర్యం ఇలాంటివి ఏవీ పట్టించుకోడు. గోపాలం ప్రతి చిన్న విషయాన్ని ఆలోచిస్తూ బాధపడుతుంటాడు. సూర్యం అసలే పట్టించుకోడు. తండ్రి సంసార బాధ పడుతుంటే గోపాలం దిగులు పడతాడు. తల్లికి తమ చదువుమూలంగా ఒక్క చీరతో ఉండటం చూసి బాధ పడతాడు. సంసార భారమంతా తనది అన్నట్టు మనసులో బాధపడుతుంటాడు.

విశ్వనాథ వారికి పరీక్షా విధానాల మీద విశ్లేషణ అద్భుతంగా ఉంటుంది. చాలా పోటీ పరీక్షలు ఎదుర్కున్న అనుభవంతో విశ్వనాథ వారికి పరీక్షల మీద అవగాహన ఉంది. తద్దినం లాగా పరీక్షలు సంవత్సరంలో ఒకరోజు రావటమేంటి? ఆరోజు ఆరోగ్యం సరిగ్గా ఉండకపోవచ్చు. మనసు సరిగ్గా ఉండకపోవచ్చు. ఇంట్లో పరిస్థితులు బాగుండకపోవచ్చు. అసలు స్ఫురణ అనేది ఒక్కోవేళ ఒక్కోరకంగా ఉంటుంది. ఒకసారి గుర్తున్నది ఇంకోసారి ఉండదు. ఇన్ని చెప్తున్నావు ఎంతమంది రాయట్లేదు, అవ్వట్లేదు అంటారేమో! ఒక్కొక్కరి మనసు చిత్రంగా ఉంటుంది. గోపాలానికి, సూర్యానికి ఎంత తేడా! తల్లికి చీర లేదని గోపాలం పడ్డ బాధ సూర్యం పడలేదు. ఒక్కొక్కడి మనసు పుప్పొడికన్నా మెత్తగా ఉంటుంది. వాడు భూలోకంలో దేవత వంటివాడు. జీవితంలో పరీక్షలన్నీ వాడికే! మిగతా వాళ్ళకీ చదవటం, పరీక్షలు రాయటం, ఉద్యోగం చెయ్యటం, సంపాదించటం ఇవన్నీ సామాన్య శరీర ధర్మాలు. అందరం మనుషులమే, సమానమే అయినప్పుడు పరుల దుఃఖాన్ని చూసి బుద్ధుడే ఎందుకు బాధపడ్డాడు. మిగతా వాళ్ళకి ఆ బాధ ఎందుకు కలగలేదు? ఇలాంటి, మన మనసులకి కావలసిన తర్కంతత్వం ఈ నవలలో సంపూర్ణంగా ఉంది.

ఈ నవలలో శ్యామల పాత్ర ఎంతో ఉన్నతంగా, అద్భుతంగా చిత్రించారు విశ్వనాథ వారు. శ్యామల పాత్ర స్వతహాగా తెలివిగలదైన ఆ పిల్ల, భర్తపోయిన తర్వాత

ఇంకా సాధించాలనే తపనతో చదివి నర్సు ఉద్యోగం సాధస్తుంది. అమాయకుడైన గోపాలానికి కష్టాల్లో ఆసరాగా నిలబడుతుంది. గోపాలం అప్పులు చూసి తనే పెద్ద మనుషులులతో మాట్లాడి వ్యవహారమంతా చక్కబెడు తుంది. తర్వాత పట్నం వెళ్ళాక కూడా తన నగలు అమ్మి ఇస్తుంది. కాని గోపాలం తీసుకోవడానికి అభిమానం అడ్డు వస్తుంది. చివరికి గోపాలాన్ని తను పోషిస్తానంటుంది. చెల్లెలి బాధ్యత తనే తీసుకుంటుంది.

ఈ పరీక్షలు కొండ ఎక్కటం లాంటిది. ఎక్కినంత సేపు శ్రమ. పైకి వెళ్ళినంత వరకు అక్కడికి చేరటమే పరమావధి. చేరిన తరువాత ఏముంది? రాళ్ళు రప్పలు. లేకపోతే ఇంకో శిఖరముంది. దానిమీదికెక్కాలి. అది కూడా ఎక్కింతర్వాత ఏముంది? చుట్టుపక్కల కొన్ని మైళ్ళదూరం కనిపిస్తుంది. ఇంకా కాకపోతే, అమెరికా, రష్యాం, చైనా, యూరప్ ఈ దేశాలన్నీ కనపడతాయేమో! చివరగా గోపాలం ఈ మాటలనుకుంటాడు. "తాను కూలి పనికైనా పనికిరాడు. ఈ పరీక్షలలో ఊడి ఉన్నాడు. తమ్ముడి లాగా మేడలు కట్టటం చేతకాకపోయినా కనీసం గోడలు కట్టటానికి రాళ్ళు ఎత్తటానికి కూడా పనికిరాడు. తాను చదువు కోసమే పుట్టలేదేమో? తనకీ పరీక్ష ఎందుకు? తను సుఖపడటానికే పుట్టలేదేమో? తనకీ పరీక్ష ఎందుకు? తను అసలు బ్రతకటానికే పుట్టలేదేమో? తనకీ పరీక్ష ఎందుకు? మనుషులందరూ సమానమన్న మాట వట్టి అబద్ధం. చదవకుండా, ప్రయత్నం చెయ్యకుండా, సంసార బాధ్యత పట్టించుకోకుండా ఉన్న తన తమ్ముడేమో గగనంలో తారలా ఉన్నాడు. అన్నీ పట్టించుకున్న తనేమో అణిగిపోయినాడు. అసలు నేనీ జన్మ ఎందుకెత్తినట్టు?" అని పలు విధాలుగా గోపాలం ఆలోచించి, తుదకు ఆత్మహత్యకు పాల్పడతాడు. జీవితం ఎప్పుడూ ఎలా ఎవరిని ఏ మార్గంలో తీసుకెళ్తుందో చెప్పలేము. తెలివైనవారు బాగా చదివేవారు జీవితంలో తక్కువస్థాయిలో సిర్థపడవచ్చు. పెద్దగా చదవనివాడు అద్భుతమైన అవకాశాలు దక్కించుకోవచ్చు అనే విషయానికి ఉదాహరణ ఈ పరీక్ష నవల.

**ఆధారగ్రంథాలు :**

1. పరీక్ష ... విశ్వనాథ సత్యనారాయణ.
2. తెలుగు నవలా సాహిత్యం... మొగిలి నాగభూషణ శర్మ.
3. తెలుగు సాహిత్య చరిత్ర .. డా॥. ద్వా.నా. శాస్త్రి.

★★★

BHAVAVEENA
Vol. 22, Issue. 05, May 2025

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# మట్టిలోంచి మొలిచిన సంగీత ఘోష 'వీణవంక'

– డా॥. గైని రవి, కవి, రచయిత,నిజామాబాద్.

"గుండెడప్పు" అనే కవితా సంపుటిని ఇంచు మించుగా తన ఇంటిపేరుగా మార్చుకున్న కనకయ్య మరో కవితా సంపుటి "వీణవంక". ఇది దళిత జీవితాల్ని, అట్టడుగు వర్గాల వాస్తవాలను ప్రతిబింబించే కవితా సంకలనం. ఈ సంపుటిలో కనకయ్య ఆవేదన స్పష్టంగా కనిపిస్తుంది. మట్టిలో పుట్టిన, మట్టిలోనే మమేకమై జీవిస్తున్న ప్రజల జీవితాలను ఆయన నిజాయితీతో, హృదయాన్ని కదిలించేలా చిత్రీకరించాడు. ఈ సంపుటిలోని శీర్షికలన్నీ సంబోధనలు కావడం ఈ కవితా సంపుటి ప్రత్యేకత. "ఓ భీభత్సమా!", 'ఓ దుక్కమా!", "ఓ ఆకలి !", "ఓ పైసా!" వంటివి నేరుగా మనల్ని కవితలోకి తీసుకెళ్తాయి.

దళిత కవిత్వం అనేది బాధల ఘోష, నిరసన జవ, జీవన యథార్థతల శబ్దమే కాదు. అది వేదనల మధ్య లోకాన్ని చూస్తూ, మట్టిలోంచి మొలిచే పద్యం. ఈ మార్గంలో ధైర్యంగా అడుగేసిన కవి కనకయ్య. వీణవంక అనేది ఒక నిష్పక్షపాత పథం. అట్టడుగు వర్గాల జీవితాలకు వెలుగు బాట. ఈ సంపుటిలో కనకయ్య ఆవేదన కనిపిస్తుంది. ఆగ్రహం కదలాడుతుంది. కవితల్లో మనిషి శబ్దం వినిపిస్తుంది. మట్టినే నమ్ముకొని, మట్టిలో పుట్టి, మట్టిలోనే పెరిగిన వారి గొంతు ప్రతిధ్వనిస్తుంది. ఈ సంపుటి ఒకటి కాదు రెండు కాదు. ఎన్నో గొంతుల గాథ. కనకయ్య గుండె లోతుల్లోంచి నుంచి వెలువడిన శబ్దాన్ని వీణవంకగా మారుస్తూ తన కవిత్వ పయనాన్ని కొనసాగించాడు.

వీనవంక (2001) కవితా సంపుటిలో కవి అనుసరించిన శైలీ, భావన అంతులేని ప్రజల జీవితాల గొంతు. ఈ కవితలలో కవి గ్రామీణ నేపథ్యాన్ని, సామాజిక వాస్తవాలను, ప్రజల ఆత్మను ప్రతిబింబించేలా తన పదాలతో బలంగా గీసిన చిత్రకారుడిగా కనిపిస్తాడు. ఈ సంపుటిలోని కవితలు ఒక పక్క సమకాలీన రాజకీయ, సామాజిక వ్యవస్థలపై వ్యంగ్యంగా, క్రమంగా విమర్శాత్మకంగా ఉండగా మరోపక్క భావోద్వేగాలను, బాధను, ఆశను, నిరాశను ఎంతో సహజంగా వ్యక్తీకరిస్తాయి. వాడుక భాషలో ఉండే మాధుర్యం, పదబలంతో పాటు అనుభూతుల లోతును స్పష్టంగా వ్యక్తీకరించడం కవి ప్రత్యేకతగా నిలుస్తుంది.

ఇందులో వ్యవసాయ క్షేత్రాలు, రైతుల జీవితం, మట్టి మనుషుల గొప్పతనం, పాలకులపై నిరసన వంటి అంశాలు కవితలకు వెన్నెముకగా ఉంటాయి. శైలీ పరంగా పదచిత్రాల వాడకం, ఊహాశక్తి, అలాగే కొన్నిచోట్ల వ్యంగ్యాల మేళవింపు చాలా ఆకట్టుకుంటాయి. భావ చిత్రాలుగా ప్రత్యక్షమవుతాయి. ప్రతీకలుగా మనసును ఆహ్లాద పరుస్తాయి. ఆలోచింప చేస్తాయి. ఈ కావ్యం చదివిన తరువాత, ఒక నిజాయితీ గల కవి మనకి మన జీవితాలని అద్దంలో చూపించినట్టు అనిపిస్తుంది. "వీణవంక" కాల చిత్రం. ఇది అక్షరాల రూపంలో ఉన్న ప్రజల చరిత్ర.

వీణవంక అనే కవిత భావోద్వేగాలతో నిండిన ఓ మధురానుభూతి. ఊరుపై ప్రేమను సంగీత రాగాలతో, ప్రకృతి వర్ణనలతో, స్మృతుల మేళవింపుతో వ్యక్తం చేశాడు కవి. ఇది కేవలం ఒక ఊరిని గురించి మాత్రమే కాకుండా, ఆ ఊరును కవి మనసులో చెరగని స్థానం సంపాదించుకున్న విధానాన్ని రసోపేతంగా తెలియజేశారు.

"మూగవోయిన గొంతును పలికించటానికి "
ఆ వాగు గొంతెప్పుడూ నవనవలాడే ఒక కోయిల
గొంతు నిత్తె రోదనలు మరవటానికి
పురుగు పట్టిన సేన్లని సూసి, కుమిలిన ఎతలు
ఎగిరిపోవటం
గవ్వల ఎలుగుల జలగల గలగలల బాధల్ని ఎండి
తెర మీద సూసి నట్టైంది"

ఈ వాక్యాలలో కరుణ రసం ఉట్టిపడుతుంది. జీవితంలోని బాధను, దురదృష్టాన్ని, ఆవేదనను ఈ పంక్తులు

తెలియజేస్తాయి. ఇంకోచోట ఈ కవితలో వీర రసం కన్పిస్తుంది. "నా ఊరును సూసినపుడల్లా నాలోని రస పిపాస బయటికత్తది" ఊరుపై గర్వ భావం, దానికి సంబంధించిన గాన పరంపరలపై గౌరవం వీర రసాన్ని ప్రతిబింబిస్తుంది. మాధుర్య భరితమైన కవితా ప్రకటన. కవి మట్టివాసనల నుంచి సంగీత తరంగాల వరకు ప్రతి దానికి ఒక భావననిచ్చి, ఊరుపై ప్రేమను పరవళ్లు తొక్కించే తరహాలో ఆవిష్కరించారు. ఇది కేవలం ఓ ఊరు గురించి కాదు అది ఒక జీవన గమనాన్ని తెలియ జేసే సజీవ రచన.

ఈ వీణ నాదాలు ఆకలి ఆశలను నిలదీస్తాయి. మంచి తనం పేరున మోసపోతున్న మనిషి మౌనాన్ని పలికిస్తాయి. జీవితపు దుర్దశల తాళాలను తట్టుతూ, చైతన్యపు చిగురు లతో మనసును మెలిపిస్తాయి. ఇది మూగ గళానికి దిక్కైన సంగీత స్వరం, బీభత్సాన్ని నెమ్మదిగా నిద్రపుచ్చే ఓ మౌన గీతం.

"ఓ భీభత్సమా!" అనే కవితలో తాను చేసే ప్రతి చర్యకూ ఎలా విమర్శలు, అపహాస్యాలు, అన్యాయాలు నిందలు ఎదురవుతున్నాయో వివరించారు. ఇది మన సమాజంలో నిరుపేదలు, హీనంగా చూడబడే వర్గాల జీవన వాస్తవాలను తిరుగులేని పదాల బలంతో వర్ణించే ప్రకటనగా ఉంది. "నా సేతిలో పువ్వుంటే సాలు కత్తులున్నాయంటారు" సున్నితమైన భావనలు కూడా అనుమానంగా భావించబడతాయని, "తాటి పండును సీకితే ", " కాళ్లు మొక్కితే " వంటి వాక్యాలు సామాన్యుడి ఆనందానికీ, గెలుపుకీ కూడా సమాజం ఎలా అవహేళన చేస్తుందో చూపిస్తున్నాయి. "నల్లజెండా ఎగిరేత" అంటే నిరసన తెలిపినా తప్పే అవుతుందని కవి ఆవేదన. చివరలో "ఈసారి ఏదన్నా కూత్తే... కసుక్కున పిసికేత్త?" అని వచ్చే పోరాట పిలుపు ఇది. బాధ, క్షోభను శక్తిగా మార్చే సంకేతం. ఇందులో రౌద్ర రసంతో పాఠకుడిని లోపల ఉలిక్కిపడేలా చేస్తుంది. గతమంతా సహించి వచ్చిన కవి ఇప్పుడు తిరగబడే దశలో ఉన్నాడు. ఇది సంచలనానికి నాంది. అవమానానికి, అపహాస్యానికి వ్యతిరేకంగా వచ్చే ప్రళయ గర్జన. ఇదంతా చూసిన తర్వాత చివర్లో వచ్చే వాక్యంలో ఈ నిరాశల మధ్య మనిషి వెనకడుగు వేయడం లేదు. పోరాటానికి సిద్ధంగా ఉన్నాడని పిలుపినిస్తున్నాడు.

"ఓ త్యాగమా!" కవిత గంభీర భావోద్వేగపు మనోగతం. ఇది సామాజిక అవమానాలపై, వర్గ వివక్షపై, క్షణక్షణం మనిషిని ఖండించే వ్యవస్థపై చెలరేగిన గళం. ఈ కవితలో కవి సమాజంలోని పటిష్ఠమైన వర్గాలు ఎలా తమ పాశవికతను "శాంతవాద" ముసుగులో దోచుకుని, బలహీనులను నిత్యం బలి తీసుకుంటున్నాయో ఎండగడతాడు. "అమ్మతోడు, దొంగశాఖాహారులంతా మాంసాహారులే... మటనే కాదు. నా మటనూ కావా లంటారు." అన్న పంక్తులలో కొంతమందిని శాఖాహారుల ముసుగులో మాంసాహారం కోరే దుర్మార్గులుగా వర్ణించాడు.

"ఓ మూలవాసి" కవిత మూలవాసులైన ప్రజల మనోభావాలకు ప్రతిరూపం. ప్రకృతిని ప్రేమించే, తన లయలు, ధ్వనులు, రంగులతో సమాజానికి జీవం పోసే ఒక అసలైన జీవి మనకెదురవుతాడు. ప్రస్తుత సమాజం, రాజకీయాలు, పర్యావరణ పరిస్థితులపై మౌనంగా ఎదురు చూస్తున్న ఒక స్వరం ఇందులో ఉంది. "నెమలాటలాడునా", "సిరునవ్వే సిరునామ" లాంటి పదాలు ఒక వైపు సౌందర్యాన్ని చూపిస్తే, "శవాలకంపు", "కాలుష్యం వరదలై" వంటి పదాలు మరోవైపు అశుభ భవిష్యత్తుకు సంకేతాలు. చివరలో "నేను ఊరికే నిట్టాడిని" అనే వాక్యంతో, కవిత పాఠకుడిని ఊహలోకి, బాధలోకి తీసుకెలుతుంది.

"ఓ భాషా !" కవిత భావోద్వేగాలతో నిండిన భావ ప్రకటన. భాషపై గౌరవం, ప్రేమ, అభిమానం, గర్వం ప్రతి పాదంలో దర్శనమిస్తాయి. ఇది కేవలం భాష గురించి కాదు. ఇది ఒక జీవిత ధోరణి గురించి ఉంది, ఒక జ్ఞాపకాల పరంపర గురించి చెపుతుంది, ఓ వర్గ చరిత్ర గురించి వివరిస్తుంది. ఇది "నాది కూడా ఒక బాషే!" అని పట్టుదలగా చెప్పే నిరసన వెలువరిస్తుంది. ఈ కవిత ఒక జీవవంతమైన భాషా ప్రకటన. పాండిత్యం లేదు, అలంకారాలు లేవు, కానీ అందులో అంతరంగపు ముద్ర

ఉంది. ఈ భాష "మొండి భాష" అని చెప్పుకుంటూ, అదే దృఢత్వంతో తన గొప్పతనాన్ని చాటుతోంది. ఇది శాస్త్రీయ పూరిత భాష కాదు, కానీ శ్రావ్యత, అనుభూతి, జీవితం అనుభవం నిండిన భాష. ఇది సాంప్రదాయ శిఖరాలపై ఎదగలేదు కానీ గట్లమీద, పొలాల మధ్య, పల్లె మాటల్లో పూసిన పుష్పంలా ఉంది. ఇది నిజమైన ప్రజల భాష. ఈ భాషను సమాజం అంగీకరించక పోయినా, కవి గర్వంగా ప్రకటిస్తారు "నా బాష నేర్పు కోటానికి దిగ్గజాలను ఆరునెల్లు ఆరుసెర్ల నీల్లు తాగించిన భాష!" ఈ భాషలో మాధుర్యం ఉంది, హృదయాన్ని తాకే నిజాయితీ ఉంది. ఇది చదివాక, మనం మన భాషను, పల్లె పదాన్ని మళ్లీ ప్రేమించాలి అనిపించేటట్లు చిత్రీకరించాడు.

"ఓ దుక్కమా!" అనే కవిత సంబోధనతో ప్రారంభమై, దుక్కాన్ని ఒక సజీవ శక్తిగా చిత్రీకరించి, జీవన సంగ్రామంలో దాని స్థానాన్ని అద్భుతంగా నిక్షిప్తం చేస్తుంది. ఎండాకాలపు రంజన్‌లా పేదవారి కన్నీళ్లు నిరంతరం కారుతూనే ఉండటాన్ని, కన్నీటి తుఫాన్ల మధ్య మునిగి పోయిన వారి బతుకును ఎంతో కవితాత్మకంగా వ్యక్తీకరించారు. "తనువు తాకట్టు పెట్టినా ఏ సుఖమెరుగని రొద నాది" అనే పాదం, వేదనలో ఉన్న జీవితార్థాన్ని హృదయాన్ని తాకేలా చేస్తుంది.

పేదల జీవితాన్ని గుడిసెలు, కుక్కలు, ఎలుకల వంటి భావ చిత్రాల ద్వారా ప్రతినిధిగా చూపించడం ఎంతో శక్తి వంతమైన ప్రకటన. "గుడిసెలోని సిట్టెలుక కొరుకుదామని /రొట్టె ముక్క కోసం తొంగి సూత్తాంటే/ పాపం దాని కడుపులోనూ /ఎలుకలు పరుగెడు తుంటాయి / ఎట్టా లెక్క గట్టేది నా దుక్కం"వంటి పాదాలు సామాజిక అసమానతలపై బలమైన విమర్శను వెలిబుచ్చుతున్నాయి. కవిత చివర్లో "ఈ సారి కొడవళ్లను పండిత్తాంటే...!" అనే వాక్యం ఆశావహంగా ఉన్నప్పటికీ, అది వస్తున్న మార్పుకు ప్రతీకగా, పోరాట స్ఫూర్తికి సంకేతంగా నిలుస్తుంది. ఈ కవితలో గంభీరమైన దుఃఖ భావన, సామాజిక అసమానతలు, పేదవాడి అవస్థలు చాలా తీవ్రంగా వ్యక్తమయ్యాయి. పేదవాడి బాధలతో, కన్నీటితో కూడిన జీవితం గురించి గళమెత్తిన విలాపగీతం. "ఎండాకాలపు రంజన్ లా జీవితమంతా కన్నీల్లు"/ "తనువు తాకట్టు పెట్టినా ఏ సుఖమెరుగని రొదనాది"/ "గుడిసె ముంగటి కుక్క కంటి కింద జారే నీటి సుక్కే నా పేద గీతకొక మచ్చుతునక" ఈ కవిత మొత్తం కరుణ రసంతో నిండి ఉంది. పేదవాడి కన్నీళ్ల జీవితం, తినడానికి కూడా లేని స్థితి, జీవన పోరాటంలో ఎదురయ్యే దారుణ పరిస్థితులు హృదయాన్ని కదిలించేలా ఉన్నాయి.

"ఓ ఆకలి" కవిత పాఠకుడి హృదయాన్ని తాకేలా ఉంది. ఆకలి అనే అనుభూతిని తక్కువగా చూడకుండా, దాన్ని ఒక జీవన సమరంగా చూపించిన తీరు అద్భుతం. "కూడు కోసమే నా పోరాటమంతా కదా!" అన్న పాదం సామాన్య జన జీవన యథార్థాన్ని సాక్షాత్కారమయ్యేలా చేస్తోంది. ఈ కవితలో ఆకలి ఒక సాధారణ జీవన అవసరంగా కాకుండా, దానివల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక బాధలను కవి శక్తివంతంగా వ్యక్తీకరించారు. ఆధునిక నాగరికత అందించిన అభివృద్ధి మానవతను మరిచి పోయిందన్న విమర్శ స్పష్టంగా వ్యక్తమవుతుంది. "మీ నాగరికత మమ్ములను జంతువుల్లా సూత్తంది" అన్న వాక్యం, సామాజిక విభజనపై గట్టి ప్రశ్నలు వేస్తుంది. కవితలోని భావోద్వేగం, నిరాశ, ఆక్రోశం అన్ని కలసి ఒక సామాజిక సమూహపు ప్రశ్నగా కనిపిస్తాయి. ఇది కేవలం ఒక వ్యక్తిగత ఆకలి కాదని, అది అనేక మందిని నశింప జేసే విధంగా విస్తరిస్తున్న ఆకలి అనే సందేశం బలంగా వినిపిస్తుంది.

వీణవంక కవితా సంపుటి అట్టడుగు వర్గాల భావ జాలానికి, మానవ బతుకు బండికి ప్రతిరూపం. కనకయ్య తన అక్షరాలను ఆయుధాలుగా మార్చి, మట్టిలోంచి మొలిచిన గొంతుకల్ని వినిపించే ప్రయత్నం చేశారు. ఆయన కవిత్వం ఓ నిరవధిక ప్రయాణం. బాధ నుంచి బలానికి, దుఃఖ నుంచి ధైర్యానికి, మౌనము నుంచి ఉక్కిరి బిక్కిరి చేసే శబ్దానికి మారిన కవితా శక్తి. ఈ సంపుటిలోని ప్రతి కవితా పాఠకుడిని కదిలిస్తుంది, ఆలోచింపజేస్తుంది.

వీణవంక మౌన గీతం కాదు. ఇది చీకటి బతుకుల చీకటి కోణాల్లో మెరిసే వెలుగు. ఇది ఒక తిరుగుబాటు నాదం. కనకయ్య గళం ద్వారా వినిపించిన ప్రజల శబ్దం, మట్టివాసుల నిస్వార్థ గాథ, ఆకలితో తడిసిన కనులు, ఆక్రోశంతో అగుపించే ఊపిరి. ఈ సంపుటి చదివాక, మనం మానవతను మరింత లోతుగా, మరింత బాధతో, మరింత బాధ్యతగా చూడడం ప్రారంభిస్తాం. వీణవంక జీవన తత్వాన్ని కవిత్వ రూపంలో ఆవిష్కరించిన సమ కాలీన సాహిత్య చిహ్నం. అది తుడిచి వేయబడ్డ గొంతు లను తిరిగి పలికించిన వినూత్న ప్రయత్నం. వీణవంక మట్టిలోంచి మొలిచిన సంగీత ఘోష.

"వీణవంక" కవితా సంపుటి కనకయ్య రచనల్లో ఒక అమూల్యమైన రత్నం. దళిత జీవితాల ఆవేదన, అట్టడుగు వర్గాల వాస్తవికత, సామాజిక అసమానతలపై విమర్శ, మట్టిలో పుట్టిన మనుషుల గొంతును శక్తి వంతంగా వినిపించిన ఈ సంపుటి, కవిత్వంలో ఒక నిష్పక్షపాత పథాన్ని సృష్టించింది. కనకయ్య కవితలు కేవలం బాధల ఘోషణ కాదు. అవి పోరాట స్ఫూర్తి, ఆశావాదం, మానవత్వపు పిలుపు. సంబోధనల రూపంలో రాసిన "ఓ భీభత్సమా !", "ఓ దుక్కమా !", "ఓ ఆకలి!" వంటి కవితలు పాఠకుడిని సమాజ వాస్తవాలతో నేరుగా మాట్లాడేటట్లు చేస్తాయి. గ్రామీణ నేపథ్యం, వాడుక భాషలోని మాధుర్యం, భావోద్వేగాల లోతు, వ్యంగ్యాస్త్రా లతో కూడిన ఈ కవితలు, కనకయ్యను సమకాలీన తెలుగు కవిత్వంలో గొప్ప స్థానంలో నిలిపాయి. "వీణవంక" ఒక కవితా సంకలనం మాత్రమే కాదు, అది ప్రజల చరిత్ర, జీవన గీతం, నిరసన స్వరం. కవి హృదయంలోని కరుణ, రౌద్రం, వీరం, శాంతం వంటి రసాలు ఈ కవితల్లో సమ్మిళితమై, పాఠకుడి మనసును కదిలిస్తాయి. ఈ సంపుటి చదివిన ప్రతి ఒక్కరికీ, సమాజం లోని అసమానతలపై చైతన్యం కలిగి, మానవత్వం వైపు అడుగు వేయాలనే సందేశం అందుతుంది. కనకయ్య వీణ నాదాలు, మూగ గొంతులకు గొంతై, ఆకలి ఆశలను నిలబెడుతూ, సామాజిక న్యాయం కోసం పిలుపునిస్తాయి. "వీణవంక" ఒక కాలచిత్రం, అక్షరాల రూపంలో నడిచే ప్రజల యాత్ర.

**ఆధారగ్రంథాలు :**

1. వీణవంక... కనకయ్య.
2. ఆధునికాంధ్ర కవిత్వము, సంప్రదాయములు, ప్రయోగములు.. డా॥. సి.నారాయణరెడ్డి.

★★★

BHAVAVEENA
Vol. 22, Issue. 05, May 2025
భావవీణ
ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# ఆధునిక వచన కవిత్వం - సామాజిక చైతన్యం

- వంజరి రాజేశ్వరి, తెలుగు అధ్యాపకురాలు, గిరిజన గురుకుల మహిళ డిగ్రీ కళాశాల, షాద్ నగర్, హైదరాబాద్.

తెలుగు సాహిత్యంలో వచన కవిత్వం ఒక మహత్తర మైన, విప్లవాత్మకమైన మార్పును తీసుకొచ్చింది. ఇది కేవలం పాఠకుల మనోరంజకానికి పరిమితం కాకుండా, సమాజానికి అద్దంగా మారి ప్రజల సమస్యలను, సామాజిక అన్యాయాలను, విప్లవాలను ప్రతిబింబించింది.

19వ శతాబ్దం చివరలో వచన కవిత్వం తొలిసారి ప్రాచుర్యంలోకి వచ్చి, 29వ శతాబ్దంలో ఇది విస్తృతంగా ప్రచారం పొందింది. ముఖ్యంగా స్వాతంత్ర్యం తరువాత వచన కవిత్వం సామాజిక చైతన్యాన్ని పెంచే సాధనంగా మారింది, సామాజిక స్పృహ ప్రజలలో పెంపొందించింది.

## వచన కవిత్వం పరిణామం :

తెలుగు సాహిత్యంలో కవిత్వం ప్రధానంగా గీతికా శైలిలో ఉండేది. అయితే కాలక్రమేణా కవిత్వం సామాజిక స్పృహతో, నిజ జీవితానికి మరింత దగ్గర అవ్వవలసిన అవసరం ఏర్పడింది.

## ఆధునిక వచన కవిత్వం దశలు :

### ప్రారంభ దశ (1900-1940)

1990 - 1940 వరకు తెలుగు సాహిత్యంలో వచన కవితల ప్రారంభ దశ ఉంది. ఈ దశలో పద్య కవితల స్థానంలో, వచన కవితలకు ప్రాధాన్యత పెరిగింది. ఈ కవితలు ఛందో విముక్తి, భావుకత, ఆధునికత వంటి లక్షణాలతో రాశారు.

### కుందుర్తి ఆంజనేయులు :

వచన కవితల పితామహుడిగా కుందుర్తి ఆంజ నేయులు గారిని పేర్కొంటారు. ఈ దశలో వచన కవితల ఉద్యమాన్ని ప్రారంభించారు.

### శ్రీశ్రీ :

ఈ కవి వచన కవితల ద్వారా తెలుగు సాహిత్యంలో ఒక నూతన శైలిని తీసుకవచ్చారు.

### శిష్టా, పఠాభి, నారాయణబాబు :

ఈ కవులను కూడా వచన కవితలకు ఆద్యులుగా పేర్కొంటారు. పద్య కవితల నుండి విముక్తి పొంది కొంతమంది కవులు వచన కవితలకు ప్రాధాన్యమిచ్చారు. వచన కవితలు ఆధునికతను ప్రతిబింబిస్తాయి. అంతేకాకుండా వాడుక భాషకు ప్రాధాన్యతను ఇస్తాయి.

### విప్లవ దశ (1940 - 1970) :

1940 - 1970 మధ్య వచన కవిత్వం విప్లవ దశలో ఒక ముఖ్యమైన దశగా చెప్పవచ్చును. ఈ కాలంలో కవులు పద్యం నుండి వచన కవిత్వం వైపు వారి కవిత్వాన్ని మళ్ళించారు. దీని ద్వారా తెలుగు కవిత్వం నూతన రూపం, శైలి మరియు భావాలను సంతరించుకుంది.

కవులు తమ భావాలను, అనుభవాలను మరియు ఆలోచనలను మరింత నేరుగా మరియు స్పష్టంగా వ్యక్తం చేయుటకు వచన కవిత్వంను ఉపయోగించారు.

ఈ కాలపు కవులు సమాజం, రాజకీయాలు మరియు ఇతర అంశాల పట్ల తమ అవగాహనను మరియు నిరసనను వచన కవిత్వం ద్వారా వ్యక్తపరిచారు.

కవుల వాడుక భాషను మరియు కొత్త పదాలను వచన కవిత్వంలో ప్రయోగించారు.

ఈ కాలపు కవులలో శ్రీశ్రీ, కుందుర్తి, కృష్ణమూర్తి, శిష్టా, పఠాభి మొదలైన వారిని ప్రధాన కవులుగా చెప్పవచ్చును.

## దళిత, స్త్రీవాద కవిత్వం :

ఆధునిక వచన కవిత్వం, దళిత స్త్రీవాద కవిత్వం అనేవి ఆధునిక కవిత్వంలో ముఖ్యమైన భావనలు. ఇవి సమాజంలోని అణగారిన వర్గాలు ముఖ్యంగా దళిత మరియు స్త్రీల యొక్క అనుభవాలను, భావాలను వెలికి తీసే ప్రయత్నం చేశాయి.

దళిత స్త్రీవాద కవిత్వం అంటే దళితులు మరియు

స్త్రీలు సమాజంలో ఎదుర్కొనే కుల, లింగ వివక్షలను ప్రశ్నించడం మరియు వారి అనుభవాలను కవిత్వం ద్వారా పంచుకోవడం.

ఈ కవిత్వం సామాజిక అన్యాయం, కులతత్వ వివక్ష మరియు స్త్రీలపై వివక్షను నిరసించే ప్రయత్నం చేస్తుంది.

ఈ కవిత్వం ముఖ్యంగా దళిత మరియు స్త్రీల యొక్క సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులను వివరిస్తూ, వారి స్వేచ్ఛ మరియు సమానత్వంకై, సమాజంలో మార్పు తీసుకరావడానికి ఈ వర్గాల వారిని చైతన్యం చేయడానికి దోహదపడుతుంది.

## దళిత కవులు :

అన్నభావుసారే, సి.వి. రామచంద్రరావు.

## స్త్రీవాద కవయిత్రులు :

చల్లపల్లి స్వరూపారాణి, జూపాక సుభద్ర, జయప్రద, సావిత్రి, ఓల్గా మొదలైనవారు.

## ఆధునిక సామాజిక సమస్యలపై కవిత్వం (1990 - ప్రస్తుతం) :

ఇది ఛందోరహితమైన భాషలో, సరళమైన పదాలతో భావాలను నేరుగా వ్యక్తీకరించే ఒక కవిత్వం ప్రక్రియ. ఈ ప్రక్రియ ద్వారా సమాజంలో ఏర్పడే సమస్యలను, అన్యాయాలను, అప్రాధాన్యతలను కవి తన భావాలతో, అనుభూతులతో ప్రజలకు తెలిపి తద్వారా వారిని చైతన్యవంతం చేయడానికి ప్రయత్నిస్తాడు.

ఆధునిక సామాజిక సమస్యలపై వచన కవిత్వంపై కొన్ని ఉదాహరణలు పరిశీలించినట్లయితే:

**మానవ హక్కుల ఉల్లంఘన :**

సమాజంలో జరుగుతున్న వివక్షత, అన్యాయం, హింస వంటి మానవ హక్కుల ఉల్లంఘనలను కవి వచన కవిత్వం ద్వారా ప్రశ్నిస్తాడు.

**పర్యావరణ క్షీణత :**

వాయువు, నీటి కాలుష్యం, అటవీ నష్టం, జీవవైవిధ్యం తగ్గిపోవడం వంటి పర్యావరణ సమస్యలను కవి తన కవితలలో వ్యక్తీకరిస్తాడు.

**సామాజిక అసమానతలు :**

కుల, మత, వర్గ, లింగ, అసమానతలు, పేదరికం, నిరుద్యోగం వంటి సామాజిక సమస్యలను కవి వచన కవిత్వం ద్వారా ఎత్తి చూపుతాడు.

**విద్య, వైద్యం, ఉపాధి కల్పన :**

సమాజంలో విద్య, వైద్యం, ఉపాధి కల్పన వంటి అవసరాలకు సంబంధించిన సమస్యలను కవి వచన కవిత్వం ద్వారా ప్రజలకు తెలుపుతాడు.

## వచన కవిత్వం ద్వారా సామాజిక సమస్యలకు పరిష్కారాలు :

**సమాజ చైతన్యం :**

వచన కవిత్వం ద్వారా సమాజంలో సమస్యల గురించి అవగాహన కల్పిస్తుంది.

**నిరసన :**

వచన కవిత్వం ద్వారా సామాజిక అన్యాయం, అక్రమాల పట్ల నిరసన వ్యక్తం చేయడమే కాకుండా ప్రజలకు సామాజిక సమస్యల పరిష్కారానికి స్పష్టమైన సందేశం ఇవ్వవచ్చు.

**ఉదాహరణకు :**

"ఎక్కడో ఒక మూలలో
కాలిపోయిన కనురెప్పలు
కలలను కరిగించిన వేదనే"

ఈ కవిత సామాజిక అసమానతలు, పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలను గురించి తెలుపుతుంది.

ఈ విధంగా వచన కవిత్వం 1900 సంవత్సరం నుండి నేటి వరకు సమాజంలో చైతన్యం తేవడానికి ఎంతగానో ఉపకరిస్తుంది.

## ఆధునిక వచన కవిత్వం లక్షణాలు :

శ్రీశ్రీ గారు అన్నట్లు ఛందో బందోస్తులన్నీ వచన కవిత తరిచింది.

**స్వేచ్ఛావృత్త సౌందర్యం :**

వచన కవిత్వంలో లయబద్ధతను తగ్గించి భావ ప్రకటనకు ప్రాముఖ్యతనిస్తుంది.

**సామాజిక చైతన్యం :**

సామాజిక అన్యాయాలను ప్రశ్నించడం, సంఘర్షణలను ప్రతిబింబించడం.

**వ్యక్తిగత భావోద్వేగాల ప్రతిఫలనం :**

కవి తన జీవిత అనుభవాలను, భౌతిక వాస్తవాలను నిష్కపటంగా వ్యక్తీకరించగల్గుతున్నాడు.

**నవతరం భావజాలం :**

ఆధునిక జీవన విధానాలు, మానవ సంబంధాల్లో మార్పులు, స్త్రీ - పురుష సమానత్వం వంటి అంశాలు.

వచన కవిత్వలో గేయ కవితల లాగా మాత్రా ఛందస్సు కూడా నిబద్ధం కాదు.

కాలం మారిన దశలో పాత కవి సంప్రదాయాలను, అలంకారాలను వచన కవిత్వ తిరస్కరించింది.

సామాజిక చైతన్యానిన కలిగించే కవిత వస్తు నిర్మాణం వచన కవితకు ప్రత్యేకం.

ఆకర్షణీయమైన అంత్య ప్రాసలు వచన కవిత్వకు అలంకారాలుగా ఉంటాయి.

కుందుర్తి ఆంజనేయులు వచన కవితా పితామహుడిగా పేరుపొందాడు. పద్యమే కవిత్వమని అపోహ పడేవారికి ఆధునిక కాలానికి వచనమే తగినదని నిరూపించే దశలో కుందుర్తి 1950లో "ఫ్రీవర్స్ ఫ్రంట్"ను స్థాపించాడు. ఈయన రచించిన "నగరంలో వాన" వచన కవితా కావ్యం. వచన కవిత్వ ఉద్యమం తెలుగు సాహిత్య లోకంలో దుమారం లేపింది.

ఆధునిక కవులలో అద్భుతమైన వచన కవితలు రాస్తున్న వారిలో కె. శివారెడ్డి, నందిని సిద్దారెడ్డి, ప్రేమ్‌చంద్, అఫ్సర్ వంటి కవులు వచన కవితా ప్రక్రియకు వన్నెలు తెస్తున్నారు.

19వ శతాబ్దం చివరలో కొన్ని విప్లవాత్మకమైన భావజాలం రచనలు వచన శైలిలో వెలువడ్డాయి.

శ్రీశ్రీ, కాళోజి, గుర్రం జాషువా, కట్టా నారాయణ స్వామి వంటి కవులు ఈ కవిత్వాన్ని సామాజిక మార్పుకు, చైతన్యాన్ని ఉపయోగించారు.

వచన కవిత్వం ఆధునిక భాషను, ప్రజల నిత్యజీవిత సమస్యలను ప్రతిబింబిస్తూ ఒక కొత్త ఉద్యమంగా మారింది.

## సామాజిక ఉద్యమాల్లో వచన కవిత్వం ప్రాముఖ్యత:

**విప్లవ కవిత్వం :**

కార్మికుల, రైతుల హక్కుల కోసం జరిగిన ఉద్యమాల్లో వచన కవిత్వం ప్రధాన పాత్ర పోషించింది.

శ్రీశ్రీ - "మహాప్రస్థానం" కవిత్వ సంపుటి కార్మిక, విప్లవ ఉద్యమాలకు ప్రేరణగా నిలిచింది.

భూస్వామ్య వ్యతిరేక ఉద్యమాలు, సామ్యవాద ఉద్యమాలకు ప్రాముఖ్యమైన మార్గదర్శకత్వం వచన కవిత్వం రాసింది.

**ఉదాహరణకి :**

"గల్లీ గల్లికి గోదావరి పారుతూనే ఉంది
కార్మికుని చెమటతో కడగబడే భూమి ఎప్పుడో"

**దళిత కవిత్వం :**

"దళిత హక్కులు, సామాజిక న్యాయం, కుల వివక్ష వ్యతిరేకత" ప్రధాన అంశాలుగా మారాయి.

1. గుర్రం జాషువా, జి. లక్ష్మీనరసయ్య, బోయి భీమన్న లాంటి కవులు దళితుల పక్షాన నిలిచారు.
2. దళిత కవిత్వం ఆధునిక సమాజంలో సమానత్వం కోసం పౌరహక్కుల పోరాటాల్లో మేల్కొలిపింది.

**గుర్రం జాషువా వచన కవిత్వం :**

"వాని గుడిసె మీద వాలిన కాకి నా గుడిసె మీద
వాలగూడదప్పుడు
కాకులంద మాల కాకి మాదిగ కాకి
ఝాడిసేయ మా విరోధములను"

అంటూ మాల మాదిగల విభేదాల్ని బయటపెట్టాడు.

"దేవుడొక్కడు మాకు దేవళంబులు రెండు /
దేశమొకటి మాకు తెగలు రెండు"

అంటూ విమర్శించాడు. స్వతంత్ర భారతం దళితు

లకు రాజ్యాధికార భాగాన్ని తీసుకొస్తుందని విశ్వాసం వెల్లడించాడు.

**స్త్రీల హక్కుల కోసం వచన కవిత్వం :**

మహిళల హక్కులు, గృహహింస, విద్యా స్వాతంత్ర్యం స్వీయ గౌరవం వంటి అంశాలను ప్రస్తావిస్తూ రచనలు జరిగాయి.

స్త్రీవాద కవిత్వం వచనంతోనే పదునెక్కి ఎర్రదనాన్ని సంతరించుకుంది. స్త్రీవాద కవయిత్రులలో ముఖ్యంగా చెప్పుకోదగ్గవారు సాధికారత సాధించే దిశగా ప్రయాణిస్తున్న వారిలో ఓల్గా, జయప్రద, సావిత్రి, విమల, కొండెపూడి నిర్మల, పాటిబండ్ల రజని, షాజహాన మొదలగువారు.

"పెళ్ళంటే పెద్దశిక్షని
మొగుడంటే స్వేచ్ఛా భక్షకుడని
మేం పాలిచ్చి పెంచిన జనంలో సగమే
మమ్మల్ని విభజించి పాలిస్తోంది"
- సావిత్రి (బందిపోటు)

"విక్రమించే వామనుడి
మూడోపాదమై పెరిగి పెరిగి ఆడజాతిపై
ఆఖరు అడుగు పెట్టబోతోంది" (జయప్రద)

**ఆధునిక సామాజిక సమస్యలపై వచన కవిత్వం:**

ప్రస్తుత కాలంలో వచన కవిత్వం పర్యావరణ నాశనం, కార్పోరేట్ దోపిడీ, నిరుద్యోగం, రాజకీయ అవినీతిపై కూడా దృష్టి సారిస్తోంది.

**ఆధునిక వచన కవిత్వంపై వచ్చిన ముఖ్య రచనలు :**

| | |
|---|---|
| "మహాప్రస్థానం" | - శ్రీశ్రీ |
| "నా గొడవ" | - కాళోజి |
| "ఎర్ర పావురాలు" | - అలిశెట్టి ప్రభాకర్ |
| "మధ్యతరగతి మందహాసం" | - సి.నారాయణరెడ్డి |
| "ప్రాణహిత" | - నందిని సిద్ధారెడ్డి |
| "పొలికట్టే" | - జూలూరి గౌరీశంకర్ |
| "నేనొక నల్లమబ్బునేత" | - అనిశెట్టి రజిత |
| "హైటెక్ సిటీ మామ్‌కి స్వాగతం | - జూపాక సుభద్ర |
| "వలస" | - అఫ్సర్ |
| "కొత్త గబ్బిలం" | - ఎండ్లూరి సుధాకర్ |
| "కర్షకులు" | - జూజుల గౌరి |

**ముగింపు :**

ప్రస్తుతం ఆధునిక వచన కవిత్వం సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం అవుతుంది. యువ రచయితలు "పర్యావరణ సమస్యలు, సామాజిక సమస్యలు, ఆధునిక రాజకీయ అనిశ్చితి, కార్పొరేట్ వ్యతిరేక ఉద్యమాలు మొదలగు అనేక అంశాలపై వచన కవిత్వాన్ని రాస్తూ సమాజంలో చైతన్యం తేవడానికి ప్రయత్నిస్తున్నారు. ఆధునిక వచన కవిత్వం కేవలం కవిత్వ ప్రక్రియగా మాత్రమే కాకుండా "సామాజిక మార్పు సాధనంగా" మారింది. ఇది దళితులు, వెనుకబడిన తరగతులు, స్త్రీలు, కార్మికులు, రైతులు, విద్యార్థులు మొదలగు వంటి వర్గాలకు వాణిగా మారి, విప్లవానికి నాంది పలికింది. ఆధునిక వచన కవిత్వం ప్రజల సమస్యలను అర్థం చేసుకొని సమాజ చైతన్యాన్ని దోహద పడుతుంది.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. శ్రీశ్రీ - మహాప్రస్థానం
2. తెలుగు దళిత సాహిత్యం - మధురాంతక రాజారాం
3. తెలుగు కవిత్వ పరిణామం - ఆచార్య జయధీర్ తిరుమలరావు
4. ఆధునిక తెలుగు సాహిత్యం - చింతకింది శ్రీనివాస్
5. వచన కవిత్వ చరిత్ర - విశాలాంధ్ర పబ్లికేషన్స్
6. అంతర్జాలం

★

BHAVAVEENA
Vol. 22, Issue. 05, May 2025

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# పాకాల యశోదారెడ్డి కథలు - మాండలిక భాష విశిష్టత:

- **రాఘవేంద్ర రావు,** తెలుగు ఉపన్యాసకులు, ఎం వి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహబూబ్ నగర్.

## 1.ఉపోద్ఘాతం:

తెలుగు సాహితీవేత్తలలో అత్యంత ప్రజాదరణ పొందిన తొలి తరం కథా రచయిత్రిలలో అగ్రశ్రేణి రచయిత్రి పాకాల యశోదారెడ్డి."మహాలక్ష్మి ముచ్చట్లు" అనే పేరుతో రేడియో ధారావాహిక కార్యక్రమం ద్వారా తెలంగాణ మాండలిక భాషను ప్రపంచానికి పరిచయం చేసిన తొలి రచయిత్రి యశోదా రెడ్డి.ఆనాటి గ్రామీణ సమాజంలో స్త్రీలపై ఎన్నో ఆంక్షలు ఉన్నప్పటికీ పాకాల యశోదా రెడ్డి వాటిని అధిక మించి, ఓ మారుమూల గ్రామం నుండి హైదరాబాద్ వచ్చి చదువుకొని ఓ గొప్ప విశ్వవిద్యాలయ ఆచార్యులుగా ఉద్యోగం సంపాదించడం ఎంతో గొప్ప విశేషం.

## 2. బాల్యం - విద్యాభ్యాసం:

పాకాల యశోదా రెడ్డి 1929, ఆగస్టు 8వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా (ప్రస్తుతం నాగర్ కర్నూల్) బిజినేపల్లి గ్రామంలో పాకాల కాశిరెడ్డి సరస్వతమ్మ దంపతులకు జన్మించింది. ప్రాథమిక విద్యాభ్యాసం సొంత గ్రామంలో, పాఠశాల విద్య హైదరాబాద్ నారాయణగూడ లోని బాలికల ఉన్నత పాఠశాలలో పూర్తి చేసింది. తరువాత రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి ప్రోత్సాహంతో కళాశాల విద్యను పూర్తి చేసింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి తెలుగు సంస్కృత భాషల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. అదే విశ్వవిద్యా లయంలో తెలుగులో హరివంశాలు అనే అంశంపై పరిశోధన చేసి డాక్టర్ పట్టాను పొందింది. 1976లో ఆలీగర్ విశ్వవిద్యాలయం నుండి డి.లీట్ పొందింది. యశోదా రెడ్డికి హిందీ ఉర్దూ, కన్నడ, జర్మన్ భాషలలో ప్రావీణ్యం ఉంది. యశోదా రెడ్డి 1955లో హైదరాబాద్‌లో కోటి మహిళా కళాశాలలో అధ్యాపకురాలిగా ఉద్యోగ జీవితం ప్రారంభించింది. తరువాత కాలంలో రీడర్‌గా, ప్రొఫెసర్‌గా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పని చేసి,1989 పదవి విరమణ చేసింది.ఆమె ప్రఖ్యాత ప్రపంచ చిత్రకారుడు పాకాల తిరుమల రెడ్డితో 1947 లో వివాహం జరిగింది. తరువాత భర్త కలిసి హైదరాబాద్‌లోని నారాయణగూడ స్థిరపడి చనిపోయేంత వరకు ఆమె అదే గృహంలో ఉన్నారు.

## 3. పాకాల యశోదారెడ్డి రచనలు:

పాకాల యశోదారెడ్డికి చిన్నతనం నుంచి తెలుగు భాష పట్ల, తెలుగు సాహిత్యం పట్ల ఎంతో మక్కువ. ఆమె రచనలు తెలుగు భాష , సంస్కృతి ఉట్టిపడుతుంది. సమాజంలో జరిగే చిన్న చిన్న సంఘటనలే ఇతివృత్తాలుగా స్వీకరించి ఎన్నో వైవిధ్యమైన రచనలు చేశారు. వీరు కొన్ని కవితలు వ్రాశారు అవి రెండు కవిత సంపుటికాలుగా ముద్రించబడ్డాయి. వాటిలో ఒకటి భావ కవితా సంపుటి రెండవది ఉగాదికి ఉయ్యాల, అదేవిధంగా దాదాపు 100కు పైగా కథల రాశారు వాటిలో 63 కథలు మాత్రమే మూడు ప్రజా సంపుటికలుగా ప్రచురించబడ్డాయి. వాటిలో మొదటి కథా సంపుటి "మా ఊరి ముచ్చట్లు" (1973) దీనిలో 1920-40 సంవత్సరాల నాటి తెలంగాణ గ్రామీణ విధానాన్ని అల్లకట్టినట్టుగా చిత్రించింది. రెండవ కథా సంపుటి"ఎచ్చమ్మ కథలు"(1999) దీనిలో 1950-70 సంవత్సరాల మధ్యలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు, ఆచారాలు గురించి చక్కగా వివరించండి. మూడవ కథ సంపుటి"ధర్మశాల (2000) దీనిలో 1980-90 నాటికి తెలంగాణ సమాజంలో వచ్చిన నూతన మార్పులకు దర్పణం పడుతుంది. పాకాల యశోదారెడ్డి కథా సాహిత్యంలో తెలంగాణ భాష యాసను అక్షర బద్ధం చేసింది. ముఖ్యంగా మావూరి ముచ్చట్లు, ఎచ్చమ్మ కథలలో పాలమూరు జిల్లా మాండలిక భాషను ఎంత అద్భుతంగా ప్రయోగించారు.

## 4. పాకాల యశోదారెడ్డి కథలు-మాండలిక భాష విశిష్టత:

యశోదారెడ్డి కదా సాహిత్యంలో తెలంగాణ ప్రజల

జీవన విధానం వారి సంస్కృతి, సంప్రదాయాలతో పాటు మాండలిక నుడికారాలకు అద్దం పడుతుంది.

ఎచ్చమ్మ కథలకు ముందుమాటలో "ఒక జాతి సంస్కృతిలో ఆ జాతి జీవనవిధానం ప్రతిఫలిస్తుంది. ఈ సంస్కృతీ సర్వస్వం ఆ జాతి భాషలో నిక్షిప్తమై జీవిస్తుంది. ఆ భాష ఆ జాతికి ప్రత్యేకమైన ఆచార వ్యవహార, ఆర్థిక, రాజకీయ, సామాజిక మూలధాతువులను జీర్ణించుకొని రససిద్ధిని పొంది జాతీయాల్లో, పలుకుబళ్లలో, సామెతల్లో పొందుపడి ప్రభుత్వాన్ని నెరుపుతుంది. ఒక భాషలో ఒక నానుడి కానీ, సామెత కానీ, జాతీయం కానీ అలవోకగా పుట్టదు. ఆయా జాతీయులు, తలలు పండినవారి అనుభవాన్ని వడ్రడబోసి నిగ్గుదేల్చిన సారమే ఈ నుడికారపు ఇంపుసొంపులు. అందుకే అవి భాషకు జీవనాడి. ప్రాణ ధాతువుల వంటివి అని" అభిప్రాయ పడింది యశోదా రెడ్డి. ఆమె కథల నిండా తెలంగాణా నుడికారపు సొంపులకు పెద్దపీట వేసింది.

యశోదారెడ్డి అప్రయత్నంగానే తెలంగాణాలో ప్రజల నోళ్ళలో ఆడే ఎన్నో అచ్చమైన తెలుగు నుడికారాలను, పలుకుబడులను తన కథల్లో వాడారు. ఆ సారిసెకే పోతుండ, మిటికెళ్ళన్ని ఇరుస్త, ఆకు మరుగు పిందోలె, ఊరచ్‌ఊరిచ్చి చెప్తున్న, కావలిచ్చుకొని, మీకంత కష్టమైనా దుర్ల, నా కొడుకు మీ కండ్లకానంది మీ ఇంట్ల నేనెందుకు, ముద్దిచ్చుకున్నది, మళ్ళీ కాపిరం జేస్తవని నా కోర్కె సామాను పెట్టుకొనికె తనబ్బీలుండేవి, ఏగిర్తవడలేదు, వొణ్కలేదు, గేరొచ్చి బాటల సుట్కపడేవు, కట్టున కదిలింది (గుంపుగా నడిచింది), నా సొతాగ జూసిన, ఎవరి ఎచ్చులు వాళ్ళవి, సెరిసగం రాత్రి దాంక, తెల్లారెట్యాళ్ళకు, పోయొస్తా పదిలం ఇల్లు, కంట్ల కనుపాపను దీసినట్లు, మిర్రెక్కి కూసున్నది, తన రక్త సమందం మీద గుంజదా, నెయ్యి గారంగ గార్వంగ ఎంచె మరి, బూమికి మొగులుకు అంటకుండ యాళ్ళాడ్తలేమంట, కాపిరం కంపల వడ్డది, మిర్గం బూనకముందె లగ్గం గావాలె, పారజూసింది, మనమెవ్వరం ముడేసేటందుకు ఇడ్సెటందుకు, సిగ్గూ శరము పురాగ సిట్టెడు గుగ్గిళ్ళ కమ్మినట్లు సొండవు, ఏడిసిన కన్ను దుడ్సినట్లు, మన ఎల్తోటి మన కండ్లు వొడిసే కాలం, ముదురుకొని గంగెద్దోలె నెత్తి ఊపింది... వంటి ఎన్నో తెలంగాణ నుడికారాలను యశోదారెడ్డి తన కథనశైలిలో, పాత్రల సంభాషణల్లో వాడారు.

తెలంగాణాకే పరిమితమై తెలుగులో 'శిలాజాలు' 'ఫాసిల్'గా నిలిచిపోయిన అచ్చమైన తెలుగు పదాలను యశోదారెడ్డి తన కథల్లో అడుగడుగునా ప్రయోగించారు. ఆపతి, తిప్పలు, కులం తలం (కులం హోదా), కడ్పు మసిలి, నెత్తురుకండ (రక్త సంబంధం గల), ఎన్క కట్టువడ్తరు, ఆరివారం (ప్రేమ), జోలి, బింకి (లొట్టి), అంగీ, గునియుట, ముర్మ సూసుడు, పొంటి, యాడివి, యాడ, కుందేరు, శమ్లు (తలపాగ), తండ్లాడు (బాధపడు), కుత్కె, గదుమ, దొర్కిచ్చుకొని, పాటిచ్చిచూ, తనబ్బీ, యారాలు, ఒక్కపారె, నీల్గుడు (గర్వం), కాపాయం (పొదుపు), మైదులోడు (మత్తుచల్లి ఎత్తుకపోయేవాడు), పెబ్బ (పెద్ద), గాసీం, రివాజు, పొర, లొల్లి, తస్తరి (పళ్ళెం), ఎక్కటేసింది, సొరికె, గొల్క (చెవులకు ముక్కుకు వేలాడే లోలకు), వాలాయించి, ఏలంతపోరి, యాజ్జేస్త, కాకరొడ్లు (బాస్మతి), వైనాలు, బుగులు, వయి (పుస్తకం), యాట, కీస, నాదాని (తలవంపు), అరుసుకొనుడు బర్మి (దుస్సి), దూప. గిర్క బర్తి (బరువు), ఉర్మినం, తోల్కరమ్మని, బర్రు, మెత్త, తీరువాణం (తీరికగా), దీరాలు (సాధింపులు), తరువాటుగ, ఎచ్చులు, మిడికి (బాధపడి), రంతు... వంటి తెలంగాణాలో ప్రజల నోళ్ళలో ఆడే ఎన్నో తెలుగు పదాలను యశోదారెడ్డి తన కథల్లో వాడారు. యశోదారెడ్డి పుట్టిన పాలమూరు జిల్లా బిజినేపల్లి గ్రామం ప్రాంతంలో ఉండే యాసతో కూడిన పదాలను, నుడికారాలను ఆమె చాలా చోట్ల కథల్లో ప్రయోగించారు. ల్యాక (లెక్క), ఆడివిల్ల, కాపిరం, సాళ్ళె, ఇంగ, యాది (ఏది), ఎతకత (మంచి చెడ్డ), ఇనవస్తి, నోట్ల్య దుసి పడ్డట్లు, న్యాల సెనకాయ, ఇంకా ప్రాణవార్తికం (ప్రేమ), తుర్తుల (తురంత్ /తొందరగా), తిర్మం (తిరగటం), వొస్తుండరు, కదుల్కం మెదులం చేయకున్కి మొదలైన ఎన్నో పాలమూరు యాసతో కూడిన పదాలు యశోదారెడ్డి కథల్లో చోటు చేసుకున్నాయి.

యశోదారెడ్డి కథల్లో వస్తువు, కథనం, కథన శైలి, పాత్రలు, సంభాషణలు, స్వగతాలు, ప్రకృత్యాది వర్ణనలు అన్నీ విలక్షణంగా ఉంటాయి.

| | |
|---|---|
| **వయ్యి.** | **పుస్తకం** |
| బాగే ఆమ్. | పబ్లిక్ గార్డెన్స్ ( ఉర్దూ) |
| గుర్గి. | గురిగి /మట్టితో చేసిన కుండ ఆకారంలోని అతి చిన్న పాత్ర |
| ఇంగులం. | ఇంగులము/ నిప్పు |
| హవాకోరి. | వాహ్యాళి/ గాలికోసం పచ్చదనంలో కాలి నడక |
| నాదాని. | అవమానం |
| గుట్కుమన్నాడు. | ఊపిరి మింగడం/ చనిపోవడం |
| మిర్గం. | మృగశిర |
| వష్టిమి. | వష్టిమయ్య/ వైష్ణవ పూజారి |
| చింతపలపండ్లు. | సీతాఫలాలు |
| బర్పటము. | దొడ్డు రవ్వగా చేయుట నేల శనక్కాయ /వేరు శనగ/ బుడ్డలు |
| దూప | దాహము |
| మిత్తి. | మృత్యువు/చావు/వడ్డీ |
| అలవాటుపొంటి. | అలవాటు ప్రకారము |
| తోడ్కెలు. | తోడ్కలు/ చర్మము |
| దుడ్లు. | పైసలు |
| కుచ్చపు దుడ్లు. | నాలుగు పైసలు |
| మారెమ్మ. | ప్లేగు |
| మారెమ్మవుట్ట. | ప్లేగు రాను |
| తుప్పలు. | చింరవందరగా తెగినట్లు ఉండే వెంట్రుకలు |
| శావ / చేవ / శక్తి | బలము |
| దాణబుట్ట. | పశువుల తిండి ఉంచే బుట్ట. |
| ఆయుదం | ఆముదం |
| లేకిడితనం. | తక్కువ మోతాదు కూడా కావాలని ఆశించడం |

ఇటువంటి అనేక తెలంగాణా మాండలికాలను ఎన్నో వాడింది ఈమె. గంగాళంల చాప చెర్లపడ్డట్టు ...పంజరంలో ఇడిసిన చిల్కోలె వంటి ఉపమానాలను వాడింది. మొత్తంగా తెలంగాణా మాండలికం అంటే యశోదారెడ్డి అన్నంతగా ఈమె రచనలలో తెలంగాణా మాండలికం ఒదిగిపోయింది. ఇలాంటి గొప్ప సాహితీ వేత్త పాకాల యశోదారెడ్డి 2007 అక్టోబర్ 7వ తారీకున హైదరాబాద్ లో మరణించారు.

5. ముగింపు:-

తొలి తరం కథా రచయిత్రిలో అత్యంత ప్రజాదరణ పొందిన తొలి రచయిత్రి పాకాల యశోదా రెడ్డి. గ్రామీణ ప్రాంతంలో సామాన్య మధ్య తరగతి కుటుంబంలో చిన్న గ్రామంలో జన్మించింది. ఉన్నత చదువు లు కోసం హైదరాబాద్ వచ్చి ఉన్నత చదువులు అభ్యసించి యూనివర్సిటీ ప్రొఫెసర్ గా స్థిరపడి. చిన్నతనం నుండి ఆమెకు తెలుగు భాష మరియు సాహిత్యం పై ఉన్న ఆసక్తి ఆమెను మంచి కథా రచయిత్రిగా అద్భుతమైన రచనలను చేయగలిగింది. "మహాలక్ష్మి ముచ్చట్లు" అనే వీడియో ధారావాహిక కార్యక్రమం ద్వారా తెలంగాణ మాండలిక భాష ప్రపంచానికి తెలియపరచిన తొలి కథ రచయిత్రి పాకాల యశోద రెడ్డి అని చెప్పడం ఎంత మాత్రం అతిశయోక్తి కాదు.

**ఆధార గ్రంథాలు:-**

1. పాలమూరు ఆధునిక యుగ కవుల చరిత్ర....ఆచార్య ఎస్వీ రామారావు
2. మహబూబ్ నగర్ జిల్లా సర్వస్వం.....బి.ఎన్. శాస్త్రి
3. మావూరి ముచ్చట్లు......పాకాల యశోదారెడ్డి
4. ఎచ్చమ్మ కథలు....... పాకాల యశోదారెడ్డి
5. ధర్మశాల........ పాకాల యశోదారెడ్డి
6. పాలమూరు కవిత........ భీంపల్లి శ్రీకాంత్ ...

★

# కోమలాదేవి నవలలు – కుటుంబ జీవనంలో విభిన్న ధోరణులు

– పి. నాగశ్రుతి, పరిశోధకురాలు, తెలుగుశాఖ, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప.

## ప్రవేశిక :

ప్రపంచంలోనే భారతీయ కుటుంబ వ్యవస్థ విశిష్ట మైనదని ప్రాచ్య, పాశ్యాత్యులు కొనియాడుతున్నారు. ఈ కుటుంబానికి ఆలంబనమైన దాంపత్య బంధాన్ని గురించి రామాయణం, భారతం, భాగవతం విశేషంగా పేర్కొం టున్నాయి. రామునితో పాటు సీత కూడా అరణ్యవాసానికి వెళ్ళింది. ద్రౌపదీ పాండవులతోబాటు అరణ్య, అజ్ఞాత వాసం గడిపారు. భర్త ఎక్కడుంటే భార్య అక్కడే ఉ ండాలని ఈ వృత్తాంతాలు తెలుపుతున్నాయి. అదేవిధంగా పూర్వపురాజులు, యజ్ఞయాగాదులు నిర్వహించినప్పుడు భార్యను పక్కన కూర్చుండబెట్టుకొని తనతో సమానంగా స్థానమిచ్చి ఆ కార్యాలను నిర్వహించారు. నేడూ భారతీ యులు ఆ సాంప్రదాయాన్నే పాటిస్తున్నారు. రేపటికీ ఎప్పటికీ పాటిస్తారు. అంతటి పటిష్టత కలిగిన ఈ దాంపత్య బంధంలో కొన్ని కలతలు వస్తుంటాయి. అవగాహన లేమితో అలాంటివి కొన్ని సందర్భాలలో పెద్దవవుతుంటాయి. వాటి పరిష్కారానికి పెద్దలు ఎంతగానో ఇబ్బందులు పడుతుంటారు.

కొన్ని కుటుంబాలు అనురాగ ఆప్యాయతలతో విల సిల్లుతుంటాయి. వృద్ధులు మొదల పిల్లల వరకు ఆనందంగా కలిసి మెలిసి జీవిస్తుంటారు. ఇంకొన్ని కుటుంబాల్లో పిల్లలు బాల్యమాదిగా విచ్చలవిడిగా తిరుగుతుంటారు. క్రమంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు తలనొప్పి తెప్పిస్తుంటారు. మరికొన్ని కుటుంబాల్లో ఆడపిల్లలకు పెళ్ళి చేసే విషయంలో తల్లిదండ్రులు ఇబ్బందులెదుర్కొంటారు. అమ్మాయికి అందం, చదువు, ఉద్యోగం, సంపద ఉంటే చాలు పెళ్ళి చేసుకోవడానికి బంధువుల కుటుంబా లన్నీ పోటీపడతాయి. దాంతో అమ్మాయి తల్లిదండ్రులు ఎటూ తేల్చుకోలేకపోతుంటారు. ఇలా కుటుంబాల్లో విభిన్న ధోరణులు పొడసూపుతుంటాయి. ఈ కుటుంబ వ్యవస్థలో కొన్ని కుటుంబాల మధ్య బంధాలు బల పడుతుండగా, ఇంకొన్ని కుటుంబాల్లో కలతలు చెలరేగు తుంటాయి. అయినా సాంప్రదాయం అనే కట్టడి మూలంగా మన కుటుంబ వ్యవస్థ అవిచ్ఛిన్నంగా కొనసాగుతూ వస్తున్నది. ఈ విభిన్న ధోరణులను నవలా రచయిత్రి కోమలాదేవి తన నవలల్లో చిత్రించి ఆదర్శ కుటుంబాల రూపకల్పనకు బాటలు వేశారు.

## కుటుంబ సభ్యులు - ఆప్యాయతలు :

కొన్ని కుటుంబాల్లో సభ్యులు ఎలా కలసి మెలసి ఉంటారో నవలాకారిణి తెలిపారు. ఆనంద్ నవ్వుతూ కారు దిగాడు. అందరివైపు నవ్వుతూ చూచాడు. చెల్లి ప్రమీలను దగ్గరగా తీసుకొని ఆప్యాయతతో తల నిమురుతూ, ఇద్దరు తమ్ముళ్ళను జబ్బ చరుస్తూ అక్కయ్య విజయవైపు చిరునవ్వుతో చూచి సమీపంగా వస్తున్న తల్లిదండ్రులను గమనించి వారందరినీ తప్పుకొని, వారిద్దరి దగ్గరగా వెళ్ళి ఎంతో ప్రేమతో అమ్మా నాన్నా అని పలకరించాడు. నాయనా! అంటూ రిక్మిణమ్మ ఆనంద బాష్పాలు రాల్చింది. కొడుకును చూడగానే ఆమె హృదయం ఆనందంతో ఉప్పొంగిపోయింది. కొడుకు క్షేమంగా వచ్చాడు. అంతేచాలు. ఆమె హృదయంలోనే భగవంతునికి మ్రొక్కుకుంది.

వెంకట్రావు గారు కొడుకు భుజాలమీద రెండు చేతులు వేసి, ప్రయాణపు బడలిక లేదుకదా! నిన్ను దింపుకోటానికి రాలేకపోయాను, బాబూ! కాస్త ఒంట్లో సుస్తీగా వుంది. ట్రైన్ యెంతలేటేమిటి...'' ఆయన కొడుకువైపు తదేకంగా చూస్తూ అప్రమత్తతతో అంటు న్నాడు అని కోమలాదేవి గారు 'పునస్సమాగమం' అనే నవలలో కుటుంబ సంబంధాలను గూర్చి విశదీకరిం చారు.

ఆనంద్ అనే వ్యక్తి జలాంతర్గామి శాఖలో ఉద్యోగం చేస్తుంటాడు. ఆరు మాసాలకో ఏడాదికో ఒక మారు

ఇంటికి వస్తుంటాడు. అతడు వస్తున్నాడని లేఖ ద్వారా తెలుసుకున్న కుటుంబ సభ్యులు వేయికళ్ళతో ఎదురు చూస్తుంటారు. రైల్వేస్టేషన్ నుంచి కారులో ఇంటికి చేరగానే కుటుంబ సభ్యులవైపు చూచి చిరునవ్వులు చిందించాడు. చెల్లెలు ప్రమీలను ఆప్యాయంగా దగ్గరకు తీసికున్నాడు. తమ్ముళ్ల జబ్బచరిచాడు. అక్కయ్య విజయను చిరునవ్వుతో పలకరించాడు. అంతలో తల్లిదండ్రుల కనిపించగానే ఆనందంగా వారి దగ్గరకు వెళతాడు. కొడుకును పట్టుకొని తల్లి రుక్మిణమ్మ ఆనంద భాష్పాలు రాలుస్తుంది. కొడుకును చూడగానే తల్లి హృదయం ఉప్పొంగి పోయింది. కొడుకు క్షేమంగా వచ్చినందుకు భగవంతునికి కృతజ్ఞతలు చెప్పుకొంటుంది. తండ్రి వెంకట్రావు కొడుకు భుజాల మీద రెండు చేతులు వేసి చరుస్తూ ప్రయాణపు బడలిక లేదు గదా అంటాడు. ఇలా ఇంటిల్లిపాది ఆప్యాయత అనురాగాలు చూపుతారు.

### నూతన దంపతులు :

నూనత దంపతులు చిన్న విషయాలకు ఎలా స్పందిస్తారో నవలా రచయిత్రి కోమలాదేవి తెలిపారు. స్టేషనుకు పనిగట్టుకొని తండ్రి వెళ్ళాడు. కాస్త అవతలికి తీసుకెళ్ళి అల్లుడి చేయి పట్టుకుని వేడికోలుగా అన్నాడు. 'అమలను నొప్పించకు నిరంజన్. ఇది మూడవసారి రావడం. మీ అత్తను పువ్వుల్లో పెట్టి చేసుకున్నాను. ఈ వయస్సులో కూడా మా మధ్య ఎలాంటి కలతల్లేవు. అన్యోన్యంగా ఉంటాము. ఈ బలహీనతను జయించక పోతే అమలను పోగొట్టుకుంటావేమో. నాకెంతో భయంగా ఉంది. ఆమె హృదయం పూవులాంటిది.'' - అంటాడు ఒక అమ్మాయి తండ్రి అల్లునితో - భార్య రూపవతీ అనే నవలలో.

కొత్తగా పెళ్లయిన ఒక అమ్మాయి మెట్టినింట సద్దుకొని సంసారం చేయలేక అలిగి పుట్టినింటికి వెళుతుంటుంది. అలా వెళ్ళిన కూతురికి బుద్ధిమాటలు చెప్పి అల్లునితో సర్దుకుపొమ్మని వినయంగా చెబుతాడు. ఈ సందర్భంగా తమ దాంపత్య బంధాన్ని వివరిస్తాడు. తాను తన భార్య ఎప్పుడు కలహించుకోలేదని చాలా ఆప్యాయంగా జీవిస్తున్నామని విన్నవిస్తాడు. కొన్నాళ్ళుంటే తన కూతురు సర్దుకుంటుందని అంటాడు.

సర్వసాధారణంగా నూతన దంపతుల మధ్య చిన్న చిన్న కలతలు కలహాలు వస్తుంటాయి. వాటిని దంపతులు గానీ, ఇతరులు కానీ పెంచి పెద్ద చేయ కూడదు. బుద్ధిమాటలు చెప్పి సర్దుబాటు చేయాలి. కొందరు కలహ ప్రియులు ఉంటారు. వారు నారదపాత్ర పోషిస్తుంటారు. అలాంటి వారిని దూరం పెట్టాలి.

### టీనేజి పిల్లలు - పెడ ధోరణులు :

టీనేజి పిల్లల అసాంఘిక ధోరణులను కోమలాదేవి తెలిపారు. శారదా కోపంతో చురచుర చూసింది. అబద్ధ మాడకు. నువ్వెలాగూ చెడిపోయావు. నీకు చెప్పినా, ఎన్ని నీతులు బోధించినా మారవు. కానీ అది ఆడపిల్ల. అది నీలా తయారు కావడానికి వీల్లేదు. ముందు నుంచే దాన్ని ముళ్ళకంచెలో వుంచి పెంచాలి. ఏం చేస్తుందో చెప్పు. నెమ్మదిగా నేనే మందలిస్తాను. నువ్వెంత వాడివని ఈ బాధ్యత నీనెత్తిమీద వేసుకోవటానికి చెప్పు అని నిలేసింది. కృష్ణ తల్లి ముఖంలోకి చూడలేకపోయాడు. తలొంచుకొని కంఠం బాగా తగ్గించాడు. ఏదో పుస్తకం చదువుతుంటే చూచాను. నన్ను చూసి తడబడి దాచేసింది. కనుకున్నాడు అంతే.

నువ్వు చదివే పుస్తకాల్లాంటిదేనా? ఆమె కళ్ళలోంచి నిప్పులు కురిశాయి. తల గోక్కుంటూ ఔను అన్నాడు.

శారద అతిప్రయాసతో కోపాన్ని దిగమింగింది.

ఇప్పటికైనా బుద్ధి వచ్చిందా? ఆ పుస్తకాలు తెచ్చి దొంగతనంగా చదవకు - అని ఎంత మొత్తుకున్నా విన్నావు కావు. నీవు చెడి దాన్ని చెడుపుతావా? నీవు అలా దొంగతనంగా చదవటం అది గమనించింది. నువ్వు లేకుండా చూచి తీసి చదివింది. ఎన్నాళ్ళబట్టి చదువు తున్నదో?

నెల రోజుల బట్టి తేలేదు. నిన్న రాత్రి తెచ్చాను. నిజంగా అమ్మా! అన్నాడు.

ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని వాటిని తేవద్దు. ఇంకొన్నాళ్ళకు బాబు కూడా చదవగలడు జాగ్రత్త అని హెచ్చరించింది.

శారద ఆ రాత్రి భర్తతో జరిగిన సంగతి చెప్పింది - అంటూ నేటి టీనేజి పిల్లలు ఎలా అశ్లీల సాహిత్యానికి దాసోహమై పోతున్నారో కోమలాదేవి గారు 'స్వీట్ టీన్స్' అనే నవలలో చిత్రించారు.

మార్కెట్లో 'అభిసారిక', 'టీన్ఏజ్' వంటి అశ్లీల శృంగారం వంటి అంశాలకు సంబందించిన సచిత్రాలు, దానికి తగిన వివరణలు ఉంటాయి. వాటిని చదివిన టీనేజ్ పిల్లలు, యువతీ యువకులు చెలరేగిపోతున్నారు. చిన్న బాలికల నుంచి వృద్దుల వరకు లక్ష్యంగా చేసికొని అత్యాచారాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి ఘటనలు నిత్యం వందలాదిగా దేశవ్యాప్తంగా జరుగుతున్నాయి. ఇలాంటి దుర్ఘటనల్లో భారతదేశం రెండోస్థానంలో ఉన్నట్లు వివిధ సర్వేలు చెబుతున్నాయి. దీనిని మన దేశ ప్రజల దౌర్భాగ్యంగా పేర్కొనవచ్చు.

ఒక ఇంట్లోని ఒక యువకుడు విచ్చలవిడిగా తిరుగుతూ జులాయిగా పెరుగుతూ కుటుంబ సభ్యులను లెక్క చేయకుండా విర్రవీగుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ అశ్లీల శృంగార పుస్తకాలు చదువుతుంటే వారిని అదుపు చేయలేక తల్లిదండ్రులు నిస్సహాయస్థితిలో ఉంటే ఎలాంటి దుష్పరిణామాలు కలుగుతాయో కోమలాదేవి చక్కగా తెలిపారు. మగపిల్లలు అలాంటి పుస్తకాలను ఇంటికి తెస్తే వాటిని ఆడపిల్లలు కూడా తీసుకొని చాటుమాటుగా చదువుతారు. దాని మూలంగా వారు పెడధోరణిలో ఆలోచించి చెడుమార్గంలో పయనిస్తారు. దానిమూలంగా వారి జీవితాలు అస్తవ్యస్తమవుతాయి. తల్లిదండ్రులను ధిక్కరించి కపట ప్రేమికుల వలలో పడతారు. అయితే, ఇలాంటి ప్రేమ ఘటనలు చాలా వరకు విఫలమవుతున్నాయి. దీని ద్వారా ఇటు పుట్టింటిలో చెప్పకోలేక, మెట్టినింట ఉండలేక ఆత్మహత్యకు పాల్పడటం వంటి దుర్ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. బాల్యమాదిగా తల్లిదండ్రులు నిఘాచేసి ఉంచాలి. వారు దారి తప్పుతుంటే కఠినంగా వ్యవహరించాలి. అలా చేయకపోతే తగిన మూల్యం చెల్లించవలసి వస్తుంది.

**అమ్మాయి వివాహం - బంధువుల ఒత్తిడులు :**

అమ్మాయికి అన్ని హంగులు ఉంటే ఇంటికోడలిగా చేసుకొనుటకు బంధువులు ఎలా పోటీ పడతారో నవలా రచయిత్రి కోమలాదేవి తెలిపారు.

"ఎవరు మీరు? ఎవరికోసం వచ్చారండీ! నెమ్మదిగా అడిగారు" ప్రసాద్ గారు.

మీ కోసమే. ఆ నిర్మలనేనా మా మేనల్లుడికిచ్చేది మీరు.. ఆమె భర్తను చెప్పనివ్వలేదు. మధ్యలో అందుకుంది.

ఆ రుక్మిణి మాకు తెలియకుండా వచ్చి అంతా చేసి పోయింది. ప్రకాష్ స్వయాన మా అన్న కొడుకు. మా అమ్మాయిని వాటినివ్వాలని, వాళ్ళు చేసుకోవాలని పుట్టినప్పటినుంచి అనుకుంటున్నమాట. మరేందో ఇలా తిరిగింది గాలి. అంతా రుక్మిణి మాయచేసి మా అన్నయ్య మీద మంత్రపు నీళ్ళు జల్లింది. కాకపోతే స్వంత చెల్లికైనా చెప్పకుండా ఇంత రహస్యంగా ఎలా జరిపిస్తాడు?

ఇంతకూ మీరు చెప్పేదేమిటి? ప్రసాద్ గారు విసుగు ద్యోతకమయ్యే కంఠంతో అన్నారు.

నిర్మలనవనాడులు కృంగిపోయినై. అప్రయత్నంగా గోడనానుకొని చతికిలబడింది. ఆమె ఆశాసౌధం కుప్పగా కూలిపోయినట్లయింది. ఆమె హృదయం కీడును శంకిస్తుంది. కమలమ్మ గుమ్మానికానుకొని నించుంది శిలా ప్రతిమలా.

గుమ్మంనానుకొని నించున్న కమలమ్మ గారి నుద్దేశిస్తూ అంది. ఆడపిల్లలు గల వాళ్ళం. అందరికీ ఈ బాధ ఉండేదే. స్వంత మేనల్లునికి మా అమ్మాయికి బావ ఉన్నాడని అందరికీ తెలుసునయ్యె. ఈ పెళ్ళి జరక్కపోతే పిల్లలో ఏమిలోటు ఉండకపోతే సొంత బావ ఎందుకు చేసుకోవడు? అంటారు. పెళ్ళి కావడం చాలా కష్టం. ఇది గ్రహించకుండా ఆగ్రహిస్తే ఏం లాభం - అందామె కన్నీళ్ళు తుడుచుకుంటూ - అని ఒకమ్మాయిని కోడలిగా తమ ఇంటికి తెచ్చుకొనే విషయంలో రెండు కుటుంబాల వారు ఎలా పోటీపడతారో కళ్ళకు కట్టినట్లు చిత్రించారు కోమలాదేవి గారు 'బంగారు పంజరం' అనే నవలలో.

**ముగింపు :**

తన నవలల్లో విశిష్టమైన పటిష్టమైన భారతీయ

కుటుంబ వ్యవస్థలోని విభిన్న ధోరణులను నిర్మొహమాటంగా చిత్రించారు కోమలాదేవి. ఈ చిత్రణ ద్వారా కుటుంబ జీవనంలోకి ప్రవేశిస్తున్న పెడధోరణులను అందరూ తెలుసుకొని చెడుమార్గంలో కాకుండా సన్మార్గంలో పయనించి భావివారసులకు ఆదర్శవంతంగా నిలవాలని ఆకాంక్షించారు.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. సమాజశాస్త్రము - పి. రాజేశ్వరి
2. కుటుంబము - ఎం. ఇందుబాల
3. ఒక భారతీయ గ్రామము - ఎస్. దూబె
4. కోమలాదేవి నవలలు
5. తెలుగు సాహిత్య సమీక్ష - రెండో సంపుటం - ఆచార్య జి. నాగయ్య

★★★

BHAVAVEENA
Vol. 22, Issue. 05, May 2025



ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# తెలంగాణ జానపద కళారూపాలు

- కాళేశ్వర కృష్ణమూర్తి, గోపాలపూర్, హన్మకొండ జిల్లా.

తెలంగాణ వైవిధ్యభరితమయిన జానపద కళా రూపాలకు మారుపేరు. తరతరా లుగా కళాప్రదర్శనే తమ వృత్తిగా స్వీకరించి జీవనం సాగిస్తున్న కళాకారులు ఇక్కడ అధికం గా ఉన్నారు.త్యాగం తీసుకొనే మీరాశిహక్కు కల్గిన కళాకారులు వీరు.త్యాగం తీసుకొన్నాక కళా ప్రదర్శనలు ఇస్తారు.అలాగే త్యాగం సంప్రదాయం లేని వృత్తి కళా కారులూ ఉన్నారు. ఔత్సాహిక కళాకారుల ప్రదర్శనలూ ఉన్నాయి. గిరిజన కళారూపాలూ పుష్కలంగానే ఉన్నాయి. వృత్తికళాకారులు ప్రదర్శించే కళారూపాలు సాధారణంగా కులపురాణాల మీద ఉంటాయి.

నేటి ప్రసార, ప్రచార మాధ్యమాల పోటీవల్ల జానపద కళాకారులు, కళారూపాలు కనుమరుగయి పోతాయేమో నన్న భయం ఒకప్పుడు ఉండేది. కానీ నేడు అది కేవలం భ్రమ అని తేలిపోయింది. పదేండ్ల ముందర యువ తరానికి అంతగా ఇష్టం లేని సంప్రదాయ కళారూపాలు ప్రస్తుతం ఇష్టభరితమని సర్వేలు చెప్తున్నాయి. ప్రభుత్వం తన పథకాలని, భక్తి సంప్రదాయాన్ని, రాజకీయ, సాంస్కృతిక భావజాలాన్ని ప్రజల దగ్గరికి తీసుకపోవడానికి నేడు జానపద కళారూపాల్నే ప్రచార సాధనాలుగా చేసుకొన్నాయి. ఈ క్రమంలో మారుతున్న సమాజ పరిస్థితు లకు అనుగుణంగా సంప్రదాయ కళారూపాలు కూడా మారుతున్నాయి. ఈ మార్పు ప్రదర్శనకు సంబంధించిన వస్తువు, దుస్తులు, ఆభరణాలు, ప్రదర్శనా విధానం, రంగస్థల వేదికలతో పాటు ప్రేక్షకులు, కళాకారులలో కూడా కనబడుతుంది. కనుమరుగయి పోతాయనుకొన్న కొన్ని కళారూపాలు బలం పుంజుకొని గత వైభవాన్ని నేటి తరానికి పరిచయం చేసి ప్రోత్సాహం కల్గిస్తున్నాయి. మరికొన్ని కళారూపాలు ప్రదర్శనలో మార్పు తీసుకొచ్చి నాయి. అందులో ప్రత్యేకంగా తెలంగాణాకే పరిమిత మయిన పటం కథా సంప్రదాయంలో ఇది స్పష్టంగా కనబడుతుంది. డప్పు విన్యాసం, లంబాడ నృత్యం లాంటివి కళారూపాలుగా మారి ప్రదర్శన రూపాలయి నాయి.

తెలంగాణాలో బహుళ ప్రచారంలో ఉన్న కళారూపాలలో కొన్నిటిని కింద పేర్కొనడం జరిగింది.

### తెలగ దాసరులు :

వీరిని గంటే భాగవతులని కూడా పిలుస్తారు. పెట్రో మాక్సు లైట్ల, ఎలక్ట్రిక్ లైట్లు లేని ఆ రోజుల్లో పెద్ద పెద్ద గరిటెల్లో ఆముదం పోసి అందులో వత్తుల్ని నానబెట్టి వెలిగించి ఆ వెలుగులో వీధి నాటకాలను ప్రదర్శించే వారట. అందుకే వీరికి గంటే భాగవతులనే పేరు కూడా వచ్చింది. నాగరికత పెరిగిన తరువాత అనేక కళలు ఎలా కాలగర్భంలో కలిసి పొయ్యాయో ఈ కళ కూడా నానాటికి నశించి పోతూ ఉంది. ప్రయాణ సౌకర్యాలు సరిగా లేని ఆ రోజుల్లో ఈ ప్రదర్శనాలను చూడటానికి పల్లెల ప్రాంతాల నుండి ప్రజలు తండోప తండాలుగా వచ్చి ఈ ప్రదర్శనం చూసి ఆనందించే వాళ్ళు. అయినా ఈ కళ ఏ ఆదరణా నోచుకోక పోయినా ఇంకా కొన వూపిరితో కొట్టుకుంటూ ఉంది.

### వారి ప్రదర్శనలు :

గంటే భాగవతులు, రామనాటకం. సావిత్రి, సారంగ ధర, గయోపాఖ్యానం, లక్షణ భరణీయం, శశి రేఖా పరిణయం, గరుడాచలం, ప్రహ్లాద, జయంత, సయపాల, సిరియాళ, గజగౌరి, అదృష్ట బాల చంద్ర మొదలైన పౌరాణిక జానపద యక్ష గానాలను ప్రదర్శిస్తారు. సంక్రాంతి మొదలు ఉగాది వరకూ రోజు విడిచి రోజు ప్రదర్శనాలు జరుగుతాయి. పల్లెల్లో వున్న మోతుబరి ఆసాములు ఇరవై ముప్పై రూపాయలిచ్చి, ప్రద్రర్శనాలను ఏర్పాటు చేస్తారు. గ్రామ ప్రజలందరూ ఉచితంగానే ఈ ప్రదర్శనాలను చూచి ఆనందిస్తారు. పర్వదినాలలో కూలీలు కూడా వీరి చేత నాటకాలు వేయిస్తారు.శాస్త్రీయంగా యక్షగానాలను ప్రదర్శించే కూచిపూడి వారు వేరు. జీవనోపాధిగా మిగిలిన

ఈ కళను నమ్ముకొని జీవ యాత్ర కొనసాగిస్తున్న ఈ సంచార తెగ వేరు. వీరు తెలగ దాసరులు. తెలంగాణా లోని నల్లగొండ, ఖమ్మం, వరంగల్, హైదరాబాదు జిల్లాలలో ఎక్కువగా నివసిస్తున్నారు.(పుట 693)

**దాసర్లు :**

తెలంగాణాలోని దాసర్లు సర్కాంధ్రలో దాసర్లు కారు. సర్కారాంధ్రలో బిక్షమెత్తె హరి దాసుళ్ళు, వైద్యం చేసే హరిజన దాసర్లూ (దాసుళ్ళు) ఉన్నారు. తెలంగాణాలోని వారు హరిజనులకు గురువులు. వీరిని మిత్తుల అయ్యవార్లు అంటారు. సర్కారాంధ్రలో వైష్ణవ గురువులకు ఎంత గౌరవం వుండేదో, ఈ మిత్తుల అయ్యవార్లకు తెలంగాణా హరి దాసుల్లో అంత గౌరవం ఉంది. వీరు కేవలం గురువులే కాక, వీరిలో చాలమంది కళాకారులు కూడా. వీరు వీధి నాటకాలు ఆడతారు. వీరి ముఖ్య నాటకం గరుడాచలం. వీరి వద్ద ఒక విధమైన తంబురా వుంటుంది. దాన్నిసన్నని గజ్జెలతో వాయిస్తారు. దాని నుండి తంబురా ధ్వనే కాకుండా, మృదంగ ద్వని కూడా వస్తుంది. వీరిలో కొంత మంది సాంప్రదాయక యక్ష గానాన్ని కూడా ప్రదర్శిస్తారు.(పుట 695)

**చుట్టకాముడు :**

పిల్లలు బొడ్డెమ్మ ఆడుతారు. పెద్దలు బతుకమ్మ ఆట ఆడుతారు. ఇందులో నృత్యమూ, పాటా కలసి కట్టుగా వుంటాయి. బొడ్డెమ్మ, బతుకమ్మ, చుట్టకాముడు ఈ మూడు నృత్యగానాలు దాదాపు ఒకేలాగా వుంటా యని, జయధీర్ తిరుమలరావుగారు ప్రజాసాహితి సంచికలో ఉదహరించారు. ఈ మూడు రూపాలూ, నాట్లు వేసే సమయంలోనూ కలుపుతీసే సమయంలోనూ. కోతల సమయంలోనూ, సూర్పిడి సమయంలోనూ ఏర్పడిన స్వరూపాలే.

కలుపుతీసే సమయంలో పాడుకునే పాటనే స్త్రీలు విరామ సమయంలో బతుకమ్మ పాటగా పాడుకుంటారు. రానురాను బతుకమ్మ పాటలో శారీరకమైన పనిపోయి నృత్యం చోటు చేసుకుంది కలుపుతీయడమనే చేతుల శ్రమ చప్పట్లు కొట్టడంగా మారింది.

వనిపాటల్లో శ్రామిక స్త్రీలు తమ జీవితాన్ని పాడుకున్నా. పండుగల సందర్భంలో గౌరమ్మమీదో, బొడ్డెమ్మమీదో పాడుకోక తప్పదు. కాని తెలంగాణా ప్రజాపోరాట కాలంలో పోరాట జీవిత కథలనే, బతకమ్మ పాటల్లోనూ, చుట్ట కాముడు నృత్యాల్లోనూ ప్రతిబింబించారు.

**శక్తివంతమైన కళారూపం :**

తెలంగాణా పోరాట కాలంలో నల్లగొండ జిల్లాలో చుట్టకాముడు చాలా ప్రసిద్ధిపొందింది. నైజాం ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పిసూ్త కుందూరి ఈశ్వర దత్తులాంటివారు కూడా చుట్టకాముడు చాలా శక్తివంతమైన కళారూపంగా పేర్కొ న్నారు. స్త్రీలు పాల్గొనే చుట్ట కాముడు ఆటకి దగ్గరగా వున్న రూలా కళారూపాన్ని పురుషులు రాత్రిపూట ప్రదర్శిస్తారు.

**ఉయ్యాల పదంబీ :**

పోరాట కాలంలో మల్లు స్వరాజ్యం వ్రాసిన వీరమట్టా రెడ్డి ఉయ్యాలో అనీ, ధీర ఆనంతా రెడ్డి ఉయ్యాలో అని చుట్టూ తిరుగుతూ చేసే నృత్యం ఎంతో ఉత్తేజాన్ని కలిగించేది. ఆ పోరాట కాలంలో పాదిన అనేక పాటల్లో, ఉయ్యాలోఅని, ఎన్నియాలో అనీ, చంద మామా అని వంతలు ఉపయోగించే వారు. ఉయ్యాలో అనడం వల్ల అది ఉయ్యాల పాట కాదు. వంత మాత్రమే. పోరాట కాలంలో ఎక్కువగా, అమర వీరుల మీదే ఈ పాత బాణీలతో పాడుకున్నారు. ఉదాహరణకు:

"వీరామట్టా రెడ్డి ఉయ్యాలో..........
ధీర అనంతా రెడ్డి ఉయ్యాలో............"

అంటూ సాగుతుంది (పుట 723-724)

**జోగాట :**

ఆంధ్ర దేశంలో ఇతర ప్రాంతాల్లో అంతగా ప్రచారంలో లేని ఈ జోగాట తెలంగాణాలో ప్రచారంలో ఉంది. హరిజనులలో ఒక తెగకు సంబంధించిన వారే ఈ జోగువారు. వీరు డప్పు వాయిద్యతో పాటు నృత్యాన్ని చేస్తారు. ఇలా చేసే వారిని సర్కారాంధ్ర దేశంలో మాదిగ వారంటారు. వీరు చెప్పులు కుట్టటంతో పాటు చర్మ

కారులుగా వృత్తిని సాగిస్తారు. చాటింపు వేయడం, జాతర్లకూ, ఉత్సవాలకూ డప్పు వాయిద్యాలను వాయించుట చేస్తుంటారు.

తెలంగాణాలో వున్న జోగు వారు డప్పుల వాయిద్యంతో పాటు నైపుణ్యంగా నృత్యం చేస్తారు. వారి తెగలో ఎవరైనా మరణిస్తే వారిని శ్మశాన వాటికకు ఉత్సవంగా తీసుకు పోతూ డప్పుల వాయిద్యంతో నృత్యం చేస్తారు. కేవలం నృత్యం చేయటమే కాక, నృత్యంతో పాటు గొల్ల కలాపంలో మాదిరి పిండోత్పత్తి క్రమాన్ని వివరంగా వివరిస్తారు. జీవుడు మాతృగర్భంలో పిండోత్పత్తిలో ప్రవేశించింది మొదలూ నవ మాస క్రమంలో పిండం యొక్క చలనాన్నీ అభివృద్ధి క్రమ్మాన్ని వివరిస్తారు. కేవలం చావు సందర్భాలలోనే కాక సంతోష సందర్భాలలో, వేడుకలలో, వివాహాలలో, ఉత్సవాల్లో కూడా ఈ జోగుల వారు వారి డప్పుల నృత్య విన్యాసాన్ని ప్రదర్శిస్తారు. ఈ డప్పు వాయిద్యం చూపరులకు ఉత్తేజాన్ని కలుగ జేస్తుంది.(పుట 729-730)

### దండా గానం :

దండాగానమనేది ఇతర ఆంధ్ర జిల్లాలలో ఎక్కడా ప్రచారంలో లేక పోయినా తెలంగాణా ప్రాంత పల్లె ప్రజలలో మాత్రం బాగా ప్రచారంలో ఉంది.

దండా గానమనేది అల్లాకేనాం అంటూ పాడే ఫకీర్ల పాటకన్నా కొంత భిన్నంగా వుంటుందనీ, అందులో ఉరుదు పదాలు, ఉరుదు భాషోచ్చారణా తక్కువగా వుంటుందనీ జయధీర్ తిరుమల రావు గారు తమ ప్రజా కళా రూపాల గ్రంథంలో వివరిస్తూ, ఈ పాటల్లో మొత్తం తెలంగాణాలో జరిగిన వీరోచిత పోరాటాల చరిత్ర వస్తుందనీ, ఐతే నైజాంలో ముఖ్యంగా పోలీసు చర్య తరువాత ప్రజాజీవితంలో వచ్చిన మార్పుల్నీ వారి ఆశయాలనూ, అభి శంసలను ఈ గానంలో ప్రతిబింబించారనీ వ్రాశారు.

ఫకీర్ల పాటల్లో కనిపించే సాధారణ పదాలు ఇందులో వుండవు. అయితే తెలంగాణా ప్రజా పోరాట కాలంలో దీనిని ఒక పెద్ద కళారూపంగా మలిచారు. అలాగే పారంపర్యంగా వస్తున్న దండా గాన కళా రూప స్వభావాన్ని కొంత మార్చటం కూడా జరిగిందంటారు జయధీర్ తిరుమల రావు గారు. పాటల్లో ప్రజలను ఉత్తేజ పర్చటానికి మీసాన్ని మెలివేయటం ఆవేశంతో హావ భావాలను చూపించడం జరుగుతుంది.

### కళారూపంలో తెచ్చిన మార్పు :

ఫకీరు పాటలకు ప్రధానమైన అల్లాకేనాం అనే పల్లవినే ఈ పాటల్లో పరిహరించారు. ఉర్దూ భాష ఉచ్చారణను తీసి వేశారు. అందువల్ల ఈ దండా గాన కళా రూపాన్ని, అమ్ములు ధరించిన కోయ వేషాలతో ప్రదర్శించారని సుద్దాల హనుమంతు తెలిపారు. దీనిని ప్రదర్శించ టానికి ఇద్దరు వ్యక్తులుంటే చాలు. వారు ఎర్రని లుంగీలు ధరించి నల్ల బనీన్లు తొడుక్కుని మోకాలి వరకు వ్రేలాడే పంచెను నడుముకు కట్టి, కోర మీసాలు ధరించి మెడలో ఫకీరు పూసల దండను వేసుకుంటారు. ఎర్రని రిబ్బన్ తలకు కట్టుకుంటారు. ముంజేతికి ఇత్తడి గాజులు ధరించి చేతిలో ఒక పొట్టి కర్రను దండంగా ఉపయోగించి, గాజులున్న చేతితో పట్టుకుని ఆ కఱ్ఱతో గాజులను తాళంగా కొడుతూ లయ తప్పకుండా ఒకరి తరువాత ఒకరు గానం సాగిస్తారు. కుడి చేతితో గాజులు కొడుతూ ఏడమ చేతితో రుమాలును వూపుతూ, అదే చేతితో మీసాన్ని మెలివేస్తూ, ప్రజలను ఉత్తేజ పరుస్తూ, ఉత్సాహ పరుస్తూ పాటలను పాడుతారు. లేదా అమ్ములు ధరించి కోయ వేషంతో ప్రదర్శిస్తారు.

### సుద్దాల హనుమంతు విజయ గీతం:

సుద్దాల హనుమంతు ఈ దండా గానాన్ని దీర్ఘంగా నాటి పరిస్థితులను వివరిస్తూ విజయ గీతం వ్రాశాడు. ఆ గీతంలోని ముఖ్య విషయాలను ఇక్కడ వివరిస్తున్నాను.

ఓ భారతీయులార మీరు బాగ వినరండీ
భారత కాంగ్రెసు రామరాజ్య మిదండీ
నేవాలుగాను వ్రాసితి నొక పూట వినండీ

అంటూ చెప్పే విషయాలు అపార్థం చేసుకోరనీ, నిజాన్ని తెలుసుకోమని, వేష భాషలను చూచి మోస పోవద్దనీ, ప్రజా ప్రభుత్వం వస్తుందనీ, కలలు గన్న ప్రజలు కడగండ్లు చూడండంటూ.....దిన దినం ప్రజల జీవిత

మతి భార మయిందిధనవంతుల భూస్వాముల దోపిడి పెరిగింది అసాధ్యమైన నిరుద్యోగత అధిక మయ్యింది. కర్మాగారము లందే పది లక్షల మందికార్మికుల జీవితాల విలువ తగ్గి పోయింది

నిరుపేద గణము ఆత్మ హత్యలకు గురి అయింది....... అని చెపుతూ

తిన తిండి లేక ప్రజలు కష్ట స్థితి కొచ్చారు
న్యాయమైన హక్కుల కోసం పోరాడుతున్నారు
పోలీసుల దౌర్జన్యతో ప్రజలను వీరూ
బలవంతముతో నోరు మూయించ గలిగారూ.

అని అంటూ 1948 సెప్టెంబరులో నైజాంలో క్రూర రజాకార్లను అణుస్తామంటూ తెలంగాణా అంతా భారత సైన్యాన్ని దించారు. మత పిశాచంతో కొంత మంది హతమై పోయారనీ, రజాకార్ల నాయకులైన రజ్వీ సయదద్బుల్ రహమాన్ ఇస్మాయిల్ మొదలైన కసాయి వాళ్ళందరూ పాకిస్థాన్ చేరిన తరువాత ఈ కమ్యూనిష్టులైతే రజాకారుల్ని అణచారో ఆ కమ్యూనిస్టుల్ని నెహ్రూ ప్రభుత్వం ఎలా అణచిందీ సుద్దాల హనుమంతు తన విజయ గీతం ద్వారా వివరించాడు. (పుట 697-700)

## గోండుల గుసాడి నృత్యం :

అదిలాబాదు జిల్లా రాజగోండులకు దీపావళి పెద్ద పండుగ. చలికాలం ప్రారంభమయ్యేసరికి పంటలన్నీ చేతికి వచ్చి వుంటాయి. తాము చెమటోడ్చి చేసిన కష్టం, ధాన్యం లక్ష్మిగా నట్టింట చేరి వుంటుంది. గోండు లందరూ ఆటపాటలతో కాలక్షేపం చేసే రోజులు ప్రారంభ మౌతాయి. రకరకాల వస్త్రాభరణాలు వేసుకుని యువజనులు సంగీత వాయిద్యాలతో అతిథులుగా పొరుగు గ్రామాలకు తరలి పెడతారు. గొమ్ములూదుతూ, తప్పెట్లు వాయిస్తూ యాత్రలు సాగిస్తారు. గోండుల పురాణ గాథలలోని "రండారియారౌడ్, సిసిసెర్మారౌడ్" అనే కథానాయకులను అనుసరిస్తూ ప్రతి సంవత్సరం నృత్యాలు చేస్తారు.

గోండు యువకులు 20 నుంచి 40 మంది దాకా చేరి చేసే దండారీ నృత్యంలో గుసాడి నృత్యం ఒక భాగం. గుసాడి నృత్యంలో ఎందరో పాల్గొనవచ్చు.

ఆదిమవాసులకు అద్దంపట్టే గిరిజన కళారూపాలు: దీపావళి నెలలో సాంప్రదాయికమైన ఈ నృత్యం జరుగుతుంది. పౌర్ణమినాడు కార్యక్రమం ప్రారంభ మౌతుంది. చతుర్దశి వరకూ జరుగుతుంది. గుసాడి నర్తకునికికావలసిన సామగ్రిలో ముఖ్యమైనది నెమలి పింఛంతో తయారుచేసిన తలపాగా. ఇందులో గొడ్డెపోతు కొమ్ములను కూడా అమర్చుతారు. కృత్రిమ గలు, మీసా లతో వేషం కడతారు. మేకతోలు కప్పుకుంటారు.

## జానపద కళారూపాలు :

ఇక వాయిద్యాలు. డప్పు, తుడుము, పివే, దాకా, కలికొయ్ (తప్పెట) మొదలైనవి వాద్యబృందానికి హుషారు నిస్తాయి. సంగీత వాయిద్యాలను, గుసాడి నృత్య పరికరాలను గోండులు పరమపవిత్రంగా భావిస్తారు. నాట్యారంభానికి ముందు వాటికి పూజ చేస్తారు.

దండారీ నృత్యంలో, గుసాడీల ప్రవేశం: నలుగురైదు గురు సాడీలు హఠాత్తుగా దండారీల వలయంలోకి చొచ్చుకొని వస్తారు. తలకు నెమలి పంచాలను ధరించి, కృత్రిమ గడ్డాలూ, మీసాలూ, శరీరంపై మేక చర్మమూ ధరించి వచ్చే గుసాడీల చేతుల్లో కర్ర లుంటాయి. మెడలో గవ్వల హారాలూ, తుంగకాయల హారాలూ వుంటాయి. నడుముకు మణికట్టుకూ చిరు గజ్జెలు వుంటాయి. కంటి చుట్టూ తెల్లరంగు పూసుకుంటారు. మొలకు నారింజ రంగు లంగోటీలు తప్పించితే శరీరంపై మరే యితర ఆచ్ఛాదన ఉండవి గుసాడీల వేషం వింతగా వుంటుంది. శరీరంపైన నలుపు చారల చుక్కలతో వింత వింత అలంకర డాలు వుంటాయి. గుసాడీలు ప్రవేశించగానే దండారీలు చెల్లాచెదరౌతారు. ఇది ప్రేక్షకులు ఎంతో వినోదాన్ని కలిగిస్తుంది. (పుట458-461)

## శారద కాండ్రు (శారద కథలు) :

ఒక్క తెలంగాణాలో తప్ప కోస్తా ఆంధ్ర లోనూ, రాయలసీమ లోనూ ఎక్కడా కనిపించరు. అయితే తెలంగాణాలో కూడా వరంగల్ తాలూకా లో వీరు కొద్దిగా ఎక్కువ మంది ఉన్నారు. వీరిలో నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం తొండ్లాయి గ్రామానికి చెందిన సిరిశాల అనే ఇంటి పేరు గలవారు ప్రముఖులు. వీరిలో సిరిశాల

నర్సింహా అనే కళాకారుడు ముఖ్యమైన వ్యక్తి. నిజానికి బుర్రకథ వాయిద్యాలకూ, సారద కథకుల వాయిద్యానికీ పెద్ద వ్యత్యాసం ఏమీ కనిపించదు.

బుర్రకథలో మాదిరే వీరూ డక్కీలు ఉపయోగిస్తారు. వీరు ఉపయోగించే తంబురానే శారద అంటారు. వీరు శారదాంబను తలచుకుంటూ కథలు చెబుతారు. అందువల్ల వీరికి శారద కాండ్రు అనే పేరు వచ్చింది.

ఓ భారతీ కరుణామతి
భళి శారద కరుణానిధి

అనే వంత పాటలు పాడటం వల్ల, వీరికీ పేరు వచ్చిందేమో తెలియదని డా: రామరాజు గారు, తమ గేయ సాహిత్యంలో ఉదహరించారు.

**శారదంటే :**

శారదను భుజంమీద ధరించిన కథకుడు ఎడమ చేతి బొటన వ్రేలుకు ఆందెలు ధరించి, భుజంపైన తంబురాను కుడిచేతితో మీటుతాడు. దీనినే వారు శారద అని పిలుస్తారు. శారద అంటే సరస్వతి అనే పేరు సర్వ సాధారణంగా అందరికీ తెలిసిన విషయమే. అదే పేరును ఈ భిక్షకులు తంబురాకు శారద అనే పేరు పెట్టుకున్నారు. అందు వల్లనే వారు కథా ప్రారంభంలో శారదా దేవినే స్తోత్రం చేస్తారు. పురుషుడు కథ చెపితే, అతని భార్య వంత పాడుతూ డక్కీ కొడుతుంది. ఒకోసారి ఇద్దరు కథ చెపుతారు. అయితే వీరిలో బహు భార్యాత్వం వుండడం వల్ల, ఇద్దరు భార్యలు వంతలుగానే వుంటారు. అందువల్లే వీరు ఇద్దరు భార్యలను చేసుకోవడం కూడా కద్దు. వీరి కథల్లో స్త్రీ వంతల్లాగా, జంగం కథల్లో గానీ, బుర్రకథ ల్లో గానీ స్త్రీలు వంతలుగా కనిపించరు. శారద కథకులు బహు భార్యాత్వం వల్ల, ఎవరి కుటుంబానికి వారే దళంగా ఏర్పడి జీవిస్తున్నారు. వివిధ వరుసల్లో జంగం కథలు, బుర్ర కథలు సాగినట్లు, శారద కథలు వుండవు. ఒకే వరుసలో ఆయా ఘట్టాల ననుసరించి సన్ని వేశాలను పండిస్తూ ఒకే వరుసలో కథను సాగిస్తారు. వీరు శారద వరుసల్లో వున్న పాటల్నే కాక ఎన్నో రకాల కథలు చెపుతారు.

## సిద్ధి నృత్యం :

హైదరాబాదు ప్రాంతంలో సిద్దీలు చేసేది సిద్దీ నృత్యం మనీ, ఇది జనపద నృత్యం కాదనీ పుట్టుకతో సిద్దీలు, ఆఫ్రికన్లు, 14వ శతాబ్దం మధ్య భాగంలో (అరబ్బులు, టర్కీలు, ఇరానీలు) మొదలైన ముస్లిం జాతుల వారు హైదరబాదుకు బానిసలుగా వలస వచ్చారనీ జానపద నృత్య కళా గ్రంథంలో డా: చిగిచర్ల కృష్ణా రెడ్డి గారు ఉదహరించారు. వీరు నైజాం నవాబు సేనల్లో నియ మితులై నిజాం ప్రత్యేక అంగ రక్షక దళంగా పేరు పొందారు. వీరి నృత్యాల్లో వాటి పూర్వపు ఆఫ్రికా రీతులు ఇంకా నిలిచాయి. యుద్ధ నృత్యాల్లో ఖఢ్గ నృత్యం ప్రత్యేక మైనది. ఈ నృత్యాన్ని వివాహ సందర్భాలలో చేస్తారు. నృత్యం చేసేవారు రంగు రంగుల లుంగీలు ధరించి, నడుముకు బెల్టు బిగించి, బెల్టులో బాకును ధరించి, చేతితో ఖఢ్గం పట్టి నృత్యం చేస్తారు. నృత్య కారులు అర్థ వలయాకారంలో ఏర్పడి వెనుక పాడే వంత పాటకు రక రకాల ఖఢ్గ యుద్ధ రీతులు ప్రదర్శిస్తారు. వేగం ఎక్కువయ్యే కొద్దీ నృత్యం పరాకాష్ఠలో కుంటుంది. ఆ సమయంలో నృత్యకారులు బాకుల్ని నోట కరుచుకుని, పైకి ఎగురుతారు. నవ దంపతుల్ని ఆశీర్వదించే నినాదాలు చేస్తూ కృత్యంతో రంగం అవతలికి వెళ్తారు. డప్పు వాయిద్యం సిద్దీ నృత్యానికి భిన్నంగా వుంటుంది. (పుట716)

## పేరిణి నృత్యం :

పేరిణి నృత్యం లేదా పేరిణి శివతాండవం తెలుగు వారి ఒక ప్రాచీన నృత్యం. దీన్నే "యోధుల నృత్యం" అని కూడా వ్యవహరిస్తారు. పూర్వకాలంలో యోధులు యుద్ధరంగానికి వెళ్ళబోయే ముందు పరమ శివుడి ముందు ఈ నాట్యాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రదర్శించే వారు. ఓరుగల్లును దాదాపు రెండు శతాబ్దాల పాటు పాలించిన కాకతీయుల హయాంలో ఈ కళ బాగా పరిఢవిల్లింది. ఈ నృత్యం మనిషిని ఉత్తేజపరుస్తుందనీ శివుడికి నివేదనగానూ పరిగణిస్తారు. ఈ కళకు సంబంధిం చిన ఆధారాలు ఓరుగల్లుకు సమీపంలో ఉన్న రామప్ప దేవాలయంలో గల శిల్పకళలో గమనించవచ్చు.

లయబద్ధంగా సాగే డప్పుల మోత దీనికి సంగీతం. ఈ కళాకారులు నాట్యం చేస్తూ ఆ పరమశివుణ్ణే తమ దేహంలోకి ఆహ్వానించి అలౌకికమైన అనుభూతిని పొందడానికి ప్రయత్నిస్తారు. కాకతీయుల శకం ముగియ గానే ఈ కళ దాదాపుగా కనుమరుగైపోయింది. మళ్ళీ ఆంధ్ర నాట్య పితామహులుగా పిలవబడే ఆచార్య నటరాజ రామకృష్ణ కృషితో మళ్ళీ వెలుగులోకి వచ్చింది.

**నృత్యం తీరు :**

పేరిణి నృత్యం చేసే ప్రతి వ్యక్తీ శివుణ్ణి తనలో ఆవహించుకుని ఆవేశంతో నృత్యం చేస్తాడు. మేళవింపు విధాన పేరణికి అతి ముఖ్యమైనది. ఓ పరమశివా? నాలో శివ శక్తిని ప్రవేశింపచేసి, నా శరీరాన్ని పవిత్ర మొనరించి, నాశరీరం ద్వారా నీ పవిత్ర నృత్యాన్ని లోకానికి ప్రసాదించు అని ప్రార్థిస్తూ, ఈ నర్తనాన్ని ప్రారంభించాలి. ఈ ప్రారంభమే నృత్యకారుల్లో ఆవేశ పరుస్తుంది. ఆ ఆవేశంతోనే నృత్యకారుడు పేరిణి నృత్యాన్ని శివ తాండవ నృత్యంగా మలుచుకుంటాడు.

ఈ నృత్య భంగిమలు రామప్ప దేవాలయంలోని శిల్పంలో కనబడుతాయి. సంగీతానికి సప్తస్వరాలు ప్రాణం. అలాగే మృదంగానికీ త, ది, తో, ణం, ఆధారమైనట్లు, నృత్యం ఎన్ని విధాలుగా రూపొందినా దానికి ప్రధాన స్థానాలు ఎనిమిది మాత్రమే. ఇటివంటి మూల సూత్ర స్థానాలు రామప్ప శిల్పంలో రూపొందించ బడ్డాయి. అంతే కాదు ఆ స్థానాలను ప్రయోగించేటప్పుడు, వాయించ వలసిన తొలి మృదంగ శబ్దాన్ని ఎంత తూకంలో ప్రయోగిస్తే ఆ విన్యాసం పూర్తిగా వికసించటానికి అవకాశ ముందో ఆ హస్త విన్యాస క్రమం, మొదలైన వెన్నో ఆ మృదంగ భంగిమలో రామప్ప మలిచాడంటుంది ఉమా వైజయంతీమాల.

కాకతీయుల కాలంలో ఆరాధనా నృత్యాలు బహుళ ప్రచారంలో వుండేవి. ఇవన్నీ శివపరంగా, పశుపతి సంప్రదాయానికి అనువుగా వుండేవి. నాటి పశుపతులు, సంగీత నృత్యాలతో శివుని పూజించేవారు. అవి కాలాను గుణ్యంగా ఉదయమూ, మధ్యాహ్నామూ, రాత్రి సమయం లోనూ ప్రదర్శింపబడేవి. ఇవి మూల విరాట్టుకు ఎదురుగా వున్న నాట్య వేదికలలో ప్రదర్శింపబడేవి. అలాంటి నాట్య వేదికలు ఈ నాటికీ వరంగల్ కోట లోనూ, హనుమకొండ వెయ్యి స్థంభాల గుడి ముఖ మండపంలోనూ, పాలం పేట రామప్ప దేవాలయంలోనూ చూడ వచ్చును.(పుట 238-243)

**బాలసంతులవారు :**

ఆంధ్ర దేశంలో బాలసంతు వారు ఎక్కడా కనిపించక పోయినా, రాయలసీమ తెలంగాణా జిల్లాలలో వీరు ఎక్కువగా కనిపిస్తారు. వీరు వీరగాథల్ని గానం చేస్తారు. వీరిని బాల సంతోషంవారనీ, బాలసంతు వాళ్ళనీ పిలుస్తారు. కర్నూలు ప్రాంతంలో వీరు బొబ్బిలి కథనూ, నవాబుల కథ లనూ గానం చేస్తారు.

"హర హరా మహదేవ-హరహర మహదేవ
"నీ చేతి గాజులు చల్లంగా ఉండాలా"

(https://youtu.be/3e5K0SpGmKU)

ప్రారంభంలో వీరు గంగా గౌరీ సంవాదంవంటి శైవ కథల గానం చేసేవారు. తెల్లవారుజామున గంట వాయిద్యంతో గ్రామీణులను మేల్కొలుపుతూ ప్రతిఇంటికి వెళ్ళి జోస్యం చెప్పి వెళ్ళిపోవటం కూడ వీరి కార్యక్రమం తరువాత వారిచ్చిన పారితోషికాన్ని పుచ్చుకుంటారు. ఈ కార్యక్రమమంతా గ్రామస్తులను వినోదపర్చేది బాలసంతు వారు శైవులు. తెల్లవారు జామున గంట వాయిస్తూ ఇంటింటికి వచ్చి ఇంటి యజమాని విన్నా వినకపోయినా జోస్యం చెప్పి వెళతారు. కొన్నిచోట్ల వీరిని బహురూపులని కూడా అంటారు. తెల్లవారుజామున గంట వాయిస్తూ బిక్షాటన చేసి జీవితం గడిపేవారు బలసంతు. శవాల దగ్గర గంట వాయించి కూడా డబ్బులు వసూలు చేస్తారు. పాతతరంవారు, కొన్ని కట్టుబాట్లకు కట్టుబడినవారే నేడు బాలసంతులుగా కనిపిస్తున్నారు. బిక్షాటన వీరి వృత్తి. దీని ద్వారా వచ్చే ఆదాయం తక్కువ కనుక వీరు చిన్నాచితకా జంతువులను వేటాడి జీవిస్తుంటారు. ఈ కారణంగానే బాలసంతులు ఎక్కడికి వెళ్లినా ఊరికి దూరంగా జీవిస్తారు. వీరిలో చదువుకున్నవారి సంఖ్య బహు అరుదు. ఎస్సీలలో ఉన్న బుడగజంగాలు కథలు చెపితే, వీరు

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

గంట పట్టుకుని బిక్షాటన చేస్తారు. ఈ రెండు కులాల మధ్య ఈ ఒక్క తేడా మినహా మిగతా ఆచార వ్యవహారాలన్నీ ఒకే విధంగా ఉంటాయి. ఇంటిపేర్లు కూడా ఒకటే. కనుక బుడగజంగాలు , బాలసంతులు శతాబ్దాలుగా ఒకే విధమైన జీవితం గడుపుతున్నారు. అయినప్పటికీ ఎస్సీ జాబితాలో చేరిన బుడగజంగాలు బాలసంతులకన్నా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న కారణంగా తాము బుడగజంగాలమని చెప్పుకోవటం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఈ రెండు కులాలకు తేడా తెలిపే గంటను చేతపట్టే విధానానికి వీరు స్వస్తిపలికారు.

**ఆధార గ్రంథాలు :**

1. తెలుగువారి జానపద కళారూపాలు -డా. మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి.

★★★

# తార్కిక జ్ఞానానికి ఆలంబనం - బాల కథా సాహిత్యం

- **చిలకల బాలరాజు,** పరిశోధకుడు, తెలుగుశాఖ & అనువాద అధ్యయనశాఖ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

**ప్రవేశిక :**

ఆదిమానవుడు ఎదిగేదశలో సాహిత్యాన్ని ఆనందం కోసం, ఆహ్లాదం కోసం, తన భావాలను ఎదుటి వారికి చెప్పడం కోసం వినియోగించినట్లు చెప్పవచ్చు. అదే పరంపర నేటికీ కొనసాగుతున్నట్లు విమర్శకులు భావిస్తు న్నారు. ఈ కోణంలో చూసినపుడు కవులు వినూత్నత కోసం వివిధ ప్రక్రియలను సృజించారు. అందులో అగ్ర స్థానంలో ఉన్నది కథ. ఈ కథలంటే ఆబాలగోపాలం చెవి కోసుకుంటారు. ముఖ్యంగా పిల్లలు ఏకాగ్రతతో ఆలకిస్తారు. శిష్టకవుల కథల కంటే జానపద కథలంటే ఆసక్తి చూపుతారు. అందులో అసాధారణ సాహసం, అతిశయోక్తులు, ఆకర్షణీయ కల్పితాలు విస్తారంగా ఉం టాయి. అవి వింటుంటే, తాము కూడా అలాంటి సాహసాలు చేయాలని ప్రదర్శించాలని అంతగొప్ప పేరు తెచ్చుకోవాలని బాల్యంలోనే బలమైన ముద్రవేసు కుంటారు. ఈ క్రమంలో చూసినపుడు జానపదులు వేలాది జానపద కథలను సృజించారు. వాటి లక్ష్యం ప్రధానంగా పిల్లల్లో విజ్ఞానం వికాసం వినోదం కలిగించడమే అనవచ్చు. కథాసృజన కర్తలు జంతువులు, పక్షులు, క్రిమి కీటకాలను పాత్రలుగా తీసికొని కథలు సృజించినా అవి మనుషులకు అన్వయించేవేనని స్పష్టంగా చెప్పవచ్చు. అలాంటి కొన్ని కథలను ఈ వ్యాసంలో విశ్లేషించడం జరిగింది.

**అతి తెలివి :**

అవసరానికి తన రూపురేఖలు మార్చుకున్నా అవి శాశ్వతంగా పని చేయవని, ఎప్పుడో ఒకప్పుడు దాని అసలు స్వరూపం బయట పడుతుందని అప్పుడు తన వారు బయట వారు కూడా దూరం చేస్తారని ఈ జానపద కథ తెలుపుతున్నది.

ఒక గుడి దగ్గర చాలా పావురాలు ఉండేవి. గుడికొచ్చే జనాలు దేవతకు మొక్కుకున్నాక పోతాపోతా ఆ పావురా లకు తినడానికి గింజలు వేసేటోళ్ళు. దీనిని ఒక కాకి చూసింది. తానుకూడా తినడానికి పోయింది. కానీ పావురాలు రానియ్యలేదు. ఈ పావురాలను ఎలా మోసం చేయడం అని కాకి ఆలోచించింది. దానికి ఒక చోట రంగుడబ్బాలు కనిపించాయి. కాకి మట్టసంగా పోయి బూడిద రంగు డబ్బాలో మునిగింది. అంతే.... దానికి కూడా పావురాళ్ళరంగు వచ్చేసింది. రంగు ఎండగానే గుడి దగ్గరకు పోయింది. ఆ పావురాలు ఆ కాకిని కూడా పావురమే అనుకున్నాయి. ఆ కాకి అక్కడి గింజలు తింటా తింటా ఒక రోజు ఆనందంగా 'కావ్ కావ్' అని అరిచింది. అమ్మదొంగా... నువ్వా అని పావురాలు దాన్ని తన్ని తరిమేసాయి. కాకి చేసేదేమీ లేక మళ్ళా కాకుల దగ్గరికి పోయింది. కాకులు దాన్ని చూసి ఇదేంది పావురం లెక్కుందే అంటూ అవి కూడా తన్ని తరిమేశాయి.

ఇలా మనుగడ కోసం, ఆహారం కోసం, స్వార్థంకోసం అతితెలివి ప్రదర్శిస్తే తమ జాతి స్వభావం ఎప్పుడో ఒకప్పుడు బయట పడుతుంది. దానితో రెంటికీ చెడ్డ రేవడిలాగా తయారు కావాల్సివస్తుందని రూఢిగా ఈ కథ ద్వారా చెప్పవచ్చు.

**కలహం పెట్టుట :**

కొందరు సఖ్యంగా ఉంటే ఇంకొందరు చూసి సహించలేరు. వారి మధ్య కలహం పెట్టినంతవరకు నిద్రపోరు. అలాంటి స్వభావం కలిగిన వారి గురించి ఈ కథ తెలుపుతున్నది.

ఒకప్పుడు కోయిల, నెమలి బాగా కలసిమెలసి ఉండేవి. కోయిల పాడుతావుంటే నెమలి ఆడతావుండేది. నెమలి ఆడతావుంటే కోయిల పాడతా ఉండేది. వీటిని చూసిన ఒక కాకికి కన్ను కుట్టింది. ఎలాగైనా సరే వాటిని విడదీయాలని అనుకొనింది. ఒక రోజు ఒంటరిగా ఉన్న కోయిలతో.... కోయిలా నీపాటకు కారణం నెమలి ఆటేనంట కదా. నెమలి ఆడకుంటే నువ్వు పాడలేవంట కదా, నెమలి అందరికీ చెబుతావుంది అనింది. అలాగే ఒక రోజు ఒంటరిగావున్న నెమలితో నెమలీ... నెమలీ...

నీ ఆటకు కారణం కోయిల పాటేనంట కదా! కోయిల పాడకుంటే నువ్వు ఆడలేవంట కదా... కోయిల అందరికీ చెబుతావుంది అనింది. దాంతో నెమలి కోయిల కాకి మాటలు నిజమని నమ్మాయి. దాంతో అవి రెండూ విడిపోయాయి.

కోయిల పాడేటప్పుడు నెమలి ఆడటం మానేసింది. నెమలి ఆడేటప్పుడు కోయిల పాడట మానేసింది. అందుకే కోయిల వసంత ఋతువులో పాట పాడితే, నెమలి వానాకాలంలో ఆట ఆడుతుంది. పక్షుల విషయంలో ఇది వాస్తవమైనా కాకున్నా మనుషులకు అన్వయించినపుడు సత్యమేనని, ఇలాంటి వారు అక్కడక్కడా ఉన్నారని చెప్పవచ్చు. ఈ కథ ద్వారా పిల్లలు చాడీలు చెప్పరాదనే నీతిని తెలుసుకుంటారు.

## సమయస్ఫూర్తి :

కష్టసమయాల్లో సమయ స్ఫూర్తితో తప్పించుకోవడం చాలా అవసరం. కుశాగ్రబుద్ధి ఉంటే తప్ప ఈ పని చేయలేరు. పిల్లల్లో ఈ భావజాలం బాల్యంలోనే నాటుకుపోతే వారు పెరిగి పెద్దయ్యాక జాగరూకతతో మసలుకుంటారని, అది వారి మనుగడకు దోహదపడుతుందని చెప్పవచ్చు. దానికి నిదర్శనంగా తోడేలు కోడిపుంజు కథను పేర్కొనవచ్చు.

ఒక ఊరిలో ఒక కోడిపుంజు వుండేది. అది ఒక రోజు ఇంటి బైట తిరుగుతా వుంటే ఒక తోడేలు చూసింది. లటుక్కున దానిని నోటితో పట్టుకొని ఉరకడం మొదలు పెట్టింది. అది ఊరోళ్ళు చూసినారు. కట్టెలు తీసికొని వెంటపడ్డారు. తోడేలు చించుకోని వురకతా వుంది. జనాలు కూడా వదలడంలేదు. కోడిపుంజు తోడేలు నోటినుంచి ఎలా తప్పించుకోవాలా అని ఆలోచించింది. అపుడు దానికి ఒక ఉపాయం తోచింది. వెంటనే తోడెలుతో 'తోడేలు మామా... తోడేలు మామ... నిన్ను వాళ్ళు వదలరు. దొరకగానే చంపుతారు. నన్ను వదులు. నిన్ను నా బంధువు అని మనం ఆడుకుంటున్నాం అని చెబుతాను. వాళ్ళు వెనక్కు వెళ్ళిపోతారు. తరువాత నువ్వు నన్ను హాయిగా తినొచ్చు' అనింది. కోడిపుంజు మాటలు నమ్మి తోడేలు దానిని విడిచి పెట్టింది. అంతే... ఆ కోడిపుంజు ఊరోళ్ళ వైపు ఉరికింది. దాంతో తోడేలు మోసపోయానని బాధపడుతూ అడవిలోకి పారిపోయింది. ఇలా ప్రాణాపాయ సందర్భంలో సమయస్ఫూర్తిని ప్రదర్శించాలనే కుశాగ్రబుద్ధిని బాలలు బాల్యం లోనే అభ్యసిస్తారు.

## ఐకమత్యం :

బాలలకు నేర్పాల్సిన కథల్లో ప్రధానంగా ఐకమత్యాన్ని గురించి చెప్పేవిగా ఉండడం చాలా మంచిది. ఎందుకంటే బాలలు బాల్యం నుంచి ఐకమత్యంగా ఉంటే సమాజంలో ప్రశాంతత నెలకొంటుంది. వారు పెరిగి పెద్దయ్యాక సామాజిక స్పృహతో జీవిస్తారు. నేటి యువత అనేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నది. దానికి ప్రధాన హేతువు బాల్యంలో నైతిక విలువలు నేర్పకపోవడమేననవచ్చు. నేటి బాలలను ఆ దుస్థితినుంచి బయటకు తీసి మంచి గుణాలవైపు మళ్ళించాలి. అందుకు దోహదపడేవి జానపద కథలేననవచ్చు. ఈ క్రమంలో చూసినపుడు ఐకమత్యాన్ని బోధించే కథ ఒకటి ఇక్కడ పేర్కొనడం జరిగింది.

ఒక అడవిలో చాలా పక్షులు, జంతువులు కలసి మెలసి ఉండేవి. ఒకరోజు అడవికి నిప్పు అంటుకున్నది. అది నెమ్మదిగా పెరగసాగింది. పక్షులూ, జంతువులూ తలోదిక్కు పారిపోతా ఉన్నాయి. చేతగానివి మంటల్లోపడి చచ్చిపోతావున్నాయి. కానీ ఒకపిట్ట పారిపోకుండా... తన చిన్న ముక్కుతో పక్కనే ఉన్న చెరువులోంచి కొంచెం కొంచెం నీటిని తీసుకొనివచ్చి మంటల మీద పోయసాగింది. అది చూసి ఒక కొంగ ఓసీ! తిక్కదానా! నీవు పిడికెడంత లేవు. నీ చేతనేమైతాది. నువ్వు ఎన్ని నీళ్ళు పోసినా ఈ మంటలు ఆరిపోవు. పో పోయి నిన్ను నువ్వు కాపాడుకోపో అనింది. పిట్ట చిరునవ్వుతో నిజమే... నా ఒక్క దానితో కాకపోవచ్చు. కానీ చినుకు చినుకు కలిస్తే కదా వానగా మారేది. అడవిలో అందరూ చేయి చేయీ కలిపితే అడవిని కాపాడు కోవడం ఎంతసేపు అనింది. ఆమాటలను కొంగతోపాటు ఇతర పక్షులు జంతువులు కూడా విన్నాయి. నిజమేగదా అనుకున్నాయి. వెంటనే అవన్నీ కలసి మంటలమీద నీళ్ళు చల్లడం మొదలు పెట్టినాయి. అడవిని కాపాడుకొన్నాయి. సంఘటితంగా కృషిచేస్తే తప్పక విజయాన్ని సాధించవచ్చునని ఈ కథ ద్వారా చెప్పవచ్చు.

**అయోగ్యులు :**

కష్టాల్లో ఉన్నవారికి సమస్యల్లో ఉన్నవారికి సలహాలివ్వడం సహజ ధర్మం. అయితే యోగ్యులు వాటిని స్వీకరించి ఇబ్బందులనుంచి బయటపడతారు. అదే అయోగ్యులు సలహా ఇచ్చిన వారికి కీడు చేస్తారు. అందువల్ల మనం ఇచ్చే సలహా తగిన వారికే ఇవ్వాలి. ఈ సత్యాన్ని తెలిపే ఒక జానపదకథ ఇలా ఉంది.

ఒక ఊరి చివర ఒక మర్రిచెట్టు ఉండేది. ఆచెట్టుమీద రకరకాల పక్షులు గూళ్ళుకట్టుకొని హాయిగా ఉండేవి. ఒకరోజు ఉరుములు మెరుపులతో పెద్దవాన వచ్చింది. చుట్టుపక్కల ఉన్న కోతులన్నీ వానలో బాగా తడిసి పోయినాయి. చలికి గజగజ వణుకుతా మర్రిచెట్టు కిందకు చేరినాయి. మర్రి చెట్టుమీద ఇళ్ళు కట్టుకున్న ఒక పిచ్చుక కోతులను చూసింది. 'ఓ కోతి మామలూ మీరు గూడా మాలాగా ఏదైనా చెట్టు మీద ఇళ్ళు కట్టు కోండి. అప్పుడు వానవచ్చినా, చలివచ్చినా భయం ఉం డదు అని చెప్పింది. ఆ మాటలు వింటూనే కోతులకు చాలా కోపం వచ్చింది. పిడికెడంత కూడా లేవు. మాకే సలహాలు చెబుతావా! అంటూ కోపంగా అన్నీ పైకి ఎక్కినాయి. చెట్టు మీద ఉన్న పక్షులగూళ్ళన్నీ పీకిపీకి పడేసినాయి. దీంతో తెలివిలేని వాళ్ళకు ఎప్పుడూ సలహాలు ఇవ్వగూడదు అనుకుంటూ పక్షులు ఇంకో చెట్టు మీదకు వెళ్ళిపోయినాయి.

అయోగ్యులకు సలహా ఇచ్చి అవమానాలకు గురి కాకూడదని ఈకథ తెలుపుతున్నది.

**కుట్ర :**

కొందరు తమ స్వార్థం కోసం, అవసరాలకోసం కుట్రపన్నుతుంటారు. ఆ కుట్రకు కొందరు బలై పోతుంటారు.

ఒక ఊరిలో ఒక కోడిపుంజు ఉండేది. ఆ కోడిపుంజు రోజూ పొద్దున్నే గట్టిగా కూతపెట్టి జనాలను నిద్రలేపేది. ఆ కోడిపుంజు గొంతును అందరూ మెచ్చుకొనేటోళ్ళు. దాంతో ఆ కోడిపుంజుకు తనంతటోళ్ళు ఎవరూ లేరని పొగరు పెరిగిపోయింది. ఒక రోజు ఎప్పటిలాగే ఒక ఇంటి వాకిలిమీద నిలబడి అరవసాగింది. అటువైపు వచ్చిన ఒక నక్క దానిని చూచింది. అబ్బ ఎంత గట్టిగా కూత పెడతా వున్నావు. కానీ మీ తాత ఒంటి కాలిమీద నిలబడి ఇంకా గట్టిగా కొక్కరోకో అని అరిచేటోడు తెలుసా అనింది. కోడి పుంజుకు చానా కోపం వచ్చింది. మాతాత కంటే గట్టిగా నేను కొక్కరోకో అంటా చూడు అంటూ ఒంటి కాలిమీద నిలబడి గట్టిగా అరిచింది. అంతలో ఆ నక్క ఆ వాకిలిని ముందుకూ వెనక్కూ వూపింది. కోడి పుంజు ఒంటి కాలి మీద ఉందిగదా.. దాంతో తూలి కింద పడింది.

అంతే... నక్క లటుక్కున దానిని పట్టుకోని పారి పోయింది. ఇలా ఎదుటి వారి కుట్రను అర్థం చేసుకోకుంటే అనర్థాలు కలుగుతాయి. ఒక్కోసారి మన ప్రాణాలకే ప్రమాదం సంభవించవచ్చు.

**ప్రయోజనం :**

పిల్లలు కథలు వినడం ద్వారా వారిలో వినికిడి శక్తి పెరుగుతుంది. ఆలోచనశక్తి పెరుగుతుంది. తార్కిక జ్ఞానం కలుగుతుంది. లోకజ్ఞానం పెంపొందుతుంది. విశ్లేషణ, వివేచనాశక్తి పెరుగుతుంది. సామాజిక స్పృహ కలుగు తుంది. సాహిత్యం పట్ల అభిరుచి కలుగుతుంది.

**ముగింపు :**

కథలు ప్రకృతిని మనుషులను ఆలంబనంగా చేసుకొని సృజించబడతాయి. ఇలాంటి కథలు వినడం లేదా చదవడం ద్వారా పిల్లలకు బాల్యంలోనే సామాజిక స్పృహ కలుగుతుంది. దాని ద్వారా వీరు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు. అది ఆదర్శ సమాజానికి దారితీస్తుంది.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. జానపద సాహిత్యము - వీరగాథలు - తంగిరాల వెంకట సుబ్బారావు
2. ఆంధ్రుల జానపద విజ్ఞానము - ఆర్వీయస్ సుందరం
3. జానపదగేయ వాఙ్మయ పరిచయము - హరి ఆదిశేషువు
4. జానపద సాహిత్యం స్వరూపం - ఆర్వీయస్ సుందరం
5. తెలుగు జానపద గేయ గాథలు - ఆచార్య బిరుదరాజు రామరాజు

★

# అపూర్వ ఛందోరీతుల ప్రయోగశీలి డాక్టర్ అమళ్ళదిన్నె వేంకట రమణ ప్రసాద్

– పూజారి ఈరన్న, పరిశోధక విద్యార్థి, తెలుగు & తునాత్మక శాఖ, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం.

**సంక్షిప్త పరిచయం :**

తెలుగు సాహిత్య ప్రక్రియల్లో విశిష్టమైనది పద్యం. ఇది ఛందోబద్ధమై, లయాత్మకంగా, గానయోగ్యంగా, ధారణకు అనువుగా ఉంటుంది. పద్యం కనుమరుగవు తున్న నేటి ఆధునిక కాలంలో కూడా పద్యాన్ని ప్రేమించి, ఆధునిక పద్యకావ్యాలు రాస్తున్న అతికొద్ది మందిలో డా॥. అమళ్ళదిన్నె వేంకట రమణ ప్రసాద్ తెలుగు సాహిత్య లోకానికి సుపరిచితులు. వీరు రచించిన పద్య కావ్యాలలో ఏకలవ్య ప్రబంధం, కరోనా, యన్‌టిఆర్ శతకం ప్రముఖమైనవి. ఈ మూడు కావ్యాలలో కవి ప్రయోగించిన అపూర్వ ఛందోరీతులను ఈ వ్యాసంలో పరిశీలించడం జరిగింది.

భారత, హరివంశాలలో అసంపూర్ణంగా ఉన్న ఏకలవ్యుని కథను ఏకవస్తువుగా మలిచి, మూడు అవ్వాసాల ప్రబంధంగా రచించారు రమణ ప్రసాద్. ఇందులో మొత్తం 303 పద్యగద్యాలున్నాయి. కథావసరాన్ని బట్టి నగర వర్ణన నుంచి నాయకాభ్యుదయ వర్ణన వరకు 13 వర్ణనలు ప్రబంధాలలో కనిపించే వర్ణనలు, అలాగే చంద్రోపాలంభ వర్ణన, దౌహృద వర్ణన, వేట వర్ణన మొదలగు అలంకారికులు చెప్పిన 22 వర్ణనల్లో కొన్నింటి ఈ ప్రబంధంలో కవి వర్ణించారు. రమణ ప్రసాద్ గారి మరొక కావ్యం 'కరోనా' (నిఖిలావని శాపచరిత్ర) ఇది మూడు అశ్వాసాల నిర్వచనోత్తర కావ్యం. ఇందులో కవిగారు కరోనా స్వభావాన్ని బట్టి దేశకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని "విమానం, అలసగతి, ప్రహేయము, రుగ్మవతి, అతి వినయం, మంగళమహశ్రీ" అనే ఆరు విశేష వృత్తాలను ఈ కావ్యంలో ప్రయోగించారు.

ఒక రమణ ప్రసాద్ రచించిన మరో పద్యకావ్యం యన్.టి.ఆర్. శతకం. ఇది నందమూరి తారక రామారావు గారి శతజయంతి సందర్భంగా రచించిన కావ్యం. ఆంధ్ర వాఙ్మయంలో శతక రచన పుట్టినప్పటి నుంచి నేటి వరకు ఏ శకతమూ నాలుగు రకాలైన వృత్తాలలో నడవలేదు. కాని మనకవి తమ యన్‌టిఆర్ శతకం శార్దూలమత్తేభ, చంపకోత్పలమాలలు అనే నాలుగు రకాల ఛందస్సులను ఎన్నుకొని రచించి, తెలుగు సాహిత్య చరిత్రలోనే అపూర్వమైన శతకంగా, విశిష్టమైన స్థానాన్ని చేకూర్చుకొన్నారు అని నిస్సందేహంగా చెప్పవచ్చు అంటారు. డా॥. మల్లెపూడి రవిచంద్ర, కవి నిత్య ప్రయోగశీలి కావడంతోనే ఈ ప్రయోగాలు సాధన, సఫలం అయ్యాయి.

**కీలక పదాలు :**

1. జలోద్ధతగతి వృత్తం, 2. అలసగతి, 3. భూతిలక వృత్తం, 4. ప్రహేయము, 5. రుగ్మవతి, 6. ధార్మిక మండలి, 7. బ్రహ్మీముహూర్తము, 8. సబ్ రిజిస్ట్రార్, 9. ప్రయోగశీలి.

**ఉపోద్ఘాతం :**

తెలుగు సాహిత్య ప్రక్రియల్లో విశిష్టమైనది పద్యం. ఇది ఛందోబద్ధమైనది. లయాత్మకంగా, గానయోగ్యంగా, ధరణకు అనువుగా ఉంటుంది. పూర్వం సాహిత్య రచనలన్నీ పద్య ప్రక్రియలోనే జరిగేవి. పద్య ముఖ్యలక్షనం ఛందస్సు. ఈ పద్యాల్లో వృత్తాలు, జాతులు, ఉపజాతులుంటాయి. ఆధునిక రచయితలపై ప్రాచీన పద్య ప్రభావం ఎంతైనా ఉంది. అందుకే ఆధునిక రచయితలు తమ నవీన భావాలను సహితం ప్రాచీన పద్యశైలిలో ఛందోబద్ధంగా రచించడం జరుగుతుంది. వస్తువు నూతనమైనదైనా ఆధునిక పద్యశైలి ప్రాచీన పద్య లక్షణాలతో ఉంటుంది.

ఆధునిక పద్యకావ్యాలు రాసినవారు, రాస్తున్నవారు తెలుగు సాహిత్యంలో ఎంతోమంది ఉన్నారు. వారిలో

ఎ.ఓ.మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి గారి ఆంధ్ర పురాణం గడియారం వేంకట శేషశాస్త్రి గారి శివభారతం దుర్భాక రాజశేఖరశతావధాని గారి రాణాప్రతాపసింహ చరిత్ర, గుఱ్ఱం జాషువా గారి క్రీస్తు చరిత్ర, వానమామలై వరదాచార్యుల గారి పోతన చరిత్ర మొదలగు రచన లన్నింటిలో వస్తునవ్యత, తమకాలానికి సంబంధించిన సామాజికాంశాల స్పృహతో రచించబడినవే. ఆ త్రోవలో నవీనవస్తువు, సామాజిక స్పృహతో ఆధునిక పద్య కావ్యాలు రాసినవారు చాలా అరుదుగా ఉన్నారు. అటువంటి అతికొద్దిమందిలో డాక్టర్ అమళ్ళదిన్నె వేంకట రమణ ప్రసాద్ సుప్రసిద్ధులు. వీరు అవధానిగా, ఆధునిక పద్యకవిగా, నాటకకర్తగా, సాహిత్య పరిశోధకులుగా సాహిత్యలోకానికి సుపరిచితులు. రమణ ప్రసాద్ గారు రచించిన 'ఏకలవ్య ప్రబంధం', 'కరోనా (నిఖిలావని శాపచరిత్ర)', 'యన్‌టిఆర్ శతకం' అనే మూడు పద్యకావ్యాలలో కవి ప్రయోగించిన అపూర్వ ఛందో రీతులను అనుశీలించడం ప్రస్తుతం వ్యాసోద్దేశం.

## కవి పరిచయం :

డాక్టర్ అమళ్ళదిన్నె వేంకట రమణ ప్రసాద్ ఉమ్మడి అనంతపురము జిల్లా, ధర్మవరం తాలూకా, అప్పరాశ్చెరువు గ్రామంలో 1949 డిసెంబర్ 30న జన్మించారు. అమళ్ళ దిన్నె పద్మావతమ్మ, వాసుదేవమూర్తి వీరి తల్లిదండ్రులు. ఈయన అవధానిగా, పరిశోధకులుగా, పద్యకవిగా, నాటక రచయితగా తెలుగు సాహితీ లోకానికి సుపరిచితులు. శ్రీ వేంకటేశ్వర తారావళి (విద్యావన్ విద్యార్థిగా) పద్య భాగీరథి, అమళ్ళదిన్నె అవధాన సాహిత్య సంపుటి, ఏకలవ్య ప్రబంధం, కరోనా, పద్యరింఛోళి, యన్‌టిఆర్ శతకం మొదలగు పద్యకావ్యాలతో పాటు విజయభవనం అనే చారిత్రాత్మక పద్యనాటకం (అముద్రితం), మహర్షి వాల్మీకి పౌరాణిక పద్య నాటకం, శ్రీరామపట్టాభిషేకం అనే పద్యనాటం రాశారు. ఇవేగాక ఎన్నో పరిశోధన గ్రంథాలు, కొన్ని శతకాలకు సరళ వ్యాఖ్యానాలు కూడా రాశారు. మృచ్ఛ కటికంపై పరిశోధన చేసిన వీరు ఏకలవ్య ప్రబంధం, అనంతపద్యం (అనంతపురం జిల్లా పద్య సాహిత్య వికాసం) పరిశోధనా గ్రంథం, యన్‌టిఆర్ శతకం అన్న గ్రంథాలను గొప్పకీర్తి పొందినారు. అలాగే ప్రతిష్ఠాత్మక మైన జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును భారత రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారి నుండి ఢిల్లీలో 2003 సెప్టెంబర్ 5న అందుకున్నారు. అలాగే జిల్లా, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్నారు. సాహిత్యంలో ఉత్తమ పద్యరచనా పురస్కారాలు, ఉత్తమ పరిశోధన గ్రంథాల పురస్కారాలు అందుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుండి 2024 డిశెంబర్ 9న జీవన సాఫల్య పురస్కారం అందుకున్నారు.

## ఏకలవ్య ప్రబంధంలో అపూర్వ ఛందోరీతులు :

సంస్కృతాంధ్ర మహాభారతాలను సమీక్షించి అందులో ద్రోణ - ఆది - సభా, ఉద్యోగాది పర్వాలను మథించి; హరివంశాన్ని శోధించి - భవిష్య మహాపురాణాది వాఙ్మయాన్ని అనుశీలించి - ఈ ఏకలవ్యుని కథ ఎక్కడెక్కడ - ఎంత - ఎట్లా విస్తరించిందో శోధించి డా॥. అమళ్ళదిన్నె వేంకట రమణప్రసాద్ ఈ 'ఏకలవ్య ప్రబంధాన్ని' రచించారు. ఇది చంపుకావ్యం. ఈ కావ్యంలో (పీఠిక - 14+110+129+50) మూడు అశ్వాసాలతో మొత్తం 303 పద్యగద్యాలున్నాయి. అందులో 63 వచనాలు, 47 వృత్తాలు, 44 కందాలు, 17 సీసాలు, 14 ఆటవెలదులు మరియు 16 విశేష ఛందస్సు, 102 తేటగీతి పద్యాలున్నాయి.

ఈ ఏకలవ్య ప్రబంధంలో కవి ప్రయోగించిన విశేష మైన అపూర్వ ఛందోరీతులలో 'జలోద్ధతగతివృత్తం', 'నదీ ప్రఘోషవృత్తం', 'భూతిలకవృత్తం', 'మత్తకోకిల', 'స్రగ్విణి', 'స్వాగతం', 'ఉత్సాహం', 'ప్రణవం', 'పంచచామరం', 'మధ్యాక్కర', 'తోటకం', 'మంజరీద్విపద', 'మాలిని' మొదలగునవి.

ఈ కావ్యంలో హిరణ్యధన్వుడు, శ్రుతదేవ సముద్ర స్నానానికి వెళ్ళారు. అక్కడ జలోద్ధగతివృత్తం ప్రయోగించారు. దానిలో జసజస గణాలు ఉంటాయి. యతిస్థానం 8వ అక్షరం.

"సతీ సహితుడై ప్రశస్త జలధిన్
హిత ప్రదమునౌ నిజేచ్ఛ మునిగెన్

కృతన్నపనుడై ప్రకీర్ణ వనధిన్
నుతించె నృపుడున్ మనోభిరతికిన్'' (1:31)

ఇక్కడ హిరణ్యధన్వశ్రుతదేవతలు ఇద్దరూ సముద్ర స్నానానికి వెళ్ళారు. ఆ సందర్భంలో వారిద్దరూ అను రాగంతో కలసి స్నానం చేశారు. అదే పై పద్యం. పేరుకు తగ్గట్టుగా ఉద్ధతిగతిలో సాగింది ఆ పద్యం. ఉద్ధతి అంటే గర్వం, పైకి లేవడం అని అర్థాలున్నాయి. సముద్రపు కెరటంలాగా ఈ జలోద్ధగతిలో కూడా సముద్రపు అలలు లాంటి లక్షనం ఉన్నది. గతి అంటే నడక. ఇది అంటే లయ. ఈ లయ ప్రతి ఛందస్సులోను ఉంటుంది. పద్యం పాడుకోవడానికి అనుకూలతను ఏర్పాటు చేస్తుంది. ఈ వృత్తం మాత్రం అచ్చంగా పాటలాగ సాగుతుంది. పద్యాన్ని గనుక సరిగా పాడగలిగే వారు ఉంటే అచ్చం పాటలాగే ఉంటుంది. సముద్ర స్నానానికి వెళుతున్న హిరణ్య ధన్వుడు శ్రుతదేవకు మధ్య యుగళగీతమై అనురాగాన్ని పెంచుతుంది. ఇది కవి గారి అంతరాత్మ. అలాగే సురనదిని దర్శించి స్నానం చేశారు. అక్కడ 'నదీప్రఘోషవృత్తం'. మొదటిపాదం ఒకరకంగా ఉం టుంది. మిగిలిన మూడు పాదాలు ఒకరకంగా ఉం టాయి. మొదటి పాదంలో రరరర అనే గణాలు ఉం టాయి. 7వ అక్షరం యతి, 2, 3, 4 పాదాలలో జరజర అనే గణాలుంటాయి. యతి 8వ అక్షరం. కాని నాలుగు పాదాలలోనూ రరరర గణాలు ఉంటే అది 'స్రగ్విణి' అవుతుంది.

'ఖేదునీ! గంగరో! గేస్తులన్ బ్రోవవే
ప్రదీప్త కీర్తిన్ ప్రతిభా స్వరూపులన్
నదీ పునీతుల్ నిను నమ్మి కొల్చుచోన్
మదిన్ విలోకించి సమాదరించవే' (1:38)

పై పద్యంలో నదీస్నానానికి వెళ్తున్న శ్రుతదేవ హిరణ్య ధన్వులను నది మొదటి పాదంలో 'రరరర' అనే గణా లలో నాలుగుసార్లు పిలిచింది. అలాగే మిగిలిన మూడు పాదాలలో జతగా జర రమ్మని 'జతజర' అనే గణాలున్న నదీప్రఘోషవృత్తాన్ని సందర్భానుసారం ప్రయోగించారు రమణ ప్రసాద్ గారు.

హిరణ్య ధన్య మహారాజు ప్రజలను ఉద్దేశించి ప్రసంగం చేస్తున్నప్పుడు 'భూతిలకవృత్తం' ప్రయోగించారు. 'భభరసజజగ' అనే గణాలుంటాయి. 12వ అక్షరానికి యతి. హిరణ్యధన్వుడు భూతిలకుడు కాబట్టి కవి అదే వృత్తంలో కింది పద్యం రాశారు చూడండి.

''మీరు మహాశయులై మహేశు దమిం భజింపుడవన్
వెసన్
జేరితి మా ఘన కాశికాపురి సేవచేసి తరించినన్
కోరిన కోరికలీయగా మనకున్ వరంబు లభించె వం
దారువునై ప్రతి వత్సరంబు సదాశివార్చన జేసెదన్''
(1:49)

వసంత ఋతువర్ణనలో మత్తకోకిల కూతకు 'మత్త కోకిల' వృత్తాన్ని, శివస్తుతికి 'దండకం', భారతీ స్తుతికి 'ప్రణవం', కోరుకున్న విద్యలన్నీ లభించాయని ఏకలవ్యుని సంబరపడడానికి 'ఉత్సాహం' ద్రోణుడు తన నివాసానికి విచ్చేస్తున్నాడని తెలిసి ఆనందంతో, భక్తితో ఏకలవ్యుడు గురువు గారికి ఆహ్వానం పలకడానికి వెళ్తున్నప్పుడు 'స్వాగతవృత్తం', అర్జునుడు శివస్తుతిని చేసేటప్పుడు 'పంచ రామరం', రపబంధ లక్షనాలుగా ఆశ్వాసాంతాల్లో 'మాలిని' 'తోటకం' మొదలైనవి భావానుగుణంగా, సందర్భాను గుణంగా, సముచితంగా అపూర్వ ఛందోరీతుల ప్రయోగం ఈ ప్రబంధంలో చోటుచేసుకుని ప్రాధాన్యతను సంత రించుకున్నాయి.

## 'కరోనా' కావ్యంలో అపూర్వ ఛందోరీతులు :

సామాజిక బాధ్యత, సాహిత్య చింతన గల డా॥. అమళ్ళదిన్నె వేంకట రమణ ప్రసాద్ గారు - ఈ శతాబ్దపు ప్రపంచ విలయం మహమ్మారి - విషూచిక - కరోనా కల్పించిన, కలిగిస్తున్న వికృతి, వికారం, విపరీతం - గురించిన సంవేదనతో ఈ 'కరోనా' నిఖిలావని శాప చరిత్రని నిర్వచన పద్యకావ్యంగా రచించారు. ఈ కావ్యంలో 207 పద్యాల్లో అంటురోగాల చరిత్ర, కరోనా బీభత్సం, కరోనా కట్టడి, కరోనా వలన కనువిప్పు అను అశ్వాసాలతో కరోనా కోవిడ్ బహు పార్శ్యయుత సంచల నాన్ని ఆవిష్కరించారు. ఈ చిన్ని కావ్యంలో కనబడే ఇంకో విశేషం అదేమంటే ''కవి నిత్య ప్రయోగశీలుగు'' అనే ఆభాణకానికి నిదర్శనంగా 'విమానము' 'అలసగతి'

'ప్రహేయము' 'రుగ్మవతి' 'అతివినయం', 'మంగళ మహశ్రీ' అనే విశేష వృత్తాలను కవి ప్రయోగించడం.

కరోనా మనుషుల ద్వారా విమానం ఎక్కి దేశాలన్నింటా విస్తరించిన విధానాన్ని 'విమాన' వృత్తంలో వర్ణించారు చూడండి.

**విమానము ॥**

ప్రపంచదేశాలు చేరె
న్నపాయమున్ పెంచు నిచ్చ
న్నపూర్వ విస్తారధాటిన్
విపత్తు పెట్రేగ ప్రాకెన్ (2:57)

కరోనా సమయంలో మనుషుల దీన అవస్థను వర్ణించే సమయంలో 'అలసగతి' అనే వృత్తాన్ని ప్రయోగించారు కవి.

**అలసగతి ॥**

వినుటకును కష్టములు వీనులు కడంగెన్
పనులకును సోవగను పాంథులు తపించన్
తినుటకును లేని కడదీనులు కృశింపన్
మనుటకును యోగ్యమగు మార్గము నశించెన్ (2:86)

కరోనా ప్రపంచమంతట చిన్నగా ప్రాకిప్రాకి అంతటా క్రమ్ముకున్న రోగం. అది అత్యంత "ప్రహేయమైన" ఘోరం రోగం అంతేనా? రుగ్మతను కలిగించే గుణవతి. ఈ కరోనా స్వభావాన్ని వర్ణించడానికి 'రుగ్మవతి' వృత్తాన్ని ఎన్ను కున్నారు క్రింది పద్యంలో చూడవచ్చు.

**రుగ్మవతి ॥**

ప్రేరిమారీ! విశ్వధరిత్రీ
దారుణవ్యూమాదర్శన నేత్రీ!
పారగులౌ జైవాతృక హెూత్రీ
ధోరణి 'వ్యాక్సిన్'తో క్షతగాత్రీ! (2:136)

కరోనా మనిషి శరీరంలో చేరి 'అతివినయంగా' అణగి మణగి వుంటూ అసువులు తీస్తుంది. అశ్రద్ధతో ఉండ కూడదు అని హితవు పలికే సమయంలో కవి 'అతివినయం' అను వృత్తంలో క్రింది పద్యాన్ని రాశారు.

**అతి వినయం ॥**

ఇది చనినదనెడి తలపెటుటయిన చెడు పే
నిది చనినదిచనినటు లెటులొమరలి త్వర
న్నదనెరిగిమరల సమయ మరయుచు చెలగన్
మది కలవరమిడుచు సమరమువలె చెరచున్(1:139)

చివరికి ఈ కరోనా పీడలన్నీ తొలగి దేశాన "మంగళ మహశ్రీ" యేర్పడుగాక! అని ఇదొక చమత్కార విశేషంలా పద్యాన్ని అదే వృత్తంలో రాయడం విశేషం.

**మంగళమహశ్రీ ॥**

పెంచితివి పంచితివి భీతియుత చేష్టలను
    వేదనల పీడిత కరోనా!
వంచుటకు త్రుంచుటకు వైద్యులకు సత్వరము
    వ్యాక్సినుల డోసులవి రావా?
మంచిగుణవర్తనము మానవుల కబ్బునటు
    మార్పుఘటియించెను కరోనా!
సంచయన లోకసుఖశాంతముల భావనల
    శస్తములకూర్చుమిక దేవా! (3:207)

వస్తువు నవీనమైనా రూపం ప్రాచీనం కావడంతో ఈ రచన పాతకొత్తల మేలు కలయికగా భావించాలి. అలాగే 'శ్రీ'తో మొదలై మంగళమహశ్రీతో ముగిసిన ఈ కావ్యంలో అనేక ప్రయోగాలు చేశారు రమణ ప్రసాద్.

ఈ కృతి విలక్షణ గుణవిశేషాల్లో మరింత ప్రత్యేకతను సంతరించుకొన్న అంశం అన్యభాషా పదప్రయోగం. అలాగే కృతినిండుగా దర్శనమిచ్చే 'సీసాలు' 'గట్టిగింజలు'గా రసహృదయుల్ని సంబరపరుస్తాయి.

## యన్టిఆర్ శతకంలో అపూర్వ ఛందోరీతులు :

పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు శత జయంతి పురస్కరించుకొని, సి.పి. బ్రౌన్ సేవా సమితి స్వాతంత్ర్య సమరయోధులు ఇడమకంటి బ్రహ్మారెడ్డి ధార్మిక మండలి, బెంగళూరు వారు ఇడమకంటి లక్ష్మిరెడ్డి గారు యన్టిఆర్ సమగ్ర జీవిత చరిత్ర ఆధారంగా నిర్వహించిన పద్య రచనల పోటీలు నిర్వహించారు. ఆ పోటీలో ప్రపంచ నలుచెరుగులా ఉన్న తెలుగు కవులు తమ రచనలతో పోటీపడ్డారు. ఈ పోటీలో డాక్టర్ అమళ్ళదిన్నె వేంకట రమణ ప్రసాద్ రచించిన యన్టిఆర్ శతకానికి విశిష్ట బహుమతి (ప్రథమ బహుమతి) అందుకున్నారు.

ఈ యన్‌టిఆర్ శతకం నందమూరి తారక రామారావు గారి సమగ్ర జీవితం ఆధారంగా రమణ ప్రసాద్ రాశారు. ఇందులో ఉన్న విశేష ఛందోరీతులను ఇప్పుడు చూద్దాం.

యన్‌టిఆర్ శతక రచన పోటీల నిర్వాహకులు స్పష్టంగా 'యన్‌టిఆర్ శతకం' రచననే కోరుకున్నారు. అనగా 'యన్‌టిఆర్' అన్న మకుటంతో కూడిన శతకం మాత్రమే యన్‌టిఆర్ అవుతుంది అని కచ్చితమైన, దృఢమైన, స్పష్టమైన నిర్ణయంతో రమణప్రసాద్ గారు యన్‌టిఆర్ శతక రచనకు సంకల్పించారు. ఏ ఛందస్సులో ఈ శతకం రాయాలి? అన్నది కవి తీసుకోవలసిన నిర్ణయం. శతకంలోని పద్యాలన్ని ఒకే మకుటం, ఒకే రకమైన ఛందస్సుతో అనగా ఒక గురువు (U), ఒక లఘువు (I), ఒక గురువు (UIU)లతో అనగా యన్‌టిఆర్‌లతోనే ముగింపబడాలి. ఈ కవికి ఆలోచనకు తగిన విధంగా నాలుగు రకాలైన 1. ఉత్పలమాల, 2. చంపకమాల, 3. మత్తేభము, 4. శార్ధూలము అను ఈ నాలుగు రకాలైన వృత్తాలూ 'యన్‌టిఆర్' పదంలోని గణాలతో ముగుస్తాయి. కాబట్టి కవి 'యన్‌టిఆర్' మకుటంతోనే యన్‌టిఆర్ శతకం రాశారు.

డా॥. మల్లిపూడి రవిచంద్ర గారి అభిప్రాయాన్ని గొప్ప అన్వేషణ వ్యాఖ్యంగా భావించి ప్రశంసించాలి. వారే మన్నారంటే "ఆంధ్ర వాఙ్మయంలో శతక రచన పుట్టినప్పటి నుంచి నేటి వరకు ఏ శతకము నాలుగు రకాలైన వృత్తాలలో నడవలేదు. ఈ యన్‌టిఆర్ శతకం తెలుగు శతక సాహిత్య చరిత్రలోనే అపూరూపమైన సాధన. మారద వెంకయ్య రచించిన భాస్కర శతకంలో "భాస్కరా" అన్నది. అనగా భాస్కరా అన్న పదం కూడా 'యన్‌టిఆర్' లాగే ఒక గురువు ఒక లఘువు, ఒక గురువులతో కూడినట్టిదే అయినా సరే మారద వెంకయ్య ఎందుకో భాస్కర శతకంలో అన్ని ఉత్పలమాలలు, చంపక మాలలు, రచించాడే తప్ప శార్దుల, మత్తేభాల జోలికి పోలేదు. అందువలన మా గురువుగారైన డా॥. అమళ్ళదిన్నె వేంకట రమణ ప్రసాద్ గారు రచించిన 'యన్‌టిఆర్ శతకం' మొత్తం ఆంధ్రవాఙ్మయంలోనే అపురూపమైనది. విశిష్ట మైనదని చెప్పవచ్చు" అని డా॥ రవిచంద్ర గారు పేర్కొన్న అభిప్రాయం. సర్వపద్య సమన్వయమౌతూ రవిచంద్ర మాటలను బలపరుస్తుంది. ఈ శతకంలోని మచ్చునకు కొన్ని పద్యాలను పరిశీలిద్దాం.

నందమూరి తారక రామారావు గారి జననం, ప్రాంతం, ప్రత్యేకతలను క్రింది పద్యాలలో ఎలా కూర్చారో చూడండి.

శా॥. శ్రీకృష్ణావని నిమ్మకూర్పుర పురంధ్రీ పుణ్యధాత్రేయి దై
వా కాంక్షాధృతి లభ్యమయ్యెననగాన్ ప్రాదుర్భవించెన్ మహా
సాకారోన్నత జిష్ణువై బహుళ సంస్థాన ప్రథాదీప్తియై
రాకా మోహనరూపుడై యొకడు సర్వాదేష్టుడై యన్‌టిఆర్ (పుట : 1)

అలాగే యన్‌టిఆర్ గారి పదిమంది సంతానాన్ని క్రింది ఒకే పద్యంలో ఇమడ్చి రాయడం కవి ప్రతిభకు తార్కాణం.

చం॥.దయగొనె కృష్ణులేడుగురు ధన్యులపుత్రుల కృష్ణసత్కృపన్
దయగొనె నీశ్వరీకరుణ ధన్యల నల్వుర నాడు బిడ్డలన్
జయ, హరి, సాయి, రామ, జయశంకర, మోహన, బాల-లన్నపే
ర్లు; యిక నుమా మమాభువన లోకపురందరు లుంచె యన్‌టిఆర్ (పుట : 3)

నటుడిగా యన్‌టిఆర్ మేకప్ వేసుకొని వస్తున్నాడు. వచ్చిన తరువాత ఆయనను చూస్తున్నారు - కె.వి. రెడ్డి గారు. సెట్లోకి తీసుకెళ్లాలి. అచ్చం శ్రీకృష్ణుడే అక్కడికి వచ్చాడేమో అన్నట్లు అచ్చు అలాగే పద్యం రాశారు రమణ ప్రసాద్.

శా॥. ఫాలంబందున వెల్గు శ్రీతిలకమున్ వక్షస్థమౌకౌస్తుభం
బాలోక్యంబగు మోహనాకృతియు, హస్తాలంబ వంశీరుచుల్
ఆలోలాంచిత విగ్రహం బుదితమౌ హాసంబు శ్రీకృష్ణుడై
గ్రాలంగా కె.వి.రెడ్డి ముగ్ధుడు నమస్కారంబులన్ యన్‌టిఆర్ (పుట : 6)

ఒక చివరి ఘట్టంలోకి వద్దాం. అందరూ బాధాతప్త హృదయులై వెళ్ళవలసిన ఘట్టం. అది 1996 జనవరి 18 యన్‌టిఆర్ అనే ఒక జాతిరత్నం మనకు దూరమైనది ఎలా అంటే ఒక హరి, ఒక కృష్ణుడు, ఒక రాముడు వీరంతా ధర్మసంస్థానాపనార్థం ఉద్భవించి వారి వారి అవతారాలు ముగించి వెళ్లిపోయారు. అలాగే తెలుగు జాతిని విశ్వవేదికపై వెలుగెత్తి చాటిన యన్‌టిఆర్ కూడా తెలుగు జాతి కోల్పోయిన దుఃఖ సంద్రఘట్టం. ఆ పద్యాన్ని చూద్దాం.

మ॥ పరలోకంబున కేగెతారక మహాప్రస్థానముంజేయ, జ
న్వరి పద్దెన్మిది నాడునన్ సరిగ తొంభైయారు వర్షంబునన్
హరి శ్రీకృష్ణుడు రామునట్లు నవతారాంత క్రియన్ యోగియై
ధరకోల్పోయెను జాతిరత్నము నవస్థాధర్మవై
యన్‌టిఆర్ (పుట : 20) ఇప్పుడూ.....

ఉ॥. బోరునయేడ్చి గొల్లుమనె పూర్ణమహాంధ్ర హృదంత రాళముల్
కారణజన్ముడట్టుల యెకాయెకి లోకము వీడ క్రుంగుచున్
కారణమేది? ఈ మరణకార్యము సాజయె? యంచు ప్రశ్నముల్
ఘోరవదంతులైముసిరె; కొంటెగ నావిధినవ్వె;
యన్‌టిఆర్ (పుట : 20)

విశాలాంధ్ర ప్రజలు బోరున ఏడుస్తూ ఈ కారణ జన్ముడి మరణం సహజమైనదేనా? అన్న ప్రశ్నల పరంపరలు ప్రతిధ్వనించాయి. విధాత ఆ సన్నివేశాన్ని చూసి కొంటెగా నవ్వుకొన్నాడు. ఇలా ఈ శతకంలో అనేక సంఘటనలు హృదయానికి హత్తుకొనేలా రచించడం ఓ విశేషం అయితే యన్‌టిఆర్ శత జయంతి సందర్భంగా రచించడం మరో విశేషం. నాలుగు వృత్తాలను వాడి శతకం వ్రాయడం మరో విశేషంగా చెప్పవచ్చు.

ఈ యన్‌టిఆర్ శతకంలో కవిసామ్రాట్, ఎల్‌వి ప్రసాద్, బి.ఎ. సుబ్బారావు, తెనాలి రామకృష్ణ, శ్రీకృష్ణ దేవరాయలు, శ్రీ వేంకటేశ్వర మహత్యము, కె.వి. రెడ్డి, యన్‌టిఆర్, నేషనల్ ట్రస్ట్ విజయ వాహిని యన్‌టిఆర్ సంస్థ విఠలాచార్య ముట్నూరి మాయా బజార్ కృష్ణారావు, బ్రహ్మీముహూర్తము, ''తెలుగుదేశం పిలుస్తోంది రా'' హుసేన్ సాగర్, పద్మశ్రీ పురస్కారం, లక్ష్మీపార్వతి, పాకిస్తాన్ సబ్‌రిజిస్ట్రార్'' మొదలైన పదాలన్నీ యన్‌టిఆర్ జీవిత చిత్రణలో తప్పనిసరిగా నాటవలసిన మైలు రాళ్ళు.

యన్‌టిఆర్ శతక రచనకు ఖండపద్యాలు, తేటగీతి పద్యాలు, ఆటవెలది మొదలైన పద్యాలను ఎన్నుకొన్న కవులు పైన ఉదహరించిన పదాలన్నింటిని యథాతథంగా ఛందస్సు పెట్టగలరా? వీలుకాదు. ఆయా పద్యాలకున్న గణాల తీరుతెన్నులు వేరు. కాని డా॥. అమళ్ళదిన్నె వేంకట రమణ ప్రసాద్ గారు శతక రచనకు ఎన్నుకొన్న ఛందస్సు శార్దుల, మత్తేభ, చంపకోత్పలమాలలు, అందువల్లనే ఈ కవి గారు యన్‌టిఆర్ జీవితానికే మెరుగుపెట్టిన ఆ పదబంధాలనున యథాతథంగా వాడి అద్భుతంగా కృత కృత్యులైనారు. ఈ విధంగా అమళ్ళదిన్నె వారు యన్‌టిఆర్ శతకంలో ''అపూర్వ ఛందోరీతుల ప్రయోగశీలిగా'' పద్యరచన సాగించి వారి శతకానికి ఒక విశిష్టతను చేకూర్చుకున్నారు.

## వ్యాస ప్రయోజనం :

డా॥. రమణ ప్రసాద్ గారి ఏకలవ్య ప్రబంధం, కరోనా, యన్‌టిఆర్ శతకం అనే ఈ మూడు కావ్యాలను అను శీలించడం వలన మన కవి నిత్య ప్రయోగశీలి అని, సాంప్రదాయ సాహిత్యాన్ని అమూలాగ్రం అవగతం చేసుకున్న ఆధునిక పద్యకవి అని సమాజ అవసరాలకు అనుగుణంగా స్పందించి, ప్రజల హితం కోసం గొప్ప సందేశం ఇవ్వగల సామాజిక స్పృహ గల కవి. ఆధునిక కాలంలో పద్యాన్ని ప్రేమించి, పద్యసాహిత్యాన్ని వంట పట్టించుకుని 'అనంత పద్యాన్ని పండించిన కవి సేద్యాగాడు రమణ ప్రసాద్. పద్యం రాయడంలో చేయి తిరిగిన ఆధునిక పద్య కవి. వ్యక్తిని గాని, సమాజాన్ని గాని నిశిత పరిశీలన దృష్టితో పరిశీలించి ప్రయోజనం చేకూర్చగల కవి రమణ ప్రసాద్.

**ముగింపు :**

డా॥. రమణ ప్రసాద్ రచించిన ఏకలవ్య ప్రబంధం కరోనా నిఖిలానిశాపచరిత్ర, యన్‌టిఆర్ శతకము అన్న పై మూడు పద్య కావ్యాలను పరిశీలించాక కవి నిత్య ప్రయోగశీలి అన్న మాట వాస్తవమనిపించింది. కేవలం ఛందశాస్త్ర గ్రంథాలలో మాత్రమే ఉండి వాడకుండా మరుగున పడిన అపూర్వమైన ఛందోరీతులను కవి గారు కాలానుగుణంగా సందర్భానుసారంగా ప్రయోగించి తమ కావ్యాలకు సార్థకతను తెచ్చుకున్నారు. రమణ ప్రసాద్ గారు ఉపాధ్యాయులు కావడం వలనేమో! ఎంతో సునిశిత పరిశీలనగా ప్రాచీన సాహిత్యాన్ని అవగాహన చేసుకున్నారు. అలాగే ఆధునిక భావజాలానికి అను గుణంగా పద్య కావ్యాలు వ్రాసి ఎందరో యువ కవులకు ఆదర్శనీయులైనారని చెప్పవచ్చు.

**ఆధార గ్రంథాలు :**

1. ఏకలవ్య ప్రబంధం, డా॥. అమళ్ళదిన్నె వేంకట రమణ ప్రసాద్ ప్రచురణ, ఆగష్టు 2023.
2. కరోనా (నిఖిలావని శాపచరిత్ర), డా॥. అమళ్ళదిన్నె వేంకట రమణ ప్రసాద్ ప్రచురణ, మార్చి 2021.
3. యన్‌టిఆర్ శతకం, డా॥ అమళ్ళదిన్నె వేంకట రమణ ప్రసాద్ ప్రచురణ, మే 2023.
4. ఏకలవ్య ప్రబంధానుశీలనం, డా॥. మల్లిపూడి రవిచంద్ర, హితార్థ ప్రచురణ, ఆగష్టు 2023.
5. ఆంధ్ర సాహిత్య చరిత్ర; లక్ష్మీకాంతం పింగళి, విశాలాంధ్ర, పబ్లిషింగ్ హౌస్ - 2025, హైదరాబాద్.
6. మను చరిత్ర, పెద్దన అల్లసాని, ఎమెస్కో బుక్ - 2009, విజయవాడ.
7. తెలుగు సాహిత్య చరిత్ర, ద్వా.నా. శాస్త్రి, ప్రగతి పబ్లికేషన్స్ - 2009, విజయవాడ.
8. ఆంధ్ర శతక సాహిత్య వికాసము, కె.గోపాలకృష్ణ గారి సిద్ధాంత గ్రంథం.

★★★

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# జీవిత చిత్రం కథలు విశ్లేషణ

**– ఆవుల అనిత,** పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్, తెలంగాణ.

పుష్పాల కృష్ణమూర్తి గారు తెలంగాణలోని నల్గొండ జిల్లాలోని అట్టడుగు వర్గాలకు చెందినవారు. జీవితంలో వారు వెనుకబడిన వారి ఇతివృత్తాలను వస్తువుగా తీసుకొని తన కథల్లో తెలుపుతూ జీవిత చిత్రంలోని పది కథలని అద్భుతంగా చిత్రించారు. నల్గొండ జిల్లా కోదాడ మండలం లోని తొగర్రాయి గ్రామంలోని ప్రజల జీవితాన్నే కాకుండా ఇలా తను చూసినా, విన్నా సమకాలిన సమాజానికి సమన్వయం చేస్తూ సాగినయి. కృష్ణమూర్తి గారు సాంఘిక పరిస్థితులను జీవితచిత్రం కథా సంపుటిగా డిసెంబర్ 1993లో వెలువరించారు. వీరి కథలు 1988-1993 మధ్య కాలంలో సాహిత్య పత్రికల్లో అచ్చు అయినవి. జీవిత చిత్రం కథ సంపుటిలోని మొదటి కథ ఈ మొదటి కథనే కథ సంపుటికి పేరు పెట్టారు రచయిత.

**జీవిత చిత్రం :**

కొడుకును పోగొట్టుకొని మనవడు లక్ష్మయ్యను మనవరాలను పెంచి పోషిస్తుంది ముసలమ్మ. లక్ష్మణ్‌కి వివాహం చేయాలని మనవడు పెళ్లయితే అతని భార్య పనిచేస్తుంది. అన్నం పెడుతుందని ఆశ పడుతుంది. కాటి కాపరి పాపడు తన భార్య పిల్లలతో అతి పేదరికంలో జీవనం కొనసాగిస్తాడు. ఊర్లో ఎవరో చస్తారని ఎదురు చూస్తాడు. ఎవరైనా చనిపోతే ఆ రోజు పాపడి ఇంట్లో పండగ వాతావరణం నెలకొంటుంది. ఆ రోజు కుటుంబ సభ్యులు ఇష్టం వచ్చిన ఆహారం తింటాడు. పాపడు ముసలమ్మ మనవడికి తన బిడ్డను ఇచ్చి వివాహం జరిపిస్తానని వెయ్యి రూపాయల కట్నం మాట్లాడుకుంటాడు.

ఊర్లో అందరినీ తన విద్యతో ఆకట్టుకొని భిక్షం అడుక్కుంటాడు. తన కూతుర్ని లక్ష్మణ్‌కు ఇచ్చి వివాహం చేద్దామంటే పాము కరచి చనిపోతాడు. అందరూ బాధపడతారు. ముసలావిడకు మనవడి అంత్యక్రియలు చేద్దామంటే డబ్బులు ఉండవు. పాపడు ఆమె కష్టం చూడలేక తానే అంత్యక్రియలు కార్యక్రమాలను జరిపిస్తాడు.

కాటిపాపలోళ్లు నిత్యము ఊరిలో ఎవరైనా చని పోవాలని కోరుకుంటారు. వీరు గుండెనే రాయి చేసుకుని బతుకుతుంటారు. కనక ఎవరూ చచ్చిపోయినా వీరికి దుఃఖపడకుండా గుండె నిబ్బరంతో శవాల దగ్గర సంస్కారం జరగక ముందు భిక్షం అడగడం జీవనా ధారంగా భావిస్తారు. శవాల పాడిపై శవాలకు తోడిన గోతిలో లేదా కట్టెలతో పేర్చిన కాష్టంపై పడుకొని శవాన్ని కాల్చకుండా ఆపి డబ్బులు ఇవ్వగానే దహన సంస్కారా లకు అడ్డు రాకుండా వెళ్ళిపోతాడు. శవాన్ని కాల్చకుండా లేదా పూడ్చకుండా డబ్బులు తీసుకుని బతకడమే వీర ధర్మంగా భావిస్తారు. ఇతర పనులేమీ చేయకుండా ఈ పనిని పరమపదిషగా ఆచరిస్తారు. గ్రామంలో ఎవరు చనిపోకుండా ఉంటే శవాలు స్మశానికి రాకపోతే వీరికి భృతి దొరకదు కనుక వీరు ఏడుస్తారు. "దీనిని కాటిపాపడి ఏడుపు" అంటారు. కాటిపాపలోళ్ళు ఎప్పుడు ఎవరో ఒకరు చనిపోవాలని కోరుకుంటారు.

కాటిపాపలు మాత్రం తమ కట్టడితో గ్రామంలోని అన్ని కులాలను ఆశ్రయించి ఇంద్రజాల విద్యలను ప్రదర్శిస్తారు. వీరు శైవాన్ని ప్రధానంగా అనుసరించే బుడగ జంగాలతో 'బేడ' వర్గానికి చెందినవారు. వీరికే కాటిపాపలు లేదా కాటి కాపరులు అనే పేర్లు వ్యవహారంలో ఉన్నాయి. ఈ కాటికాపరులు కాటిపాపలు లేదా కాటికాపర్లు అనే పేరు వచ్చిందని చెబుతారు ఈ వృత్తి హరిశ్చంద్రుని కాలం నుండి చేస్తున్న వృత్తి అని చెప్పుకుంటారు. వీరి దగ్గర రాగి శాసనాలు ఉంటాయి. వాటి మీద ఆధారాలను బట్టి చూస్తే కాటికాపర్లు కళింగ కాశ్మీరా నేపాల భూపాల ద్రావిడ విదర్భ మొదలైన యాభై ఆరు దేశములలో పుణ్యం కోసం కాటిపాపడు ఐదువేల వరహాలు భిక్షం అడిగి విశ్వనాథునికి ముఖ మంటపం కట్టించి నాగ భరణం చేయించి, విశ్వేశ్వరునికి షోడశ పూజ గావిం చారు". జీవిత చిత్రం కథ గ్రామీణ ప్రాంతానికి చెందిన కథ. ఇది జానపద కళాకారులు అయినా కాటిపాపలోల్ల

జీవితానికి సంబంధించినది. వీరు సంచార జాతికి చెందినవారు. చనిపోయిన వారిని పూడ్చిన బొందపై పడుకొని చనిపోయిన వారి బంధువులు ఇచ్చే డబ్బులతో పొట్ట పోసుకొని జీవిస్తుంటారు.

## రైలు ప్రయాణం :

ప్రసాద్ నిరుపేద కుటుంబంలో జన్మించినవాడు. అతడు అందరిలాగే మంచిగా చదువుకొని ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలని కలలు కంటాడు. కానీ ఎన్ని ఇంటర్వ్యూలకు హాజరైనా ఉద్యోగం రాదు. నిరుత్సాహ పడతాడు. తన అమ్మను, చెల్లిని ఎలా చూసుకోవాలో అర్థం కాక రైల్లో ఒక అంధుల జంటను చూసి తాను కూడా రైల్లోనే ఫ్లూట్ వాయిస్తాడు. ఆ ఫ్లూట్ వాయిస్తుంటే ప్రయాణికులు వేసిన డబ్బులే తన సంపాదనగా భావిస్తాడు. అదే తన వృత్తిగా మార్చుకొని డబ్బులు సంపాదించాలని అనుకుంటాడు. కష్టపడి సంపాదించిన డిగ్రీలను చించి అవతల పారవేస్తాడు.

యాదృచ్ఛికంగానే భిక్షగాయకులను చూసి తనలోని బాధను మరిచిపోవడానికి తన బ్యాగులోని ఫ్లూట్ తీసి పాట పాడాడు. నిజానికి తన తల్లి, చెల్లిని ఏ విధంగా సాదాలి అనే ఆలోచన నుంచే బతకడం నేర్చుకున్నాడు.

ఈ కథ వర్తమాన కాలానికి వర్తించే కథ. నేడు ఎంతో కష్టపడి తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదివిస్తున్నారు. గ్రామాలో కూలి చేసి పిల్లల ఫీజులు కడుతూ ఉన్నతమైన చదువులు చదివిస్తున్నారు. అయినా ఉద్యోగం సంపాదించాలని ఎన్నో డిగ్రీలు చదువుతున్నారు. అయినా ఏ ఉద్యోగం రాకపోయేసరికి వారు ఏం చేయాలో తోచక అనేక ఇబ్బందులు పడుతున్నారు. సమాజంలో యువకులు అటు శ్రమించే పనులు తెలియక ఇటు చదివిన చదువు పనికి రాక ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భంలో రచయిత ఈ కథ రాసి యువతకు ఒక మార్గదర్శనం చేశారు. రైలు ప్రయాణం కదా యువతరానికి చదువుకుంటే ఉద్యోగం కంటే జీవితం గొప్పది అనే భావాన్ని రేకెత్తించే విధంగా కథ సాగింది.

## పాము :

పాములు పట్టడమే వారి వృత్తిగా ఎలమంచికి పాము అంటేనే భయం. అతని భార్య తమ్ముడు ఎల్లడు పాములు పట్టడంలో ఎంతో నైపుణ్యం, ప్రతిభ ఉన్నటు వంటి వ్యక్తి. ఎల్లడు కోరలు పీకిన పాములను బావ ఎలమంచికి ఇవ్వడంతో ఎలమంచి వాటిని ఆడిస్తాడు. వచ్చినా డబ్బులు చెరిసగం పంచుకుంటారు. ఒకరోజు ఎల్లడు పాములు ఆడించడానికి వెళ్తాడు. ఎలమంచిని పెద్దిరెడ్డి తన అత్తగారి ఊరి వాడని మందలించి పెద్దిరెడ్డి బిడ్డల పాట బట్టలు ఇస్తాడు. ఇంతలో ప్రసాద్‌రావు దొర ఇంట్లో పామును పట్టడానికి బలవంతంగా ఎలమంచిని తీసుకొస్తాడు. ప్రసాద్ రావు దొర జీతగాడు ఎంత చెప్పినా వినకుండా ఎలమంచితో పామును పట్టమంటారు. ఎలమంచి నాకు పాము పట్టడం రాదని ప్రాధేయపడతాడు. ప్రసాద్‌రావు దొర బలవంతంగా ఎలమంచితో పామును పట్టిస్తాడు. ఆ పాము ఎలమంచిని కాటు వేస్తుంది. ఎలమంచి మరణిస్తాడు. ఎలమంచి శవాన్ని ఊరవతల పెంటదిబ్బల పక్కన పడవేసి, మరుసటి రోజు ఎస్.ఐ. పోలీసులకు కోరుల తీయని విషపు పాములను ఆడించడం వల్ల అది కోపంతో ఎలమంచి ముక్కు మీద కరిచిందని ఇతని చావుకు ఎవరు బాధ్యులు కాదని వెళ్ళిపోతారు. పోలీసు వారి పొగరు, ఒకరి స్వార్థం వలన మరొకరి ప్రాణానికి ముప్పొస్తుంది. పేదవారికి పైన ఉన్న వారు ఎప్పుడూ ఆధిపత్యాన్ని చూపెడతాడు. ధనవంతులు బీదవారిని హింసించడం ఎలాంటి అడ్డంకి ఉండదని ఈ కథ ద్వారా మనకు అర్థమవుతుంది.

తల్లిదండ్రుల నుండి సంక్రమించే కొన్ని వృత్తులు చాలా ప్రమాదకరంగాను హేళనమైనవి గాను ఉంటాయి. పాములు పట్టేవారి వృత్తి, పెద్దమల వారి వృత్తి చూస్తే ఒళ్ళు గగ్గోలు పుడతాయి. పాములవారు పుట్టలలో ఉన్న లేదా అనుకోకుండా జనావాసాల్లోకి వచ్చిన పాములను పట్టి కొన్ని రోజులు వాటికి ఆహారం లేకుండా బుట్టలో బంధి చేసి వాళ్ళు చెప్పినట్లు ఆడేటట్లు చేసుకుంటారు. ఆ తర్వాత వాటి కోరులు తీసి వాటిని ఆడిస్తూ ప్రజల ఆశ్చర్యానికి గురిచేస్తూ డబ్బులు అడ్డుకొని ఆ డబ్బుతోనే జీవనం కొనసాగిస్తారు. అది కూడా అందరికీ అబ్బే విద్య కాదనేది ఈ కథ ద్వారా తెలుస్తుంది. పేరుకే

ఎలమంచి పములు పట్టేవాడు కానీ అతనికి పాములు పట్టడం రాదు కదా పాములంటే ఎంతో భయం. ఎలమంచి బావమరిది ఎల్లిగాడు పాములను పట్టడంలో నేర్పరి. ఎల్లిగాడు పట్టి కోరలు తీసిన పాములను బట్టులో పట్టుకొని పోయి ఆటలాడిస్తూ ప్రజల వద్ద ధాన్యము, జొన్నలో పాట బట్టలు తీసుకొని పొట్ట పోసుకొనేవాడు.

"పాములవారు బట్టులో పాములు తీసుకొని బుంగ ఉదుతూ ప్రతి ఇంటిముందు బట్టును పెట్టి మెల్లగా పామును బయటకు తీస్తారు. బుంగ ఊదుతుంటే పాముల తలను కదిలిస్తూ ఉంటే పాములవాడి ధ్వనికే పాము నృత్యం చేస్తుందని అంతా భ్రమపడతారు. వాడి వాద్యం కదలికకు తగ్గట్టుగా పాము ఊగుతుందని పరిశీలన వల్ల తెలుస్తుంది. పాముల బుట్టతో వచ్చే పాముల వాళ్ళను గురించి రకరకాలుగా కథలు ప్రచారంలో ఉన్నాయి. కొందరు కొండచిలువను మెడ చుస్టూ వేసుకొని భిక్షానికి వస్తారు. పాములను పట్టడంలో దిట్ట. ఎల్లిగాడు ఎంత పెద్ద త్రాచులను పెద్ద పాములను ఇద్దరు  కలసి పట్టేవారు. బుట్టలో పెట్టి బుట్టకు దారం కట్టేవారు. పామును పట్టిన వెంటనే కోరలు తీయకుండా బుట్టలో పెట్టి బంధించి మూడు నాలుగు రోజులు ఎలాంటి ఆహారం పెట్టకుండా బంధించేవారు. అప్పుడు పాము నిరసించి చెప్పినట్టు దారికి వచ్చేది.

### ముగింపు :

పుప్పాల కృష్ణమూర్తి గారు ఈ విధంగా జానపద కళాకారులైన కాటిపాపల జీవితాలు పాములోళ్ల జీవితాలు వారి వేషధారణ గురించి గ్రామీణ సమాజం అక్కడ శిథిలమవుతున్న బడుగు జీవితాలు ఈ కథల ద్వారా ప్రత్యక్షమవుతాయి. ఎవరి జీవితం శాశ్వతం కాదనే శాశ్వత సత్యాన్ని పాఠకులకు అందిస్తూ, మరో కథో యువతరానికి చదువు కంటే ఉద్యోగం కంటే జీవితం గొప్పది అని యువతకు అర్థమయ్యే విధంగా తెలియజేస్తూ పాము కథ ద్వారా తల్లిదండ్రుల నుండి సంక్రమించే కొన్ని వృత్తులు కూడా ప్రమాదకరంగానూ హేళమైనవిగాను ఉంటాయి. పాములు పట్టడం అందరికీ అబ్బే విద్య కాదని మనకు ఈ కథ ద్వారా కళ్ళకు కట్టినట్లుగా రచయిత అద్భుతంగా చిత్రించారు.

### ఆధార గ్రంధాలు :

1. తెలంగాణ జానపద కళా సౌరభాలు (డా॥. భాసని సురేష్.
2. రైలు ప్రయాణం (పుప్పాల కృష్ణమూర్తి), ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక.
3. ఆంధ్రుల జానపద విజ్ఞానం (డా॥. ఆర్వీయస్. సుందర్)

★★★

# తెలంగాణ అస్థిత్వ పోరాటం - ఉద్యమ పాటలు

- ఎ. విజయశ్రీ, పరిశోధక విద్యార్థిని, తెలుగు విభాగం, పాలమూరు విశ్వవిద్యాలయం, మహబూబ్‌నగర్, తెలంగాణ.

తెలంగాణ అస్తిత్వం ఇవ్వాల్టిది కాదు. దానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. తెలంగాణ జ్ఞాపకాలలో సమక్క తిరుగు బాటు, కొమరం భీం పోరాటం. భారత స్వాతంత్రోద్యమ కాలంలోనే జరిగిన సాయుధ పోరాటం సజీవంగానే ఉన్నాయి. దొడ్డి కొమురయ్య, ఐలమ్మ. బందగీ, షోయబుల్లా ఖాన్, భాగ్యరెడ్డి వర్మ, సురవరం ప్రతాపరెడ్డిల స్ఫూర్తి తెలంగాణ చైతన్యంలో మిగిలి ఉంది. తెలంగాణ ఉద్యమాలలో వచ్చిన అద్భుత సాహిత్యముంది. నిజానికి ఈ పోరాటాల చరిత్రే ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ప్రాణవాయువులా పనిచేసింది. ప్రత్యేక తెలంగాణ కోసం చివరి ఉద్యమం దాదాపు రెండు దశాబ్దాలు జరిగింది. స్వాతంత్ర్యానంతరం ఒక్క అస్సాంలో తప్పించి అస్తిత్వం కోసం అంత పెద్ద ఉద్యమం మరెక్కడా జరగలేదు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాలు జరగలేదని కాదు కానీ ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం గ్రామీణస్థాయి దాకా విస్తరించి గ్రామ గ్రామంలో ధర్నా టెంటులు నెలల తరబడి నిర్వహించడం అరుదైన సంఘటనే.

ఎక్కడైతే అణచివేత ఉంటుందో అక్కడే పోరాటం షురువైతది అని డా॥. బి.ఆర్. అంబేడ్కర్ అన్నట్లు ఒక బంతిని ఎంత బలంగా నేలకు కొడితే అంతే బలంగా పాట పైకిలేసినట్లు పాట హద్దుల్ని చెరిపింది. చైతన్యం పురివిప్పింది. ఉద్యమం పైకి లేసేలా పాట పచ్చజెండా ఊపి ఆశల్ని ఆరిపోకుండా చేసింది. తెలంగాణ పౌర సమాజం ఒక అరుదైన నిర్మాణం. ఉద్యమకాలంలో ప్రధాన స్రవంతి రాజకీయాలకు బయట కవులు, కళా కారులు, రచయితలు, ప్రభుత్వ ఉద్యోగులు. ఒక్క రంగం అని కాదు. అన్నిరంగాలలో జె.ఎ.సిలు ఏర్పడ్డాయి. ఎక్కడ చూసినా ఒక ఉత్సాహభరిత ఉద్విగ్న వాతావరణం నెలకొంది. తెలంగాణ విద్యార్థులు నిర్వహించిన పాత్ర అసాధరణమైంది. ఎంత నిర్బంధం ఉన్నా, ఉస్మానియా, కాకతీయ విద్యార్థులు లక్షల మంది చాలా క్రమశిక్షణతో కోర్టు ఆజ్ఞలకు లోబడి సదస్సులు నిర్వహించారు. దేశంలో ఎక్కడ కూడా పొలిటికల్ జె.ఎ.సి ఒక విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ని అధ్యక్షుడుగా నియమించుకోవడం జరగలేదు. ఇక జయశంకర్ ఉద్యమ సారథిగా తెలంగాణ సింబల్‌గా గౌరవింపబడ్డారు. కాళోజీ నిర్వహించిన పాత్ర. ఆయన ఇచ్చిన స్ఫూర్తి ఎప్పుడూ స్ఫూర్తిదాయకమే. ఆరుగురు పౌరహక్కుల నాయకులు ప్రాణాలు ఇచ్చినటువంటి ప్రాంతం మరొకటి లేదు. తెలంగాణ ఒక సజీవ పౌర సమాజం అనే దానికి వేరే సాక్ష్యాధారాలు అవసరం లేదు.

తెలంగాణ ప్రజా జీవన ప్రస్థానంలో, సాహిత్య - సాంస్కృతిక వికాసంలో జానపద సాహిత్యనిధి సగ భాగమంటే అతిశయోక్తి కాదు. జానపద సాహిత్యాన్ని పక్కన పెట్టి తెలంగాణ సాహిత్యాన్ని సంస్కృతిని నిర్వచించటం సాధ్యం కాదు. తెలంగాణా జానపద సాహిత్యం వేల యేండ్ల స్థానిక జీవితపు విశ్వరూప విన్యాసం. తెలంగాణా ఒక జానపద విజ్ఞాన కోశం. ఇక్కడ దొరికిన తొలి సాహిత్యాధారాలు బృహత్కథ. హాలుని గాథలు జానపద సాహిత్య సహజాతాలు. పాల్కూరికి సోమన, గోన బుద్దారెడ్డి, గౌరన వంటి కవులకు, నృత్య రత్నావళి, క్రీడాభిరామం వంటి కావ్యాలకు యక్షగాన, గేయ కవులకు జానపదమే మార్గదర్శి. తెలంగాణా జానపద గేయ సంపద అత్యంత ప్రాచీనమైంది. వ్యాస వాల్మీకులతో సంబంధం లేని మహాభారత, రామాయణ ఘట్టాలు ఇక్కడి జానపద సాహిత్యంలో పుష్కలంగా కనిపిస్తాయి. ఆర్య, అనార్య జాతుల సంఘర్షణను, వర్ణ వివక్షను, శ్రమదోపిడీని ఇక్కడి కుల పురాణాలు ఎత్తిచూపిస్తాయి. బతుకమ్మ, హెూళీ, పీర్ల పండుగలకు చెందిన వేలాది పాటలు ఇక్కడ జీవన వైవిధ్యాన్ని చరిత్రలో చేరని ఘట్టాల్ని తేటతెల్లం చేస్తాయి. తొలి కాకతీయుల కాలం నాటి మంథని గుండరాజు యుద్ధగాథ కామునిపాటగా ఈనాటికీ వినిపిస్తుంది. స్త్రీలు, పిల్లలు పాటలలోని తాత్త్వికతను, వైద్య విద్యను బిరుదురాజు రామరాజు విశ్లేషించి ఇక్కడి పాటల స్థానికతను నిరూపించాడు.

తెలంగాణా జానపద సాహిత్యంలో గేయాల తర్వాత కుల పురాణాలు, వీర గాథలు అత్యంత ప్రధానమైనవి. వస్తు సృష్టి చేసి మానవ సంస్కృతిని ఇనుమడింప జేసే కులాలు. వాటి తాత్విక మూలాలను ప్రచారం చేసే ఆశ్రిత కులాల వ్యవస్థతో కుల పురాణాలు రూపొందాయి. ఇవి భారతదేశంలోని అష్టాదశ పురాణాలకు, ఉప పురణాలకు సమాంతర ప్రత్యామ్నాయాలు, వీటికి వీరశైవ నేపథ్యం ఉన్నందున 12వ శతాబ్దం నాటివని చరిత్రకారుల భావన. గౌడ పురాణం, పాండవుల కథ, గుర్రం మల్లయ్య కథ మొదలైనవి ముఖ్యమైన కుల పురాణాలు. ఇవన్నీ ఇక్కడి చరిత్రకు, నాగరికతకు అనుసంధానమైనవి. పాలకులు పెడత్రోవలు తొక్కినప్పుడల్లా ప్రజల పక్షం వహించి వీరోచిత పోరాటం చేసిన నాయకుల జీవిత గాథల్ని ప్రజా గాయకులు వందల యేండ్లుగా పరిరక్షిస్తూ ప్రచారం చేస్తున్నారు. ఇవే వీర గాథలను పిలువబడుతున్నాయి.

### తెలంగా చరిత్ర ప్రాధాన్యత ఉద్యమాలు :

తెలంగాణ అనే పదమే ఎంతో ప్రాధాన్యత కలిగిన శబ్దం, తెలంగాణము అంటే తెలుగు వారు వుండే ప్రాంతమని కూడా ఉంది. ఇది ప్రాచీన శబ్దం. ఒకప్పుడు దక్షిణ ప్రాతంలోని సువిశాలమైన భూభాగం కలిగి ఉన్న దేశం ప్రాంతం అనేక సహజ వనరులు నిక్షేపాలై వెలసిన ప్రాంతం తెలంగాణ. ఈ ప్రాంతం మూడవ శతాబ్దంలో శాతవాహనులు, తరువాత కాకతీయులు. తరువాత బహుమనీ సుల్తానులు. గోల్కొండ సుల్తానులు, మొఘలు పరిపాలకులు, నిజాం సుల్తానులు పరిపాలించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చు నాటికి ఈ ప్రాంతము నిజాం పరిపాలనలోని హైదరాబాదు సంస్థానంలో భాగంగా ఉండేది. తరువాత తెలంగాణా పోలీసు చర్య ద్వారా ఇది స్వతంత్ర భారత గణతంత్ర రాజ్యంలో కలపబడింది. ఈ పోరాటం తెలంగాణా సాయుధ పోరాటం నాటి రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ముఖ్య భూమిక పోషించింది.

### తెలంగాణ సాహిత్య ఉద్యమం :

తెలంగాణలో ప్రాంతీయ అస్తిత్వ స్పృహ గత శతాబ్ది చివరి దశకంలోనే (తిరిగి) మొలకెత్తింది. స్పష్టమైన లక్ష్యంతో రాజకీయ ఉద్యమం మొదలైన తర్వాత, అది అస్తిత్వవాదంగా సాహిత్యంలో స్థిరపడింది. అవహేళనలకు, వివక్షకు గురైన తెలంగాణ భాష, ఉద్యమాల ఫలితంగా ఆత్మగౌరవంతో నిలిచి గెలిచింది. భావవ్యాప్త దశలోనే అనివార్య పరిస్థితుల్లో తెలంగాణ భాషలోని కొన్ని రచనలను నాటి పాలకులు పాఠ్యాంశాల్లో చేర్చాల్సి వచ్చింది. రాష్ట్రావతరణ అనంతరం ఇక్కడి సాహిత్య ప్రక్రియల విస్తృతి, సాహిత్య సాంస్కృతిక సంపన్నత ప్రతి ఫలించే విధంగా, అన్ని తరగతుల పాఠ్యాంశాలు తీర్చిదిద్దబడినాయి. తెలంగాణ భాషకు తనదైన వ్యాకరణం ఉన్నదని, ఇక్కడి జాతీయాలు, నుడికారాలు కూడా సొగసైనవేనని భాషావేత్తలు విశ్లేషించి నిరూపిస్తున్నారు. తెలంగాణ పదకోశాలు, ఇతర నిఘంటువులు రూపొందాయి. మరుగున పడుతున్న పద సంపదను రాబోయే తరాలకు అందించడంలో ఇవెంతో ఉపయోగపడతాయి. ఉద్యమ నేపథ్యంలోనే, భాషకు సంస్కృతికి ఉన్న అవినాభావ బంధం సామాన్య ప్రజలకు తెలిసి వచ్చింది. ఆధిపత్య భావజాల దృష్టితో కాకుండా, భాషా శాస్త్రీయ దృష్టితోనే భాషలను పరిశీలించాలంటే అవగాహన వ్యాపించింది.

తెలుగుకు, ప్రాచీన భాషగా గుర్తింపు లభించడంలో మన పరిశోధకుల కృషి పేర్కొనదగినది. ఆంధ్ర సాహిత్య చరిత్ర పరిణామ క్రమం, తెలంగాణకు పూర్తిగా వర్తించదన్న తెలివిడి విస్తృతంగా వ్యాపించింది. నిజాం రాజుల కాలమంతా చీకటి యుగమే అనే నిరాధార ఆరోపణలను పరాస్తం చేస్తూ, నిజాలను నిగ్గు తేలుస్తూ, ధనాత్మక, రుణాత్మక అంశాల మీద అర్థవంతమైన చర్చలు జరిగాయి. గత శతాబ్ది పుర్వార్ధంలో, ఆధునికత వైపు అడుగులు వేస్తున్న తెలంగాణ రాజకీయ, సామాజిక, సాంస్కృతిక పరిణామాల మీద పరిశోధనలు జరిగాయి. ఆధునిక చైతన్యాన్ని ప్రోది చేయడంలో గ్రంథాలయ, సంస్కరణ, దళిత బహుజన ఉద్యమాల, పుస్తకమాలల పాత్రను, విశేషమైన తోడ్పాటును పరిశోధకులు తెలియజెప్పారు. హైదరాబాద్ రాష్ట్ర దశ నుంచి, ఆంధ్రప్రదేశ్ అవతరణ వరకు, ఆ తరువాత జరిగిన కుట్రలను,

కుతంత్రాలను బయటపెడుతూ, ఆధునిక తెలంగాణ చరిత్రను పునర్నిర్మించుకోవాల్సిన అవసరాన్ని తెలుపుతూ వచ్చిన రచనలు ప్రత్యేకమైనవి.

తెలంగాణ సాయుధ పోరాటం నాటి ఉద్యమ పాటలు ప్రధాన సాహిత్య స్రవంతిలో సాహిత్యంగా పరిగణింపబడలేదు. పద్యం నుంచి గేయానికి మరల డానికే ఇక్కడి కవులకు చాలాకాలం పట్టింది. 1950ల నుంచి 1960 ప్రాంతం వరకు పద్యం, గేయం సమాం తరంగా కొనసాగాయి. గత శతాబ్దపు అరవయ్యవ దశకపు చివరి దశలోనే గేయగంధి వచనం వెనుకబడి వచన కవిత్వం స్థిరపడిండి. నాటికి సుమారుగా నాలుగు దశాబ్దాల ముందుగానే ఆంధ్రలో వచన కవిత్వం ప్రారంభ మైంది. ఒక్క ఇరవయ్యవ శతాబ్దపు ఇరు ప్రాంతాల సాహిత్య పరిణామ దశలను పరిశీలించినా, ఇరు ప్రాంతాల సాహిత్య పరిణామక్రమం భిన్నమైందని తేలికగానే తెలిసిపోతుంది. తెలంగాణను పాలించిన రాజవంశాల క్రమంలో కొందరు శతాబ్దాల వారీగా మరికొందరు పరిశోధకులు, ప్రముఖ కవుల రచనలను సేకరించడానికి, వారి ప్రాశస్త్యాన్ని వివరించడానికి ప్రయత్నించారు. వీటి ఆధారంగా, ప్రక్రియ పరంగా ఇక్కడి కవిత్వ (సాహిత్య) పరిణామ దశలు, వాటికి కారణాలు, నేపథ్యాలు స్పష్టం కావలసి ఉన్నది.

ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకు జరిగిన ప్రజా ఉద్యమాల్లో తెలంగాణ రాష్ట్రం కోసం సాగిన పోరాటం ప్రత్యేకమైనది. సబ్బండ వర్ణాలు సంఘటితమై ఒకే మాటగా ముందుకు సాగి విజయాన్ని ముద్దాడిన అపూర్వఘట్టం. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు భుజం భుజం కలిసి శక్తివంతమైన శత్రువును లొంగదీసిన తీరు అసాధారణం. ప్రజా ఉద్యమాలకు కొత్త మార్గాలను చూపిన తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జే.ఏ.సిది విశిష్ట స్థానం. ప్రజా సంఘాలను, రాజకీయ పార్టీలను ఏకతాటిపై నడిపించిన ఘనత జేఏసిది. అంతటి బృహత్కర పాత్ర పోషించిన జే.ఏ.సి మొదటి అడుగు నుంచీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు నాయకత్వం వహించి సకల జనులను సమన్వయం చేసిన ఘనత ప్రొఫెసర్ కోదండరాంకు దక్కుతుంది. మలిదశ ఉద్యమంలో ప్రతి మలుపులో, ప్రతి ఘట్టంలో ఆయన ఉన్నారు.

తెలంగాణ కదిలే కాలం తలపై అగ్గికుంపటి, చరిత్ర గాయాలు, వలపోత గేయాలు, పొడిచే పొద్దును ముద్దాడే పోరు జెండా ఆనాటి నుండి నేటి వరకు అదే ప్రత్యేకత. రాజరిక పాలన అంతమయ్యే సమయంలో నిరంతర ఉద్యమాలు జరిగాయి. ఉద్యమ సమయంలో పాట అగ్నికి ఆజ్యంలా తోడైంది. ఉద్యమాన్ని ఆద్యంతం పాట ఒడిసిపట్టుకుంది. తెలంగాణ నేల తెగింపును ప్రసవించి నట్లు పాట గొంతెత్తిన ఆర్ధనాదం. ఆక్రోశగానం, ఉద్వేగ భరితం, కరువొచ్చినా పాట, కన్నీళ్ళు వచ్చినా పాట, కష్టాలు బతుకు మీద పొంగి పొరలినా, నష్టాలు నట్టేట ముంచినా, సంబరాలు ప్రసరించని ఉద్యమాన్ని ఊహిం చడం అతి కష్టం. సాంఘిక సమాకలీన పరిస్థితుల పరి మళాన్ని వీస్తుంది. సమాజాన్నీ దృశ్యీకరిస్తూనే శ్రావ్యంగా పండిత పామర జనరంజకంగా మనసులోకి ఇంకి పోతుంది. వస్తు వైవిధ్యం, విశ్లేషణ ద్వారా తెలంగాణ ఉద్యమ పరిణామక్రమం, పోరాట చరిత్ర, వికాసాలు ఎన్నో అంశాలను వివిధ కోణాల్లో విశ్లేషించి వర్తమాన భవిష్యత్తులకు తెలియజేస్తుంది. ఎన్నో ప్రక్రియలు సాహిత్యంలో ఉన్నప్పటికీ పాట చాలా సులువుగా త్వరగా స్పందింపజేస్తుంది. ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసిపడేలా చేస్తుంది.

### పాట పుట్టుక గురించి :

పాట, గేయం, గీతం అని సమానార్థకాలు. పాడేది గీతం లేదా గేయం (అమరకోశం పుట : 140) ఆదిమ కాలంలో ఆదిమానవుడు వేసిన తొలికేక మొట్టమొదటి పాట. పాటచరిత్ర చాలా గొప్పది. మాటలు నేర్పిన మానవ పరిణామ క్రమం నుంచి వున్నది. ప్రజలు తమ జీవిత క్రమంలో శ్రమతో కలసి ఆశువుగా నోటితో పాడుకొనే పాటలే ప్రజల పాటలు (గద్దర్ తరగని గని పుట : 11) పనిపాట ఒక్కటయ్యాయి. పనిలేనిది పాటలేదు అని చెప్పబడుతుంది. పాటలు పుట్టుటకు చాలా నిర్వ చనాలున్నా సుద్దాల అశోక్ తేజ గారి పాట సర్వజనా మోదం పొందంది.

టపటప టపట సెమబొట్లు తాళాలై పడుతుంటే /
కరిగికండరాలే నరాలే స్వరాలు కడుతుంటే
పాట పనితో పాటే పుట్టింది పనీ పాటతోనే జత కట్టింది" (సుద్దాల అశోక్ తేజ)

పాట విలువను శ్రమసౌందర్య సూచిగా పేర్కొన్న వివరణ తెలంగాణ గేయకవి నిర్వచనం, "సృజనాత్మక మైన ఉత్పత్తి క్రియ పాటకు ఆధారమని" జయధీర్ తిరుమల రావు గారన్నారు.

పల్లె కన్నీరు పెడుతుందో... కనిపించని కుట్రల (గోరటి వెంకన్న)
జిల్లెడమ్మ.. జిట్టా (గద్దర్)
జిల్లెడమ్మ.. జిట్టా (గద్దర్)
గానామా (జైబోలో తెలంగాణ) - అందెశ్రీ
మాయవైపోతున్నాడమ్మ మనిషన్మవాడు - అందెశ్రీ
ఘల్లు ఘల్లు ఘల్లు ఘల్లు అన్నల్లారా! మా అక్కల్లారా
ఊరు తెలంగాణ నా పేరు తెలంగాణ తల్లి తెలంగాణ తనువెల్లా తెలంగాణ
ఊరు మనదిరా.. వాడా మనదిరా - గూడ అంజన్న

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం :

మా ఆనాటి నిజాం సంస్థానంలో నిచ్చెనమెట్ల అధికార వ్యవస్థ. రాజుకు ప్రజలకు ఎలాంటి ప్రత్యక్ష సంబంధాలు ఉండేవికావు. నైజాం రాజు, తర్వాత పాయగాళ్ళు, జాగీర్దార్లు, జమీందార్లు, మత్తేదార్లు, దేశ్‌పాండేలు, పటేల్ పట్వారీలు మొదలైన వారికింద బక్కరైతు బాధ చెప్పుకింద నలిగిన బతుకు. రాజు నిర్ణయించిన శిస్తు కంటే జాగీర్ధార్, జమీందార్ల మీద మోపేవాడు. జమీందార్లు తమపైన విధించిన శిస్తు తమ ఖర్చులకు పోను ఎక్కువ వసూలు చేసే మత్తేదార్లు, మత్తేదార్లు పటేల్ పట్వారీలపై, వాళ్ళు రైతుల్ని పీడించి పీడించి పన్నులు వసూలు చేయటం, గుండాలను పెట్టి చిత్రహింసలకు, భయభ్రాంతులకు గురిచేయడంతో నిజాంకు వ్యతిరేకంగా రైతులు ఏకమయ్యారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వచ్చింది. ప్రపంచంలో ఎప్పుడు లేని తిరుగుబాటు రైతుల్లో వచ్చింది. నిజాం రాజ్యం 1943లో లేవి పన్ను ప్రవేశపెట్టి రైతుల్ని పీడించింది. దాన్ని వ్యతిరేకంగా వచ్చిన పాట..

"లేవీ ధాన్యంబివ్వవలదన్నా సర్కారు వారికి
లేవీ గొల్చితే కరువు పోదన్నా" అనే పాట రైతుల్ని ఏకం చేసింది. పనులు చేయించుకొని కూలీ పైకం ఇవ్వకుండా ఎగవేసి సందర్భాలను చేసిన మోసాలను వివరిస్తుంది.

కూలీలు దోచుకొని భూసామి కలిసొచ్చెనంటాడు సామి
సందెడు పుల్లలో సద్దో బొద్దో వేసి మెల్లంగి రాబట్టి వెళ్ళలువ చేయించి కూలీ... అనే పాటలో శ్రమ దోపిడీని దునుమాడుతారు. సుద్దాల హనుమంతు "ఓ హెరీ తొండి దొర ఓ హెరీ మొండి దొరా" అంటూ దొర మోసాలను ఎండగడతాడు.

## కమ్యూనిస్టు ఉద్యమం :

ఆంధ్రాలో కమ్యూనిస్టులు తెలంగాణలో సంఘం పెట్టి, ఊరూరు రజాకార్లను ఎదుర్కోవడం, నిజాం మద్దతుదారులైన దేశ్‌ముఖ్‌లను దొరల ఆగడాలను నిరోధించడం, ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్న సందర్భంలో మీ వెంట మేమున్నం అని భరోసా కల్పిస్తూ నైతిక ధైర్యాన్ని నింపిన ఉద్యమం. ఆ ఉద్యమంలో అనేక పాటలు వచ్చాయి. పాటలో సంఘం స్ఫూర్తితో తిరుగు బాటు మొదలైంది. సంఘం గురించి చాలా పాటలు వచ్చాయి.

'సంఘం వచ్చిందిరో రైతన్నా మనకు బలం
చాలా తెచ్చిందిరో కూలన్నా మనకు బలం' అనే సుద్దాల హనుమంతు రాశారు.

జానపద గీతాల్లో తప్పనిసరిగా సాయుధ భావన నింపిన పాటల్ని ప్రజలు ప్రభాత గీతాల్లా పాడుకున్నారన డానికి ఉదాహరణలు కోకొల్లలు. 1940 జులై 7న షేక్ బందగీని విసునూరు మూకలు హత్య చేశారు.

"బందగి రక్తం చిందిన క్షేత్రం. బలిదానాలకు వెరువని క్షాత్రం" లాంటి పాటలు ప్రజల నోళ్లలో నానాయి. ఎక్కు బావా పడవెక్కుబావా - ఆంధ్రమహాసభ పడవెక్కుబావా చుక్కాని పట్టి రావి నారాయణరెడ్డి పెద్దదాప పట్టి బద్దం ఎల్లారెడ్డి ఎఎఎక్కుబావా!.. అనే పాట ఎంతగానో

ప్రజలను సమ్మోహిత్వం చేసి సంఘం బలపడుటకు కారణమైంది. 1944లో రాసిన తెలంగాణ మాతృగేయం మొదటిసారి విశాలాంధ్రలో అచ్చయింది.

బండెనుక బండికట్టి పదహారు బండ్లుకట్టి
ఏ బండ్లె పోతవు కొడుకా నైజాం సర్కారోడా
నాజీల మించినవురో నైజాం సర్కారోడా''.. అనే

(యాదగిరి) పాట ఎంతగానో స్ఫూర్తి నింపింది. నిజాం అనుయాయుల అరాచకాలు ఎక్కువయ్యాయి. బైరాన్ పల్లి నరమేధం కూడా జరిగింది. యాదగిరిని చిత్ర హింసలు పెడ్తూ చంపారు. భువనగిరి సమీపాన జనగాంలో చాకలి ఐలమ్మ పోరాటాన్ని ''నైజాం రాజ్యాన ఉయ్యాలో - నల్గొండ జిల్లాలో ఉయ్యాలో'' అనే జానపద బాణీల్లో పాటలు అల్లారు. 1946 జులై 4న విసునూరు దొరసాని కాల్పులకు దొడ్డి కొమురయ్య నేలకొరిగారు. తెలంగాణలో తొలి అమరుడు.

అమరజీవిని నీవు - కొమురయ్యా
అందుకో జోహార్లు - కొమురయ్యా
నిన్నూ బలిగొన్నట్టి - నీచులను తునుమాడి
నిన్ను కన్నట్టి యీ - తెలుగుగడ్డను మేము
నీ పేరు నిలుపకనే - కొమురయ్యా
నిదురైన పోమోయి - కొమురయ్యా... అని స్తుతిస్తూ
చైతన్యం రగిలిస్తూ ఉంది.

### అభ్యుదయోద్యమం :

1936లో ప్రేమ్‌చంద్ అధ్యక్షతన అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం ఏర్పడింది. దాని ప్రభావం తెలుగు నేలపై కూడా పడింది. కార్మికుల నుద్దేశించి పెండ్యాల లోకనాథం గారు రాసిన పాట.

'కూలివాండ్లు ఏకమైతే కూటికి తరుగేమిరా
కూలివాండ్లలోనే బలిమీ కాలమందున నుండేరా'

శ్రామిక దృక్పథంతో వచ్చిన మొదటి పాట, నైజాం మీద తిరుగుబాటును ప్రేరేపిస్తూ ''ఈ భూమి నీదిరా ఈ నిజాం ఎవడురా'' అనే పాట ఎంతో ప్రజాదరణ పొందింది. దిగంబర కవిత్వం తెలుగు సాహిత్యానికి ఒక షాక్ ట్రీట్‌మెంట్. ఆనాటి పరిస్థితులను అగ్నిస్నానం చేయించిన సాహిత్యం వెలువడింది కానీ కవిత్వంలో బూతులు ఎక్కువై నిరాదరణ గురియైంది.

### విప్లవోద్యమం :

1968 బెంగాల్లో ప్రారంభమైన ఉద్యమం శ్రీకాకుళం ద్వారా ఆంధ్రాలో ప్రవేశించి తెలంగాణలో ఎంతో మార్పు తెచ్చింది. విప్లవం ఈనాటి కావ్యానికి స్పందన అని వరవరరావు గారన్నారు. బాంచెను కాల్మొక్త అని స్థితి నువ్వెతరా అనే స్థితికి తెచ్చి మనిషిని మనిషిగా నిలిపిన ఉద్యమం భూస్వాముల్ని ఎదిరించారు.

''విప్లవము రావాలి - విప్లవము కావాలి
విప్లవ జ్వాలతో - విశ్వమే నిండాలి'' అని విప్లవ లక్ష్యాలు నింపిన పాట.

జై జై జై అరుణ పతాకకు జై వేగరావోయ్ కార్మికా! వేగరావోయ్ కర్షకా కలిసి మెలిసి పలుకవోయ్ అరుణ పతాకకు జై జై జై జై''.. అంటూ ముక్కామల నాగ భూషణం గారు ఎర్రజెండా ప్రాశస్త్యాన్ని పాటలో పలికించాడు.

విప్లవోద్యమంలో ఎర్రజెండా పాత్రను వివరిస్తూ..

ఎర్రజెండ ఎర్రజెండ ఎన్నియల్లో ఎర్రెర్రనిది జెండ ఎన్నీయల్లో
పేదల పక్షాన ఎన్నీయల్లో పెన్నిధి జెండ ఎన్నీయల్లో''

ఎర్రజెండ అంటూ విప్లవ చైతన్యం నింపే పాటలు అల్లం వీరయ్య అందించాడు.

పదహారు భాషల్లోకి తర్జుమా అయిన తెలంగాణ పాటను గూడ అంజయ్య రాశాడు. అన్ని కులవృత్తుల పనిముట్ల ప్రశస్తిని తెలిపిన పాట. ఊరు శ్రామికు లందరిదనీ అంటూ.. ''ఊరు మనదిరా ఈ వాడ మనదిరా / పల్లె మనదిరా - ప్రతి పనికి మనంరా / నడుమ దొర ఏందిరో దొర పెత్తనమేందిరో అనే పాట చాలా విస్తృత మయి ఎదలోతుల్లోకి దూసుకుపోయింది.

''విప్లవాల యుగం మనది విప్లవిస్తే జయం మనది'' అనే చెరబండ రాజు గారి పాట చాలా ప్రసిద్ధమైంది. ఈ పాట నినాదమైంది.

విప్లవోద్యమ కాలంలో పాటకు పట్టం క్టిన ప్రజా

యుద్ధనౌక గద్దర్ నుంచి అనేక పాటలు వచ్చాయి. భారతదేశం గురించి రాస్తూ "భారత భాగ్య సీమరా ఖనిజ సంపదకు / కొదువలేదురా బంగరు పంటల భూము లున్నయి...

సకల సంపదలున్న దేశంలో దరిద్రమెట్లుందో నాయనా" అని ప్రశ్నిస్తాడు. అమర వీరుల గురించి వందనాలు వందనాలమ్మో మా బిడ్డలూ

వీరులారా, శూరులారా! రైతు కూలీ బిడ్డలారా".. అని స్మరిస్తాడు.

## తెలంగాణ తొలిదశ ఉద్యమం :

"అడుగడుగున వివక్షకు గురిచేస్తున్న ఆంధ్రవాళ్ళను, వాళ్ల చర్యలను ప్రతిఘటించిన ఉద్యమం. ఈ ఉద్యమంలో ఫైరింగ్ ఆర్డర్ వల్ల 1969లో 369 మంది విద్యార్థి యువజనులు అమరులయ్యారు. బహుశా తెలంగాణ యింతటి ఘోర విపత్తు అప్పటి వరకు ప్రపంచ చరిత్రలో ఎపుడు, ఎక్కడా జరగలేదు. 1969 ఉద్యమం వల్ల ప్రపంచ సమాజానికి ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష తెలిపింది అమరత్వం.

1956 రాష్ట్రావతరణ తర్వాత 'పెద్ద మనుషుల ఒప్పందం'లో అనేకాంశాలు నిర్లక్ష్యం చేయబడ్డాయి. తెలంగాణ విద్యా ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక నిర్లక్ష్యానికి గురైంది. సొంతనేలపై తెలంగాణ పౌరులు తెలంగాణ వాళ్ళు ద్వితీయ శ్రేణి పౌరులయ్యారు. సంస్కృతిని ఆచారాలను హేళన చేయడం, అసహనపు వ్యాఖ్యలు చేయడం.

వీరులకు కాణాచిరా! తెలంగాణ / ధీరులకు మొగసా లరా / కదనాన శత్రువుల కుత్తుకల కవలీల / నుత్తరించిన బలోన్మత్తులేలిన నేల / వీరులకు కాణాచిరా ! తెలంగాణ ధీరులకు మొగసాలరా!... అంటూ ప్రేరణ నింపిన గీతాన్ని రాసింది ఆజ్యం పోసింద. ఆనాటి ప్రభుత్వ నిర్బంధం వల్ల "ఎవరో" ఇది నా తెలంగాణ సంజీవదీవిరా ఇది నా తెలంగాణ పుణ్యాల దేవిరా ఇది నా తెలంగాణ పీయూష వాణిరా ఇది నా తెలంగాణ రుద్రమ్మ రాణిరా "లేవరా సోదరా! లేవవే సోదరీ".

"అమ్మా! ఒక నన్నాపకు!! అంటూ ఉవ్వెత్తుగా ఎగసిన పాటలు ఇంకా ఎన్నో వున్నాయి. 369 మంది విద్యార్థి యువకులు అమరులయ్యారు. ప్రపంచవ్యాప్తంగా పెల్లుబుకిన నిరసనలు, ఎస్వీ నారాయణ, జి. రమేష్, రుక్నుద్దీన్ లాంటి వాళ్లు కావలిసినన్ని రాశారు. అప్పటి ప్రభుత్వం యొక్క నిర్బంధం వల్ల వాళ్ళు ఎవరో అను పేరిట కరపత్రం తీశారు. అనుముల శ్రీహరి, ఎస్వీ సత్యనారాయణ, రుక్నుద్దీన్, జి. రమేష్ మొదలైన వారు గేయ రచయితలు.

## మలిదశ తెలంగాణ ఉద్యమం :

'1998 ఢిల్లీ ఎర్రకోట నుండి ప్రధాని దేవెగౌడ కొత్తగా మూడు రాష్ట్రాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించేసరికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం బీజం పడింది. తెలంగాణ జనసభ లాంటి సాంస్కృతిక సంస్థలు బలోపేత మయ్యాయి. వరంగల్‌లో ప్రజా సమితి సదస్సు నందు 1996 నవంబర్ 1న 'తెలంగాణ రైటర్స్' కవుల కళాకారుల సమావేశం నిర్వహించారు. 1997లో బెల్లి లలిత హత్య, 1998లో గద్దర్‌పై తూటా మరింత ఆలోచన పెరిగింది. కవులలో కళాకారులలో కసిని పెంచింది. 1999 జనవరి 11న నందిని సిధారెడ్డి, వేణు సంకోజుల ఆధ్వర్యంలో తెలంగాణ రచయితల వేదిక ఏర్పాటు అయ్యింది. అప్పటి దాక నివురుగప్పిన నిప్పొలె ఉన్న రాజకీయ తెలంగాణ రావడంతో 2001లో తెలంగాణ రాజకీయ ప్రవేశం రగుల్కొంది. తెలంగాణ ప్రజలు రోమరోమాన అక్షరాల పటుత్వాన్నే కాదు అస్తిత్వాన్ని నింపుకున్నారు. రాష్ట్ర గీతంగా ఆలపించిన పాట. ఈ పాట తెలంగాణ విముక్తి గీతాల్లో తలమానికమైంది. ఏ సభ ప్రారంభానికి ముందు ఈ పాటను పాడటం ఆనవాయితీ అయ్యింది. జయ జయహే తెలంగాణ జననీ జయకేతం / ముక్కోటి గొంతుకలు ఒక్కటైన చేతనం అందెశ్రీ పాట తెలంగాణ ఉద్యమ వ్యాప్తిలో ప్రభావగీతమైంది. తెలంగాణ అస్తిత్వాన్ని పోరాట స్ఫూర్తిని సాహితీ సాంస్కృతిక విలువల్ని నూరిపోసిన గేయమై తెలంగాణ ఊరువాడను దాటి ప్రపంచమంతా మారుమ్రోగిపోయింది. తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలను వ్యక్తపరచి తమ నేలమీద,

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

తమ చరిత్ర మీద స్పృహ (సోయి) కలిగించిన పాటల వల్ల ఇక్కడి మట్టి పొత్తిళ్లల పురుడు పోసుకున్న చరిత్రను సృజించిన పాట డా॥. నందిని సిధారెడ్డి గారిది. ఐనాగేటి సాల్లల్ల నా తెలంగాణ నా తెలంగాణ నవ్వేటి బతుకులు నా తెలంగాణ నా తెలంగాణ పారేటి నీళ్లల్ల పానాదులల్ల పూసేటి పూవుల్ల పునాసలల్ల" తెలంగాణ బతుకును చిత్రించి స్థానీయ చైతన్యంను పురికొల్పింది. పండుగల ప్రాశస్త్యాన్ని వివరించింది. బడుగుల వెతలు ఈ పాటలో దృశ్యమానమయ్యాయి.

'నా తల్లి తెలంగాణరా! తిరగబడ్డ భూమిరా' అని తెలంగాణ ప్రజా యుద్ధనౌక గద్దర్ గురించి వేరే చెప్పక్కర్లేదు. పల్లవి ఎత్తుకోవడంలోనే కోట్లాది ప్రజలను ఏకతాటి మీదికి తెచ్చినట్లుగా వుండి చైతన్యమై ఎగసి పడ్డది. ఆత్మగౌరవాన్ని ప్రకటించింది.

"పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా పోరు తెలంగాణమా పోరు తెలంగాణమా నాలుగు కోట్ల ప్రాణమా" గద్దర్.

"అమ్మా తెలంగాణమా ఆకలి కేకల గానమా అమ్మా నీకు వందనాలమ్మో కమ్మని ప్రేమా నీదమ్మో ఎట్టాల్లో మట్టి చిప్పవూ గాయిదోళ్ల గంధ్ర గొడ్డలివి.."

**గద్దర్ :**

"ఇద్దరం విడిపోతే భూమి బద్దలవుతుందా" అని గోరేటి ఎంకన్నా గళమెత్తాడు. "ఇంకేమి మిగిలిందిరా తెలంగాణ జిల్లేడు మొలిచిందిరా (జయరాజు), పుడితే ఒక్కటి సత్తె రెండు రాజిగ ఒరెరాజిగ (గూడ అంజన్న), అయ్యోనివా అవ్వోనివా తెలంగాణోనికి తోటి పాలోనివా (గూడ అంజన్న), నెత్తురు పారందెన్నడో, నేల కొరు గందెన్నడో.. ఈ తెలంగాణా పల్లెలో (జయరాజు), అసోయ్ దులా హారతి కాళ్ల గజ్జల గమ్మతి (కోదారి శ్రీనివాస్), ఐగోదారి గోదారి ఓహెరీ గోదారి, సుట్టూ నీళ్లు ఉన్న సుక్క దొరుకనీ.. (యశ్పాల్), దగాపడ్డ దండు కదిలినాదో దండోరా మోగినాదో (నిసార్), ఆడుదాం దప్పుల దరువేయరా (మిత్ర), పోరు సాగుతుంది కొడుకా (ఏపూరి సోమన్న), ఎకొమ్మలల్లో కోకిలమ్మ పాట పాడుతున్నది - జై తెలంగాణ అన్నది (గిద్దె రాంనర్సయ్య), ఎవడబ్బ సొమ్మానికొస్తిరి మావూరి కొస్తిరి (రాంచందర్ భీం వంశీ) ఐతరగని సంపదున్నా నా తెలంగాణ" మాట్ల తిరుపతి వీరులను తలుచుకుంటూ విలపించిన పాటలు.

"జోహారులు, జోహారులు / అమరులకు జోహార్ / వీరులకు జోహార్ / మావుల్ల రేవుల్లా మట్టి పొత్తిల్లలా / పువ్వు పువ్వున తీరు అమరులుంటారు".. నందిని సిధారెడ్డి నిర్బంధ కాలంలో కోమల్ పేరున రాశారు. "వీరుల్లారా! వీర వనితల్లారా!! అమ్మ రుణంకై రణంలో ఒరిగినారా" యశ్పాల్ గారు రచించారు. "మీ త్యాగాల తెలంగాణ జెండా ఎత్తుకున్నమో విద్యార్థి వీరులారా" (దయా నర్సింగ్) వీరులార వందనం విద్యార్థి అమరులారా వందనం పాదాలకు (దరువు ఎల్లన్న) అద్భుతంగా రాసిన విద్యార్థుల మీద ఇంత మంచి గేయం ప్రపంచ సాహిత్యంలో కూడా దొరకదంటే అతిశయోక్తి కాదేమో. విద్యార్థులు చనిపోయిన స్మృతుల్ని పేర్కొంటూ తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులు, గురువులు పడే బాధ వర్ణన అత్యున్నతం. కరుణరసం ఒలికించి కదిలించిన పాటలు కూడా చాలా వచ్చాయి. అందులో ప్రధానంగా మిట్టపల్లి సురేందర్ రాసిన పాట.

"రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా! / రాగబంధం విలువు నీకు తెలియునురా!!" అని గుండెకోతల బాధల్ని నూరిపోశాడు. "ఉస్మానియా క్యాంపస్లో ఉదయించి కిరణమా (అభినయ శ్రీనివాస్), నా తల్లి తెలంగాణ ఉయ్యాలో ఉయ్యాల (నలిగంటి శరత్), వందనాలు వందనాలమ్మో తెలంగాణ తల్లి నీకు (అంబటి వెంకన్న), తెలంగాణ వచ్చెదాక తెగించి కొట్లాడుడే (సుందిల్ల రాజన్న), తెలంగాణ చెరువు తీరు, అలుగు దుంకి పారు పదునైన మాట జోరు (జయశంకర్ సారు గురించి దేశపతి శ్రీనివాస్)

నాలుగుకోట్ల ప్రజల అరువైయేళ్ల తీరని ఆకాంక్ష. 2014 జూన్ 2న పార్లమెంటరీ సాక్షిగా జాతీయ పవిత్ర గ్రంథం రాజ్యాంగం ప్రకారం ప్రమాణపూర్వకంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది. 1947లో ప్రారంభమై సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులు, ప్రజలు అనధికార లెక్కల వల్ల దాదాపు నాలుగు వేల మంది హతమయ్యారు. 1969లో సమైక్యాంధ్ర ప్రభుత్వం 38

మంది విద్యార్థి యువకులును పొట్టన పెట్టుకుంది. 2001 నుంచి ప్రారంభమైన మలిదశ ఉద్యమంలో బలిపీఠ మెక్కిన తెలంగాణ అభిమానం ఊళ్లకు ఊళ్లే బలిపీఠ మెక్కడం వల్లకాడులయ్యాయి. విషాద గీతాలు విలపించాయి. పాటలు ఎతలయి గుండె గుండెకు ప్రవహించాయి. తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం అయ్యాయి.

**ఆధార గ్రంథాలు :**

1. తెలంగాణ సాయుధ పోరాటం - 1948, తెలుగు అకాడమి, 2015.
2. తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర, ఎలికట్టె శంకరరావు, 2015.
3. తిరగబడ్డ తెలంగాణ, ఇనుకొండ తిరుమలి, హైద్రాబాద్ బుక్ ట్రస్ట్, 2008.
4. తెలుగులో ఉద్యమ పాటలు, డా॥. ఎస్వీ సత్యనారాయణ, 1996.
5. తెలంగాణ లొల్లి (ఆడియో క్యాసెట్ పాటల పుస్తకం), సహచర పబ్లికేషన్స్, 2004.
6. తెలంగాణ ఆధునిక సాహిత్య చరిత్ర, తెలుగు అకాడమి, 2015.
7. తెలంగాణ పాట - ప్రాదేశిక విమర్శ, పసునూరి రవీందర్, 2018.

★★★

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# తెలుగులో విద్యాబోధన - పాఠ్యాంశాల పరిశీలన

- బండి శ్రీనివాసరావు, పరిశోధక విద్యార్థి.

కాలం మార్పుల వలయం, మానవ జీవితం శతకోటి సృజాత్మక శక్తుల నిలయం. ప్రకృతి రహస్యాలను అర్థం చేసుకొని ఆ విజ్ఞానాన్ని వ్యక్తపరచగల్గిన జీవి మానవుడు. క్రొత్త క్రొత్త విషయాలను నేర్చుకోవటం సృష్టించటం మానవుడికి మాత్రమే సాధ్యమవుతోంది. మనిషి కేవలం భౌతిక అవసరాలకు దాసుడు కాడు. తనకున్న సమయాన్నంత భౌతిక అవసరాలకు సమకూర్చుకోవడానికే వినియోగించాడు. కొంత సమాయాన్ని పరిశోధనలకు విని యోగిస్తాడు. జీవితంలో ఎన్ని ఒడుదొడుకులు వచ్చినా, సమస్యలు పీడిస్తున్నా మనలో జీవితం పట్ల ఆరోగ్య కరమైన మక్కువను పెంచేవి విద్యాలయాలు, మనసులు ఆహ్లాదపరచడానికి అంతర్నిహితంగా ఉన్న సృజనాత్మక శక్తులకు స్పష్టమైన ఆకర్షనీయమైన రూపాన్ని ఇవ్వడానికి ఏదో ఒక ప్రక్రియను సాధన చేయాలి.

వ్యక్తి తన తల్లి నుండి భాషను నేర్చుకుంటాడు. అందుచేత తన మాతృభాష పట్ల అమితమైన గౌరవం, అభిమానం ఉండటం సహజం. కానీ వ్యక్తి పెరుగుతున్న కొలది తన మాతృభాషలోని శక్తి లోపాలను కూడా తెలుసు కోవాలి. విజ్ఞానం పెరుగుతుంది. భావాలకు పదునెక్కువ అవుతుంది. భావాల లోతులను తన మాతృభాష వ్యక్తపరచగలదా? లేదా? అన్న విషయాన్ని గమనించాలి. మన భావాలను ఏ భాష సపూర్ణంగా ప్రకటించలేదు. అయినా భావానికి రూపాన్నిచ్చేది భాష, భాషకు అర్థం ఔచిత్యం కల్పించేది భావాలు. అందుచేత భావాలను భాషనుండి వేరు చేయలేము.

మానవుడు ప్రకృతిని పరిశీలించటంలో తృప్తి చెందలేదు. తన ఆలోచనా సంపత్తితో పరిశోదనలు జరుపటం నేడు పరిశోధనా రంగం కనివిని ఎరుగని అద్భుత ఫలితాలను సాధిస్తోంది. మానవుడు భూమి మీద అంతరిక్షంలోను చేస్తున్న ప్రయాణ వేగం క్షిపణి వేగాన్ని మించింది. అట్లాగే వార్తలను సైతం దూర దూర దేశాలకు కొద్ది నిముషాల్లో పంపగల పరిశోధనలు కొత్తశక్తిని, విశ్వాసాన్ని ఇస్తున్నాయి.

పరిశోధకుడు ఒక విషయాన్ని సామాన్య విషయంగా కాక ఒక కళగానో, ఒక శాస్త్రంగానో గ్రహించి అందుకు అనుగుణంగా దాన్ని తీర్చిదిద్దాలనుకున్నప్పుడు దానికి గల ప్రతి చిన్న అంశాన్ని మూలస్పర్శగా పరామర్శించవలసి వస్తుంది. తెలియని వాడికి ఒక విషయం ఒక లోతుగా తెలియజేసేటట్లుగా చెప్పడమే బోధించడం కదా!

ఉన్నత పాఠశాలల్లో విద్యాబోధనను ఆధారంగా చేసుకొని విద్యాబోధన, బోధన పద్ధతులు, తెలుగు భాషా పరిశోధన ఫలితాలు మొదలైన అంశాలకు ఈ గ్రంథంలో సముచిత స్థానం ఇవ్వడం జరిగింది. ఈ పరిశోధనా అంశాన్ని తీర్చుకొనుటకు ముఖ్య కారణం భాషా బోధనలో విద్యాసంస్థల ప్రాబల్యం ఎక్కువై సాహిత్యానికి ప్రాధాన్యం తగ్గుతొందనే దృష్టితో సాహిత్య ప్రమాణాలతో రూపొం దించబడిన పుస్తకం ఇది. భాషా బోధన వల్ల భాషాబివేశం, సాహిత్యాభిరుచులు ఏర్పడాలని నా భావన.

ఈ మధ్య తెలుగుకు ప్రాచీన (విశిష్ట) భాష హెూదా కోసం ఉద్యమం ఉప్పెనలా పొంగింది. తెలుగు భాషా సంబంధమైన అధ్యయనం వెల్లివిరిసింది. ఈ మహత్తర చైతన్యానికి ప్రసార సాధనాలు విశేషంగా దోహదపడ్డాయి. ఈ భూగోళం మీద నివసిస్తున్న తెలుగు వారందరూ ఒక తాటిపై నిలబడి ఉద్యమించారు. అసలు తెలుగు భాషా ప్రాచీనతను గురించి కొత్తగా ఇప్పుడు చెప్పవలసింది లేదు. క్రీ.పూ. 2-3 శతాబ్దాల నాటి భట్టిప్రోలు శాసనం, మైదవోలు శాసనం, శాతవాహనుల కాలం నాటి కోటి లింగాల (కరీంనగర్ జిల్లా), ఎర్రగుడిపాడు (కడప) శాసనాలతో పాటు, క్రీ.పూ. 5-6 శతాబ్దాల ఆనాటి లిపి, నాణేలకు సంబంధించిన చరిత్ర, తెలుగుబాష, సంస్కృతులకు తిరుగులేని సాక్ష్యాలుగా నిలిచాయి. హాలుని గాధా సప్తశతిలో తెలుగు మాటలు ఉండటం

వల్ల క్రీ.శ. 1వ శతాబ్ది నాటికి తెలుగులో వాఙ్మయం ఉన్నదని తెలుగు భాషా పరిణామాన్ని తెలుసుకోవడానికి లభించే ఆధారాలు శాసనాలు ప్రధానమైనవి. అయితే శాసనాలు ప్రధానమైనవి. అయితే శాసనాలు సమకాలీన భాషను సమగ్రంగా ప్రతిబింబిస్తాయని చెప్పడానికి వీలులేదు. ఇటీవల విశాఖపట్టణం జిల్లా కొత్తూరు సమీపంలో కేంద్ర పురాతత్వ సంస్థ త్రవ్వకాలలో బయల్పడిన క్రీ.పూ. రెండో శతాబ్దం నాటి బ్రాహ్మి లిపిలో ఉన్న తంజయ్య శాసనం వల్ల తెలుగు భాషకు రెండు వేల సంవత్సరాల చారిత్రక ఆధారాలు లభించినట్ల యింది. 1997-98లో ఈ శాసనాన్ని కనుగొన్నారు. ఈ శాసనంలో 'తంబయ్య దానం' అన్న తెలుగు పదం ఉంది. భారత పురాతత్వ పరిశోధన సంస్థ దీనిని నిర్ధారించింది.

క్రీ.శ. ఒకటో శతాబ్ది నాటి అమరావతి స్తూపంలో 'నాగబు' అనే తెలుగు శబ్దం ఉందని అందరికీ తెలిసిందే. రేనాటి చోళులు, తూర్పు చాళుక్యులు తెలుగుభాషను ఉద్ధరించి మహోపకారం చేశారు. పాల్కురికి సోమనాథుడు చెప్పిన తుమ్మెద పదాలు, గొబ్బిపదాలు, వెన్నెల పదాలు మొదలైనవి ఆనాడు వాడకలో ఉండేవి. నన్నయ సంస్కృతం నుండి తెచ్చుకున్న మాటలకు కొన్ని తెలుగు మాటలను కలిపి ఆంధ్ర అనే శబ్దాన్ని సృష్టించారు. ఆంధ్రమ రూపాంతరము చెంది తెలుగు తెలుగుగా మార్పు చెందింది. ఆధునిక కాలానికి తెలుగు వాళ్ళకు చాలినంత తెలుగుభాష ఉంది. వీరు పరభాషా దాస్యానికి చేతులొగ్గవలసిన పనిలేదు. 'దేశభాషలందు తెలుగులెస్స' అని 'ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్' అని కీర్తించబడిన భాష తెలుగు.

తెలుగు భాష - బోధన పద్ధతులు తెలుసుకొనే ముందు విద్య అంటే ఏమిటి, ప్రాచీన కాలంలో విద్య ఏ విధంగా జరిగింది, ఆధునిక కాలంలో ఉన్న స్వభావం గురించి తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## విద్య నిర్వచనం :

సంస్కృతంలోని 'విద్' అనే ధాతువు 'విద్య' అనే పదానికి మూలం. 'తెలియుట' అని ఈ పదానికి మౌలికార్థం.

1. "అవుతంతు విద్యా" అంటే విద్య నాశనం లేనిది
2. "సావిద్యా యా విముక్తయే" అంటే ఏది ముక్తి కొరకు ఉపయోగపడుతుందో అదే విద్య.

"విద్య యొసగును వినయము నను
బడయు పాత్రత, పాత్రత వలను ధనము
ధనము వలనను ధర్మంబు, దాని వలన
బహికాముష్మిక సుఖంబులందు నరుడు"

(చాటుపద్యం)

అంటే విద్య వలన వినయం అంటే క్రమశిక్షణ, దీని వలన యోగ్యత, దీనివలన ధనం, ధనం వలన ధర్మం నెరవేర్చవచ్చు. వీటి వలన ఐహిక సుఖమూ, అముష్మిక సుఖము దక్కుతాయని భావం. ఆధునిక యుగంలో విద్య అంటే ప్రవర్తనగా భావించబడుతుంది.

"కాలము బట్టి దేశమును గాంచి ప్రభుత్వము నెంచి దేశభా
షా లలితాంగి మారుటది సత్కవి సమ్మతమౌట సన్యదే
శ్యాలును నాంధ్రభాష గలవౌటను ఔచిత్యంఁ రబట్టి మేము క
బ్బాలను వాడచుంటిమది పండితులే గతి యొప్పుకొందురో"

భాషా పరిణామము, అన్యభాషా పదాల చేరిక, వానిని వాడవలసిన ఆవశ్యకత - ఇవి సత్కవి సమ్మతాలని, లాక్షనికులు, పండితులు దీని విషయములో తమ దృక్పథం మార్చుకోవాలని తిరుపతి వేంకట కవులలోని చెళ్ళపిళ్ల వేంకటశాస్త్రి గారు పై పద్యంలో స్పష్టంగా చెప్పారు.

జీవితం ఎంత చైతన్యవంతమైనదో విద్యారంగం కూడా అంతే చైతన్యవంతమైనది. విద్యార్థుల అవసరాలు, జీవిత గమ్యాలు, విద్యాలక్ష్యాలు, నవ్య పరిశోధనలు, నూతన భావనలు మొదలగు నిరంతరం అనేక మార్పులకు కారణభూతమవుతున్నాయి. ఫలితంగా విద్యారంగం త్వరితగతిని అభివృద్ధి చెందుతుంది. విద్య నేర్చుకొనువాడు విద్యార్థి. విద్యార్థి దశలో కాలాన్ని జ్ఞానార్జనకే వినియోగించుట విద్యార్థి ముఖ్య లక్షణం. ప్రతి విద్యార్థి

తమ ఉపాధ్యాయులు చెప్పిన మంచి విషయములను నేర్చుకొని పాటించాలి. అప్పుడే ఆదర్శ విద్యార్థి కాగలడు. ప్రశాంతమైన మనస్సుతో ఉపాధ్యాయుని ఉపదేశము లను విని స్వతంత్ర ప్రవృత్తిని కలిగి తన కర్తవ్యమును నిర్వహించాలి. మానవ జీవితములో విద్యార్థి జీవితమే అత్యంత మహత్తరమైనది మరియు ఆనందదాయక మైనది. విద్యార్థి సద్గుణ సంపద చేతనే విద్య రాణించును. అట్టి విద్యార్థి ఎక్కడకు వెళ్లినా గౌరవాన్ని ధనాన్ని పొంది తాను సుఖంగా ఉంటూ ఇతరులను సుఖపెట్టును.

ప్రాచీన కాలంలో విద్యావిధానం అనేది అస్పష్టం. జీవద్భాషకు మార్పు సహజం. ఈ మార్పు వల్ల వేదాలు, ఉపనిషత్తులు, న్యాయశాస్త్రాలు, పురాణాలు, ఇతి హాసాలు, వ్యాకరణ గ్రంథాలు మొదలైనవి ఆవిర్భ వించాయి. ఈ విధగా అధ్యయన విషయాలు విద్యలో చోటు చేసుకోవడం వల్ల విద్య శాఖోపశాఖలైంది. విద్యాబోధనకి ఋష్యాశ్రమాలు, గురుకులాలు, బౌద్ధ - జైనుల విశ్వవిద్యాలయాలు ఆవిర్భవించాయి. 64 కళలు 64 విద్యలుగా పరిగణించబడ్డాయి. గురుముఖతః నేర్పిన విద్యలు మాత్రమే విద్యలుగా పరిగణింపబడ్డాయి. అందుకే బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియులు (ఉపనార్హత కల్గిన వారు) మాత్రమే విద్యావంతులుగా పరిగణించబడ్డారు.

ఆశ్రమాలు, గురుకులాలు, చైత్యాలు, విహారాలు మొదలైనవి వాటినన్నింటిని పాఠశాల అనే వ్యవహ రించడం జరిగింది. ఇప్పటి వలె 60, 70 మందికి పాఠాలు బోధించక, బహు తక్కువమందితో, ప్రతి విద్యార్థికి వ్యక్తిగతంగా అక్కడ విద్యాబోధన జరిగింది. వేద పాఠశాలల్లో గురువు రోజుకు ఒకటి - రెండు శ్లోకాలు మాత్రమే చెప్పి వల్లె వేయించేవాడు. విషయ గ్రహణం విద్యార్థికి కష్టమైనప్పుడు గురువు దానిని వివరించడం జరిగేది. జ్ఞాపకశక్తి పెంపొందించడానికి ప్రతి విషయాన్ని ఛందోబద్ధంగా సూత్రప్రాయం చేసేవారు.

ఆనాడు వ్యాకరణాలు భాషాబోధన కోసం కాక భాషని రక్షించడం కోసం రచించబడ్డాయి. అనేక వ్యాకరణ గ్రంథాలు రచింపబడటం వల్ల వ్యాకరణం ఒక విద్యా శాఖగా పరిఢవిల్లింది.

సనాతత్వం మీద తిరుగువాటు చేసి ఈనాడు పాశ్చాత్యులను అనుసరిస్తున్న బోధనా పద్ధతులు ఆంగ్లభాషా బోధనల ఛాయలో నడుస్తున్నాయి. భారతీయ విద్యావిధానంలో కూడా ఆంగ్లేయుల పాలనలో సమూల మైన మార్పులు చేసుకున్నాయి. ఈ మార్పులలో ప్రధాన మైనవి ఈనాటి పాఠశాలలు, ఉపాధ్యాయ శిక్షణ మొద లైనవి. పాశ్చాత్యులు విద్యావిధానంలో మార్పులు ప్రవేశపెట్టడమే కాక విద్యావ్యవస్థని మెరుగుపరచి, అందరికి విద్య అందించాలని అనేక చట్టాలు, సూత్రాలు చేశారు.

ఆధునిక యుగంలో అనే పదానికి సమానార్థకంగా 'విద్య' పదాన్ని వాడుతున్నారు.

1. 'అజ్ఞాతము యున్న దానిని జ్ఞాత మొనర్చటం విద్య' (Ross Methodology of Teaching P.3)అని
2. "జ్ఞానాన్ని ఉపయోగించుకొనగలిగిన కళని పోరాటమే విద్య" (The aims of Education in Philosophy of Education, P. 26) తన గ్రంథంలో వివరించారు.

ఈనాడు ప్రాథమిక మాధ్యమిక, ఉన్నతస్థాయిలని మూడు స్థాయిలను గుర్తించి దానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలను రూపొందించారు. ఈ మార్గంలో 1952వ సంవత్సరం కృష్ణస్వామి మొదలియార్ కమీషన్, 1964 సంవత్సరంలో కొఠారి కమీషన్ నియమించారు. వీరు విద్యావిధానంలో అనేక నూతన మార్పులను సూచించారు. జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో నెలకొల్పి పాఠ్యాంశాలని బోధన పద్ధతులను మెరుగుపరచడానికి విశేష కృషి ప్రభుత్వం వారు చేస్తున్నారు.

విద్యావంతుని జీవితంలోని ప్రతి ప్రవర్తనలో కూడా సేవ, పరోపకారము, ఓర్పు, త్యాగము, ఉదార స్వభావము, పవిత్రత మొదలైన ఉత్తమ గుణాలు అభివృద్ధి చెందకపోతే అతని జీవితం పరిపూర్ణత్వం పొందదు. మన ఆలోచనలూ, అభిప్రాయములు ఆధునికమైనపుడు మనం మాట్లాడే భాష కూడా ఆధునీకరణ పొందక తప్పదు. ఇది ప్రజల అవసరాలను

బట్టి సమాజ అవసరాలను బట్టి మార్పులు పొందుతూ ఉంటుంది. ప్రపంచంలో త్వరితగతిని పురోగమిస్తున్న శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని, వార్తా ప్రసారాల రీతులను దృష్టిలో పెట్టుకొని స్వదేశీ కాల పరిస్థితుల కనుగుణంగా పాత్రికేయులు, రచయితలు, భాషా స్పృహ కలిగినవారు చేసే క్రొత్త పదాల, పదబంధాల ప్రయోగాలు తెలుగు భాషాభివృద్ధికి, ఆధునీకరణకు దోహదం చేస్తాయి.

20వ శతాబ్దంలో రేడియో, చలనచిత్రాలు, వార్తా పత్రికలు, టీవీలు విరివి వ్యాప్తి చెందడంవల్ల తెలుగు భాష సర్వతోముఖంగా వికసించింది. ఈ కాలంలోనే తెలుగు భాషాభివృద్ధి విషయంలో ఒక నూతన శకం ప్రారంభమైంది. నేడు సమాజం ఎన్నడు లేనంతగా క్షిపణివేగంతో మారిపోతున్నది. క్రొత్త క్రొత్త అవసరాలు క్రొత్తక్రొత్త మార్పులకు బాటలు వేస్తున్నవి.

తెలుగు భాషకు సంబంధించిన వరకు ఆధునీకరణ ఆంగ్లేయుల యుగంలోనే మొదలైనది. ఆ తరువాత బాష ఆధునీకరణ, సరళీకరణ తొలి తెలుగు భాషాశాస్త్రవేత్త గిడుగువారితోనే ప్రారంభమౌతుంది. వీరి వ్యవహారిక భాషోద్యమం దీనికో నిర్ధిష్టమైన రూపాన్నిచ్చింది. తెలుగు భాష ఆధునీకరణ సంతరించుకుందన్న దశలో బాహ్య నిర్మాణంలో, అంతర్గత నిర్మాణంలోను మార్పులు సంభవించాయి. అవి క్షారం, లవణం, చూర్ణం వంటి కొత్త పదాల ఆవిర్భావానికి దారితీశాయి. ఇట్టి నవ్యకల్పనల వల్ల శాస్త్ర పరిజ్ఞానం ప్రామాణిక భాష మాధ్యమంగా సులభంగా అవగతమవుతుంది.

ఈనాటి విద్యార్థులకు మాతృభాషా సంస్కృతులకు సంబంధించిన జ్ఞానాన్ని అందించడానికి వ్యాకరణం, ఛందస్సు, అలంకారం మొదలైన అంశాలను గురించి ఉపాధ్యాయుడు ఆధునిక శిక్షణా తరగతులు నిర్వహించడానికి ఆ విషయ జ్ఞానాన్ని విద్యార్థులకు బోధించడం మొదలైన అంశాలను సంపూర్ణంగా పరిశీలించే నిమిత్తం 'తెలుగుభాష' గురించి స్వతంత్ర ప్రతిపత్తిగల ఒక నూతన సంస్థను స్థాపించాలి. దీనికి రాజకీయ ప్రమేయం ఉండరాదు, అనుభవజ్ఞుల నియామకం జరగాలి. అప్పుడే తెలుగు భాషాభివృద్ధి జరుగుతుంది. తెలుగు భాషాధ్యయన పరిధిని దృష్టిలో ఉంచుకొని ఒక నూతన సంస్థను స్థాపించబడటం వల్ల తెలుగుభాషా వికాసం జరిగి తెలుగు నవనవోన్మేషంగా విరాజిల్లుతుంది. తెలుగు ప్రాచీన భాషగా కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని ఉద్యమం ప్రారంభమయిన ఈ తరుణంలో తెలుగుభాష గురించి లోతుగా విద్యార్థులకు తెలుపడం అత్యంతావశ్యకము.

ఈ ఉద్యమాలూ అధికార భాషాసంఘం, తెలుగు విశ్వవిద్యాలయం, ఆంధ్ర సారస్వత పరిషత్తు తెలుగు భాషోద్యమ సమాఖ్యలాంటి అనేక సంస్థలు నిర్విరామంగా ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తుండటం చాలా సంతోషదాయకం. అందుకే నా పరిశోధనలో తెలుగు భాషాభివృద్ధికి వివిధ సంస్థల కృషిని కూడా వివరించడం జరిగింది. ఈ పరిశోధనలో కొన్ని అంశాలను విస్తృతంగా పరిశోధించడం జరిగింది. అయితే దీన్ని సంపూర్ణం అనడం సాహసమే అవుతుంది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మన రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, సాహిత్యం చరిత్రను తెలిపే విధంగా పాఠాలు ఉండాలని నిర్ణయించి వినూత్న అభివ్యక్తితో వస్తు విస్తృతితో, ప్రక్రియ వైవిధ్యంతో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు పాఠ్యపుస్తకాలను రూపొందించింది. ఉమ్మడి తెలుగురాష్ట్రంలో తెలంగాణ ప్రాంతపు భాష, సాహిత్య విద్యారంగాల్లో అనేక వివక్షతలను గురి అయింది. ఆధిపత్య వర్గాలు అనేక రూపాల్లో తెలంగాణ అభివృద్ధికి అవరోధాలను కల్పించారు. వీటి అన్నింటిని దశలు వారీగా అధిగమించే ప్రయత్నంలో భాషా సామర్థ్యాలు, సృజనాత్మకత, మానవీయ విలువలు పెంపొందించడానికి వీలుగా ఈ పాఠ్యాంశాలను రూపొందించడం జరిగింది. ఈ పాఠ్యాంశాల వలన మన సంస్కృతి, భాషా ఔన్నత్యం, స్థానీయ మూల్యాలు, ఎంత గొప్పవో అర్థమవుతాయి. తెలంగాణ ప్రజలు కథన రంగంలోనే కాక, కవన రంగంలోనూ అద్భుతమైన సృజనాత్మక శక్తి కలవారని ఈ పాఠ్యపుస్తకాలు నిరూపించాయి. రేపటి కొత్త తరానికి ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు గల పాఠ్యాంశాల భాషా సౌందర్యాన్ని, యాసల పరిమళాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ఈ పరిశోధనా

ప్రణాళికను చేపట్టాను. ఒక మంచి పుస్తకం మనిషిని ఎంతగా ప్రభావితం చేస్తుందో అదేవిధంగా ఈ పరిశోధనా గ్రంథం నవ తెలంగాణ నిర్మాణానికి పునాదిగా నిలుస్తుం దని ఆశిస్తున్నాను.

పద్యం, గేయం, వచన కవిత, ద్విపద, జీవిత చరిత్ర, ఆత్మకథ, సంపాదకీయ వ్యాసం, జానపద కథ, పాట, గజ్జల్ మొదలైన ప్రక్రియల్లో ఈ పాఠ్యపుస్తకాల నిర్మాణం జరిగింది.

ఉత్తమ్య వ్యక్తిత్వ నిర్మాణానికి తెలంగాణ కళలు, కళాకారులపట్ల అభిరుచి, ఆదరణ కలిగించడానికి ఈ పాఠ్యపుస్తకాలు ఎంతగానో తోడ్పడతాయని చెప్పడంలో అతిశయోక్తిలేదు. విద్యార్థిని విద్యార్థులకు భాషాభిరుచి, సాహిత్యాభిలాష, భాషా సామర్థ్యాల సాధనకు ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు గల ఈ పాఠ్యపుస్తకాలు దోహదపడి ఉత్తమ వైఖరులు కలిగిన వ్యక్తులుగా ఎదగడానికి తోడ్పడతాయని చెప్పవచ్చు.

**ఆధార గ్రంథాలు :**

1. తెలుగులో బోధన పద్ధతులు, చెల్లూరి రామకృష్ణ, తెలుగులో బోధనా పద్ధతులు, నవజ్యోతి ప్రచురణలు, విజయవాడ, 2014.
2. తెలంగాణ పాఠ్యాంశ పుస్తకములు, 1 నుండి 10వ తరగతి వరకు, తెలుగు అకాడమీ, హైదరాబాద్.
3. ద్వానా శాస్త్రి, తెలుగు సాహిత్య చరిత్ర, విశాలాంధ్ర పబ్లిషర్స్, హైదరాబాద్, 2008.
4. తెలుగులో బోధన పద్దతులు, మావుళ్ళ శ్రీనివాసరావు, స్వీయ ప్రచురణలు, చిత్తూరు, 2009.

★★★

# వేదవాఙ్మయంలో నదుల ప్రస్తావన - సరస్వతీ నది

- బలిగి నర్సింత, పరిశోధక విద్యార్థి.

జన్మను ప్రసాదించిన తల్లి, జన్మభూమి స్వర్గము కంటె గొప్పవి. వేదభూమి, కర్మభూమి, యజ్ఞభూమి అయిన భారతదేశం మనకు మాతృభూమి. పూర్వ జన్మలలో చేసిన పుణ్యఫలముల వల్లనే భారతదేశంలో జన్మించుట జరుగుతుంది. దేవతలు కూడ భారత దేశములో జన్మించి, జన్మలను చరితార్ధము చేసుకోవాలని భావిస్తారు. అందుచేతనే మన దేశంలో దైవాంశలతో పుట్టిన ఋషులు, మహామహిమాత్ములైన పాలకులు ప్రాచీనకాలమునుండి కనిపిస్తున్నారు. వారి వల్లనే భారతదేశంలో భక్తి - జ్ఞాన - వైరాగ్యములతో కూడిన ఆధ్యాత్మిక జ్ఞానసంపద బహుముఖ ప్రజ్ఞతో వృద్ధి పొందుతూ, ఖండ ఖండాంతరాళములలో, అందరికి ప్రాప్య వస్తువుగా కనిపిస్తోంది.

దీనికంతటికి మూలకారణము భారతదేశము యొక్క నగ-వన-నదీ-తీర్థ కలితమైన ప్రకృతి. ఈ ప్రకృతి రామణీయకతను ఋష్యంశములలో జన్మించిన బంకించంద్ర చటర్జీ (వందేమాతరం), మహ్మద్ ఇక్బాల్ (సారే జహాఁసె అచ్ఛా), రవీంద్రనాథ్ టాగూరు (జన గణ మన) మొదలగు కవిపుంగవులెందరో లోకోత్తరాహ్లాద జనక భావనతో భావించి, గీతాలను రచించి, జరామరణ భయములు లేకుండా, యశఃకాయములలో నేటికినీ జీవిస్తున్నారు.

రససిద్ధుడైన రవీంద్రనాథ్ టాగూరు భారతదేశ ప్రశస్తిని "జనులందరి మనస్సులకు అధినేతవు. భారత భాగ్య విధాతవు అయిన నీకు జయమగుగాక. పంజాబు, సింధు, గుజరాత్, మహారాష్ట్ర, ద్రావిడం, ఉత్కళ, వంగ దేశాల తోను, వింధ్య హిమాలయ పర్వతాలతోను, యమునా, గంగా ప్రవాహాలతోను ఉవ్వెత్తుగా లేచే సముద్ర తరంగాల తోను శోభించే ఓ భారతభాగ్య విధాతా ! వాటికి నీ శు భనామం ఉద్బోధ కలిగిస్తుంది. అవి నీ ఆశీస్సులు అర్థిస్తాయి. నీ జయ గాథల్ని గానం చేస్తాయి. సమస్త జనులకు మంగళ ప్రదాతవు. భారత భాగ్య విధాతవు. అయిన నీకు జయమగుగాక! జయమగు గాక! జయమగు గాక!" అని తెలియజేసినాడు. ఇతనికి వైదిక సాహిత్యంలో అపారమైన పాండిత్యముంది. అందువల్లనే పైన పేర్కొన బడిన భావాలను రస-రమ్య-గీతంగా మలచాడు రవీంద్రనాథ్ టాగూరు."(ఋగ్వేదంలో నదులు - కె.వి.ఎస్.ఎస్. శాస్త్రి, పుట.3)

ఈ గీతములో యమున, గంగ అను నదుల స్మృతి కనబడుతోంది. ఈ నదుల ప్రశస్తి వైదిక సాహిత్యంలో బాగుగా కనబడుతోంది. అందున ఋగ్వేదంలో నదుల సంప్రత్యయము (స్థిర విశ్వాసము) పుణ్యతీర్థముల శైత్య పావనత్వాది విషయములతో కన్పట్టు చున్నది.నది ప్రకృతి లోనిది. నదివర్ణనలు వేదములందే గలవు. నదులు సముద్రునికి భార్యలుగా వేదములందే చెప్పబడినవి. "ప్రయత్సింధవః సముద్రం రథ్యే వజగ్ముః" అని ఋగ్వేద 3-33-1 లో గలదు. గంగ, యమున, సరస్వతి, శతుద్రి మొదలగు నదులు పేర్కొనబడినవి.

సరస్వతీ నది హిందూ పురాణములలో చెప్పబడిన ఓ పురాతనమైన నది. ఋగ్వేదము లోని నదీస్తుతిలో చెప్పబడిన సరస్వతీ నదికి, తూర్పున యమునా నది పశ్చిమాన శతద్రూ (సట్లేజ్) నది ఉన్నాయి. ఆ తరువాత మహాభారతములో ఈ నది ఎండిపోయినట్లు చెప్ప బడింది. సింధు లోయ నాగరికత కాలంనాటి అవశేషాలు ఎక్కువగా సింధు నదికి తూర్పున, ఘగ్గర్-హాక్రా నది ప్రాంతములలో లభించినాయి. ప్రస్తుతము సరస్వతి అనే పేరుమీద ఓ చిన్న నది ఉంది. ఇది ఘగ్గర్ నదికి ఉప నది. బహుశా పురాతన సరస్వతీ నదికి ఓ శాఖ అయి ఉండవచ్చు.

సరస్వతీ దేవి మొదట్లో ఈ నదీదేవతా మూర్తిగానే ప్రారంభమైంది, అయితే తర్వాతి కాలంలో విశిష్టమైన దేవతా స్వరూపంగా గుర్తింపు పొందింది. హిందువులు

సరస్వతీ నదిని అంతర్వాహినిగానూ, గంగా-యమునల సంగమంలో త్రివేణి సంగమం వద్ద ప్రవహిస్తోందనీ భావిస్తారు. స్వర్గం వద్ద ఉండే క్షీరవాహిని, వైదిక సరస్వతీ నది ఒకటేనని, మరణానంతరం అమరత్వానికి ఇది మార్గంగా భావించేవారనీ హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో సంస్కృత ఆచార్యుడు, హార్వర్డ్ ఓరియంటల్ సీరీస్‌కి సంపాదకుడు అయిన మైఖేల్ విజెల్ భావించాడు.

ఋగ్వేదంలోనూ, తర్వాతి వేదాల్లోనూ ప్రస్తుత కాలంనాటి నదులు, ప్రాచీన నదులను స్తుతించడం కనిపిస్తుంది. ఋగ్వేదంలోని నదీస్తుతి మంత్ర భాగం సరస్వతీ నదిని తూర్పున యమున, పశ్చిమాన సట్లెజ్ (శతధృ) నడుమ ఉన్నట్టు వర్ణించింది. తర్వాతి వేద పాఠ్యాలైన తాండ్య, జైమినీయ బ్రాహ్మణాలు, మహా భారతం సరస్వతీ నది ఎడారిలో ఇంకిపోయినట్టు ప్రస్తావించాయి.

19వ శతాబ్ది తుదికాలం నుంచి పరిశోధకులు వైదిక సరస్వతీ నది ఇప్పటి వాయువ్య భారతదేశంలోనూ, తూర్పు పాకిస్తాన్‌లోనూ ప్రవహిస్తున్న ఘగ్గర్-హక్రా నదీ వ్యవస్థలోనిదని భావించసాగారు. శాటిలైట్ తీసిన చిత్రాలు సరస్వతీ నదీ గమనాన్ని మరింత స్పష్టంగా చూపించాయి, ఆ నది ఇప్పటి ఘగ్గర్ నదీ గమనాన్ని అనుసరించేది. సింధులోయ నాగరికత విలసిల్లిన రాజస్థాన్‌లోని కాలి బంగన్, హర్యానాలోని బనవాలీ, రాఖీఘురి, గుజరాత్‌లోని ధోలవిరా, లోథాల్ ఈ నదీపరీవాహక ప్రాంతంలోనే ఉన్నట్టుగా పరిశోధకులు గుర్తించారు.

ఐతే, ఘగ్గర్-హక్రా ఋగ్వేదంలో ప్రత్యేకించి ప్రస్తావింపబడివుండడం, అదీ వేదకాలానికి ఎండిపోయిన నదిగా దాని ప్రస్తావన రావడంతో వైదిక సరస్వతీ నదిని ఘగ్గర్-హక్రా నదీ వ్యవస్థలో గుర్తించడం సమస్యాత్మక మైనది. అన్నెట్ విల్కె మాటల్లో - వైదిక ప్రజలు వాయువ్య భారతదేశంలోకి వలసవస్తున్న కాలానికి ఘగ్గర్-హక్రా, ఎడారిలో చిన్న ప్రవాహం అయిపోయింది. ఇటీవలి భూభౌతికశాస్త్ర పరిశోధనలు ఘగ్గర్-హక్రా నదీ వ్యవస్థ, వర్షాకాలంలో వర్షపునీటితో నిండే నదుల వ్యవస్థ అనీ, వాతావరణ మార్పుల వల్ల నదులు ఇంకిపోతూండడంతో సింధులోయ నాగరికత దెబ్బతినిపోయివుండవచ్చనీ సూచిస్తున్నాయి. 4వేల ఏళ్ళ క్రితం ఆ నాగరికత అంత మవుతూన్నప్పుడే ఈ నదులకు నీటినిచ్చే వర్షరుతువు దెబ్బతినడం మొదలైంది.

దక్షిణ ఆఫ్ఘనిస్తాన్‌లోని హెల్మండ్ లేదా హరాక్షవతి నది అయివుండవచ్చని కూడా భావిస్తున్నారు. వైదిక జాతి తర్వాత పంజాబ్‌కు చేరినప్పుడు హరాక్షనదికి వాడిన సంస్కృత పదాన్నే ఘగ్గర్-హక్రా నదికి కూడా వాడారని అంచనావేస్తున్నారు.ఋగ్వేదపు సరస్వతీ నది అన్నది రెండు వేర్వేరు నదులను సూచిస్తోందనీ, ఒక గ్రంథం హెల్మండ్ నదినీ, మరీ ఇటీవల నాటి 10వ మండలం ఘగ్గర్-హక్రానీ సూచిస్తూండవచ్చన్నారు.

కొందరు ఋగ్వేదాన్ని మరింత ప్రాచీనమైనదిగా చెప్తూ, సింధునదీ నాగరికతను "సరస్వతీ సంస్కృతి", "సరస్వతీ నాగరికత", "సింధు-సరస్వతీ నాగరికత", "ఇండస్-సరస్వతీ నాగరికత"గా పేర్లు మారుస్తూండడంతో, 21వ శతాబ్దిలో ఘగ్గర్-హక్రా నదీ వ్యవస్థతో గుర్తించడం కొత్త ప్రాధాన్యత సంతరించుకుంది సింధు-సరస్వతీ నాగరికతగా ఈ నాగరికతకు పేరు మారుస్తున్న పరిశోధకులు, సింధు లోయ నాగరికత, వైదిక సంస్కృతీ ఒకటేనంటూ ఆర్య దండయాత్ర సిద్ధాంతం లేదా ఆర్యుల వలస సిద్ధాంతాన్ని తిరస్కరిస్తున్నారు.

హిందూత్వంలో సరస్వతీ నదికి పూజార్హత, ప్రాముఖ్యత ఉంది. వైదిక సంస్కృతం, ఋగ్వేదం తొలిభాగం, పలు ఉపనిషత్తులు వంటి ముఖ్యమైన వైదిక సాహిత్యం వంటివాటికి జన్మస్థానమైన బ్రహ్మావర్తం అనే వైదిక ప్రాంతం సరస్వతీ నది, దాని ఉపనది దృషద్వతిల ఒడ్డున ఉండేదని చెప్తారు. మనుస్మృతిలో, స్వచ్ఛమైన వైదిక సంస్కృతికి బ్రహ్మావర్తం కేంద్రం అని పేర్కొనివుంది. ద రైజ్ ఆఫ్ సివిలైజేషన్ ఇన్ ఇండియా అండ్ పాకిస్తాన్ అన్న గ్రంథంలో బ్రిడ్జెట్, రేమండ్ అల్చిన్ - "ఋగ్వేద కాలం నాడు భారత, పాకిస్తాన్‌లలో మొట్టమొదటి ఆర్యభూమి పంజాబ్‌లో సరస్వతీ, దృషద్వతీ నదుల లోయల్లో ఉండేదన్న" భావన వెల్లడించారు.

2015లో వేదనది భౌతిక ఉనికి ఋజువయ్యాకా,

ముస్లిం, క్రైస్తవ దండయాత్రలకు ముందు హిందూ భారతదేశం స్వర్ణయుగం అనుభవించిందన్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వారి భావనను బలపరుస్తోందంటూ రాయిటర్స్ నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం పురావస్తు శాస్త్రవేత్తలను పురాతన సరస్వతీ నది ఆనవాళ్లను అన్వేషించమని ఆదేశించింది.

### ఋగ్వేదం :

ఋగ్వేదపు నాలుగవ భాగంలో తప్ప మిగతా అన్ని భాగాల్లోనూ సరస్వతీ నదీ ప్రస్తావన, ప్రశంస కనిపిస్తాయి. సరస్వతీ నదికి సంబంధించిన అతి ముఖ్యమైన శ్లోకాలు ఋగ్వేదం 6.61, ఋగ్వేదం 7.95, ఋగ్వేదం 7.96 లలో ఉన్నాయి.

ఋగ్వేదములో సరస్వతీ నది ప్రముఖముగా చెప్పబడింది. మొత్తం అరవై పర్యాయాలు ఉదాహరణకు: 2.41.16; 6.61.8-13; 1.3.12.) ఈ సరస్వతీ నది ప్రస్తావనకు వస్తుంది. ఈ నది ఏడు పుణ్య నదులలో ఒకటి. భాషా పరంగా సరస్వతి అనగా అనేక పాయలతో ప్రవహించు నది అని అర్థము. ప్రస్తుతము చాలామంది పండితులు, గఘ్గర్-హక్రా నదే సరస్వతీ నదిగానో, లేదా కనీసం ఓ పాయగానో ఒప్పుకుంటారు, కానీ ఈ పేరు ఆఫ్ఘనిస్తాను నుండి పంజాబుకు వెళ్ళినదా లేదా పంజాబు నుండి ఆఫ్ఘనిస్తానుకు వెళ్ళినదా అనే విషయముపై భిన్నాభిప్రాయాలున్నాయి.

ఋగ్వేదములో సరస్వతీ నదిని అన్నింటికంటే ఉత్తమమైన నదిగా కీర్తించారు. దీనిని ఏడవ నదిగా, వరదలకు తల్లిగా, గొప్ప తల్లిగా, ఉత్తమ దేవతగా, ఉత్తమ నదిగా కీర్తించారు. (ఋగ్వేదము 2.41.16-18;, 6.61.13; 7.95.2) (ఋగ్వేదము: 7.36.6. సరస్వతి సప్తః సింధుం'', 2.41.16లో ఆంబితమే నదీతమే దేవితమే సరస్వతీ'' ? దీనిని బట్టి సరస్వతీనది ప్రాముఖ్యత అర్థము అవుతుంది. ఋగ్వేదము 7.95.1-2 లో సరస్వతీ నదిని సముద్రము వైపు ప్రయాణము చేసే నదిగా కీర్తించారు.

### దేవతగా సరస్వతి :

ఋగ్వేద శ్లోకాలలో సరస్వతి పేరు యాభై సార్లు ప్రస్తావించబడింది. ఈ పేరు ఋగ్వేదపు చివరి భాగాల్లోని పదమూడు శ్లోకాలలో (1, 10) ప్రస్తావించబడింది. ఈ ప్రస్తావనల్లో రెండింటి విషయంలో మాత్రమే సరస్వతిని నదిగా సూచిస్తున్నాయి. హిందువులు సరస్వతిని ఒక దేవతగా సరస్వతీ నదికి నేరుగా సంబంధం లేకుండానే ప్రార్థిస్తారు.

దివ్య జలాలను రక్షించే నదీ దేవత అని సరస్వతి ఆవిర్భావం గురించి ఋగ్వేదంలోని ఒక శ్లోకంలో ప్రస్తావన ఉంది. ఋగ్వేదంలోని 10.135.5 శ్లోకంలో ఇంద్రుడు సోమరసం తాగాడని చెప్తూ, అతనికి సరస్వతి అలసట పోగొట్టి, తిరిగి శక్తి ప్రసాదించిందని ఉంది. 10.17 మంత్రాల్లో సరస్వతిని పూర్వుల దేవతే కాక ప్రస్తుత తరానికి కూడా దేవత అని ప్రస్తావించారు. 1.13, 1.89, 10.85, 10.66, 10.141ల్లో ఆమెను నదుల సరసన కాక, ఇతర దేవీదేవతల సరసన చేర్చారు. 10.65 మంత్ర భాగంలో ఆమెను పవిత్ర భావనలు దాతృత్వం వంటి గుణాల కోసం ఆవాహన చేశారు.

వైదిక గ్రంథాల్లో మొదట సరస్వతిని నదీ దేవతగా భావించినా, పురాణాల నాటి హిందూ మతంలో ఆమెను నదీ దేవతగా అత్యంత అరుదుగా సంభావించారు. అందుకు బదులుగా ఆమె జ్ఞానాన్ని, విద్యనీ, మేధస్సును, సంగీతాన్ని, కళలను ప్రసాదించే దేవత అయింది. నదీ దేవతగా ప్రారంభమైన సరస్వతి జ్ఞానానికి అధిదేవతగా మారడం బ్రాహ్మణాలతో ప్రారంభమైంది. ఈ బ్రాహ్మణలు ఆమెను వాక్కుకు అధిదేవతగా వాగ్దేవిగా పేర్కొన్నాయి, నదీ తీరంలోని వైదిక జాతి అభివృద్ధికి వాక్కు ప్రధానమైన కారణం కావడంతో నదీదేవతను వాక్కుకు అధిదేవత చేశారని కూడా భావిస్తున్నారు. ఐతే ఇద్దరు స్వతంత్రమైన దేవతలు ఒకే పేరుతో ప్రారంభమై తర్వాతి వేదాల నాటికి ఒకే దేవతగా రూపాంతరం చెందివుండనూ ఉండొచ్చు. మరోవైపు అరబిందో ''వేదాల సంకేతాత్మకత సరస్వతీ దేవి రూపం గురించిన స్పష్టత విషయంలో తనను తానే మోసగించుకుంటుంది.. ఆమె నిర్మలంగా, స్పష్టంగా ప్రపంచపు దేవత, దివ్యత్వం స్ఫూర్తితో వచ్చిన దేవత...'' అని ప్రతిపాదిస్తాడు.

“సరస్వతినది - ఋగ్వేదములో సరస్వతీ నదికి గల ప్రసిద్ధి మరియే యితర నదికిని లేదని వక్కాణింపనగును. వేదములో గంగానది ప్రసంస ఒకటి రెండుచోట్ల మాత్రముగలదు.

ఇటీవల గంగానదికి గల ప్రశస్తి, ప్రాముఖ్యములా నాడు సరస్వతీ నదికి ఉండేవి. ఇప్పటి యమునా నదికి సమీపమున దృషద్యతి సరస్వతీయని రెండు నదులుండేవి. నేడు సరస్వతి నది కానరాదు. అంతర్వాహినియై సరస్వత్ స్రవంతి మానవులకు కానరాకుండ లోలోపల ప్రవహించి గంగా యమునలతో ప్రయాగలో సంగమించుచున్నదని భక్తుల విశ్వాసము. సరస్వతి నదీ దేవతగాను, వాగ్దేవతగాను ఆర్యులు పూజించి స్తుతించిన క్రమము సంగ్రహముగా పరిశీలించుట చాల ప్రయోజనకరము. అంబితమే! నదీతమే! దేవితమే ! సరస్వతీ! తల్లులందరిలో గొప్పతల్లి ! నదులలో మేటి నదీమతల్లి! దేవతలందరిలో శేష్ఠురాలవైన సరస్వతి!.”

ఇస్రో అందించిన ఉపగ్రహ ఛాయాచిత్రాల ఆధారంగా సరస్వతీ నది హిమాలయాల్లో పుట్టి హర్యానా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల గుండా ప్రవహించి కచ్ సింధుశాఖ (రాన్ ఆఫ్ కఛ్) వద్ద అరేబియా సముద్రంలో కలుస్తుంది. మొత్తం పొడవు సుమారు 1,600 కిలోమీటర్లు. ఈ మార్గంలో చాలా ప్రాంతాలలో ఓ.ఎన్.జి.సి. భూగర్భ జలాల నిల్వలను కనుగొంది. రాజస్థాన్ లోని జైసల్మేర్ ఎడారి ప్రాంతంలో 13 చోట్ల బోరుబావులు తవ్వగా 35-40 మీటర్ల లోతున నీటి నిల్వలు లభించాయి. కార్బన్ డేటింగ్ ద్వారా ఈ నీరు 4 వేల సంవత్సరాల నాటిదని గుర్తించారు. ఈ ఆధారాలతో సరస్వతీ నది పరీవాహక ప్రాంతం హర్యానా, రాజస్థాన్, గుజరాత్ ప్రాంతాలుగా పరిశోధకులు భావిస్తున్నారు.

ఇస్రో అందించిన ఉపగ్రహ ఛాయాచిత్రాల ఆధారంగా సరస్వతీ నది హిమాలయాల్లో పుట్టి హర్యానా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల గుండా ప్రవహించి కచ్ సింధుశాఖ (రాన్ ఆఫ్ కఛ్) వద్ద అరేబియా సముద్రంలో కలుస్తుంది. మొత్తం పొడవు సుమారు 1,600 కిలోమీటర్లు. ఈ మార్గంలో చాలా ప్రాంతాలలో ఓ.ఎన్.జి.సి. భూగర్భ జలాల నిల్వలను కనుగొంది. రాజస్థాన్ లోని జైసల్మేర్ ఎడారి ప్రాంతంలో 13 చోట్ల బోరుబావులు తవ్వగా 35-40 మీటర్ల లోతున నీటి నిల్వలు లభించాయి. కార్బన్ డేటింగ్ ద్వారా ఈ నీరు 4 వేల సంవత్సరాల నాటిదని గుర్తించారు. ఈ ఆధారాలతో సరస్వతీ నది పరీవాహక ప్రాంతం హర్యానా, రాజస్థాన్, గుజరాత్ ప్రాంతాలుగా పరిశోధకులు భావిస్తున్నారు.

## ఎండిపోవడం, వేదాల కాలనిర్ణయం

సరస్వతీ నది ఎండిపోవడం గురించి వైదిక, పౌరాణిక సాహిత్యంలోని వివరాలు హరప్పా నాగరికతకు, వైదిక సంస్కృతికి కాలనిర్ణయం చేసేందుకు ఒక ఆధారంగా ఉపయోగిస్తున్నారు. (2)% క్రీ.పూ.1500లో ఆర్యులు భారతదేశానికి వలస వచ్చారని చెప్పే ఆర్యుల వలస లేక ఆర్యదండయాత్ర సిద్ధాంతాన్ని ఈ పాఠ్యం తిరస్కరిస్తూ ఋగ్వేదం మరింత ప్రాచీన కాలం నాటిదని నిరూపించే ఆధారంగా ఈ పాఠ్యాలను కొందరు గ్రహించారు.

చరిత్రకారుడు, ఆచార్యుడు మైఖేల్ డానినో సంప్రదాయికంగా చరిత్రకారులు ఋగ్వేదం కూర్చిన కాలంగా భావిస్తున్న క్రీ.పూ.15వ శతాబ్దికి మూడు వేల ఏళ్ళ క్రితం అసలు ఋగ్వేదం కూర్చిన కాలమని భావిస్తున్నారు. ఋగ్వేదాల్లోని ప్రస్తావనలు వాస్తవమైన వివరాలని అంగీకరిస్తూనే సరస్వతీ నది క్రీ.పూ.3వ సహస్రాబ్ది తుదికాలంలో ఇంకిపోయిందని భావించడం ఒకదానికొకటి పొంతన లేనివని డానినో ఎత్తిచూపారు. డానినో ప్రకారం, ఉత్తర భారతదేశంలో క్రీ.పూ.3వ సహస్రాబ్దిలో వైదిక ప్రజలు జీవించారన్నది కొందరు భారతీయ పురాతత్వశాస్త్రవేత్తల నిర్ధారణే తప్ప పాశ్చాత్య శాస్త్రవేత్తల దీన్ని నిర్ధారించడం లేదు. క్రీ.పూ.2వ సహస్రాబ్ది కాలంలో ఏ ఆగంతుక, చొరబాటుదారుల సంస్కృతి భారతదేశపు వాయువ్య ప్రాంతంలో లేదనీ అస్థి అవశేషాల్లో జీవజాలపరంగా అవిచ్ఛిన్నత,, సాంస్కృతిక అవిచ్ఛిన్నతలకు సరస్వతీ నది ఇచ్చే సాక్ష్యాన్ని చేర్చి చూస్తే ఇది స్పష్టమవుతుందని డానినో పేర్కొన్నాడు. ఇది భాషాశాస్త్రం, పురాఖగోళశాస్త్రం, మానవ విజ్ఞానశాస్త్రం, జన్యుశాస్త్రం సహా మరికొన్ని

శాఖోపశాఖల్లోకి అధ్యయనాన్ని కోరుతుందని డానినో గుర్తించాడు.

జర్మనీకి చెందిన హిందూ మత పరిశోధకురాలు అనెట్ విల్కే - చారిత్రక నది సరస్వతి స్థలపరంగా గుర్తించదగ్గ పౌరాణిక నది అనీ, హిందూ పురాణాలు కూర్చేనాటికే ఇది ఎడారిలో ఇంకిపోయి చిన్నగా అయిపోయిందనీ పేర్కొంది. వేదాల తర్వాత నాటి ఈ పాఠ్యాలు తరచుగా నది ఎండిపోవడం గురించి ప్రస్తావిస్తూనే, సరస్వతీ దేవిని నదితో కాక భాషతో అనుసంధానిస్తూంటాయి.

మైఖేల్ విజెల్ కూడా ఋగ్వేదంలో సరస్వతి అప్పటికే దాని ప్రధాన నీటి వనరును కోల్పోయి, చేరుకోవాల్సిన తుది సరస్సు (సముద్రం)లో ముగిసిపోతుందని ప్రస్తావించాయని పేర్కొన్నాడు.

986 నుండి సరస్వతి పునరుద్ధరణకు కొన్ని స్వచ్ఛంద సంస్థలు కృషి మొదలుపెట్టాయి. హర్యానాలోని సరస్వతి నది శోధ్ సంస్థాన్ చేపట్టిన కార్యక్రమాలు అక్కడి ప్రభుత్వాన్ని ఉత్తేజపరిచాయి. 2002లో ఎన్.డి.ఎ. ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 40 అడుగుల వెడల్పు, 12 అడుగుల లోతు, 50 కిలోమీటర్లు పొడవున్న సరస్వతి మహానది రూపనహర్ కాలువను తవ్వించారు.

**ఆధార గ్రంథాలు :**

1. కృష్ణమాచార్య అంతర్వేది, ఎస్. జి.టి. భారతదేశ నదుల చరిత్రలు- వైభవం. రోహిణి పబ్లికేషన్స్, విజయవాడ.
2. మలయావాసిని,కే, భారతీయ పుణ్య నదులు, తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి, 2016
3. మల్లాది సూర్యనారాయణ శాస్త్రి, సంస్కృత వాఙ్మయ చరిత్ర, ప్రథమ సంపుటి, 2002
4. గంగాపురం నృరసింహదీక్షితులు, ఋగ్వేదవిజ్ఞానం, 1999
5. శ్రీ కృష్ణారతరంణి (కృష్ణపుష్కరాలు), సంకలన కర్త-పరిష్కరణ-పరిశోదన, డా॥ లంక వేంకట సుబ్రహ్మణ్యేశ్వర శర్మ, సమంత గ్రాఫిక్స్, జవహార్ నగర్, హైదరాబాద్ 2016, బుక్ హౌస్, హైదరాబాద్.

★★★

# పద్మశ్రీ డాక్టర్ ఆశావాది ప్రకాశ రావు గారు రచనల్లో స్త్రీ అభ్యుదయం

- ఎస్. నాగరత్నమ్మ, పరిశోధక విద్యార్థి, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

**పరిచయం :**

పద్మశ్రీ డా॥ ఆశావాది ప్రకాశరావు వ్యక్తి మాత్రమే కాదు సంఘటిత శక్తి నడిచే విజ్ఞానఖని, అనేక మంది కవులచే విశేష ప్రశంసలను పొందిన కవి. పలువురు విమర్శకులు, విశ్లేషకులచే పొగడ్తలకు పాత్రులైన పద్య కావ్యకర్త, ఆకాశవాణి ప్రసంగ కర్త, ఏకైక దళిత అష్టావధాని. తన పద్దెనిమిదవ యేట విద్యార్థిగా అప్పటి రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి అమృత హస్తాల మీదుగా "బాలకవి"గా బహుమతి అందుకున్నారు. అష్టావధానం ఏ కొన్ని పరిమిత వర్గాల వారికి మాత్రమే పరిమితమై పోయినదిగా భావిస్తున్న రోజులలో వీరు తన సహజ సాహితీ పటిమతో, పట్టుదలతో కృషిచేసి అంచెలంచెలుగా ఎదిగి దేశరాజధాని సహా దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో అష్టావధానాన్ని, ద్విగుణీకృత అష్టావధానాన్ని సర్వజన రంజకంగా నిర్వహించి జయప్రదం చేశారు.

**ఆశావాది రచనలు :**

1. పోతన భాగవతం (తృతీయ స్కంధం (వచనం) 2. విద్యా భూషణం 3. ప్రహ్లాద చరిత్ర (ఎఱ్ఱన, పోతనల తులనాత్మక పరిశీలన) 4. ప్రత్యూష పవనాలు 5. అంతరంగ తరంగాలు 6. మెరుపు తీగలు 7. లోకలీలా సూక్తము 8. పుష్పాంజలి 9. శ్రీరామ కథాకలశము మొ॥ నవి.

**అష్టావధాన సంపుటాలు :**

1. అవధాన వసంతం 2) అవధాన కౌముది 3. అవధాన దీపిక 4. అవధాన చాటువులు 5. అవధాన కళాతోరణం.

**ఆశావాది బిరుదులు:**

1. బాలకవి 2. మండల మాణిక్యం 3. సాహితీ సరస్వతి 4. స్వర్ణ భారతి 5. తెలుగు భారతి 6. భాషాభిజ్ఞ 7. అపర జాషువా 8. అభినవ సాహితీ సోమయాజి 9. కళాతపస్వి 10. శారదాతనయ.

**పద్మశ్రీ పురస్కారం :**

సాహిత్యం, విద్యారంగంలో కృషిచేసినందుకుగాను 2021 సంవత్సరానికి ఆశావాదికి అప్పటి రాష్ట్రపతి శ్రీరామ్‌నాథ్ కోవింద్ చేతులు మీదుగా పద్మశ్రీ పురస్కారం లభించింది.

**ఆశావాది - శ్రీ జనాభ్యుదయం :**

యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా - స్త్రీలు గౌరవింపబడే చోట దేవతలు ఉంటారని మన భారతీయ సంస్కృతిలో స్త్రీలకు మహోన్నత స్థానం ఇవ్వబడింది. ఏ సమాజం స్త్రీని గౌరవిస్తుందో అదే నాగరికత చెందిన సమాజం. స్త్రీలోని సకారం సహనానికి "తుకారం త్యాగానికి నిర"కారం ఆమె యొక్క శారీరక మానసిక, బౌద్ధిక రమ్యతకు, 'ఈ'కారం ఆమెలోని 'ఈశ'త్వానికి (భగవదంశకు) ప్రతీకలుగా చెబుతారు స్త్రీత్వం మాతృత్వ మమకారం, సేవాభావం, ప్రేమ పూర్వకమైన హృదయం, దయాగుణం, ఎంతటి భారాన్నైనా చిరునవ్వుతో సహించే గుణం, గరన్ని మింగి అమృతాన్ని పంచే దైవత్వం కలిగిన సాకార రూపమే స్త్రీ. నేటి పురుషాధిక్య ప్రపంచంలో మహిళ గృహ హింసకు గురవుతున్నారని, మహిళా మహనీయతను సమాజం గుర్తించేలా చేయాలని, ఆమె ఇంటా బయటా సమాన ప్రతిపత్తి సాధించాలని ఆశావాది ఆశ.

ఈ నేపథ్యంలో ఆశావాది సాహిత్యంలో మహిళల పట్ల ఆయన భావాలు, మహిళా సమస్యల పట్ల ఆయన స్పందన, మహిళల చిత్రణ ఈయన సాహిత్యంలో బాగా కనిపిస్తుంది, ఆశావాదికి స్త్రీల పట్ల అపార గౌరవం,చక్కని అవగాహన ఉంది. ఆశావాది రాసిన వ్యాసం వాల్మీకి తీర్చిన సీతలో స్త్రీ కరుణకు, ప్రేమకు, లాలిత్యానికి, త్యాగానికి సంకేతం అంటారు. అశావాది వివిధ అవ

ధానాల్లో పుచ్ఛకులు స్త్రీ గురించి ప్రశ్నించినపుడు ఆయన ఇచ్చిన సమాధానాలు స్త్రీల పట్ల, స్త్రీల సమస్యల పట్ల ఆయన మనోగతాన్ని తెలియజేస్తాయి.

ఒక అవధానంలో బంగారు జింకపై ఆశపడ్డ సీతను వర్ణించమని అడిగతే పైడిలేడిపై ఆశగొన్న సీత ప్రవాసంతో బాటు అంతులేని దు:ఖానికి గురి అయిందని, ఈ ఉదంతం స్త్రీలకు కనువిప్పు కావాలని హెచ్చరించారు. మరో సందర్భంలో స్త్రీల తోడ్పాటు చేతనే పురుషుడు ప్రగతి మార్గంలో ఉజ్జ్వలంగా వెలుగొందుతూ ఉన్నత దశలను అందుకుంటాడని భార్య గుణగణాల చేతనే భర్త కీర్తి ప్రతిష్టలు నిలబడ్డాయని అంటారు.

భార్య పురుషునిలో సగం, భార్య గర్భంలో పురుషుడు తానే పుత్రుడుగా జన్మిస్తాడంటుంది వేదం. ఇంతటి సుదీర్ఘ ధర్మోపన్యాసం చేసిన సాధ్వీమణి శకుంతలను ఆశావాది తన వర్ణనతో స్మృతి పథానికి తేగల్గారు.

**తన లోకలీలా సూక్తంలో**

ప్రజ్ఞ నెరుగనట్టి పడితి యిల్లాలైన
కూడు గుడ్డ గూడె కోరు నెడల
ప్రతిభ యొండు చోట పండింపగావలె
బ్రతుకు మాత్ర మింట పండవలయు ౦ అంటారు.

కవి, కళాకారుడికి తన ప్రతిభా పాటవాలను అర్థం చేసుకుని, పంచుకుని, ఆనందిస్తూ ప్రోత్సహించే జీవన సహచరి రావాలంటారు.

భార్య పట్ల నిరసనతోనో, తిరస్కార భావంతోనో, అయిష్టతతోనో ఆమెను నిర్లక్ష్యం చేయకూడదనీ, తప్పు దారితొక్కకూడదనీ, ఒక హెచ్చరిక చేస్తాడు.

**ఒక అవధానంలో**

"పుష్ప చాపు జంపి పొందెనే మోదమ్ము
మూడు కన్నులయ్య జోడులేక
పువ్వు బోడి లేక పురుషుండు నిల్వడు
మాయ కతివ బహుశ మారురూపు" అని

స్త్రీ సాహచర్యం లేనిదే పురుషుడు బ్రతకజాలడని ఘంటాపథంగా చెప్పడానికి పరమేశ్వరుణ్ణే ఉదాహరణగా తీసుకుంటాడు.

ఇంగిత జ్ఞానం లేని గృహిణులు అవహేళనకు, అనాదరణకు, అవమానానికి గురి అవుతుంటారు, ఆశావాది ఇల్లాలి వర్తనం ఎలా ఉండాలో గురువులాగా, కన్నతండ్రిలాగా ఉపదేశిస్తాడు.తప్పుదారులు గురించి చెబుతూ

"మగువ సొగసు మీద మనసు నిల్వగరాదు
పుత్రినైన తోడబుట్టనైన
దాన మానసమ్ము తప్పుదారులు త్రొక్కు
మగువ యొకతె చాలు మనసు ద్రిప్పు అంటారు.

ప్రాచీన కావ్యాల్లో ద్రౌపది చేత, రుక్మిణి చేత ఇంచుమించు ఇలాంటి సూక్తులే చెప్పించారు కవులు.

స్త్రీ సౌభాగ్యం భర్త ననుసరించి వర్తించడంలోనే ఉంటుందంటారు ఆశావాది. దాని వల్లా పుట్టినింట, మెట్టినింట వంశ కీర్తి పెరుగుతుందంటారు.

"భర్త ననుసరించి వర్తించు సుగుణమ్మ
వంశకీర్తి నిల్పు వర్తనమ్ము
అంగనలకు నిచ్చు నమిత సౌభాగ్యము
పుట్టినింట మరియు మెట్టినింట" అంటారు.

మరొక చోట పురుషులకు బుద్ధిచెబుతూ స్త్రీల జోలికి వెళ్ళకుండా హద్దుల్లో ఉండమని సుద్దులు చెబుతారు.

"తనకు తానె చెల్మి తనియించునదెయైన
అగ్గిపుల్ల వంటిదాడపిల్ల
ముద్దుగొనెడి నీదు మూతి గాల్చెడు నేమొ
హద్దు పద్దు సుంత అలవరింపు" అని హెచ్చరిస్తారు.

**ముగింపు :**

ఈ విధంగా ఆయన రచనల్లో, అవధానాల్లో పుచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా వ్యక్తీకరించిన భావాలు, పద్యాలు ఆయనకు మహిళల పట్ల ఉన్న గౌరవ ప్రపత్తులు, మహిళల పట్ల ఆయనకున్న అవగాహన, అద్దం పట్టినట్లు స్పష్టంగా గోచరిస్తాయి. పద్యవల్లవ ఖాదియైన ఆశావాది మహిళా మనోవేదిగా, స్త్రీ జనాభ్యుదయ వాదిగా తమ సృజనల్లో కన్పిస్తారు.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. అతరంగ తరంగాలు (కవితా సంపుటి)
2. మెరుపు తీగలు (పద్య కవితా సంకలనం)
3. అవధాన వసంతము
4. అవధాన కళాతోరణము (కవిత).

★★★

# SOUTHERN PRIVATE LECTURERS TEACHERS ORGANISATION (SPLTO)'S

## Dr. B.R. AMBEDKAR NATIONAL PRATHIBHA AWARDS - 2025



డా॥. బి.ఆర్. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీన గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కళాశాలలో జరిగిన డా॥. బి.ఆర్. అంబేడ్కర్ నేషనల్ ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవంలో అవార్డు అందుకున్న డా॥. **దేవానంద కుమార్** గారు తెలుగు శాఖాధ్యక్షులు, డా॥. ఎల్.ఎన్.ఆర్. డిగ్రీ కళాశాల, మైలవరం, ఎన్‌టిఆర్ జిల్లా.

డా॥. బి.ఆర్. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీన గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కళాశాలలో జరిగిన డా॥. బి.ఆర్. అంబేడ్కర్ నేషనల్ ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవంలో అవార్డు అందుకున్న డా॥. **కె. నరేందర్** గారు తెలుగు శాఖ, నిజాం కళాశాల బషీర్‌బాగ్, హైదరాబాద్.





డా॥. బి.ఆర్. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీన గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కళాశాలలో జరిగిన డా॥. బి.ఆర్. అంబేడ్కర్ నేషనల్ ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవంలో అవార్డు అందుకున్న డా॥. **జె. కృష్ణయ్య** గారు కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

డా॥. బి.ఆర్. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీన గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కళాశాలలో జరిగిన డా॥. బి.ఆర్. అంబేడ్కర్ నేషనల్ ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవంలో అవార్డు అందుకున్న శ్రీ **తెనాలి ప్రకాష్** గారు బి.ఎస్పీ నాయకులు, సామాజిక కార్యకర్త గుంటూరు.



**SOUTHERN PRIVATE LECTURERS TEACHERS ORGANISATION (SPLTO)'S**

# Dr. B.R. AMBEDKAR NATIONAL PRATHIBHA AWARDS - 2025



డా॥. బి.ఆర్. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీన గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కళాశాలలో జరిగిన డా॥. బి.ఆర్. అంబేడ్కర్ నేషనల్ ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవంలో అవార్డు అందుకున్న శ్రీమతి **నూతలపాటి విజయలక్ష్మి** గారు, సీనియర్ అసిస్టెంట్, స్పెషల్ ఎడ్యుకేషన్, జడ్.పి. హైస్కూల్, వేజండ్ల, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా.




డా॥. బి.ఆర్. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీన గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కళాశాలలో జరిగిన డా॥. బి.ఆర్. అంబేడ్కర్ నేషనల్ ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవంలో అవార్డు అందుకున్న శ్రీ **ముత్యాల నరేష్‌రెడ్డి** గారు, డైరెక్టర్, పరాశక్తి కోచింగ్ సెంటర్, పామూరు, ప్రకాశం జిల్లా.

Edited, Printed and Published by Dr. P. Nagaiah, # 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034. Cell : 9949929674, 7989088274.
E-mail : bhavaveena2024@gmail.com, Printed at : GLS Graphics, Guntur - 2. Ph. 9494660509.